The sixth session held at Nizamabad in 1937 was historic. It was decided that all people living in the Telugu region of the Hyderabad State, irrespective of their mother tongue, should be treated as Andhras. Since then political activities dominated the Maha Sabha. The need was, therefore, felt for the establishment of a separate institution for the propagation of the Telugu language. In 1943, the Andhra Saraswatha Parishat came into existence. The role played by the Parishat in the Telangana-Andhra movement constitutes a brilliant chapter. The Nizamabad session adopted a resolution, which suggested in undertones that the object of the Andhras of the Nizam's Dominions was the establishment of a responsible government. Since the time of the Golkonda kings, Urdu literature was promoted in Hyderabad. The late Maharaja Kishen Pershad was a great patron of Urdu literature. The late Maqdoom Mohiuddin was hailed as a prince among the Urdu poets in India.

ANDHRA PRADESH

A new chapter opened in the history of the Telangana-Andhra movement after the "Police Action" in Hyderabad. The Telangana Regional Congress which met in Ghanapur resolved that Andhra and Telangana be integrated. Later, the Pradesh Congress, which met at Nizamabad, also adopted a similar resolution. The Visalandhra (Greater Andhra) movement was launched. The Visalandhra Maha Sabha was constituted. The movement gained ground in Telangana. Andhra and Telangana were integrated and on November 1, 1956, Andhra Pradesh was formed. The Telugu country, which had been divided for a century and a half was reunited. That was a historic event in the annals of the Telugus.

జన్మభూమి

— రాయప్రోలు సుబ్బారావు

ఏ దేశమేగినా, ఎందు కాలిడిన
ఏ పీఠ మెక్కినా, యెవరెదురయిన
పొగడరా, నీ తల్లి భూమి భారతిని,
నిలుపరా, నీ జాతి నిండు గౌరవము !

ఏ పూర్వ పుణ్యమో, ఏ యోగబలమో,
జనియించినాడ వీ స్వర్గ ఖండమున
ఏ మంచి పూవులన్ ప్రేమించినావో
నినుమోచె, ఈ తల్లికనక గర్భమున!
లేదురా యిటువంటి భూదేవి యెందు,
లేరురా, మనవంటి పౌరు లింకెందు !

సూర్యుని వెలుతురు సోకునందాక,
ఓడల జెండాలు ఆడునందాక,
నరుడు ప్రాణాలతో నడుచునందాక,
అందాక గల ఈ యనంత భూతలని
మన భూమి వంటి చల్లని భూమి లేదు,
పాడరా నీ తెన్గు బాలగీతములు,
పాడరా నీ వీర భావ భారతము !

తమ తపస్సుల ఋషుల్ ధారబోయంగ
శౌర్యహారము రాజచంద్రు లర్పింప,
రాగదుగ్ధము భక్త రత్నముల్ పిదుక
భావ సూత్రము కవి ప్రభువు లల్లంగ ,
దిక్కుల కెగదన్ను తేజమ్ము వెలుగ
జగముల నూగించు మగతనంబెగయ,
రాళ్ళతేనియ లూరు రాగాలు సాగ
సౌందర్యమెగబోయు సాహిత్యమలర,
వెలిగిన దీ దివ్య విశ్వము పుత్ర !
అవమానమేలరా, అనుమాన మేల,
భరత పుత్రుండ నంచు భక్తితో బలుక !

RISE OF THE TELUGUS

M. RADHAKRISHNA SARMA

ANDHRA Pradesh, the land of the Telugus, is one of the twenty two States that the Indian Union comprises. When India attained independence from the British rule in 1947 and the integration of the Native States with the Indian Union was completed subsequently, yet the task of re-drawing the administrative map of India was awaiting. The demand of the Telugus for a separate State was conceded by the government of India in 1953. The States Re-organization Commission approved of the division of India on linguistic basis and the present State of Andhra Pradesh with a majority of Telugu-speaking people came into being on November 1st, 1956. The objective of this re-organization of the States was that 'the welfare of the people of each constituent unit, as well as of the nation as a whole, is promoted' and 'the desirability of ensuring free and harmonius development of the regional cultures or sub-cultures, as they might be called, both in volume and content, by a conference of diverse streams which while merging themselves in the main central current, preserves their individual characteristics'[1]. The World Telugu conferences are the most appropriate occasions when the best in the Telugu culture could be brought out, the past reviewed and the future determined. This is also the occasion when the Telugu history and culture could be held up for the scrutiny of the world outside Andhra Pradesh. In the process Telugus could know how mankind expects them to serve the world. The first step in this is that the Telugus should reveal themselves. This essay on 'The Rise of the Telugus' aims at attempting this in outline.

Andhra Pradesh is a littoral state having 960 km of coast-line on Bay of Bengal and between 12°14' and 19°54' latitudes north of equator and between 76°50' and 84°45' longitudes stretching over an area of 276,754 km constituting 8.4 per cent of the total area of the Indian Republic. It is the fifth largest state in the country in area and fourth in terms of population. The population of Andhra

Pradesh according to the 1971 census is 435.03 lakhs. The three major religious communities are the Hindus (3,81,19,379), Muslims (35,20,166) and Christians (18,33,436). The large majority of the population live in rural areas. These numbered 351 lakhs in 1971 and they lived in 27,221 villages. The urban population numbered 84.03 lakhs and they lived in 224 towns. The capital of Andhra Pradesh is Hyderabad. The State income from agriculture, fisheries and forests came into 54% of the total, while from manufacturers it came to only 8.7 per cent. Total income of the State at current prices was Rs. 2,345.88 crores in 1970-71 and the per capita income Rs. 545—29. Agriculture has always been the main occupation of the people of the Telugu land and today 67% of the people are engaged in it. There are three distinct regions of the present Andhra Pradesh. They are coastal Andhra, Rayalaseema and Telangana.

So far, the Telugus have contributed to the highest office in the country, the President of India, three remarkable men : the first is a philosopher, Sarvepalli Radhakrishnan, the second a labour leader, V. V. Giri and the third and the present President an agriculturist, Sri Neelam Sanjeeva Reddy. The Prime Minister of India, Srimati Indira Gandhi, has been elected from Medak, a constituency in the Telangana part of Andhra Pradesh.

Literature in Telugu in its developed form is seen from the eleventh century A. D. Inscriptional Telugu is found from the sixth century A. D. Telugu words occur here and there in the literary records available in the region in the early centuries of the Christian era. In the absence of materials for a coherent and continuous history of the Telugu language and literature before the eleventh century A. D., it can only be said that the origin of the Telugu language goes back to the early Christian era. Prakrit and Sanskrit were the languages in which early historical records in the present Andhra Pradesh State are found and the early script used is Brahmi, which is the pattern commonly seen in the area of Deccan in the early times. The people who inhabited the area covered by the present State of Andhra Pradesh, during the early centuries of the Christian era, were known by the name of 'Andhras' and the name of the political dynasty which gave them political unity was known as the Satavahana dynasty. The first mention of the people known as "Andhras" was in the Aitareya Brahmana and therefore the origins of these people may be placed about 1000 B. C. The area of the State of Andhra Pradesh, where the Telugu speaking people today predominantly inhabit, was the area where the Andhras settled in early historic times and the Telugu language, as the present evidence goes, found its origins along with them. It is thus the words-Telugus and Andhras-are used as interchangeables and the history of the rise of the Telugus is traced back to the times of Aitareya Brahmana.

Today Telugu is the most widely spoken language of the Dravidian family which consists of 24 languages spanning the entire South-Asia, from Baluchistan to Sri Lanka. In terms of population Telugu ranks second to Hindi among the Indian languages. Taking into account the Telugu speakers residing in Andhra Pradesh and in the other states within India and also in the other parts of the world, Telugu is the first language of over 60 million people. The language of Telugu evolved through centuries in terms of its form as well as its function. Following are the stages identified in the history of the Telugu language :

(1) Pre-Telugu (2) 200 B. C.—500 A. D. (3) 500—1100 A. D. (4) 1100—1400 A.D. (5) 1400—1900 A. D. (6) Modern Telugu. Because of its vowel endings and the sweetness of sounds, Telugu was called the Italian of the East. In view of its capacity to absorb Sanskrit words, an outstanding scientist J. B. S. Haldane, said that Telugu is the most suitable of all the Indian languages for expressing modern scientific thought.

The land of Telugus, the Andhradesa, is located in an area, classified by modern geographers as an 'Area of Attraction', since its greater portion is in the deltaic region of the Rivers Krishna and Godavari.[2] The land was also famous for the location of diamond and gold-mines. The coast-line with ports was of great historical significance. The Andhradesa was well- inhabited by the prehistoric man, as the many archaelogical excavations in the state testify. In the ancient and the medieval periods of history the dynasties of the Satavahanas, the Kakatiyas and the Vijayanagar established major empires with their capital cities in this region. In later times, the area was considered strategically and economically, important by the Qutub Shahis, the Asaf Jahis and the French and the British. Andhra Pradesh to this day retains a significant position in the economic prosperity of India and plays a vital role in the progress of the economic programmes of the nation.

Indian history is represented, in a way, as a struggle between the centrifugal and centripetal forces, where small political units are welded together for a limited period by an imperial dynasty and after that relapsed to the old position of small political units and this cycle was repeating. The history of the Telugus is a replica of this pattern which we find in the history of India. In the early historic times tribal units were welded together by the power of the Satavahana dynasty ; the fall of the Satavahana empire signalled the rise of the small kingdoms such as those of Ikshvakus, early Pallavas or Brihatpalayanas ; the political unification of the Telugus which was again started by the Eastern Chalukyas of Vengi was completed by the Kakatiyas of Warangal, the fall of Kakatiya empire meant again the rise of small political kingdoms warring with each other, the political unity of the Telugus was once again partially achieved by the rulers of the Vijayanagar empire, even as the Qutub Shahis were ruling over the other parts of this land. Throughout the period of the Nizams and the British, the Telugu-speaking people were divided, living in different political or administrative units. It is only after India attained independence that the dreams of these people to live united under one political and administrative unit were realised, partially first in 1953 when the Andhra State was formed and fully later in 1956 when the State of Andhra Pradesh was formed. During the period of India's Freedom Movement, while playing their role nobly well, the Telugus made determined efforts to get a separate State formed for the Telugu-speaking people.

Geographical factors and historical forces together have evolved a Telugu Culture, which is cosmopolitan and composite in nature. The location of the land of the Telugus in the Deccan, has made it a link between Northern India and Southern India and a place of conference of the cultures of these areas of India. The simultaneous existence in this area of the Hindu, Muslim or the European political powers meant that the Telugus are destined to develop a regional culture where several of these cultural streams would get mingled. The culture of the neighbouring peoples such as the Tamils, Kannadigas, Maharashtrians, or Oriyas have influenced the culture of the Telugus throughout historical times. This reflected in the literature, language, arts, music and customs of the Telugus. Telugus are noted for their ability to synthesise cultures, a trait from which the noble quality of a tolerent attitude follows.

TELUGUS THROUGH THE AGES AT A GLANCE

Period	Everest
C. 1000 B.C. to C. 4th century B.C.	First mention of 'Andhras'- Aryanization—Spread of Buddhism and Jainism—Influence of Ramayana and Mahabharata epics.

C. 3rd century B.C. to C. 3rd century A.D.	Asokan times–Satavahana empire–centres of Amaravati, Maisolia - cultural contacts with South and South-east Asia.
C. 3rd century A.D. to C. 6th century A.D.	Post-Satavahana dynasties-Religion and art of Nagarjunakonda - cultural contacts with the West and South, South-east Asia.
7th century A.D. to 11th century A.D.	Andhra area under the political dynasties of the Chalukyas- Establishment of the Eastern Chalukyan empire of Vengi-visit of of Hieun Tsang-contacts with S. E. Asia-Telugu-Kannada-Tamils—Rise of the Kakatiya dynasty.
12th century A.D. to 14th century A.D.	Kakatiya empire - Early Muslim invasions in the South-Visit of Marco Polo-Rise of the Vijayanagar and Bahamani kingdoms.
15th century A.D. and 16th century A.D.	Reddis and velamas and the glory of the Vijayanagar empire-The Qutub Shahi Power - Foundations of Hyderabad, the capital city of Andhra Pradesh.
17th century A.D. and 18th century A.D.	Mughal Power in Deccan-European Powers and Nizams divide the Telugu area-Origins of the city of Madras - Importance of Masulipatam.
19th century A.D. and 20th century A.D.	Social reform Movement and Freedom Struggle in Telugu area - Movement for separate State for the Telugus-Independent India.
1953	Formation of the Andhra State after the sacrifice of Potti Sriramulu.
1956	Formation of the present State of Andhra Pradesh.
1975	The First World Telugu Conference at Hyderabad. Establishment of the International Telugu Institute.
1981	The Second World Telugu Conference at Kaula lumpur, Malaysia.

India is proud of its peaceful noble cultural contacts with its neighbouring South and South-east Asian countries throughout history. In these contacts with South-east Asia the land of the Telugus, with its vital coast-line of Bay of Bengal played a great role.

India had contacts with South-east Asia before the opening of the Christian era. References to South-east Asia appear in early Buddhist, classical Sanskrit literatures. The Ramayana mentions Suvarnadvipa and Yawadvipa and the Puranas also speak of Yawadvipa and mentions Malayadvipa as well. In 3rd century B. C. Asoka sent, Buddhist missionaries to 'Suvarnabhumi', a term that appears in other classical Indian literature and seems to refer at this early period to the general area of South-east Asia. It has yet to be established with which parts of India the closest contacts were maintained by South-east Asia, though available evidence supports the pre-eminent role of the east coast including the Andhra coast.[3]

Relationships between South-east Asia and the Indian subcontinent can be seen at many periods in prehistory. Although in neither region is the

chronology and context of the archaeological meterials sufficiently well-known for a coherent account of the relationships to be written,[4] it may be safely inferred that the Andhra coast should have played a significant role in establishing relations between India and South-east Asia leading to the widespread diffusion of ideas and techniques, or perhaps the actual movement of people.

The process of cultural contacts gathered momentum in the early Christian era. Amaravati in Andhra Pradesh under the Satavahanas played a glorious role in the cultutal process.[5] The mantle then fell on Nagarjunakonda. In Burma the script used in the fifth century A.D. in the Maunggun plates resembles closely the śālankāyana script which was in vogue in Andhradesa a little earlier. A couple of centuries later a further development in the script used there is recorded in the pyu inscriptions.[6] In this process the Chalukyan period of the Telugu country could not have been barren. An attempt to fill these gaps in the knowledge of cultural relations between the Telugus and the South-east Asia could be started at the Seminar to be held during the second world Telugu conference at Kualalampur. From this angle Buddha image from Pong-Tuk, Stupa of Borobodur, Ramayana reliefs at the Siva temple at Prambanam, the great monuments at Ankor Thom decorated with Naga and Garuda motifs and the figures of Java will cast a spell of wonder on the Telugus, while the art treasures of Amaravati and Nagarjunakonda from the Telugu country are certain to lead the peoples of South-east Asia into pleasant amazement.[7]

Many foreign travellers visited India, among them some came to Telugu country and spoke in high praise the role of the Telugus in their trade with the South-east Asian countries. Chief among them is the Italian traveller, Marco Polo, in the 13th century A.D. His account of India and the lands of South and South-east Asia is a good document of the cultural bonds of these countries. In his visit of the Telugu Country he said about the then ruler Rudramamba, the Kakatiya queen and the country thus : "...and as she was a lover of justice, of equity and of peace, she was more beloved by those of her kingdom than ever was Lady or Lord of theirs before. ...It is in this kingdom that diamonds are got from."[8]

Today Telugus are found in every part of India. Telugus are in U. S. A., U.K., Europe, Canada, Srilanka, Malaysia, Burma, Fiji, Mauritius, South Africa and in other countries. The world Telugu Conferences are occasions of remembrances of their rich cultural heritage. The process would gladden and enrich the Telugu land and India, while certainly it would promote the welfare of the Telugus abroad and the countries in which they live.[9] This would be the meaning of "The Rise of The Telugus."[9]

References


1. Report of the States Reorganisation Commission, Delhi, 1955.
2. The Personality of India, Subbarao, B., Baroda, 1958. p. 12.
3. A Historical Atlas of South Asia, ed. Schwartzberg, Joseph E., Chicago and London, 1978. p. 185.
4. South Asian Archaeology, ed. Hammond, Norman, London, p. 51.
5. Studies In Sanskrit Inscriptions of Cambodia, Sharan, M.K., New Delhi, 1974. p. 14. 17.
6. Indian Epigraphy And South Indian Scripts, Sivaramamurti, C. Madras, 1966, p. 50.
7. The Culture of South-East Asia, May Le Regionald, London, 1956.
   History of Indian And Indonesian Art, Coomaraswamy, Ananda. K., New Delhi, 1972.
8. Travels of Marco Polo, ed. Cordier, Vol. II London, 1903, pp 359-360.
9. Telugu Vaani, Vol I-Number 1, Hyderabad, 1976, pp 1-4.



పుణ్యఫలం

ఆంధ్రత్వ మాంధ్ర భాషా చా
ప్యాంధ్ర దేశ స్వజన్మభూః
తత్రాపి యాజుషీ శాఖా
నాల్పస్య తపసః ఫలమ్.

—అప్పయ్యదీక్షితులు



తేనె పలుకు

వంశిన్ వంచి మృణాళమున్ మెలిచి పక్వద్రాక్ష నెండించి వా
గంశల్ మార్దవ మాధురీ సుభగ విన్యాసంబు జిల్కన్, దశ
త్రింశల్లక్ష జనప్రసన్న రసనా దేవాలయాభ్యంతర
ప్రాంశు ప్రార్థన గీతమైన తెనుగుంబల్కున్ ప్రశంసించెదన్.

—శ్రీ రాయప్రోలు సుబ్బారావు

TELUGUS' PROGRESS AFTER INDEPENDENCE

V. V. MANIKYALA RAO,

THE Telugu people played a prominent role in our freedom struggle under the leadership of such stalwarts like Andhra Kesari Tanguturi Prakasam, Desoddharaka Kasinadhuni Nageswara Rao, Andhra Ratna Duggirala Gopala Krishnaiah, Desabhakta Konda Venkatappiah, Dr. B. Pattabhi Sitaramayya, Maharshi Bulusu Samba Murthy, Acharya N. G. Ranga etc. Many thousands courted imprisonment and made great sacrifices in the cause of national freedom. In fact, Gandhiji's no-tax campaign had its beginning in Guntur district. The salt satyagraha in Telugu areas, Andhra Kesari's heroic role during the boycott of the Simon commission and the like will remain as glorious chapters in the saga of our freedom struggle.

Along with the fight for national liberation Telugu people also strove to carve out a State of their own in independent India on the basis of language. The National Congress recognised the justice in the demand for linguistic reorganisation of the State even while the freedom struggle was on

After independence, due to preoccupation with other tasks facing the nation, the Government at the Centre could not pay the necessary attention to the question of linguistic reorganisation of the States. The great sacrifice made by Amarajeevi Potti Sriramulu resulted in the formation Andhra State in 1953. It was carved out of the Circars and Rayalaseema districts of the then composite State of Madras.

In the Hyderabad State, under the feudel rule of the Nizam, a valiant struggle was put up by such eminent leaders like

Swami Ramananda Thirtha, Madapati Hanumantha Rao, Ravi Narayana Reddy, K. V. Ranga Reddy and Burgula Rama Krishna Rao for the integration of the State with the Indian Union. These leaders, with the whole-hearted backing and cooperation of the masses, were able to achieve their objective and Hyderabad State was fully integrated with the Indian Union after the police action.

Along with the struggle for integration of the Nizam State with the Indian Union, these leaders had also voiced their demand for a unified State for all the Telugu people. In this respect, the role played by the Andhra Maha Sabha in the then Nizam's dominions would be cherished for long.

The dreams of the Telugu people for Visalandhra were realised on November 1, 1956 with the formation of Andhra Pradesh. The historical city of Hyderabad became the capital of this State.

Even in the first decade after independence, the foundation for the prosperity of the Telugu people were laid. Nearly a century after Sir Arthur Cotton made the first attempts to utilise the river waters for agricultural purposes, giant multi-purpose projects began to take shape on the mighty rivers Krishna and Godavari, in the shape of Nagarjunasagar, Srisailam and Pochampad projects. These multi purpose projects help not only in bringing more land under the plough but also in generating power needed both for farms and factories.

Andhra Pradesh has made commendable progress in the field of agriculture over the past two and a half decades. The giant irrigation projects, along with the medium and minor irrigation sources, have helped in increasing irrigation potential from 28.6 lakh hectares in 1956 to 36 55 lakh hectares two years back. An all time record in food production of 107 lakh tonnes was registered in 1978-79 as against a mere 59 lakh tonnes at the time of the formation of the State. In rice production the State is second only to West Bengal, accounting for 74 lakh tonnes. The State occupies the third place in the country in total foodgrains production, contributing more than one million tonnes to the Central pool annually. Among commercial crops, Andhra Pradesh contributes 95 per cent of Virginia tobacco exported from the country. The other commercial crops of the State include chillies, sugarcane, turmeric, cotton and groundnut.

Power generation is vital for both farm and factory. Andhra Pradesh did not lag behind in this sector. A number of power projects were commissioned since the formation of the State. The most prominent among them are Machkhand, Upper Sileru, Lower Sileru, Tungabhadra and Nagarjunasagar (all hydel schemes), Kothagudem, Ramgundam, Nellore and Ibrahimpatnam (Thermal stations).

The installed capacity at the beginning of the first five year plan was only 43.1 MW which went upto 668 MW in 1978 and 2130 at present. The number of villages electrified increased from 14,851 in 1978 to 17,200 at present.

Two super thermal stations at Ramagundam and Bhadrachalam were approved by the Central Government and work on the Ramagundam station has already commenced.

Industrially the State remained comparatively backward until the third five year plan. Since then, several measures were taken by the State Government for stimulating the growth of industries. Development Corporations were specially set up for promoting large, medium and small scale industries, mineral exploitation, agro-industries and leather-based industries. Industrial Infrastructure Corporation was set up to provide necessary infrastructure for industries in rural, urban and semi-urban areas.

There are at present 329 medium and large scale industries in Andhra Pradesh, including 16 Central Sector undertakings and 7 State-managed undertakings. The aggregate outlay on these industries is Rs. 1523 crores and they are providing employment to 2.93 lakh people This is in contrast to the position in 1956 with only 45 major industries with an outlay of Rs. 63 crores. The number of small scale industries in the same period almost doubled from 1229 and providing employment to 2.53 lakh persons. The various incentives offered by the State Government have attracted entrepreneurs from other States and an impressive outlay of Rs. 6,000 crores is in the pipeline for the setting up of major industries in the State. The prestigious Visakhapatnam steel plant is taking shape. The Railway carriage repair plant being set up at Tirupati will provide employment to many in the districts of Rayalaseema. The fertiliser plant at Kakinada and the alumina plant at Visakhapatnam will become realities in the near future

Land reforms have been implemented in Andhra Pradesh with vigour and determination. Till now an extent of 2.18 lakh acres of surplus land was distributed to about 2.16 lakh beneficiaries, most of them belonging to weaker sections. The remaining surplus land of 8.35 lakh acres will be taken over after the disposal of legal disputes and distributed to the landless poor.

Besides distribution of surplus land under land reforms implementation, a crash programme was undertaken for the allocation of Government waste lands. So far 21.88 lakh acres of such land has been assigned to the landless poor. The Government helped in the establishment of more than 2,000 cooperative joint and collective farming societies to aid the owners of the surplus lands to bring those lands under cultivation. The societies have a membership exceeding one lakh and an extent of 3 14 lakh acres. Already, 2.53 lakh acres have been developed and brought under cultivation.

Andhra Pradesh made great headway in providing subsidiary occupations to those depending on agriculture for their livelihood. Dairy industry in the State marched from success to success and the Corporation set up for the development of this rural industry has done much to help the farming community. The State is now poised for a real take-off in dairying. Operation Flood II with an investment of Rs. 40 crores envisages increase of the present production of 38 lakh litres of milk a day to 59 lakh litres by 1984-85.


An integrated marine fisheries project with an outlay of Rs. 31.36 crores with World Bank assistance is being implemented. Under this project, fishing harbours will be developed at Visakhapatnam, Kakinada and Nizampatnam. Another fishing

harbour at Bhavanampad in Srikakulam district has been approved by the Centre recently.

Andhra Pradesh has been one among the few States in the country that have set up separate corporations for the economic uplift of the weaker sections along with the welfare of women. The three corporations set up for the welfare of the Scheduled Castes, the Scheduled Tribes and the Backward Classes have so far implemented economic upliftment schemes worth about Rs. 30 crores benefiting more than two lakh families belonging to these sections. The Planning Commission commended the example set by Andhra Pradesh in women welfare.

Special attention was paid to the provision of housing facilities to the poor and weaker sections who were allotted house sites. The Weaker Sections Housing programme, under its Sites and Services scheme, not only helps the beneficiaries to build houses but also provides civic amenities like street lights, drinking water, roads and power supply to houses. This year it is proposed to build 50,000 houses at a cost of Rs. 25 crores.

Andhra Pradesh has made great progress in other fields like education, health and medical facilities, rural water supply, communications etc. With the good foundation laid over the past quarter century, the people of the State can look forward to a brighter future. The first linguistic State in the country, Andhra Pradesh, the home of about five crore Telugu people, has many firsts to its credit and is sure to become one of the most developed States in the country in the near future.



తెలుగు సాహిత్యం - నాడు

బి. రామరాజు

భారతదేశమందలి జాతులలో తెలుగుజాతి అత్యంత ప్రాచీనము, ప్రధానము ఐనది. సంస్కృత ప్రాకృత తమిళ కన్నడముల తరువాత పేర్కొనదగినంత ప్రాచీన చరిత్రము గలది తెలుగు సాహిత్యమే. క్రీ. శ. 600 నుండి 1000 వరకు లభించు శాసనములలో తొలుత తెలుగు పేరులు, మాటలు తరువాత వాక్యములు అటు తరువాత గద్యములు, పద్యములు, సారస్వత రచనములు కానవచ్చును. తొమ్మిది పది శతాబ్దముల నాటి శాసనములను బట్టి అప్పటికే జానపద, దేశి, మార్గ పద్ధతులకు చెందిన సారస్వతముండినట్లు రూఢిగా చెప్పవచ్చును. నాటి కవుల పేరులు కూడా కొన్ని తెలియ వచ్చుచున్నవి. కాని వారి రచనములేవియు ఈనాడు లభించవు. లభించిన వానిలో ప్రాచీన గ్రంథము నన్నయగారి ఆంధ్రమహా భారతము. చాళుక్య రాజరాజ నరేంద్రుని (క్రీ. 1022 - 1063) కోరికపై నన్నయ వ్యాస భారతమును తెలుగు చేయ నారంభించి ఆది, సభా పర్వములు పూర్తిగను ఆరణ్యపర్వము కొంత భాగము రచించి దివంగతుడయ్యెను. తెలుగు భాషా సాహిత్యములవిషయమై నన్నయగారు పెట్టిన ఒరవడి తరువాతి తెలుగు కవులకు మార్గదర్శకము, శిరోధార్యము ఐనది. వ్యాస భారతము లోని కొన్ని ఘట్టములను భావములను నన్నయగారు కుదించియు పరిహరించియు ఉన్నదున్నట్లును తెలుగులో రచించినారు. నన్నయ భారతము - ఆయనయే చెప్పు కొన్నట్లు - ప్రసన్నకథా కవితార్థ యుక్తికి, అక్షర రమ్యతకు, నానా రుచిరార్థ సూక్తులకు నిధి. సంస్కృత శబ్దజాలముతో పాటు సంస్కృత వ్యాకరణ మర్యాదలను ఎక్కువగా తెలుగు లోనికి దించినవాడు నన్నయ. వైదిక ధర్మమునకై వ్యాస హృదయమును తెలుగునాట ప్రచారము చేయుట నన్నయ యుద్దేశము. ఆది పర్వములోని ఉదంకోపాఖ్యానము, గరుడోపా ఖ్యానము, శకుంతలోపాఖ్యానము, సభాపర్వములోని శిశుపాల వధ, ఆరణ్య పర్వములోని నలోపాఖ్యానము వంటివి నన్నయగారి ప్రసన్న కథా కథనమునకును, అక్షర రమ్యత వలని నాద సౌందర్యమునకును, కవితా ప్రతిభకును మచ్చు తునకలు ఆఖ్యాయికా శైలియు, వర్ణనల పట్ల సంయమనము, పాత్రల గాంభీర్యము నన్నయగారి విశిష్ట గుణములు. ఈ గుణముల మూలమున అనువాదమైనను ఆంధ్ర మహాభారతము స్వతంత్ర గ్రంథమట్లు గౌరవ పాత్రమైనది. అసంపూర్తిగా మిగిలి పోయిన ఆంధ్ర మహాభారతము నన్నయ తరువాత 200 ఏండ్లకు తిక్కన చేతను, అటు తరువాత 50 ఏండ్లకు ఎఱ్ఱన చేతను పూర్తి చేయబడినది. ఈ ముగ్గురిని కలిపి

కవిత్రయ మందురు. నన్నయ సమకాలీనులలో అథర్వణుడు, పావులూరి మల్లన, వేములవాడ భీమకవి ముఖ్యులు. అథర్వణుని సాహిత్య రచనము మహాభారతము మృగ్యము, త్రిలింగ శబ్దాను శాసనము - వ్యాకరణము. పావులూరి మల్లన గణిత సార సంగ్రహము శాస్త్ర గ్రంథానువాదమేకాని సాహిత్య గ్రంథము కాదు. వేములవాడ భీమకవి రచించిన రాఘవ పాండవీయాది సాహిత్య గ్రంథములు కనుమరుగై పోయినవి; కొన్ని చాటు పద్యములు మాత్రము మిగిలినవి.

కాలక్రమము ననుసరించి నన్నయ తరువాత పేర్కొన దగిన మహాకవులలో కవిరాజ శిఖామణి నన్నిచోడుడగ్రగణ్యుడు. ఇతడు ఒరయూరు రాజధానిగా తెంకణ దేశమును పాలించిన రాజకవి; పరమశైవుడు. ఈతని కృతి కుమార సంభవము, కావ్యపద్ధతికి చెందిన విశిష్టకృతి. తమిళ కర్ణాట భాషా సారస్వత సంప్రదాయములను, ఆలంకారిక శైలిని, అష్టాదశ వర్ణనా పద్ధతులను తొలిసారిగా తెలుగులో ప్రవేశ పెట్టినదీకృతి. శైవ భక్త్యావేశముతోపాటు భావతీవ్రత నన్నిచోడుని విశిష్ట గుణములు. ఈతని కవితలో రజోగుణమధికము. శైవకవి యుగమున కాద్యులై ఆరాధ్యదైవ మతవ్యాప్తికై తమ కవిత్వము నంకిత మొనర్చిన శ్రీపతి పండితుడు, మల్లికార్జున పండితుడు, మంచెన పండితుడు పండితత్రయమని ప్రసిద్ధిగాంచినవారు. పండితారాధ్యుని (1150) తెలుగు కృతి శివతత్త్వ సారమాతని సంస్కృతాంధ్ర భాషా పాండిత్యమునకు కవితాపటిమకు నిదర్శనము. ఈతని శ్రీగిరి శతకము శతక ప్రక్రియలో తొలికృతి. ఇందులోని కొన్ని పద్యములు మాత్రమే లభించుచున్నవి. వీర శైవ కవులలో అగ్రగణ్యుడు మహాకవి పాల్కురికి సోమనాథుడు ఓరుగల్లు మండలమువాడు. ఈతడు కాకతి ప్రథమ ప్రతాపరుద్రుని (1135 - 1195) కాలమువాడు. ఇతడు ప్రచార మొనర్చినది బసవేశ్వరుని సంప్రదాయమునకు చెందిన వీరశైవము. సోమన రచన లన్నియు శైవమత ప్రచారకములే యైనను కవిత్వ పాండిత్యములు కొట్టవచ్చినట్లుగా నున్న మౌలిక రచనలివి. సోమన సంస్కృతాంధ్ర కర్ణాట భాషలు మూడింటను కృతులు వెలయించినవాడు. ఆతని రచనలందు బసవ పురాణము, పండితారాధ్య చరిత్రలను ద్విపదకృతులు శ్రేష్ఠములు. సోమన సమస్త వేదవేదాంగములందును, శాస్త్రములందును, లలితకళలందును సాటిలేని పండితుడు. తెలుగు సాహిత్యములో ఇతివృత్త విషయమున, ఛందోవిషయమున, భాషావిషయమున, కవితా సంప్రదాయముల విషయమున క్రొత్త పుంతలు త్రొక్కినవాడు సోమన, సంస్కృత గ్రంథముల ననువదించుట లేదా అనుసరించుట పూర్వమున్న సంప్రదాయము. కాని పాల్కురికి సోమనాథుడు పూర్వభక్తుల జీవిత చరిత్రలను కావ్యవస్తువుగా చేపట్టి మౌలిక రచనలు చేసి దేశికవితా సంప్రదాయమునకును, ఛందోవిషయమున సంస్కృత వృత్తములు కాక దేశీయమైన ఛందస్సులగు ద్విపదలు చేపట్టి ద్విపద కవిత్వమునకును ఆద్యుడయ్యెను. వ్యాకరణ సమ్మతములు కాకున్నను ప్రజల వాడుకలోనున్న వ్యావహారిక భాషాపదములను సజీవమైన పలుకుబడులను, సామెతలను నానుడులను ప్రయోగించి భాషలో విప్లవమును తెచ్చినాడు. భక్తిభావ సంభరితములు అచ్చమైన కవితా కళ కాలవాలములైనను మతపరములైనవగుటచే ఈతని రచనలకు రావలసినంత ఖ్యాతి రాలేదు. చతుర్వేద సారమీతని పాండిత్యమున కుదాహరణము. సోమన అనుభవసారము, చెన్నమల్లు సీసములు, బసవోదాహరణములు, పండితారాధ్యోదాహరణములు, పెక్కు రగడలు రచించినాడు. తెలుగులో ఉదాహరణ వాఙ్మయ ప్రక్రియకు సోమనాథుడే ఆద్యుడు. లభించినంత వరకు ఈతని వృషాధిప శతకము తెలుగు శతకములలో మొదటిది. దీనిలో నీతని కన్నడ, మరాఠి తమిళ సంస్కృత భాషా పద్యములును గలవు. తెలుగు సాహిత్యమున పాల్కురికి సోమన అన్ని విధముల క్రొత్త పోకడలు పోయిన స్వతంత్ర ప్రవృత్తికి ప్రథమోదాహరణము.

పాల్కురికి సోమన వేసిన ద్విపద మార్గములో నడచి తెలుగు ప్రజానీకమునకు రామాయణము నందించిన గోన బుద్ధారెడ్డి (1250) కాకతీయుల సామంతుడు. ఇతని రచనము రంగనాథ రామాయణమను ద్విపదకృతి. ఇది వాల్మీకి రామాయణమున కనుసరణము. ప్రజాబాహుళ్యమున ప్రచార మందున్న జంబుమాలి వృత్తాంతము, కాలనేమి కథ, సులోచన వృత్తాంతమువంటి అవాల్మీకి విషయములు అందు చోటు చేసికొన్నవి. చక్కని కవితాధార, సరళమైన భాష, పాడుటకనువైన రీతిలో నుండుటచే రంగనాథ రామాయణము తెర పటముల వారికి గూడ ఉపాదేయమై బహుళ ప్రచారము గాంచినది. వాల్మీకి రామాయణమున శ్రీరాముని దివ్యత్వము వ్యంగ్యముగా నుండగా రంగనాథ రామాయణములో ఆయంశము ప్రస్ఫుటముగా నున్నది. బుద్ధారెడ్డి రంగనాథ రామాయణము పూర్వకాండమే రచించెను. అతని కొడుకులు కాచయ్య, విఠలుడు - సోదరులు ఉత్తర కాండమును రచించి దీనిని సమగ్ర మొనర్చిరి.

నన్నయ విడిచిపోయిన ఆంధ్రమహాభారతమును పూరిం
మహాకవి తిక్కన సోమయాజిని కారణజన్ముడనవలెను.
న నెల్లూరునేలిన మనుమసిద్ధి రాజుల (1200 - 1258)
కవి, మంత్రి. భారత రచనకు ముందు తిక్కన నిర్వచ
్ర రామాయణమును రచించెను. వచనము లేకుండ వ్రాయుట
ఆనాడొక వింతకాబోలు. దాని పీఠికలో కవిత్వమెట్లుండ
ో తిక్కన నిర్వచించినాడు. ఇందుత్తర రామాయణ గాథ
ము. ఉత్తర రామాయణ రచనా కాలమున తన సామర్థ్య
ం గొప్పగా చెప్పుకొన్న శైవుడైన తిక్కన మహాభారత
నాకాలము నాటికి సోమయాజియై జ్ఞానము రూపుగొన్నవాడై
హరాద్వైత ప్రబోధమొనర్చుచు "నా నేర్చిన భంగి చెప్పి
ీయుడ నయ్యెద భక్తకోటికిన్" అన్నాడు. అర్థాంతర
ా నాగిపోయిన ఆరణ్య పర్వమును ముట్టక విరాటపర్వ
ిగా 15 పర్వములు భారత సముద్రమును కడముట్టనీది
ు. భారతానువాదమున తిక్కన నన్నయ గారి కంటె
క్కప స్వాతంత్ర్యమును ప్రకటించినాడు. నాటకీయశైలితో
్కొక్క పర్వము నొక కావ్యముగా మలచినాడు. ధర్మా
్ధముల సంఘర్షణకనువైనట్లు సహజ సన్నివేశములతో
్రల మనస్తత్వమును దృష్టిలోనుంచుకొన్న రసపోషకమైన
భాషణలతో చిత్తసంస్కారము కలిగించు ఔచిత్యముతో
తంత్ర రచనయా యన్నట్లు భారతమును తెలుగువారి
ందించినాడు. నన్నయ భాషలో సంస్కృతపు పాలెక్కువైనట్లే
క్కన భాషలో తెలుగు పాలెక్కువ. ఆనాడు శిష్టవ్యవ
రమునందున్న దేశ్య శబ్దములను సంస్కరించి తిక్కన
వ్యభాషగా మలచినాడు. గంభీరార్థ ప్రాధాన్యము, మిత
షిత్వము, సమత యనునవి తిక్కన శైలిలోని విశిష్ట గుణ
ులు. అనవసరములగు ఘట్టములను వేదాంత చర్చలను
డిచి పెట్టుటే కాక భారతము నొక రసవత్కావ్యముగా, మేలి
ళాఖండముగా దిద్ది తీర్చినాడు. విరాటపర్వమొక శృంగారవీర
సాత్మక కళాఖండము. ఉద్యోగపర్వము రాజకీయ నిపుణుల
యవహారములకు, మహావీరుల గంభీర చిత్తవృత్తులకు ఉదా
హరణము. విసుగు పుట్టించని వర్ణనలతో, ఉత్సాహము
ుత్కంఠ కలుగునట్లుగా యుద్ధరంగము మన కన్నుల యెదుట
ున్నట్లు చిత్రించునది యుద్ధ పంచకము. స్త్రీ, మౌసల
పర్వములు వ్యంగ్యార్థ ప్రధానమైన రచనలు. శాంత్యనుశాసనిక
పర్వములు ఆర్ద్రైక ప్రధానములు, ధీవిశేష విలసితములు,
వేదాంత విషయ ప్రధానములు. ఆశ్రమవాస, మహాప్రస్థాన,
స్వర్గారోహణ పర్వములు మహోదాత్తములు, విజ్ఞానప్రదములు.

తిక్కన సృష్టించిన స్త్రీ పాత్రములు అత్యుదాత్తములు, ప్రాణ వంతములుగా నుండును. మొత్తముపై ప్రాచీన తెలుగుసాహిత్య నిర్మాతలందరిలో తిక్కనగారి కావ్యశిల్పము దివికి భువికి నిచ్చెనలు తీర్చినట్లుండును.

తిక్కన సమకాలీనులలో కేతన ముఖ్యుడు. దండిమహా కవి సంస్కృతములో రచించిన దశకుమార చరిత్ర గద్య కావ్యము నీతడు తెలుగులో చంపూకావ్యముగా సంతరించినాడు. తిక్కనవలె శృంగార వర్ణనమున ఔచిత్యమును పాటించుచు పాత్రల మానసిక ప్రవృత్తులకు ప్రాధాన్యమిచ్చిన స్వతంత్రానువాదమీ దశకుమార చరిత్రము. అందుకే ఇతనికి అభినవ దండి యను సార్థక బిరుదనామము. ఈతని రెండవ కృతి ఆంధ్ర భాషా భూషణము వ్యాకరణ గ్రంథము. మూడవకృతి విజ్ఞానేశ్వరీయము- తెలుగులో మొదటి ధర్మశాస్త్ర గ్రంథము. తిక్కన శిష్యుడు మారన ధర్మప్రతిపాదకమైన మార్కండేయ పురాణమును రచించెను. తరువాతి కాలమున వెడలిన మను చరిత్ర, హరిశ్చంద్రోపాఖ్యానము, నలచరిత్ర, కువలయాశ్వ చరిత్రవంటి కావ్యముల కెన్నింటికో ఈ మార్కండేయ పురాణము కావ్యవస్తువుల నందించినది. తిక్కన కవిత్వ మాదర్శముగా సాగిన మార్కండేయ పురాణ రచనము ప్రౌఢమయ్యును హృదయంగమము. అటు తరువాతి కవులలో పేర్కొనదగిన వాడు మంచన, కేయూరబాహు చరిత్రము కృతికర్త. ఇది వెలనాటి చోడరాజుల మంత్రి గుండనామాత్యునకు (1300) అంకితము. దీనికి రాజశేఖర కవికృత సంస్కృత విద్ధసాల భంజికా నాటికయే మూలమైనను ఇందులో పాత్రలపేర్లు మారుటేకాక పంచతంత్రములోని కథలు కొన్ని చేరినవి. ఔచితీ శోభితములైన వర్ణనలు, ప్రసన్నరచనము, మంచన కవిత్వమందలి విశిష్ట గుణములు.

కాకతి రెండవ ప్రతాప రుద్ర చక్రవర్తి (1295-1326) సాహిణియైన మారని కంకితముగా భాస్కర రామాయణమను పేరుతో తెలుగులో మరియొక రామాయణ మవతరించినది. భాస్కరుడు ప్రధానరచయిత యగుటచేత దీనికీ పేరు వచ్చినది. దీనిలో భాస్కరుడు ఆరణ్యకాండమును, యుద్ధ కాండములో ప్రథమ భాగమును; భాస్కరుని కొడుకు మల్లికార్జునుడు బాల, కిష్కింధ, సుందరకాండములను; భాస్కరుని శిష్యుడు కుమార రుద్ర దేవుడు అయోధ్యకాండమును; భాస్కరుని మిత్రుడు అయ్యలార్యుడు యుద్ధకాండము కడమభాగమును పూరించిరి. వివిధ కవుల శైలీవిలసనముల కూడలియైనను, ప్రతిభా సమన్వితమైన ధారాశుద్ధికి ఆలంకారిక రచనకు,కావ్యోచిత వర్ణనలకు,

వివిధ రసపోషణౌచిత్యమునకు భాస్కరరామాయణము ఉత్కృష్ట రచనమనియు, పండితరంజకమనియు చెప్ప సందేహముండ నక్కర లేదు.

ఇంతవరకు తెలుగులో పద్యైకరచనలో, చంపూగ్రంథములో ద్విపద రగడాది దేశి రచనములో వచ్చినవే కాని కేవల గద్యమయములైన కృతులు వెలువడలేదు. తెలుగులో ఆ లోటు తీర్చిన మహాభక్తుడు సింహగిరి నరహరి వచనములను పేరుతో వ్రాసిన కృష్ణమాచార్యులు. ఆయన కాకతీయుల కాలమున 13వ శతాబ్దము మధ్యభాగమునుండి 14వ శతాబ్దము మధ్య భాగము వరకుజీవించిన పూర్ణాయుష్కుడు; ఓరుగల్లు ప్రాంతమునుండి సింహాచలమునకు వలసపోయినవాడు కన్నడములో బసవేశ్వరుడు అక్కమహాదేవి మున్నగువారు శివభక్తి ప్రతిపాదకమైన వచనములు రచించినట్లే కృష్ణమాచార్యులువైష్ణవభక్తి ప్రపత్తులు ప్రతిపాదించు వచనములు నాల్గు లక్షలు రచించి రాగి రేకులపై చెక్కించిరట. కాని ఈనాడు మనకు దక్కినవి 60 మాత్రమే. స్వతంత్రమైన వచనైక రచనలకు కృష్ణమాచార్యులే ఆద్యుడు. ఈ వచనములను రాగతాళయుక్తముగా సంకీర్తన మొనర్చుట భక్తుల సంప్రదాయము. భగవంతుని సంబోధనతో ప్రారంభమై నమస్కారముతో ముగియు నీ కృష్ణమాచార్యుల సింహగిరి వచనములు భక్తి భావబంధురములు, భగవత్కల్యాణగుణలీలా విశేష వర్ణనా గంథిలములు. ఏ వచనమున కా వచనము ముక్తకమువలె స్వతంత్రముగా నుండును. తరువాతి కాలములో వచ్చిన వేంకటేశ్వర వచనములు, శఠకోప విన్నపములు, గంగాధరయ్య వచనములు, భవానీ మనోహర వచనములు మున్నగు వచనైక రచనలకివి మార్గదర్శకములు.

14వ శతాబ్దమునకు చెందిన కవులలో ఎఱ్ఱన, నాచన సోమనలు ముఖ్యులు. నన్నయ అసంపూర్తిగా విడిచి పోయిన ఆరణ్య పర్వమును ఎఱ్ఱన నన్నయ రచనగా పూరించెను. ఇతనికి శంభుదాసుడనియు ప్రబంధ పరమేశ్వరుడనియు బిరుదులు. ఇతడు అద్దంకి నేలిన ప్రోలయ వేమారెడ్డి (1324-1353) కాశ్రితుడు. అతడు పూరించిన ఆరణ్య పర్వశేషము పరిమాణములో చిన్నదేయైనను నన్నయ తిక్కనల రచనలతో సమాన ప్రతిపత్తి గలది. ఇతని రామాయణ, హరివంశములు ప్రోలయ వేమారెడ్డి కంకితములు. రామాయణ మీనాడు లభించుట లేదు. భారతమున కనుబంధమైన హరివంశమును కథా సూత్రమునకు భంగము వాటిల్లనట్లుగా ప్రబంధోచిత నూతన వర్ణనాంశములతో చేర్చి భారత రచనా పద్ధతిని ఒరవడిగా పెట్టుకొని ఎఱ్ఱన అసిధారావ్రతముగా చేసిన రచనమిది.

ఈతని మరియొక కృతి నృసింహ పురాణము. అహోబల నృసింహస్వామి కంకితము. ఇది యొక రసవత్కావ్యము వలె నుండు పురాణము. నన్నయ కథా కథన పద్ధతిని తిక్కన నాటకీయ శైలిని జోడించి నృసింహ పురాణము నొక నూతన కవితా మార్గమున నడిపించిన ఎఱ్ఱనకు ప్రబంధ పరమేశ్వర బిరుదము సార్థకము. హరివంశములోని గొల్లపల్లెల జీవితముల వర్ణనము సహజ రమణీయము, ముగ్ధమనోహరము. ఎఱ్ఱనతో స్పర్ధ వహించినట్లు ఉత్తర హరివంశమును రచించిన వాడు నాచన సోమన. ఇతడు ఎఱ్ఱనకు సమీప కాలమందున్న వాడు (1360). ఇతనికి గల సకల భాషాభూషణ, సాహిత్య రసపోషణ, సంవిధాన చక్రవర్తి బిరుదములు సార్థకములు. భావతీవ్రత, భావావేశము, పాండిత్య ప్రకర్ష, రజోగుణ ప్రధాన కవితా విన్యాసములీతని విశిష్ట గుణములు. సన్నివేశ కల్పనమున రసపోషణమున నితడు కవిత్రయముతో సమానుడు. ఉషాపరిణయము, నరకాసురవధ మున్నగు ఘట్టములలో నాచన సోముడు ప్రదర్శించిన కవితాకళ అద్భుతమైనది. ఆతనికి మూలవడ్డ మాటలు ప్రయోగించుట ఇష్టము. అవి సుబోధకములుకావు.

ప్రబంధ పూర్వయుగమున (1400-1500) తెలుగునాట సాహితీ సమారాధనము దండిగా జరిగినది. అద్దంకి, కొండవీడు, రాజమహేంద్రవరము రాజధానులుగాఏలిన, రెడ్డిరాజులు, తెలంగాణమున వెలమరాజులు, దక్షిణాంధ్రమున విజయనగర రాజులును సాహిత్యమును విరివిగా పోషించి ప్రోదిచేసిరి. ఈ మూడుసీమలందునుపర్యటించితన కవితా కేతనమును మిన్నంట ఎత్తినవాడు కవిసార్వభౌమ శ్రీనాథుడు (1380 - 1445). అతనిరచనలు మరుత్తరాట్చరిత్రము, శాలివాహన సప్తశతి, పండితారాధ్య చరిత్రము వంటివి కొన్నికాలగర్భమున కలసిపోయినను అతని శృంగారనైషధము, కాశీఖండము, హరవిలాసము, శివరాత్రి మాహాత్మ్యము, పల్నాటి వీరుల చరిత్రము తెలుగు సరస్వతికి అలంకారములుగా మిగిలినవి. ప్రౌఢదేవరాయల ఆస్థానపండితుడైన అరుణగిరినాథ డిండిమభట్టు నోడించి స్వర్ణాభిషేక గౌరవమందిన శ్రీనాథుడు పండితులకు శిరోధార్యమైన హర్షనైషధ మహాకావ్యమును రసలోలుపుడై శృంగారనైషధముగా స్వతంత్రానువాదమొనర్చెను. అతని కాశీఖండమును అయఃపిండమందురు. భీమేశ్వరపురాణము స్వతంత్ర రచనమట్టి కళాఖండము. హరవిలాసము నాలుగు శైవకథల సంపుటి. ఆ నాల్గు కథలును శ్రీనాథుని శివభక్తికిని కవిత్వశక్తికిని నిదర్శనములు. శివరాత్రి మాహాత్మ్యము అనుభవము పండిన పంట. పల్నాటి

వీరుల కథలు దేశీయ కవితా శాఖకు మేలి యలంకారము. అంతటి మహాపండితులు దేశీయ వీరులగాథల కుప్పొంగి మైమరచి జనసామాన్యముతో కలసిపోయి తానుకూడ వీరా వేశములో పాడుకొన్నట్టి సిసలైన జానపద కవిత్వము. అతడు జీవితములో అనుభవించిన సుఖ సంతోషములు, భోగ భాగ్యములు, కష్టనష్టములు, వలసిన వారితో వలచిన వారితో నెరపిన సంభాషణలు అనర్ఘ మణుల వంటి చాటు పద్యముల రూపమున నున్నవి. తెలుగునాట చదువుకొన్న వారి క్రింద పరిగణింప బడవలెనన్న శ్రీనాథుని సాహిత్య సౌగంధ్యమును కొంతైన ఒంట బట్టించు కొనవలెను. శబ్దార్థములు రెండింటికి సమ ప్రాధాన్య మిచ్చిన రీతివాది కవితా శిల్పి శ్రీనాథుడు. ఆయన సీస పద్యముల యెత్తుగడ తరువాతి కాలపు కవులం దరికి అనుకరణీయమైనది. జీవించి యుండగనే అంతటి ప్రాభవమును గాని కష్టమును గాని యనుభవించిన కవి తెలుగు నాట మరియొకడు లేడేమో!

పదునైదవ శతాబ్దమున తెలుగు సాహిత్యాకాశమున దేదీప్యమానముగా సూర్యునివలె వెలిగినవాడు శ్రీనాథుడైనచో ఉత్తరార్థమున చల్లని వెన్నెలలు విరియించిన చంద్రుని వంటి వాడు పోతన. పోతన మహాభక్తుడు. కవిత్వ పాండిత్యము లాయనను సహజముగా వరించినవి. రాజాశ్రయమునకు దూరముగా నుండిసాధారణ కర్షక జీవితము నవలంబించి తెలుగు నాట భాగవత కల్ప తరువును నాటిన పోతన తెలుగు జాతికి తెలుగు కవిత్వమునకు సుకృతము పంట. ప్రాచీన సాహిత్య మంతటిలో రెండే రెండు కృతులు పేర్కొన వలసి వచ్చినచో ఒకటి కవిత్రయము వారి భారతము, రెండవది పోతన భాగవతము. పరమాత్మ సాక్షాత్కారమునకు భారతమును కర్మలేదా జ్ఞానమార్గము వంటి దనుకొన్నచో భాగవతమును సులభమైన భక్తి సాధనమనుకొన వలెను. చైతన్యుని కన్న 50 ఏండ్లు ముందుగా తెలుగు దేశమున కృష్ణతత్త్వమును పండించినవాడు పోతన. భావ బంధురమైన కవితా స్ఫూర్తితో, శ్రవణపేయమైన శబ్దాలంకారములతో, అంత్యప్రాసల విన్యా సముతో, గానయోగ్యమౌ గీతి గుణముతో, మధుర భాషా శైలితో, రసస్యంది పద్యరచన మొనర్చుట పోతనగారి విశిష్ట గుణములు. భక్తిరసమును మెప్పించుపట్ల ఆయా పాత్రలతో తాదాత్మ్య మొందునంత నిష్ఠ గలవాడు పోతన. మధురభక్తి ఆయన రచనలో ఉజ్జ్వలముగా వెలిగినది. పండితులేకాదు పామరులు సైతము తెలుగునాట పోతనగారి పద్యములు ఒకటియో రెండో రానివారుండరన్నచో అతిశయోక్తి కాదు. భాగవత మందలి ప్రహ్లాద చరిత్రము, ధ్రువోపాఖ్యానము, గజేంద్రమోక్షము, వామనావతార ఘట్టము, శ్రీకృష్ణజననము, బాల్య లీలలు, రుక్మిణీ కల్యాణము వంటి ఘట్టములు ఆబాల గోపాలమునకు ఆస్వాద్యమానములు.

ఒక్కమాటలో చెప్పవలెనన్నచో తెలుగు జాతి జీవనాడి స్పందనమును పట్టుకొన్న రచనము పోతనగారి ఆంధ్ర భాగవతము. పోతనతెలుగు వారి జాతీయకవి. పోతన భాగ వతము సంస్కృత భాగవతమున కంటె పరిమాణములోను పరిపాకములోను మిన్న. భాగవతము కూడ అనేక కర్తృకము. పోతన శిష్యులు నారయ సింగయలు కూడ తద్రచనమునపాలు పంచుకొనిరి. భోగినీ దండకము, వీరభద్ర విజయము, నారాయణ శతకములు పోతన 'పిన్ననాటి రచనలు' కావచ్చును.

15 వ శతాబ్దము చివరన వెలసిన మరియొక గొప్పకవి పిల్లలమఱ్ఱి పినవీరభద్రుడు. ఈతని రచనలుమనకు దక్కినవి —— శృంగార శాకుంతలము, జైమినీ భారతము. వ్యాస కాళిదాసుల శకుంతల కథలకు కొన్ని సొంత కల్పనలు చేర్చి పినవీరభద్రుడు శృంగార శాకుంతలమను ప్రబంధమును రచించెను. సంస్కృత జైమిని భారతమందలి అశ్వమేధ పర్వ మునకు పిన వీరన యొనర్చిన యనువాదము మేల్తరము. వ్యాస భారతమున లేని కథ అందులో నుండుట, పరిపక్వమైన కవిత్వము తోడగుట బంగారమునకు తావి యబ్బినట్లున్న దీకృతి శ్రీనాథుని సమకాలీనులు నందిమల్లయ, ఘంట సింగయలు కలిసి కృష్ణమిశ్రుని ప్రబోధ చంద్రోదయ నాటకమును సమర్థ వంతముగా పద్యకావ్యమొనర్చిరి. సంస్కృత వరాహ పురాణ మును తెనిగించి తుళువ నరసనాయకునికి (1456-1491) అంకితమిచ్చిరి. తెలుగులో జంట కవిత్వములను పండించుటకు వీరాద్యులు. ఈ యుగపు మరియొక ప్రసిద్ధ కవి గౌరన. ఇతడు హరిశ్చంద్రోపాఖ్యానము, నవనాథ చరిత్రమను ద్విపద కృతులను రచించెను. భావనా ప్రౌఢిలో, పాత్ర చిత్రణలో, మనోభావ వ్యక్తీకరణలో సమర్థమైన భాషా ప్రయోగములో గౌరన దక్షుడు. ద్విపదలకు అచ్చపు కావ్యత్వ గౌరవమును కల్పించినవాడు గౌరన. ఈ కాలముననే తెలుగులో పెక్కు కథాకావ్యములు వెలువడినవి. జక్కన రచించిన విక్రమార్క చరిత్రము, అనంతామాత్యుని భోజరాజీయము, కొరవిగోపరాజు సింహాసన ద్వాత్రింశిక, దూబగుంట నారాయణ కవి పంచతంత్రము మొదలగు కథా కావ్యము లన్నియు ఈ శతాబ్దములో రచింపబడినవే. వీనిలో కొన్నింటికి సంస్కృత

మూలములున్నను నూతన కల్పనలు చేర్చి, అవయవ సౌందర్యము కలిగించి, జీవకళలు పొదివి, తెలుగుభాషా పరిణతిలో వానిని స్వతంత్ర కావ్యములట్లు వెలయించినారీ కవులు. కథా కథనమునకు బహు విషయ పరిజ్ఞానము, లౌకిక జ్ఞానము, శాస్త్ర పాండిత్యములను జోడించి కళామయ మొనర్చిన వారీ కవులు. ఈ యుగమున స్మరింపదగిన మరొక పుణ్యపురుషుడు తాళ్ళపాక అన్నమాచార్యులు (1408-1503). ఇంత కాలము అనువాదములు, అనుసరణలు, పునారచనలు మార్పు కూర్పులుగా సాగిన తెలుగు సాహిత్యమున పాల్కురికి సోమనాథుని ద్విపద కృతులు, శ్రీనాథుని పల్నాటి వీరుల చరిత్రలు మౌలిక దేయములు (original contributions) అనుకొన్నచో తాళ్ళపాక అన్నమాచార్యులవారి సంకీర్తనలు ప్రపంచభక్తి సాహిత్యమున సాహిత్యపు విలువలు సంతరింప జాలిన మేలి రచనలు. ద్రావిడ వేదమనబడు నాలాయిర దివ్య ప్రబంధములవలె ఆయన సంకీర్తనలు పవిత్రములు. కన్నడ మందలి బసవేశ్వరాదుల వచనములట్లు అవి భక్తిరసతుందిలములు. అన్నమాచార్యులు మొత్తము 32000 సంకీర్తనములు వివిధ రాగములలో రచించిన పదకవితా పితామహుడు. ఈనాడు సుమారు 16000 కీర్తనములు మాత్రము రాగిరేకులపై చెక్కినవి లభించుచున్నవి. ఆయన కుమారుడు పెదతిరుమలాచార్యుడు, మనుమడు చిన తిరుమలాచార్యుడుకూడ వేలకొలది సంకీర్తనములు రచించినవారు. అన్నమాచార్యులవారి సంకీర్తనములు శృంగార సంకీర్తనములని అధ్యాత్మ సంకీర్తనములని రెండు తీరులు. ప్రధానముగా శ్రీ వేంకటేశ్వరస్వామి పేరుతో వెలసిన వైష్ణవ భక్తి శృంగార గీతములివి. ఇంకను ఆయన సంస్కృతములో సంకీర్తన లక్షణము, తెలుగులో వెంకటేశ్వర శతకము, మంగాంబికా శతకము, ద్విపద కావ్యములు, పద్యకావ్యములు, దండకములు, రగడలు మొదలగు అనేక రీతుల రచనలు చేసిరి. తెలుగు భాషలోని జిగి, బిగి, నుడికారపు సొంపు, నూతన పదకల్పనములకు అన్నమాచార్యుల కీర్తనలు మేలియుదాహరణములు. నాటి వ్యావహారిక భాషా పదము లెన్నింటినో ప్రయోగించి అన్నమాచార్యులు తెలుగుభాషా వికాసమునకు దోహదమొనర్చిరి. జానపదగేయముల వరుస లెన్నింటినో గ్రహించి కీర్తనలు రచించిరి. తాళ్ళపాకవారి వంగడమంతయు దేశి కవిత్వమునకు పంట పొలము. అన్నమయ్య మనుమడు సలక్షణమైన ద్విపదలలో పరమయోగి విలాసము, అష్టమహిషీ కళ్యాణము, ఉషాపరిణయములను కావ్యములు సంతరించెను. సుభద్రా కల్యాణము రచించిన తిమ్మక్క అన్నమయ్య భార్యయే యైనచో ఆమెయే తొలి తెలుగు కవయిత్రి. కొందరు కుమ్మరి మొల్లయే ప్రథమాంధ్ర కవయిత్రి యందురు. ఆమె కాలము సరిగా తెలియదు. మొల్ల రచించిన రామాయణము కథా సంగ్రహమునకు, చక్కని ధారాశుద్ధికీ, సందర్భోచితాలంకార ప్రయోగమునకు, లలితమైన శైలికి ఉదాహరణము.

తెలుగు సాహిత్య చరిత్రలో ప్రబంధయుగము స్వర్ణయుగము. సంస్కృతములో మహాకావ్యములని పేర్కొనబడునట్టి తెలుగు ప్రబంధములు శ్రీకృష్ణదేవరాయల కాలమున (1503 - 1530) ప్రారంభమై మూడుపూవు లారుకాయలుగా దినదినాభివృద్ధి నొందినవి. ఆయన ఆస్థానమున అష్టదిగ్గజములను కవులుండిరని ప్రతీతి. ప్రాచీన తెలుగు కవిత్వశాఖలో ప్రబంధములు పరిణతములు, ప్రౌఢములు, రసవంతములునైన కృతులు. ఇతిహాసములనుండియో పురాణముల నుండియో స్వల్పమైన ఇతివృత్తమునేరుకొని చక్కని చిక్కని కథలు కల్పించి ధీరోదాత్తాది నాయకులను, నాయికలనుదిద్ది తీర్చి, మనో విశ్లేషణ మొనర్చి, అష్టాదశ వర్ణనలతో శబ్దార్థాలంకారములతో, ధ్వనివ్యంగ్యమర్యాదలతో, రమణీయ శైలితో భావబంధురములు, రసతుందిలములుగా నవతరించిన కృతులను ప్రబంధములందురు. ఈ ప్రబంధయుగమునే రాయల యుగమందురు. కృష్ణదేవరాయలీ ప్రబంధకవులను పోషించుటే కాక స్వయముగా ఆముక్తమాల్యద యను గొప్ప ప్రబంధమును రచించెను. వైష్ణవ ప్రబంధములలో ఆముక్తమాల్యదది అగ్రస్థానము. రాయలవారిశైలి అనితరసాధ్యము. ప్రకృతి వర్ణనముతోపాటు మానవప్రకృతి వర్ణనము, లోకానుభవముతోపాటు ఆత్మానుభవము ఆయన కావ్యమందలి విశిష్ట గుణములు. రణరంగములో ఎత్తుపల్లములకు దూకుచు రాళ్ళురప్పల నెగురగొట్టుచు కదము త్రొక్కు ఆయన అశ్వధాటియే ఆయన పద్యరచనమున ప్రతిఫలించును. ఆయన ఆలంకారికశైలియు ప్రత్యేకమైనది. అందులో ఆయన యుత్ప్రేక్షలు విశిష్టమైనవి. సమరాంగణమున ఆయన ధరించు శిరస్త్రాణకవచాదులెట్టివో సాహిత్యరంగమున ఆయన ఉపయోగించిన గొట్టుమాటలు, క్లిష్టసమాసములు క్లిష్టాన్వయములుఅట్టివి. తీక్ష్ణమైన భావనా ప్రజ్ఞ అంతరాంతరముల పరీక్షించి ప్రదర్శించు దృష్టి కృష్ణదేవరాయల కవిత్వమున నధికము. సంస్కృతమున గూడ పెక్కు కృతులు రచించెను కాని మనకు మిగిలిన దొక్క జాంబవతీ పరిణయము మాత్రమే.

Mohinuddin Hussaini, Shaik Khader Mastan, Ali Shah Quadri, Shaik Darya Hussain Ali Shah, and Gudi-kanti Ali Saheb.

Another important and interesting development which marks deeper involvement of Muslims in Telugu language, is the ardent desire of many Muslim youthful scholars to achieve academic eminence in Telugu. Under the guidance of the Telugu professors of Nagarjuna University, there are four Muslim Scholars–Shaik Mastan, Shaik Muhammad Subhani and S. M. Mustafa doing Research for Ph. D. and Abdul Raza Hussain for M. Phil.

We apoligise for having omitted many more names of good writers due to oversight, lack of knowledge or limitation of space. Finally, it can be said in general that Muslim scholars are very much advancing in their pursuit of Telugu, and it will not be surprising if in the near future one of them occupies the coveted seat of poet Laureate of Telugu.



PUNYA KSHETRAS IN ANDHRA PRADESH

Mrs. ALLADI VAIDEHI

ANDHRA Pradesh is the abode of celebrated places of holy worship belonging to different religions and creeds—Hindu, Buddhist, Jain, Christian and Islam. The various temples, churches, mosques, chaityas etc., are the eternal monuments of our rich heritage, culture and civilisation. Most of these belong to the ancient and medieval periods but they remain in tact even to this day. Due to space restriction, I shall give a short account of Hindu Temples in Andhra Pradesh.

As K. A. N. Sastry puts it "the Hindu Temple was not merely a place of worship. It filled a large place in the cultural and economic life of the people. Its construction and maintenance offered employment to a number of architects and craftsmen who were responsible for bold planning and skillful execution. The making of icon in stone and metal gave scope to the best talent of the best sculptors of the country. The daily routine especially in large temples gave constant employment to a number of priests, musicians, dancing girls, cooks and many other classes of servants. The periodical festivals were marked by fairs, contests in learning, wrestling matches and every other form of popular entertainment. Schools and hospitals were often located in the temple precincts and it also served often as the Town Hall where people assembled to consider local affairs or to hear the exposition of sacred literature." The temple is a 'Devalaya' or the House of God. People, when they enter the temple forget about all their differences. Dvaitas, advaitas, smarthas, saivites, vaishnavites and members of every Hindu religious sect, rich and poor, brahmin to sudra visit the temple. They feel that this is the one place where they forget all their problems, sufferings, and obtain comfort, peace and happiness. They return home with a strong will power and desire to be happy and make others happy. There is nothing like dorth and south so far as these sacred places are concerned. Kasi to Rameswaram

is the main route of all Hindus. As mentioned earlier Andhra Pradesh is a treasure house of temples and pilgrimage centres (Punya Kshetras). I will refer to only a few of them.

SRI SAILAM :

Sri Sailam is situated in the thick and inaccessible forests of the Nallamalai Hills in the North Eastern portion of the Nandikotkur Taluq of Kurnool district. It is a sacred place of pilgrimage and became very popular in the medieval period. It is also known as Sri Parvata. There is a reference to Sri Saila in Mahabharata which says thus :

"Sri parvata Maha devo Devya
Saha Maha dyutihi
Nya Vasatu Paramaprito Brahma Cha
Tridasoha Saha
Tatra Devahride Snatva Suchini
Prayatamanasaha
Asvamedha ravapradi Kulam
Chaiva Samudvaretu

Thus Sri Sailam was one of the most important of Saiva centres from time immemorial. Tradition has it that the Siva Linga there came to be known as Mallikarjuna Linga because it was held that a certain Chandravati, daughter of Chandragupta was in love with Swayambhu Siva. She offered daily a bunch of Malli (Jasmine) flowers to Him. As he was pleased with the sincere devotion she had for Him, He was willing to marry her. She was ultimately wedded to Him and from that time onwards the Siva Linga there, came to be known as Mallikarjuna Linga.

Sri Sailam was one of the twelve Jyotirlingas of Bharatadesa. The Goddess of Mallikarjuna Swamy is Sri Bhramaramba Ammavaru and this place is one of the Ashtadesa Shakti Pithas (eight main Sthanas) of Lord Siva. The traditional gate ways of the Holy path to Srisailam are (1) Sri Tripurantakeswara Swamy Temple, Tripurantakam (Prakasam district) on the East, (2) Sri Siddhavateswara Swamy Temple, Siddhavatam (Cuddapah District) on the South, (3) Sri Umamaheswara Swamy Temple, Umamaheswaram (Mahaboobnagar District) on the North and (4) Sri Bala Brahmeswara Temple at Atmakur (Mahaboobnagar district) on the West.

An elaborate and interesting description of pilgrimage to this famous Saivite Shrine of Sri Sailam is given by Palkurki Somanatha in his Panditaradhyacharitra. According to him a visit to Sri Sailam would enable a man or woman to attain Salvation. They would get from it a benefit much more than they would get by feeding a lakh of Brahmins at Varanasi, two lakhs at Gaya, three lakhs at Kedari and one crore in other places of pilgrimage. Somanatha pointed out that Sri Sailam was an All India pilgrimage centre and visitors in large numbers came to this place from Nepala, Kedara, Santari, Kashmira, Kambhoja, Kalinga, Bangalam, Gujarashtra, Malava Bhoomi etc. Among the pilgrims were people of all classes and castes, men and women, old and young as well as children.

Palkurki stated that Sivaratri attracted largest number of pilgrims to Sri Sailam. On that day some Brahmins engaged themselves in reciting the Vedas, the Brahmanas, the Rudra and Sutras. A few of the Brahmins used to be busy in the various religious ceremonies while several others engaged themselves in explaining the sacred books to the pilgrims. Some of the pilgrims sang devotional songs while others shared their piety by dancing accompanied by music on different instruments. There were some people who entertained the pilgrims by means of puppet shows, fancy dress and folk dances. Thus, Sri Sailam served not only as a place of religious worship but also as a centre of culture and learning of different kinds. It fostered social equality and national integration.

Sri Sailam is famous as a centre of pilgrimage even to this day. Its annual income exceeds one crore of rupees. The religious and endowments department of Andhra Pradesh has allocated a portion of the income for laying good roads etc. At Sri Sailam, poor are fed everyday. A big library is established here. A huge water tank with a capacity of one lakh gallons of water is recently constructed. The Asthana Veda Pandita recites Pranama every evening. On festive occasions Pandits and teachers from different regions are invited to deliver lectures on Bhakti Marga and also for rendering Harikatha Kalakshepam.

"Kasyanthu Maranamuktim
Smaranadarunachale
Darsana Deva Sri Saila
Punarjanma Na Vidya Te."

PANCHARAMAS :

The Pancharamas are five great centres of pilgrimage. They are famous for ages. Of these five, four are situated in the Godavari Delta area and one in Krishna Delta area. They are all famous Saivite Centres. The legend says that the original Linga was erected by the Lord Sun and worshipped by the Saptarshis or seven sages who are still said to be present on the seven branches of the Godavari in its march to the sea. The legend says that after the Tripurasena Samhara the original Linga broke off into five pieces and fell at five different places or Aaraamas namely Bhiimaaraama, Kshiiraaraama, Amaraaraama, Draakshaaraama and Kumaaraaraama.

AMARAVATI :

Amaraaraama or Amaravati also known as Amaradalu was one of the five Aaraamas or centres of pilgrimage. It was also known as Dhanakataka, the capital of the Satavahanas in the early centuries of the Satavahana period. During their period, it was famous as a Buddhist centre and contained a great monument known as Dhanakataka Mahachaitya (the great chaitya enshrines a relic of Lord Buddha himself). In course of time Buddhism declined and Saivism became popular and this great chaitya was said to have been readopted for Hindu worship as a Saiva or Iswara temple. There are many legends or Sthala Puranas which speak about the greatness of this centre of pilgrimage. It is believed that Lord Amaresvara is no other than Lord Viswanatha and the river Krishna, at this spot is no other than river Ganges. So a devotee, if he takes a bath in Krishna river and worships Lord Amareswara will obtain the same result as any devotee will get if he reaches Kasi, takes a bath in the holy Ganges and worships Lord Viswanatha or Lord Siva who in this place is in five linga forms namely Parameswara, Agasteswara, Koteswara, Someswara and Partheswara. According to Skanda Purana if a devotee stays at this kshetra for three days and worships Lord Amareswara with faith and devotion after a bath in the river Krishna he will straight away attain Siva Loka and if any devotee dies here he will be absorbed in Lord Siva. Even to this day many pilgrims visit this Kshetra.

DRAKSHARAMA :

The Bhimeswara temple at Draakshaaraama is one of the five Araamakshetras of Andhra Desa. Tradition has it that the temple was actually constructed by Chalukya Bhima-I. Regarding the origin of the temple, there are many Sthala Puranas. According to one legend Daksha Prajapati's daughter Dakshaayani married Lord Siva without her father's consent. So Daksha was very angry with his daughter. Once when he was performing a great Yagna after the above incident he did not invite Lord Siva or his daughter out of 'Dambha and Darpa'. But Dakshaayani was very eager to attend the yagna inspite of being uninvited by her father. Dakshaprajapati's pride increased all the more when he saw his daughter attending it without

invitation. In this pride he did not care to receive his daughter. On the other hand he insulted her. Dakshaayani's self respect was thus wounded. She felt that it was not only an insult to her but also to her consort Lord Siva. She plunged immediately into fire and ended her life. When Lord Siva heard the news he became extremely furious and began to sweat profusely. Out of his sweat was born Lord Veerabhadra who killed Daksha, destroyed the yagna and took revenge on Daksha who insulted Siva and Parvati. Drakshaaraama is supposed to have been the place where Daksha contemplated his yagna. Hence even to this day orthodox Brahmins do not perform any yagna within the premises of Drakshaaraama.

Drakshaaraama is also known as Dakshina Kasi. It is considered to be a sacred place for Muslims also. All the religions believe that there is only one God. Different religions worship God in different forms. But for God all are equal. For Him the only consideration is devotion or Bhakti. A true Bhakta would always be blessed. There is a legend which speaks in glorious terms this Dharma. It says that 500 years ago there was a great Muslim Saint who was born at Gardez near Mapina in Arabia. During the course of his tour with his disciples he came to Drakshaaraama. They were all very hungry. They found a bull, slaughtered it and ate it. The bull belonged to a Saiva Mutt and was the pet of the Mattadhipati. This roused anger among the Hindus which resulted in a dispute between the Muslim saint and the Saiva Mattadhipati. Finally they thought of a method by which they could decide their relative greatness. A Siva Linga was thrown into a pond known as Lingala Cheruvu. The two contestants were ordained to bring back the Linga by their powers of worship. The Muslim saint worshipped the infinite Lord and the Lord was pleased with his devotion and he acceeded to his request. Thus the Muslim Saint was adjudged the winner. The Mattadhipati immediately came forward and handed over the Mutt to him which he converted into a sacred mosque. To this day this place is considered to be a sacred place even by Muslims. This great incident exemplified the broad outlook of Indian culture and people. Hence India is known as Punya Bhoomi.

TIRUPATI

Tirupati is the most famous and sacred temple in Andhra Pradesh. Its presiding deity is Lord Venkateswara. It is primarily a Vaishnava Temple. Unlike the temples referred to above, this temple attracts all the Hindus – Vaishnavites, Saivites, Smarthas, etc. Pilgrims of all walks of life and from all parts of the country and outside visit this temple with greatest confidence that their prayers would be heard by the Lord. They relate their experiences about the Mahima (Greatness) of the sacred place.

It is not actually known when this temple is constructed but it became famous in the 15th century during Vijayanagara times. The legends and Sthala Puranas current about the temple are so popular that it is not necessary to make any reference to them.

The Tirumala Tirupati Devasthanam has an annual income in several crores. With these funds it has established a number of schools, colleges, Veda Pathasalas etc. It is actually maintaining the Sri Venkateswara University in which Sciences, Arts, Medicine, Engineering subjects are taught. It is maintaining an oriental manuscripts library. For the benefit of the devotees it has constructed a number of chatrams and choultries, guest houses and hotels. Till recently it was also plying buses from the foot of the hills to the top. It is the richest temple in India and it is making endowments to various institutions.

Thus, Andhra Pradesh is famous for its sacred places of pilgrimage, several of them were very rich and some of them continue to be rich even to this day. The Government of Andhra Pradesh like the rulers in earlier times is taking great interest in these temples. It has created a separate department called Endowments Department to administer the religious and charitable institutions. There is a minister in charge of the department. The Government officer in charge of the department is known as the commissioner who is normally an I. A. S. officer. There are assistant commissioners and several others working in the department. There are 600 executive officers of five grades besides the administrative and inspecting staff with its heirarchy of officers. They correspond to the 72 Niyogas of medieval temple organisation. There are Devasthanams attached to the temples which are under the control of the endowments department.

The main functions of the endowments department are

1. Religious instruction, promotion and propagation of Hindu Dharma.

2. Establishment and maintenance of Veda Pathasalas and schools for giving training in Archakatwam, Vedaparayana Sankirtanam, Silpam, Vadyam, Singing of Divya Prabandhakaras.

3. Teaching Sanskrit.

4. Establishing and maintaining libraries.

5. Providing medical and health facilities to the pilgrims and others.

6. Constructing roads and providing travel facilities to the pilgrims.


7. Establishing schools, colleges, hospitals etc.

The temple played similar role in the earlier periods as well. They functioned not merely as sacred places of worship but also played an important role in the general life of the people. They served as citadels of Justice. Kings, nobles and philanthropic public made endowments to these temples in the form of gold, silver, cattle, lands, etc. Thus temples owned large estates and cattle farms. They maintained large bodies of agricultural labourers for carrying on the cultivation of the lands. The temple was the Nagara or the Palace of the Deity. Its services were organised on the model of royal household. There was a regular heirarchy of officers from the sthanapati down to the menial servants whose status as well as wages varied from category to category. Some of the most important temple servants were the Sthanapatis, the Pujaris, Paricharikas, Astrologers, Musicians, Pauranikas, Dancers, Sculptors, Artisans, Cooks etc. The rulers used to have special departments or organisations to supervise the work of these servants and the temple property. They were like the present trustees.

The temple also served as a centre of learning. It was a Gurupitha to propagate the principles of religion. It was a Vidyalaya for imparting vedic education. It was a platform from which religious teachers delivered lectures. It was a Sabha from where the scholars discussed Sastras. It was a public forum from which the Pauranikas recited and expounded the epics. It was the greatest institution that protected the cultural life of the people. Thus the temple then and now played an important role in the life of the people.

There is one very important activity of the Hindu Religious and Endowments Department which needs special emphasis. It has created a fund called the Common Good Fund with the surpluses of income in the temples. This fund is utilised for the renovation of temples, preservation and maintenance of Hindu religious institutions by giving scholarships

to deserving students studying in the Pathasalas under its jurisdiction. Recently it sanctioned Rs. 75/- to each student studying in the Silpa Kalasala at Hyderabad established by this department. A large amount of money from the Common Good Fund is spent during the Godavari and Krishna Pushkarams for the renovation of temples, construction of bathing ghats and providing various other amenities to the public. It has also sanctioned money liberally for the establishment of temples in foreign countries like the two temples at New York and Pittsburgh. It sanctioned a sum of five lakh rupees to the Institute of Puranic and Vedic Studies and Research, Naimi Sharanya, Sithapur district in Uttar Pradesh which was established for the propagation of the Dharmic way of life and also for making a study and research of the Puranas and Vedas. It also sanctioned a sum of Rs. 50,000/- for printing and publishing of the inscriptions of the temples in five volumes and another amount of 1.5 lakhs to Vemana Yoga Research Institute at Secunderabad. It has also taken up the performance of marriages of poor couples. It is running a monthly magazine called Aradhana for disseminating the knowledge in Vedas, Puranas, Agamas and historical importance of the temples and other literature pertaining to the Hindu Dharma. From the above account, it is known that the temple is an important institution in Andhra Pradesh. Its role is very significant as it reflects the mind of the people.



తెలుగువారి పండుగలు పబ్బాలు

సాధారణంగా ఒక జాతి జాతీయతకు పండుగలు ప్రతీకలు. అందుకే ఏ పండుగ – పబ్బం లేని దేశంకానీ, రాష్ట్రంకానీ, జాతికానీ, మతంకానీలేదూ అంటే అతిశయోక్తికాదు. ప్రాచీన కాలంలో మన పండుగల స్వరూపం ఎట్లా ఉండేదో తెలియదు. కానీ పండువు ⟶ పండుగు ⟶ పండుగ అనే పదానికి వ్యుత్పత్తిని ఆలోచించినప్పుడు పండు + అగు ⟶ ఫలించు, పరిపూర్ణమగు, అనుభవయోగ్యమగు అనే అర్థం తోస్తుంది. ఫలించుట కోరికల సాఫల్యానికీ, ప్రగతికీ, సుఖానుభూతికీ చిహ్నం. అందుకే 'పండుగ' అంటే కోరికలు ఫలించినవేళ, శుభవేళ, ఉత్సవవేళ అని మనం గ్రహింపవచ్చు. అదే పర్వదినం. ఆనాడు జరుపుకునే విందూ, వేడుకలు పబ్బం. ఈ దృష్టితో మన తొలి మానవుడు చీకటి నుండి వెలుతురులో కాలూనిన శుభ వేళ ఆతనికి పండుగవేళ. అట్లే ఒకానొక పుణ్యకాలంలో ఆ యా సంఘ జీవులకు విజయం చేకూరినప్పుడూ, భయకారణాలు సమసినప్పుడూ, ఆకలి తీరినప్పుడూ, ప్రగతి పథం కనిపించినప్పుడూ, వారు పరవశించి ఆనందంతో గంతులువేసి ఉంటారు. ఇట్లే ఒక ఇంటిలో ఒకడు అనుశిష్టుడైనప్పుడూ, పుత్రోత్సవం కలిగినప్పుడూ, వీరుడైన ఒకడు తన వానికి అండగా నిలిచినప్పుడూ, కన్యవివాహిత ఐనప్పుడూ ప్రత్యేకంగా ఆ యా గృహాల వారు సంతోషంతో కొన్ని వేడుకలు జరుపుకున్నారు. రానురాను ఈ వేడుకలకు కొంత విధి విధానం ఏర్పడింది. దూరపు చూపుతో లోతులను అరసి అనుభవాన్ని రంగరించుకున్న మన పూర్వులు కట్టడి చేసిన ఈ వ్యవస్థ జాతి అభ్యుదయ నిశ్శ్రేయసస్థితికి ప్రాణం పోసింది. కృతజ్ఞతాబుద్ధులైన మనవారు దేవ, ఋషి, పితృ, వీరపురుషారాధనతోపాటు ప్రకృతి ఋణాన్ని ఈగినట్లుగా ప్రకృతి పూజారూపంలో కొన్ని పండుగలు ఏర్పరచుకున్నారు. ఇట్లే రాను రాను పట్టాభిషేకోత్సవాలు, కవిజయంతులు, రాష్ట్రావతరణ దినోత్సవాలు పండుగ దినాలైనవి. మనోవికాసానికీ, విజ్ఞానానికీ పారమార్థిక చింతనకూ దోహదకారకాలైన ఈ పండుగలు జాతి సంప్రదాయపు తంతువు తెగకుండా భద్రంగా కాపాడుతూ తరాల వెంటతరాలకు ఒక వారసత్వంవలె అందిస్తున్నాయి. ఇట్లే మన తెలుగుజాతికి సయితం కొన్ని పండుగలు పోరాని చుట్టాలై మన జీవన స్రవంతిలో అంతర్వాహినులవలె ప్రవహిస్తూ మన జాతీయతకూ, సాంస్కృతిక వికాసానికీ నిలువుటద్దాలై స్థిరపడ్డాయి.

శ్రీమతి యశోదారెడ్డి

ఉ గా ది

ఇది ప్రకృతి సంబంధమైన పండుగ. అంటే చంద్ర, సూర్య, గ్రహ, ఋతు, మాసాదులకు సంబంధించిన పండుగ. ఇది సూర్యుడు భూమధ్యరేఖపై ఉండే చైత్ర శుద్ధపాడ్యమి నాటి శుభకాలం. ఈనాడే బ్రహ్మజగత్సృష్టిని ప్రారంభించినట్లు బ్రహ్మపురాణం చెబుతుంది. అంతేకాదు ఇది యుగ, దిన, మాస, వర్షారంభ కాలం అని పెద్దల నిర్ణయం. మన ప్రాచీన దేశమాన కాలం ప్రారంభమైంది కూడా ఈనాడే. చాంద్రమాన ప్రకారంగా కూడా ఈ ఉగాదికి ఎంతో ప్రాధాన్యం ఉంది. ఈ విధంగా తన ఉనికీ, మనుగడకూ కారణమైన వసంతర్తు వేళనుయుగాలకు అదిగా, సంవత్సర ప్రారంభంగా భావిస్తూ వేడుకలు జరుపుకున్నారు. పండుగ అంటే తెలుగు వారికి పారిశుద్ధ్యం ప్రధానం. అందుకే ప్రతి పండుగకు మనకు ఇల్లూ వాకిళ్ళ పారిశుద్ధ్యంతోపాటు తైలాభ్యంగన స్నానం తప్పని సరి. ఈ ఉగాది నాటి అలంకరణలో పతాకాలను ప్రధానంగా చెప్పినా మామిడాకుతోరణాలకే ప్రాచుర్యం ఎక్కువ. ఉదయం లేచింది మొదలు శుభకామనలతో తలంట్లు పోసుకుని, క్రొత్తబట్టలుకట్టుకుని, అలంకరించిన ఇంటిలో సంవత్సరాధి దేవతకు ప్రాధాన్యంఇస్తూ ఇష్టదేవతను పూజించి పచ్చడి తాగుతారు. చింతపండుపులుసు, వేపపువ్వు, బెల్లం మామిడి ముక్కలు వేసిచేసిన గొజ్జు లేక పానకానికి పచ్చడి అనిపేరు. కొందరు రుచికి ఏలకులూ, గసాలు, కుంకుమ పువ్వు, మిరియాలు వేయడం కూడా పరిపాటి. రోగోపశమన కారణంబైన ఈ పచ్చడి సుఖదుఃఖ సహనానికిప్రతీక. భోజనంలో బొబ్బట్లు (భక్షాలు లేదా పోలెలు) ముఖ్యం. సాయంకాలం పంచాంగ శ్రవణం, కవితాగోష్ఠులు, వారివారి అభిరుచుల ననుసరించి తదితరవేడుకలూ, వినోదాలు చేసుకుంటారు. పాతపోయికొత్త కొరకు ఎదురు చూసేవేళకాబట్టి ఈనాడు ఎవ్వరినీ కంట తడి పెట్టనివ్వరు. అందరూ ఉత్సాహంతో నిరాశనూ, నిస్పృహనూ వదలి కోరికలు మోసులెత్తగా కొత్తకు శుభప్రారంభం చేస్తారు. రైతులు సూర్యోదయపువేళ నాగలినిపూజించి, ఎద్దులను అలంకరించి వారివారి పొలాలల్లో అయిదు కానీ తొమ్మిది కానీ చాళ్లు దున్నుతారు. ఈ నాడు మద్య మాంసాదులకు నిషేధం ఉంది. కొన్నిపల్లెలలో గుళ్లలో ప్రత్యేక పూజలూ, ఉత్సవ విగ్రహాల ఊరేగింపులూ, హరికథాకాలక్షేపాలూ ఉంటాయి. మరికొన్ని తెలుగు పల్లెలలో సాయంకాలం కోడుకోడెలను పగ్గానకట్టి ఆ జంటలను ఊరేగింపుగా పరుగెత్తిస్తారు. ఈనాడుకొత్తకుండపెట్టి మంచినీళ్ల లేవనకుండా అడిగిన వారికి ఇచ్చే ఆచారం కొన్నిగ్రామాలల్లో ఉంది. బహుశః ఇది ప్రపాకుంభదానానికి గుర్తుకావచ్చు. కొన్ని చోట్ల పౌరాణికపు దేవతాపూజలేకాక గ్రామదేవతలకు కొబ్బరికాయనివేదన జరుగుతుంది. ఈగ్రామదేవత ప్రధానంగా ఎల్లమ్మఅయి ఉంటుంది. ఆగుడిని పూర్తిగా వేపఆకుతోనే అలంకరిస్తారు. మామిడి మండలు అక్కడక్కడ వేళ్లాడదీస్తారు. పూజారిణి వేపచీర కడుతుంది. గుగ్గిలపుపొగ ప్రధానం.

ఈ విధంగా ఎక్కువవేడికానీ అతిశీతలంకానీ కాక సర్వ జీవకోటికి ఆనందకరమైన సమయాన్ని తమవిజయానికీ, విజ్ఞానానికి ప్రతీకగా భావించి జరుపుకునే ఉత్సవదినం ఉగాది.

మ క ర స ం క్రా ం తి

సూర్యుడు ఆయా రాసులల్లో ప్రవేశించే కాలాన్ని సంక్రమణంగా భావిస్తారు. ఈ పుణ్యకాలంలో మనవారుదాన ధర్మ వ్రతోపవాస విధులు నియమించారు. అన్ని సంక్రమణాలలోనూ మకర సంక్రమణానికి ప్రాముఖ్యం ఎక్కువ. ఇది ఉత్తరాయణ పుణ్యకాలం. ప్రొద్దుకు నిలుకడ ఏర్పడేవేళ. పంటలన్నీ ఇంటికి వచ్చే కాలం. రైతు సంతోషంతో నవ్వే కాలం. అందుకే ఇది పంటల పండుగ, స్త్రీలపండుగ, ప్రకృతి సంబంధమైన పండుగ, పితృదేవతల పండుగ, సూర్యోపాసకులకు పండుగ. ఈనాడు స్నానం చేయని మానవుడు ఏడు జన్మలవరకూ నిర్ధనుడూ రోగిఅయి ఉంటాడని ధర్మసింధువు చెప్పింది. అందుకే ప్రతివారికీ తలంటు స్నానం తప్పదు. అధికారులైన వారు ఈనాడు అపిండకమైన శ్రాద్ధాన్ని నిత్య విధిగా చేస్తారు. ఈ సందర్భంలో ఉపవాసాన్ని సూచించినా సంతానవంతులైన గృహస్థులకు ఇది విధిగా చెప్పలేదు. ఈనాటిదానాలల్లో నువ్వులకు ప్రాధాన్యం ఉంది. శివమందిరంలో ఘృతాభిషేకం చేయడం ఉత్తమమైంది. అట్లే నువ్వుల నూనెతో దీపం వెలిగించి నువ్వులు కలిపిన బియ్యంతో శివపూజ చేస్తే ప్రశస్తం. ఇది మూడు రోజుల పండుగ. తొలినాడు భోగి. ఈ భోగి పండుగకు ముందురాత్రి పాతచీపురూ, చేటా, మసి గుడ్డలు మొదలైన పనికిరాని వస్తువులన్నీ సేకరిస్తారు. తెల్లవారకముందే లేచి ఈ వస్తువులతోభోగిమంటలు వేస్తారు. ఈ మంటల్లో కాలిపోయిన పనికిరాని వస్తువులు తమతో దారిద్ర్యాన్ని భస్మంచేస్తూ లక్ష్మిని కటాక్షింప చేస్తాయట. ఇంతట్లో ఆడపిల్లలు తలంట్లు పోసుకొని గలగల నవ్వుల్తో కళకళ లాడ్తూ ఒకళ్లతో ఒకళ్ల పోటీ పడుతున్నట్లు వాకిట్లో ముగ్గులు పెడ్తారు. ముగ్గుల మధ్యలో ఆవు పేడతో చేసిన గొంతెమ్మలు

(గొబ్బెమ్మలు, గురుగులు) పెడతారు. వీటిపైన గరికపెట్టి పసుపుకుంకుమలతో అలంకరిస్తారు. తరువాత పంచధాన్యాలతో రేగిపళ్ళూ, చెరుకు ముక్కలూ, పచ్చి సెనగకాయలూ, రాగి పైసలూ కలిపి పోస్తారు. ఈ గొంతెమ్మలను కడపలకు రెండు వైపులా కూడ ఉంచుతారు. ఇవి గౌరీదేవికి ప్రతీకలు. ఈనాడు సూర్యుని పేరుతో పాలు పొంగించడం విశేషం. పిడకలతో నిప్పుచేసి దానిపైన కుంకుమా పసుపుతో అలంకరించిఅయిదు దారాలు చుట్టిన గురుగులో పాలుపోసి పాలు పొంగే వరకు కాస్తారు. ఆ పొంగిన దిక్కులు ఆ కుటుంబవృద్ధికి భావి సూచకంగా స్వీకరిస్తారు కొన్ని ప్రాంతాల్లో భోగిమంటల చుట్టూ స్త్రీలూ, పిల్లలూ చప్పట్లు చరుస్తూ జానపద గేయాలూ, సంకీర్తనలూ పాడుతూ తిరగడం పరిపాటి.

ఈనాటి అలంకరణలో బంతీ చేమంతులు కలగలుపుగా ఉంటాయి. వంటల్లో నువ్వుల రొట్టెలు, నువ్వులడ్డూలు, పులగం (పొంగలి), గుమ్మడి తప్పకచేర్చిన కలెగూర ముఖ్యం. సాయంకాలం పిల్లలకు భోగిపళ్లు పోస్తారు. నువ్వూ బెల్లాలు స్నేహ మాధుర్యాలకు ప్రతీకలు. అంతేకాదు శీతాకాలంలో ఉష్ణకారకమై బలవర్ధకంగా కూడ ఉంటాయి. రెండవ రోజు సంక్రాంతి అరిసెలు వండుకుంటారు. కొందరు సంక్రాంతి బొమ్మల కొలువు పెడ్తారు. ఈ కొలువులో సావిత్రీ పూజకు ప్రాధాన్యం ఎక్కువ. ఈమె మంచి వరుణ్ణి ఇస్తుందట. ఈ బొమ్మల కొలువు విజ్ఞానానికీ, అలంకరణకూ, కళాభిరుచికీ సంకేతమై మన జాతీయ జీవన విధానాన్ని చాటుతుంది. ఈనాడు కొందరు పుట్టింటి క్షేమాన్ని కోరి కాకి పిడుచలు పెడ్తారు. ఆడబిడ్డలూ, అల్లుళ్లూ పుట్టింటికి వచ్చి కట్నాలూ కానుకలూ తీసుకుంటారు. కొన్నిచోట్ల కొత్తపెళ్లికూతుళ్ల కలశరూపంలో గౌరీ నోము నోచుకుంటారు ముత్తైదువులకు రవికె గుడ్డలూ గాజులూ వాయనంగా ఇవ్వడం ఆచారం. నెల్లూరులో దీన్ని కొందరు పెద్దల పండుగ అంటూ పితృ పూజలు చేస్తారట మూడవరోజు కరిపండుగ అంటే కనుమ. కొన్ని జాతులవారు. పసుపుపచ్చని బట్టలు కట్టి బంధుమిత్రులను కలుసుకుంటారు. ఈనాడు పూర్తిగా ఆట విడుపు రోజు. అంటే పని పాటులు చేయని రోజు బాలసంతాలూ, బుడ బుక్కలూ, దాసర్లూ, దొమ్మర్లూ వారి వారి కళలనూ, నృత్యాలనూ ప్రదర్శిస్తూ వారికి రావలసిన ధాన్యాన్ని భిక్షరూపంలో తీసుకుంటారు. అన్నింటికన్నా గంగిరెద్దుల ఆట ముఖ్యం. సాయంకాలం పూర్తిగా పశువులకు సంబంధమైన పండుగ. కోడెల ఊరేగింపులూ, బండ్లదరుములూ, కోడి పందేలూ, పొట్టేళ్ల పోర్లూ, కుస్తీలూ ముఖ్యం. హైదరాబాదులో గాలి పటాలు ఎగరవేస్తారు. కొందరికి మద్య మాంసాదులు తప్పవు. పొలాల్లో 'పొలి' పేరుతో పొంగలి చల్లుతారు. దృష్టి పరిహారార్థం గుమ్మడికాయ కొడ్తారు. ఈ పండుగను కొన్ని ప్రాంతాల్లో మూడు కాక నాల్గు రోజులు జరుపుతారు. ఈ నాల్గవనాటి పండుగకు ముక్కనుమ అని పేరు. ఇది గోపూజా ప్రధానమైన దినం. పూర్వం శివుడు జనులందరూ ప్రతినిత్యం అభ్యంగన స్నానంచేస్తూ నెలకొక్కసారి భోజనం చేయవలసిందిగా చాటుమంటూ తన వాహనమైన నందికేశ్వరునితో చెప్పినాడట. పాపం ఆ బసవన్న దానికి వ్యతిరేకంగా ప్రకటించినాడట. అందుకు కోపించిన శివుడు ఏరువాక నాటినుండి భూమిదున్నుతూ అధికంగా పంట పండించడానికి రైతులకు తోడుపడమంటూ బసవన్నను శిక్షించినాడు. శివుని కోపంతో తమకు సాగుబడిలో ఉపకారం చేస్తున్న బసవన్నకు కృతజ్ఞతా చిహ్నంగా ఆ జాతిని పూజిస్తూ ఈనాడు ఉత్సవం జరుపుకుంటారు కోస్తా ప్రాంతీయులు. ఈ విధంగా ఇహపరాలకు నిచ్చెనవేస్తూ ఉత్సాహాన్నీ, ఉల్లాసాన్నీ ఇచ్చే పండుగ ఈ సంక్రాంతి.

దీ పా వ ళి

ఒక విధంగా చూస్తే ఈ దీపావళిని కూడా గ్రహ నక్షత్రాలకు సంబంధించిన పండుగ అనే చెప్పవచ్చు. ఇది ప్రధానంగా రెండు రోజుల పండుగ – మొదటి రోజు నరక చతుర్దశి. లోక కంటకుడైన నరకాసురసంహారం శ్రీకృష్ణునిచే ఈనాడు జరిగిన కారణంతో ఇది నరక చతుర్దశి అయిందట. ఇట్లే నరకాధిపతిఐన యమ ప్రాధాన్యాన్ని పురస్కరించుకొని కూడా ఈ పేరు స్థిరపడినట్లున్నది. ఈనాడు 'యమాయనమః యమం తర్పయామి' అంటూ తిలమిశ్రితమైన అంజలిని నరకం రాకుండా దేవ పితృ తీర్థాలల్లో దక్షిణాభిముఖంగా విడిచిపెట్టవలెనంటూ ధర్మ సింధుసారం చెబుతుంది. ఈనాటి ప్రదోష కాలంలో ప్రాకార, ఉద్యాన వీధుల్లో, గుడిగోపురాలల్లో దీపాలు వెలిగించవలెనంటూ నిర్ణయ సింధువు సూచించింది. నరకం అంటే సుఖంలేనిచోటు, చీకటి ప్రాంతం. చలిగా చిమ్మచీకట్లు నిండిన ప్రాంతంలో మానవుడు వెలుతురు సాధనాన్ని కనుగొని దానికి ప్రతీకగా దీపాలు వెలిగించి ఉంటాడు. అందుకే ఈనాటికీ నువ్వుల కట్టెలను మోపుగా కట్టి వెలిగించి ఆ కాలే కొనవులను వాకిట్లో గుండ్రంగా తిప్పుతారు. దీనివల్ల పితృ దేవతలకు మార్గం చూపినట్లవుతుందనే నమ్మకం ఉంది. కొన్ని ప్రాంతాలల్లో స్త్రీలూ, పురుషులూ చేటా, తప్పెటలు కొడ్తూ గ్రామాల

నుండి 'దరిద్రపు పెద్దమ్మ'ను పారదోలి రాత్రి దీపాలతో స్వాగతం పలికి ఆహ్వానిస్తారు. ముత్తైదువులూ, కన్యలు ఈనాడు తమ భర్తలకూ, అన్నదమ్ములకూ తలంటి మంగళ లక్ష్మికి హారతులిస్తారు. తెలంగాణంలో ఈ పండుగకి ఆడ బిడ్డలూ అల్లుళ్లూ పుట్టింటికి వస్తారు. ఈ ప్రాంతంలో సేమియా పాయసం చేస్తారు. సూర్యుడు మేషరాశిని దాటికాని కన్యారాశిలో ప్రవేశించలేడు. ఈ రాశిలో ఉన్నంత సేపూ కటికచీకటే. ఇది కుజసంబంధమైన రాశి. నరకదైత్యుని ప్రియురాలు చతుర్దశి. చీకటి ఘనమే నరకనామక దైత్యుడుగా ముడివడి పౌరాణికపు గాథతో కలిసి నరక చతుర్దశి అయింది.

రెండవరోజు దీపావళి. ఈనాటి ఉదయం నేరేడూ, జువ్వీ, మామిడీ, మర్రి, అత్తిచెట్ల బెరడువేసిన నీళ్లతో స్నానం చేస్తే ఆరోగ్యం వర్ధిల్లుతుందట. గృహదేవతార్చనతోపాటు అరటిస్తంబాల అలంకరణలూ, బంతిపువ్వుల దండలూ, మామిడి తోరణాలూ తప్పనిసరి. సాయంకాలం ఇంటిని దీపాలతో అలంకరిస్తారు. పూజలో లక్ష్మి పూజ ప్రధానం. తెలంగాణంలోఇది కోడండ్ల పండుగ. కొత్తగా పెళ్లైన కోడలికి అత్త చీరలు పెడుతుంది. రైతు కుటుంబాల వారు కులాచారంగా వచ్చే కేదారగౌరీనోమును నోముతూ కొత్త కోడలిచేత తాలిసారి విధి విధానాలతో నోమిస్తారు. ఈ వ్రతాన్ని ఎంతో నిష్ఠతో, కటిక ఉపవాసం చేస్తూ గోధూళి వేళ నోముకుంటారు. ఈ అమావాస్యనాడు చిల్లిగింజకూడ బయటకు పోకూడదంటారు. మనముంగిట్లో వెలిగే దీపపు ప్రమిదెను ఎవరైనా ఎత్తుకు పోతా రేమో అంటూపసిపిల్లలు కట్టు కావలికాస్తారు. దాంతో లక్ష్మి నడిచి వెళ్లతుందట నిజానికి ఇది పిల్లల పండుగ. బాణాసంచాలతో, టపాకాయలతో దీపపు కాంతులతో మిరుమిట్లు గొలిపే ఉత్సవం దీపావళి. మూడవనాటి బలి పాడ్యమికి అంత ప్రచారం లేదు.

విజయదశమి

విజయ సూచకాలైన పండుగలలో ఇది ప్రధానమైన పండుగ. శ్రవణానక్షత్రంతో కలసిన ఆశ్వీయుజ శుద్ధ దశమికి 'విజయా' అనే సంకేతం ఉంది. అందుకే ఇది విజయదశమి ఐంది. ఇది మూడురోజుల పండుగ. (1) దుర్గాష్టమి, (2) మహర్నవమి, (3) విజయదశమి. దుర్గాష్టమినాడు సరస్వతీ దేవి పూజకు ప్రాధాన్యం ఉంది. ఇది తెలంగాణంలో పువ్వుల పండుగా, కళాప్రదర్శన వేళ అని చెప్పవచ్చు. ఇదే బతుకమ్మ పండుగ. బతుకమ్మ అంటే గౌరమ్మ, స్త్రీల జీవితానికే ఆధారమైన ముత్తైదువుతనాన్నికాపాడే గౌరిదేవి ఈమె. ఈమెను బొడ్డెమ్మ, గొబ్బెమ్మ అంటారు. బొడ్డె→ కుప్ప. కుప్పబోసినపువ్వుల తల్లి. పసుపూ కుంకుమల తల్లి. బొడ్డున ఉన్న అమ్మ. పువ్వు లన్నిటినీ ఎంతో మెలకువ ప్రదర్శిస్తూ △ పిరమిడ్ ఆకారంలోపేర్చి ఆ పువ్వులకుచ్చెన నడిబొడ్డులోకాని, శిఖరంలోకాని గౌరమ్మను అమరుస్తారు. ఈపువ్వుల పళ్లెరాన్ని వాకిట్లో ఉంచిచుట్టుగా స్త్రీలూ, పిల్లలూ చేరి పాటలు పాడుతూ చప్పట్లుచరిచి (గొబ్బి) ఆడి ప్రతి ఇంటి నుండి ఈపువ్వులతల్లిని తీసుకొని ఊరేగిస్తూ నదిలోకానీ, చెరువులోకానీ ఉద్వాసన చెబుతారు. ఈనాడు తొమ్మిది తీరుల సద్దులు అంటే చక్కెరకలిపిన వేరువేరు ధాన్యపు పిండ్లు ముఖ్యమైన నైవేద్యము. స్త్రీలు ఎంతో సంబరంతో పెట్టెలో ఉన్న నగలూ పట్టుచీరలూ అన్నీ ఈనాడు ధరిస్తారు.

మహర్నవమి

మహాలయ అమావాస్యతరువాత ప్రారంభమైన దేవీనవరాత్రోత్సవం ఈనాడు సమాప్తమౌతుంది. మహిషాసురమర్దని దాల్చిన తొమ్మిది అవతారాల ప్రాశస్త్య ప్రకటనం జరుగుతుంది. ఇది గృహసంబంధి ఐన ఉత్సవం కాక ఆలయాలల్లో జరిగే సమష్టి పూజా విధానం. ఇందులో సహస్రార్చన, దేవీసప్తశతీ హవనం, కలశస్థాపన, అంకురారోహణ, అగ్ని ప్రతిష్ఠాపన, చతుష్షష్టి యోగినీవాస్తుపురుషారాధన, క్షేత్రపాలకపూజ, దీపాలంకారారాధన, లక్షకుంభార్చనలు జరుగుతాయి. ఈపూజ సాత్విక, రాజస, తామస భేదాలతో మూడు విధాలు. శాక్తేయులు వామాచార పద్ధతి అనుసరించి మద్యమాంసరక్తతర్పణలు చేస్తారు. గుగ్గిలపు ధూపం తప్పనిసరి. రాత్రి హరికథలూ, పురాణకాలక్షేపాలూ, నాటకప్రదర్శనలూ జరుగుతాయి. ఇవన్నీసామాన్యులకు ఉత్సవ కారణాలు.

ఈనాడు క్షత్రియులూ, కార్మికులూ తమతమ ఆయుధాలనూ, పనిముట్లనూ పూజిస్తారు. ఛత్రచామరాది రాజచిహ్నలతోపాటు వాహనమైన అశ్వపూజకూడా ముఖ్యమని అగ్ని పురాణంపేర్కొన్నది. అందుకే ఈనాడు సైకిళ్లూ, మోటార్లు, రిక్షాలు, ఎద్దుబండ్లూ అన్నీ పూవులతో అలంకరింపబడి కనబడ్తాయి. దశమి - దశరా - దసరా - పది పాపాలను పోగొట్టు దినం. ఈనాడే విజయనామకుడైన పాండవమధ్యముడు విజయాన్నిసాధించినాడట. అట్లే శ్రీరాముడు రావణాసుర సంహారం చేసినాడు. భగీరథుడు దివి నుండి గంగను భువికి తెచ్చింది కూడా ఈనాడేనట. ఈరోజు సకుటుంబ క్షేమం

కొరకు జయవిజయులతో కూడిన అపరాజితాదేవిని పూజించ వలెనని అగ్ని పురాణం పేర్కొన్నది. ఈనాడు జనులందరూ గ్రామం పొలిమేరలో ఈశాన్య దిక్కున ఉన్న శమీ వృక్షాన్ని పూజిస్తారు. అక్కడ వాస్తుపూజ, దిక్పాల పూజలు జరుగుతాయి. ఈ పూజానంతరం అమంగళహారిగా 'శమీశమయతే పాపం' అనే శ్లోకాన్ని పఠిస్తారు. రాజులు శత్రుమూర్తిని శస్త్రంతో భేదిస్తే, సామాన్యులు శమీ శాఖలను కోసి ఆకు దుల్చి తెస్తారు. అదే ఈనాడు ఒకరికి ఒకరు అనురాగంతో ఇచ్చే జమ్మి (బంగారు). పల్లెటూళ్లలో రచ్చ కట్టలవద్ద భూ, ధన లక్ష్మి విగ్రహాలకు గ్రామపెద్ద సమక్షంలో జంతు బలి జరుగుతుంది. సాయంకాలం పొలిమేరలు దాటి జమ్మి ఆకు తెచ్చిన భర్తలకు భార్యలు ముసిముసి నవ్వులతో హారతులివ్వడం ఇంకా ప్రచారంలో ఉంది.

తెలంగాణంలో సూర్యోదయానికి పూర్వం పాలపిట్టను చూసే ఆచారం ఉంది. మన తెలుగువారి పూర్వపు విజయ ప్రస్థానాలకు చిహ్నంగా విద్యార్థులు సింగిణీలు పట్టి 'జయీభవ, విజయీభవ' అంటూ సంపన్నుల ఇండ్లనుండి ధన, ధాన్యాలు సేకరించడం నిలిచింది. మద్య మాంసాదులకు విందూ విలాసాదులకు కొదువ ఉండదు.

జయంతులు

వినాయక చతుర్థి - శైవవైష్ణవసామాన్యంగా జరిపే పండుగలల్లో ఇదిఒకటి. ఈ వినాయకుడు విఘ్నవిరోధి, గణాధిపతి, విద్యాధిపతి, సస్యాధిపతి, ప్రధాన క్షేత్రపతి, భూతపతి. ఇది అనాది కల్పిత భావన. ఇతడు ప్రాణులకు హితాన్ని బోధించేవాడు. దుర్మార్గులనూ, విఘ్నాలనూ, నిరోధించేవాడు. అందుకే మనందరికీ ఆరాధ్యుడు. ఖగోళశాస్త్రం ప్రకారం గణపతి ఒక నక్షత్ర సమూహానికి మూలచిహ్నం అన్నారు. ఏది ఎట్లున్నా ఈ గణపతి పూజమాత్రం ఋగ్వేద కాలంనుంచే ఉంది. వేదాలల్లో ఈతడు మహా మేదావిగా, కవిగా, ఇంద్రరూపిగా గోచరిస్తాడు. రానురాను ఈ భావనకు రూప పరికల్పన జరిగి గజముఖుడూ, వక్రతుండుడూ, ఏక దంతుడూ, చతుర్భుజుడూ, లంబోదరుడు, మూషికవాహనుడుగా స్థిరపడ్డాడు. ఈయన భార్యలు బుద్ధీ, సిద్ధులనేవారు. పార్వతీ పరమేశ్వరుల సంతానం ఐన ఈ వెంకయ్యకు క్షేమ, లాభ అని పిల్లలున్నారు.

ఈ దేవతను భాద్రపద శుద్ధ చవితినాడు అర్చిస్తారు. ఆనాడు అభ్యంగన స్నానం చేసి బంకమట్టితో చేసిన విగ్రహాన్ని పీఠంమీద పెట్టి ఆ ఋతువులో దొరికే బిల్వ, తులసి, నేరేడు, మారేడు ఉత్తరేణి, జిల్లేడు, రావి మొదలైన ఆకులతో అడవి పువ్వులతో అలంకరిస్తారు. తామరాకుపైన బియ్యం పోసి, విగ్రహాన్ని ఉంచి ఆవాహన చేస్తారు. పాలవెల్లి, ఉండ్రాళ్ల పాయసం, చలిమిడి ఈనాటి విశేషం. ఈ పూజ మూడు, అయిదు, తొమ్మిది రోజులు చేసి ఉద్వాసన చెబుతారు. ప్రతినిత్యం హరికథలూ, విద్వద్గోష్ఠులూ, సాంస్కృతిక కార్యక్రమాలు జరుపుతారు. పూజావసరంలో పుస్తకాలు ఉంచడం పరిపాటి. ఇది గృహ సంబంధీ, సాముహిక సంబంధీ ఐన పండుగ. నిజానికి మానవ పరిణామ దశలో గజాకృతిని ఒక భాగంగా స్వీకరిస్తూ అవతార పరిణామానికి ముందు బుద్ధి వికాసానికీ, పంటల పరిరక్షణకూ, ఉపకరించే, బుద్ధీ సిద్ధులూ ఒక చోట చేరిన విశిష్టశక్తి రూప ఉపాసన ఇది అని చెప్పవచ్చు. మొదలు ఈ విఘ్నవిరోధి బ్రహ్మ స్వరూపి. రాను రాను శైవ వైష్ణవ ప్రాధాన్యంతో విఘ్నేశ్వర కల్పన జరిగింది. విఘ్నవిరోధి, ఓంకారమూర్తి ఐన ఈ గణపతిపూజ మనకు ఉభయతారకం.

శ్రీరామనవమి

ఇది ఆంధ్రులకు ఉత్సవ కారణం. గృహ పూజకన్నా సామూహిక ఉత్సవమే ప్రధానం. చైత్ర శుక్ల నవమినాడు పురుషోత్తముడైన శ్రీరామచంద్రుడుపుట్టినాడు. తెలుగు వారికి సీతా రాములు తల్లీ దండ్రులు. ఆయన నడవడి మనకు ఆదర్శం. అందుకే ఆయన పుట్టినరోజు మనకు పండుగరోజు. ఈనాడు స్నానాది విధుల తరువాత ధ్వజ పతాకాదిశోభిత మంటపంలో రామ పంచాయతనం అంటే సీతా రామ లక్ష్మణ భరత శత్రుఘ్నులూ ఆంజనేయులను ఉంచి పూజించవలె. స్తోత్ర, పాఠ, జప, భజన, సంకీర్తనలతో, గీత వాద్య వినోదాలతో రాత్రివెళ్ల బుచ్చవలె. సీతా రామ కల్యాణోత్సవం, పట్టాభిషేకోత్సవం కూడా జరుపుతారు. వడపప్పు పానకాలు తప్పని నైవేద్యాలు.

కృష్ణాష్టమి - శ్రీకృష్ణ జయంతి

దుష్టశిక్షణ శిష్టరక్షణార్థం శ్రీహరి శ్రీకృష్ణుడుగా దేవకీ గర్భంలోపుట్టి, నందగోపుని ఇంట యశోదా శిశువుగా పెరిగి, మానవాతీతమైన ప్రజ్ఞతో, రాచకీయచాతుర్యంతో, బాహు

బలంతో, తపశ్శక్తితో అనితరసాధ్యులైన రాజులను జయించి ఆశ్రితులను కాపాడినాడు. అందుకే చిన్ని కృష్ణయ్య తెలుగు వారికి ఇష్టదైవం. ఆయన పుట్టినరోజు పండుగ రోజు. ఈ సందర్భపు వేడుకలల్లో ఉట్లుకొట్టే బాలక్రీడా విశేషం ప్రధానమైంది. ఇట్లే ఈనాడు హనుమజ్జయంతి, వ్యాసపూర్ణిమ, బుద్ధజయంతులే కాక ఆయా ప్రాంతాల్లో మత ప్రవక్తలూ, పీరులూ, కవులూ, భక్తులూ, మొదలైన వారి పుట్టిన దినాలు పండుగలూ, పర్వ దినాలుగా మారుతున్నాయి.

శివరాత్రి

ఇది శివలింగోద్భవ పుణ్యకాలం. అందుకే పర్వదినం. శివునికి సంకేతం లింగంకాగా ఆ లింగోద్భవ కాలం ఒక విధంగా శైవ జయంతి అని చెప్పవచ్చు. మాఘ బహుళ చతుర్థశినాడు ఉపవాసం చేస్తూ చేసే శివపూజ అనంత పుణ్యదాయిఐ జన్మ జన్మాల పాపాలను పోగొడుతుందట. ఉదయంస్నానం చేసి, ఉపవాసం చేస్తూ రాత్రి జాగరణం చేసి, తెల్లవారి తిరిగి స్నానం చేసి సంకల్పం చెప్పుకుని మాతృకాన్యాసాలతో మంత్రార్చన చేసి, పంచామృతస్నాన, ఫల, పుష్ప, ధూప దీపాదులతో లింగార్చన చేయవలెనని విధి. కాని సామాన్య జనానీకం ఉపవాసం చేసి సాయంకాలం శివాలయానికి వెళ్లి అభిషేకం చేసి తీర్థంతీసుకొని ఇంటికి వచ్చి ఉప్పులేని ఆహారం అంటే పేలపిండి, గెనుసుగడ్డ, పండ్లు తింటారు. రాత్రిళ్లు హరికథలతో పురాణ కాలక్షేపంతో గడుపుతారు. శివ పారమ్య ప్రతి పాదకాలైన కథా కాలక్షేపం చేయడం పరిపాటి.

ఆషాఢశుద్ధఏకాదశి

ఈనాడు శ్రీమహావిష్ణువు శేషతల్పం మీద నిద్రించేరోజు. వర్షర్తువు ప్రారంభాన్ని సూచించే దక్షిణాయనపు వేళ. జనులందరూ విందులూ, వినోదాలూవదిలి పనిలో మునుగవలసిన కాలం. అందుకే ఈనాడు నియమంతో ఉపవాసంచేస్తూ, జాగరణపురాత్రిని నృత్తగీత వినోదాలతో గడుపవలెననే ఏర్పాటుంది. కాని జనావళి ఉపవాసంచేస్తూ విష్ణు నామసంకీర్తనం చేస్తారు. ఈనాడు నిద్రించిన స్వామి తిరిగి కార్తిక ఏకాదశి నాటికి మేల్కొంటాడు. అందుకే దీనికి ఉత్థాన ఏకాదశి అని పేరు. ఆషాఢశుద్ధ ఏకాదశికి తొలి ఏకాదశి అనీ, పెద్దేకాదశి అనీ, వైకుంఠ ఏకాదశి అనీ పేర్లున్నాయి.

ప్రకృతి సంబంధాలైన పండుగలలో రథసప్తమి, ఏరువాక పున్నమి, శ్రావణ పూర్ణిమ, మంటెడ్ల అమావాస్యలు చెప్పుకోదగ్గవి. ప్రాచీనకాలంలో ఇంద్రోత్సవ దినమైన పౌర్ణమి ఈనాడు యజ్ఞోపవీతధారణకు ముఖ్యమైంది. అందుకే పల్లెటూళ్లలో జంధ్యాలపున్నం అంటారు. 'యేనబద్ధోబలీరాజా దానవేంద్రో మహాబలః । తేన తామభిబధ్నామి రక్షే మాచల మాచల' అనే మంత్రంచెబుతూ రక్షాబంధం చేయవలసిందిగా ధర్మసింధువు చెప్పింది. ఉత్తరాదివారికే పరిమితమైన ఈ ఆచారం ఈనాడు తెలుగు వారిలో కూడా ప్రబలుతూ అన్నా చెల్లెండ్ర బాంధవ్యాన్ని గట్టిపరుస్తూఉంది.

కామునిపండుగ

ఇది ఋతుసంబంధమైన పండుగ. అందరి కండ్లపండుగ ఐన పండువెన్నెలా, వసంతమాసం కలిసినప్పుడూ జనులు ఆనందంపట్టలేక అప్పుడే విచ్చిన మోదుగు పూవుల రంగులతో వసంతం చల్లుకొని ఉంటారు. రానురాను శైవ. వైష్ణవ ప్రభావంతో దేవతాకమైన పండుగగా మారి ఇది కామదహనవేళ అనీ శ్రీకృష్ణుడు హోలికా అనే రాక్షసిని చంపినరోజు అనీ భావిస్తూ ఆ దుష్టశక్తుల పీడవిరగడకు ఉల్లాసంచూపుతూ చేసే కోలాహలం. కాముడు కాలినభస్మం పంటలకు క్షేమకరమట. బాలగ్రహాదిపీడలు తొలుగుతాయి అనేనమ్మకం ఉంది. కామదహనం తరువాత రంగులు చల్లుకుంటారు. రాత్రి కోలాటలతో, స్త్రీలపాటలతో, వింతవేషాలతో, బూతు వినోదాలతో గడుపుతారు. ఈనాటి వింత వేషాలల్లో ఎలుగు బంటి వేషం ప్రధానం.

నాగులచవితి (నాగపంచమి)

ఇది సర్ప దేవతాకమైన పండుగ. ఇది స్త్రీల పండుగ. పిల్లల పండుగ. ఈ పండుగను కొందరు కార్తిక శుద్ధ చవితి నాడూ, మరికొందరు శ్రావణశుద్ధ పంచమినాడు పాటిస్తారు. ఈనాటిగృహాలంకరణంలో పుట్ట మన్నుతో కానీ, గంధంతో కానీ నాగ ఆకృతులను గోడ ప్రక్కలకు(విడుపులకు) గీయడం ప్రధానం. స్త్రీలు అభ్యంగన స్నానంచేసి ఉపవసించి పాలు పుట్టలో పోసి, చలిమిడి నివేదిస్తారు. తెలంగాణా ప్రాంతంలో సంతానం లేని స్త్రీలు నాగపడగ రూపంలో ఉంగరం చేతి వ్రేలికి పెట్టుకొని, నాగ చిహ్నలతో నేసిన పసుపు పచ్చచీర కట్టి ఈనాడు నాగులను పూజిస్తే సంతానం కలుగుతుందనే నమ్మకం ఉంది. ప్రతి గుడి ఆవరణలో రావి వేప చెట్లక్రింద ఈ నాగదేవతా విగ్రహాలు తప్పకుండా ఉంటాయి. ఈపండుగ నాడు కర్షకులు పొలాల్లో పనిచేయరు. పిల్లలు కొబ్బరి కుడుకలకు రంధ్రాలు చేసి చీపురు పుల్లలు అడ్డంగా పెట్టి దారాలు కట్టి కుడుకలల్లో పేలాలు పోసి త్రిప్పుతూ ఆడుకుంటారు.

స్త్రీల వ్రతాలూ, నోములూ

ఇవన్నీ స్త్రీల మాంగల్య రక్షణకొరకో, ఉత్తమ వీర లాభం కొరకో, సంతానం కొరకో, ధన ధాన్య సమృద్ధి కొరకో ఏర్పరుప బడ్డాయి. ఇవి సాధారణంగా ఇంటి పనులతో సతమతంఅయ్యే వారి ఉల్లాసం కోసం, కల్పింపబడి ఉంటాయి. ప్రతినోమూ, వ్రతానికి పేరంటం ముఖ్యం. పేరంటాలకోసం, గృహిణి ఇంటినీ, తననూ అలంకరించుకుని కళకళలాడుతూ నలుగురితో కాలక్షేపం చేయగలుగుతుంది. ఈ వ్రతాలు సహనానికీ, కళాపోషణకూ కలుపుగోలుతనానికి ప్రతీకలు. ఈ నోముల్లో కొన్ని అనువత్సరికాలూ, బహువార్షికాలూ, ఏకవార్షికాలూ ఉన్నాయి. కన్నెతులసి నోము, చిట్టిబొట్టు నోము, మంగళగౌర, కేదారగౌరి, వరలక్ష్మి, బొమ్మలనోము, అట్లతదియ మొదలైనవి. వృక్ష పూజలన్నిటిలో తులసీ పూజ ముఖ్యం. తులసి సర్వరోగనివారిణి. అందుకే ఈ మొక్కను దేవతగా చేసి నిత్యార్చనలో ఉంచినారు. ప్రతి దేవతలందరికి ఈ తులసి ఆరాధ్య దైవకం. ఈ వ్రతాల్ని స్త్రీలు ఇహపర సాధకంగా భావించి జరుపు కుంటారు. లక్ష్మీనారాయణులే ఈ తులసీ స్థిత దేవతలు.

గృహ సంబంధమైన పండుగలు

పెండ్లి, సీమంతం, నామకరణం, అన్నప్రాశనం, కేశ ఖండనం, ఉపనయనం, శ్రీకారం, ఇట్లే కన్య తొలిసారి రజస్వల ఐనప్పుడూ, బిడ్డ పుట్టిన రోజులూ, షష్టిపూర్తులూ, పండుగలు. తెలంగాణంలో వివాహితులకు ఒడిబియ్యం పోయడం, శ్రావణపట్టి పెట్టడంకూడా వేడుకలే. అట్లే వేశ్యలకు 'ముకురవీక్షం' పెండ్లి వంటి ఒక తంతు ఉంది. పితృశ్రాద్ధాలు బంధువుల పంక్తి భోజనానికి తోరణాలు. అట్లే ఆడపిల్లలకు తొలిసారి చీరకట్టించి నప్పుడూ, ముక్కు చెవులూ కుట్టించినప్పుడూ గృహప్రవేశం చేసినప్పుడూ పబ్బాలు చేసుకుంటారు.

దేవాలయంలో ఉత్సవాలు

పర్వదినాల్లో జాతరలు, కళ్యాణోత్సవాలు, రథోత్సవాలు ప్రభలు, సప్తాహాలు, సంతర్పణలు పండుగ దినాలు. ఇట్లే కొలుపులూ, బోనాలూ, తీర్థాలు, సంబరాలూ పండుగలే. ఈ విధంగా మనకు పండుగలు పబ్బాలు మన నమ్మకాలకూ, ఆచార వ్యవహారాలకూ, మన భావనకు, ఆస్తికతకూ, ఆరోగ్యసూత్రాలకూ, ప్రకృతి ప్రభావాలకూ, సకల సంస్కృతికీ ప్రతీకలని చెప్పవచ్చు. *



దేశభక్తి

దేశమును ప్రేమించుమన్నా
మంచిఅన్నది పెంచుమన్నా
వొట్టిమాటలు కట్టిపెట్టోయ్!
గట్టి మేల్ తలపెట్టవోయ్!

పాడిపంటలు పొంగిపొర్లే
దారిలో నువు పాటుపడవోయ్;
తిండికలిగితె కండకలదోయ్,
కండగలవాడేను మనిషోయ్!

యీసురోమని మనుషులుంటే
దేశమేగతి బాగుపడునోయ్ ?
జల్దుకొని కళలెల్ల నేర్చుకు
దేశిసరుకులు నించవోయ్!

అన్నిదేశాల్ క్రమ్మవలెనోయ్
దేశిసరుకుల నమ్మవలెనోయ్!
డబ్బుతేలేనట్టి నరులకు
కీర్తిసంపద లబ్బవోయ్!

వెనకచూచిన కార్యమేమోయ్ ?
మంచిగతమున కొంచెమేనోయ్!
మందగించక ముందు అడుగేయ్!
వెనకపడితే వెనకెనోయ్!

పూను స్పర్ధను విద్యలందే
వైరములు వాణిజ్యమందే;
వ్యర్థకలహం పెంచబోకోయ్
కత్తివైరం కాల్చవోయ్!

దేశాభిమానం నాకు కద్దని
వొట్టిగొప్పలు చెప్పుకోకోయ్
పూని యేదైనాను వొకమేల్
కూర్చి జనులకు చూపవోయ్!

గురజాడ అప్పారావు

ఓర్వలేమిపిశాచి, దేశం
మూలుగులు పీల్చే సెనోయ్!
ఒరులమేలుకు సంతసిస్తూ
ఐకమత్యం నేర్చవోయ్!

పరుల కలిమికి పొర్లియేడ్చే
పాపికెక్కడ సుఖం కద్దోయ్!
ఒకరి మేల్ తన మేలనెంచే
నేర్పరికి మేల్‌కొల్లలోయ్!

స్వంతలాభం కొంత మానుకు
పొరుగువాడికి తోడుపడవోయ్!
దేశమంటే మట్టికాదోయ్
దేశమంటే మనుషులోయ్!

చెట్టపట్టాల్ పట్టుకుని
దేశస్థులంతా నడవవలెనోయ్
అన్నదమ్ముల వలెను జాతులు
మతములన్నీ మెలగవలెనోయ్

మతంవేరైతేను యేమోయ్?
మనసులొకటై మనుషులుంటే
జాతమన్నది లేచిపెరిగీ
లోకమున రాణించునోయ్!

దేశమనియెడి దొడ్డవృక్షం
ప్రేమలను పూలెత్తవలెనోయ్
నరులచెమటను తడిసిమూలం
ధనం పంటలు పండవలెనోయ్!

ఆకులందున అణగిమణగీ
కవిత కోకిల పలకవలెనోయ్
పలుకులను విని' దేశమందభి
మానములు మొలకెత్త వలెనోయ్!

తెలుగు వారి సాంఘికజీవనం ఆచార వ్యవహారాలు

శ్రీమతి నాయని కృష్ణకుమారి

తాను పుట్టిన దగ్గరనుండీ ఈ క్షణం వరకూ వస్తూన్న పరిణామంతో కూడిన సంఘంయొక్క చరిత్రే సాంఘిక చరిత్ర. సంఘం అంటే కేవలం మనుష్య సమాహారం అని చెప్పడానికి వీలుకాదు. ఒక సంతలోనో, సినిమాలోనో ఒక సభలోనో తాత్కాలికంగా చేరి మళ్ళీ ఒకరికొకరు కాకుండా విడిపోయే మనుష్యుల సమూహం సంఘం అని పిలిపించుకోదు. ఒకరికొకరు పరస్పరం సహాయం చేసుకోవాలనీ, తోడుగా జీవితం నడపాలనీ, ఒకరివల్ల మరొకరు సుఖసంపాదనం చేయాలని నిర్ణయించుకుని నివసించే సమూహమే సంఘం. ఈ దృష్టితో జీవించే వ్యక్తులు తమ చుట్టూ స్వేచ్ఛా వలయాన్ని నిర్మించుకుంటారు. ఈ వలయం ఆనాటి మతం, ఆర్థికత, రాజకీయం, మానవ జీవిత విధానం, మొదలైన విషయాలవల్ల ఏర్పడే వలయం. వాళ్ళు ఏ పరిస్థితుల్లోనూ ఈ వలయపు పరిధిని దాటి బయటకు రావడానికి ఇచ్ఛగించరు. తాము ఆ వలయంలో పరస్పర సహకారాపేక్షతో ఒకటిగా కూడి, మళ్ళీ తమలో తాము బలమైన వ్యక్తిత్వ నిర్మాణం చేసుకుని జీవిస్తుంటారు. అందువల్ల ఒక సంఘం యొక్క అలవాట్లు, ఆచారాలు నియతాలై ఒక నిర్ణీత పద్ధతిలో క్రమపరిణామం చెందుతూ కనిపిస్తుంటాయి.

ఆదిమ మనుష్యుడు ఇట్లా సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడం ఎప్పుడు మొదలైంది అని ప్రశ్నించుకుంటే లభించే సమాధానం కుతూహలజనకంగా ఉంటుంది. అతడు సంస్కృతి పథంలో పయనించిన ప్రస్థానాన్ని మూడు దశలుగా విభజించడానికి వీలుంది. అందులో మొదటిది ఆటవికత (Savagery) రెండవది మోటు జీవితం (Barbarism) మూడవది నాగరకత (Civilization).

ఆటవికత : అడవుల్లో, గుహల్లో, చెట్లమీద నివసించే ఆనాటి మానవుడు క్రూర మృగాలతో ఘోర యుద్ధాలు చేసేవాడు. పండ్లూ దుంపలూ ఆకులూ వేళ్లూ తినేవాడు. తాను చంపిన మృగ మాంసాన్ని తనకు ఆహారంగా అమర్చుకునేవాడు. శీతల బాధ శరీరానికి సోకకుండా సహజంగానే శరీరమంతా రోమ కవచం ఉండేది. అప్పుడప్పుడే మాట్లాడడం, మాటల ద్వారా భావ వ్యక్తీకరణ చెయ్యడం అనే ప్రక్రియా, దీనికి మౌలిక కారణమైన వివేచనాశక్తీ, మనుష్యుణ్ణి అతని చుట్టూ పెరుగుతున్న జంతు ప్రపంచాన్నుండి వేరు చేయసాగింది. ఈ రకమైన స్థితిలో తొలి మనిషి కొన్ని వేల యేండ్లు ఉన్నట్లుగా నృశాస్త్ర వేత్తలు చెప్తుంటారు. ప్రస్తుతం

ఆటువంటి వాళ్లు ఎక్కడో కాని లేరు. వాళ్లకు సంఘమూ, నియమాలూ, వాటికి కట్టుబడి ఉండడం తెలీదు. వాళ్లు గుంపులు కట్టి తిరిగినా అవి కేవలం జంతువులు కట్టిన గుంపుల్లాంటివి. అనగా అవి మనుష్య సమూహాలే కాని సంఘాలు కావు. అయితే ముందు ముందు ఏర్పడబోయే సంఘ స్వరూపం లీలగా, బీజప్రాయంగా, ఆ గుంపుల్లో అంతర్నిహితంగా ఉన్నదని చెప్పకుండా ఉండలేము. ఒక స్త్రీలగుంపు ఒక నాయకుడికే చెందాలనీ, ఒక గుంపులో మనుష్యులంతా కలిసి సంపాదించిన మృగాలు ముందుగా నాయకుడికే నివేదింపబడాలని నిర్ణయింపబడటం ఒక రకమైన సాంఘికాచారంగానే పరిగణించటానికి వీలుంది. అయితే ఈ కట్టడి నాయకుడి బలంవల్ల కలిగే భయంతో ఏర్పడ్డదే గాని, పరస్పరావగాహనవల్ల కలిగిన ఆలోచనలతో ఏర్పడ్డది గాదు. అందువల్ల దాన్ని సంఘనియమం అని చెప్పడానికి కుదరదు.

2. మోటు జీవితం : మొదటి దశనుండి ఈ దశకు మనుష్యుడు మారడానికి ముఖ్య కారణం 'నిప్పు'. సాంఘికమైన ప్రతిపత్తికీ, మానవ జాతి సంస్కృతిపథంలో పయనించడానికీ, మానవుడుకి సంబంధించిన సర్వవిధాలైన పురోభివృద్ధికీ, మౌలిక కారణం నిప్పు. అందువల్లనే అతడు సృష్టించిన దేవతలు కూడా అగ్నిముఖులు కావటం తటస్థించింది. నిప్పును వాడుకోవడంతో పాటు జలచరాల్ని ఆహారంగా గ్రహించడం కూడా అతనికి సంబంధించిన సంస్కృతి చరిత్రకు గట్టి పునాదుల్నితయారుచేసి పెట్టింది. జలచరాన్ని ఆహారంగా స్వీకరించడం నేర్చుకున్న మనిషి, అడవులు వదిలి, నదీతీరాలనూ, సముద్ర తీరాలనూ ఆశ్రయించాడు. తనకు ఎక్కువగా అందుబాటులో ఉండే నీటి ప్రాముఖ్యాన్ని గుర్తించగలిగాడు. ఆటవిక జీవనాన్నుండి వ్యావసాయిక జీవనం వైపు తన పురోగమనాన్ని సాగించాడు. ఆ విధంగా తీరాల వెంబడి మానవ సంఘాలు విస్తరింపసాగాయి. సింధు, నైలు, యూఫ్రటిస్, టైగ్రిస్ నదీతీరాల వంటివి నాగరతకు ఆలవాలాలు కాసాగాయి. ఆటవిక దశలో, బలిష్టమైన జంతువుల్ని గుదియలతో చంపవలసి వచ్చేది. అదే మనిషి రెండవ దశలో కొంత కౌశలాన్నీ, లక్ష్యశుద్ధినీ పెంచుకుని దూరంగా ఉన్న జంతువును చంపడానికి విల్లంబుల్ని సృష్టించుకో గలిగాడు. ఈ స్థితిలో మొదలైందే మూడవదశ అయిన నాగరకత.

3. నాగరకత : ఈ దశలోనే మనుష్యుడు భావాన్ని సాహిత్యంగానూ, పలుకును సంగీతంగానూ, గీతను చిత్రలేఖనం గానూ, శరీర శ్రమను శిల్పాదికాలుగానూ మలచడం నేర్చుకున్నాడు. ఇవే కళలనిపించుకున్నాయి. ఈ కళలు ఎప్పటి కప్పుడు సమకాలిక సంఘ పరిస్థితుల్ని ప్రతిబింబిస్తూ వాటి మీద వ్యాఖ్యానాలు చేస్తూ, అవసరమైతే వాటిని సరిదిద్దుతూ ఉండడం చేత, ఇవి మానవుడికి మహత్తర సందేశ హారిణులు కాగలిగాయి.

ఆదర్శవాదుల దృష్టిలో కళ అనేది మనుష్యుడి ఆదర్శాన్ని కొలిచే సాధనం. ఈ ఆదర్శంలో అంతా వాస్తవమే ఉండాలనిలేదు. ఈ కళల పుట్టుకా, వికాసమూ, చివరకు నశింపుకూడా, సమాజంతో పట్టింపు లేకుండా తీర్చి దిద్దబడాలని వెనక కాలంలో కోరుకుంటుండేవారు. అందువల్ల కళల ధ్యేయం, కేవలం కళా స్వరూపాన్ని నిర్దుష్టంగా సర్వాంగ సుందరంగా, తీర్చి దిద్దడానికి మాత్రమే అనుకుంటుండేవారు. కాని అందువల్ల కళ మానవ ప్రయోజనాన్ని సాధించలేదు. నిజానికి ఏ కళయినా దాని అంతరమైన నిర్మాణ సూత్రాల మీద మాత్రమే ఆధారపడి అధ్యయనం చేస్తే సరిపోదు. కళ, తప్పనిసరిగా సామాజిక పాత్రను నిర్వహించి తీరుతుంది. ఆ పాత్రను అర్థం చేసుకోవడానికి, సమకాలిక సంఘం విధానాన్ని అర్థం చేసుకోవాలి. ఎంత మనం కాదనుకున్నా కళారూపంలో సామాజిక చైతన్యం నిండి ఉండకతప్పదు. దానిలో గతితార్కికత ఉంది. సృష్టి ఉద్భవించిన నాటినుండీ, ప్రకృతిలో ఏ రకమైన గతి తార్కికతా, అవసర వస్తువరణమూ (Natural Selection) అంతర్లీనంగా ఉన్నాయో, మనుష్యుడు సృష్టించుకున్న కళల్లో కూడా అవి ఉండకతప్పలేదు. అనగా అతిప్రాచీన కాలానికి చెందిన ఏ కళారూపాన్ని చేపట్టినా మనకు అర్థం చేసుకోవాలన్న తృష్ణా, ఓపికా ఉంటే, అవి సమకాలిక సమాజ చైతన్యాన్నే అందిస్తూ ఉంటాయి. అందువలన కళలెప్పుడూ భూతకాలపు విచిత్ర ప్రపంచంలోనికి మనల్ని ఆహ్వానించే ప్రవేశ ద్వారాలు.

ఈ మూడు దశల్లో మనుష్యుడు కళల్లో తనకు లొంగని సృష్టి రహస్యాలకు, ప్రకృతినో, మరొక శక్తినో, అధినేతగా చేసి ఆ శక్తి చుట్టూ ఊహల్ని అల్లి తొలి మతానికి రూపకల్పనం చేసుకోగలిగాడు. ఈ స్థితిలో పుట్టినదే మానవుడి తొలి సంఘం. ఆ సంఘానికి చెందిన న్యాయాలూ, ఆ సంఘాన్ని నిర్వచించి చెప్పే ఆచార వ్యవహారాలూ అన్నీ అతను సృష్టించుకున్న కళారూపాల్లో ఒదిగి మన దాకా రాగలిగాయి.

సాంఘిక చరిత్ర అనేది కేవలం కళారూపాలలోనే కాక, మనం ఈనాటికీ పాటిస్తున్న కొన్ని ఆచారాల ద్వారాకూడా విదితమౌతుంది. ఈ ఆచారాలను, అవి పుట్టిన నాటినుండీ ఈనాటివరకూ నశించిపోకుండా కాపాడుతూ మనకు అందిస్తున్న జీవవాహిక మనిషే! మనిషి అవలంబించే ఆచారాలలో మార్పు లేకపోలేదు. ఇక్కడ మార్పు అంటే అడ్డదిడ్డమైన మార్పు కాదు. అది ప్రాథమికావస్థనుండి సంకీర్ణావస్థకు చేరుకునే పరిణామం. ఇటువంటి పరిణామానికి కూడా లొంగకుండా, కొన్నిఆచారాలు స్థిరంగా ఉండిపోతాయి. వాటిని ఆచరించే వారు కూడా తాము ఎందుకు ఆచరిస్తున్నామో అనే ఆలోచనకు లోనుకాకుండా గతానుగతికంగా వాటిని గ్రహిస్తుంటారు. నిజానికి ఇటువంటి ఆచారాల వలననే మనకు, మరుగున పడి పోయిన పురాతన సంఘం చరిత్ర లభ్యమౌతుంది.

ఒక సాంఘిక చరిత్ర అంటే, ఒక సంఘంలో ప్రత్యేక కాలానికి సంబంధించి నిర్ణయింపబడే మత, రాజకీయ, ఆర్థిక, సంఘ చరిత్రం.

మనుష్యుడు నిర్మించే కళారూపాల వలనా, పాటించే ఆచారాల వలనా ప్రాచీన సంఘ స్వరూపమూ, దానికి గల అలవాట్లూ, మత, రాజకీయ, ఆర్థిక, వ్యక్తి, సంఘ స్థితిగతులూ, అధునాతన ప్రపంచానికి వెల్లడి అవుతుంటాయి.

ఈనాడు, అర్థమెరుగకుండా మనం పాటించే ఎన్నో మూఢాచారాలే, వెనుకటి సాంఘిక చరిత్రను తవ్వి పోసే పరికరాలు.

మనం ఈనాటికీ పాటిస్తున్న ఆచారాలు వెలువరించే సంఘ చరిత్ర ఎలా ఉంటుందో దిఙ్మాత్రంగానైనా చూపించడం ఈ వ్యాస ధ్యేయం.

(i) **మతాచారాలు :** మన సంఘంలో నేడు పాతుకు పోయిన రకరకాల ఆచారాలను నిశితంగా పరిశీలిస్తే, ప్రాచీన మానవ సంఘ జీవన విధానాన్ని రూపొందింపవచ్చు. ఈనాడు, అర్థమెరుగకుండా, మూఢంగా మనం పాటించే ఎన్నో మతాచారాల వెనక ప్రాచీన చరిత్ర నిక్షిప్తమై ఉంది. ఈనాటి మత సంబంధ ఆచారాలలో కొన్ని :

1. ముడుపు కట్టడం; తల నీలాలివ్వడం.
2. దేవి ముందు నిమ్మకాయ కోయడం. గృహ ప్రవేశ సమయాన ఇంటి వాకిట గుమ్మడికాయను పగుల గొట్టడం.
3. ప్రసూతి గృహం ముందు వాకిలికి చెప్పులు, ఉల్లి పాయలు, కలబంద మట్టలు మొదలైనవి ఉంచడం.
4. చిన్న పిల్లలకు తాయెత్తులు, రక్షరేకులు కట్టడం, దిష్టితియ్యడం
5. వివాహ సమయంలో పెండ్లికూతురు నడుముకు తాడు బిగించడం, గళ సూత్రధారణ. క్రిస్టియన్లలో వివాహచిహ్నంగా ఉంగరం ధరించడం, గాంధర్వ వివాహమైతే మాలికాధారణ.
6. వ్యక్తి మరణించినప్పుడు ఖననం చేయవలసి వస్తే, శవాన్ని బోర్లగిలవేసి మన్నుకప్పడం, ఇంట్లో మర ణిస్తే ముహూర్తం మంచిది కానప్పుడు, గోడ పగల గొట్టి ఆ వివరం నుండి శవాన్ని తీసుకుపోవడం. ఇల్లు పాడు పెట్టడం, మూడవ రోజున పాలు పోయడం; ఇంకా అప్పుడు పాటించే రకరకాల శ్రాద్ధక్రియలు.
7. ఎన్నో శకునాలను పాటించడం—పాలపిట్ట పలికితే శుభం. పైడికంటి జంట కూస్తే శుభం. నక్క కుడినుంచి యెడమకు పోతే శుభం. అందుకు వ్యతి రేకమైతే అశుభం. పాము అడ్డమైనా పిల్లి ఎదురు వచ్చినా అశుభం. బల్లి పలికితే శుభం. బల్లి శరీ రాంగాలమీద పడితే ఎన్నో శుభాశుభాలు.

ఇటువంటి ఆచారాలు ఎన్నిటికో వివరణలను వెతికి కనుక్కోవడం ద్వారా, ప్రాచీన సంఘ స్వరూపాన్ని వివిధ కోణాలలో నిర్మించడానికి వీలున్నది.

మతమన్నది మనుష్యుడి ఊహల నుండి రూపు చెంది ప్రత్యేకంగా విశిష్టంగా ఏర్పడుతున్న తొలి కాలాన, ఆ మత స్వరూపం ఆసక్తిదాయకంగా ఉండేది. కేవలం తన ఊహకు అందని ప్రకృతి శక్తుల విజృంభణ, తన కళ్లముందు జరిగే జనన మరణాలు, తొలి మనిషిని ఆలోచనా ధీరుణ్ణిచేసి మత సృష్టికి కారణాలు కాగలిగాయి. అప్పుడు అతని ఊహల్లో జనించేది అతీత మానవశక్తి. ఈ అతీత శక్తికీ, మరణించిన ఆత్మకూ లంకెపెట్టి ఆ ఆత్మనే అద్భుత శక్తిగా భావించి దాన్ని ఆరాధించడం మొదలు పెట్టాడు ఆదిమ మానవుడు. ఆ దశే మానవ మత ప్రస్థానంలో ఆత్మారాధన దశ. ఈ దశలో ఆత్మ తనకు చెరుపు చేస్తుందని బ్రతికి ఉన్నవాళ్లను తన వైపుకు ఆకర్షించుకుంటుందనీ, మనుష్యుడు భయపడి భయోద్వేగంతోనే ఆత్మారాధన (Animism) ప్రారంభించాడు.

ఈ ఆత్మకు ప్రత్యేక రూపంలేదు. చెట్టులనూ పుట్టలనూ ఇది ఆశ్రయించుకుని ఉంటుంది. ఒకప్పుడు పక్షిగానో, పాము గానో, పురుగుగానో ఉండవచ్చు. ఈనాటికి మనం వేప చెట్టుకూ, రావిచెట్టుకూ ప్రదక్షణలు చెయ్యడం, పుట్టల్లో పాలు పొయ్యడం ఈ దశావశేషాలే. అప్పుడే జనించిన ప్రాణిని ఈ రకమైన ఆత్మశక్తి ఆకర్షించడానికి ప్రయత్నిస్తుందనీ, వీలయితే ఈ లోకంలో ఉంచకుండా పంపి ఆ ఆత్మను తనతో తీసుకుపోతుందనే భయం అప్పటి మనిషి మనస్సులో జనించడం సహజం. అందువల్ల పురిటి ఇంటి లోపలికి ఏ శక్తి ప్రవేశించడానికి వీలు లేని విధంగా, వాకిట ముళ్లకంప, పాత చెప్పులు, ఊదర మొదలైనవన్నీ ఉంచి పరిరక్షించే ఆచారం ఉత్పన్నమైంది. ఆ శక్తి పురుగు రూపంలో రావచ్చుననే కథ ఎన్నెమ్మ కథగా ప్రచారమైంది. అంతటితో తృప్తిలేక, దీనికి బాలగ్రహంగా స్థానం కల్పింపబడి, పురాణ కథల్లో సప్త మాతృకలతో అభేదం సాధించబడ్డది. ఇటువంటి శక్తుల్ని లొంగదీసుకునే రజ్జు తంత్రం (Chord Magic) - ఒకటి వాడుకలోకి వచ్చింది. పిల్లలకు తాయెత్తులు కట్టడం, ఒక పచ్చని తాడు కట్టి, దాన్ని విప్పి, వంటి మీద దిగదుడిచి, పచ్చని చెట్ల మీద వెయ్యడం మొదలైన ఇప్పటి ఆచారాలన్నీ ఒకనాటి సంఘంలో ఉన్న ఈ రజ్జు తంత్రం ప్రాధాన్యంవల్ల ఏర్పడినవే. జబ్బుగా ఉన్న వాళ్ల శరీరాలనుండి రోగాలను తరిమి వెయ్యడానికి, ఒక వ్యక్తిని మరో వ్యక్తికి లోబడేట్లు చెయ్యడానికి ఈ రజ్జు తంత్రం - ఉపయోగింపబడేది. ఇదే కొన్నిచోట్ల పెళ్లికూతురి నడుముకు బంధించే తాడుగానూ, మరికొన్నిచోట్ల మాలికగానూ, లేదా ఉంగరంగానూ, కని పిస్తుంది. మౌలికంగా ఇందులో నిక్షిప్తమైనది, స్త్రీని పురుషుడికి లొంగేటట్లుగా చేసే రజ్జు తంత్రమే. ఆత్మారాధన దశలోనే, ఆత్మ శక్తిని అదుపులో ఉంచుకోవడానికి, మంత్ర కలాపం, తాంత్రిక పద్ధతి (Magic & Sorcery) ఏర్పడ్డది. ఆత్మలను ఆకర్షించడం, ప్రీతుల్ని చెయ్యడం, శక్తిని తగ్గించడం, దూరంగా తరిమి కొట్టడం వంటి వన్నీ ఈ తాంత్రిక పద్ధతివల్ల సాధ్యమైనాయి. అంటే అప్పటికే ఆత్మలు రెండు రకాలుగా విభజింపబడ్డాయి. అందులో మొదటిది, తమకు మేలు చేసే తమ పూర్వీకుల ఆత్మలు. రెండవది కీడు చేసే పిశాచప్రాయాలైన ఆత్మలు. ఈ రెండవది ఆత్మారాధన దశలో నుండి ఉద్భవించిన పిశాచ రూపకల్పన (Demon-Cult); ఈ పిశాచ ప్రాయాలైన ఆత్మల్ని అదుపులో ఉంచు కోవడానికి మంత్ర చర్య తాంత్రికత, అవసరం. కావలసి వచ్చింది. వాటి అవశేషాలే ఈనాటికి ఉన్న తాయెత్తులూ, విభూతి, రక్షరేకలు మొదలైన ఆచార విశేషాలు.

ఆత్మారాధన దశలోనే, ఒక వ్యక్తి మరణించగానే ఆశరీరం నుండి బయటికి పోయిన ఆత్మ తిరిగి తిరిగీ, తన పాత ఇంటికి రావాలని చూస్తుందనీ, తన వాళ్లతో సంబంధా లుంచుకుని వాళ్లకు ఇబ్బంది కలిగిస్తుందని ఆనాటి మానవుడు నమ్మాడు. అటువంటిది జరగకుండా కట్టుదిట్టాలు చేసుకునే వాడు. శవాన్ని రుద్రభూమికి తీసుకువెళ్లే దారిలో ఏడుచోట్ల దింపడంవల్ల, ఆ ప్రేతం, పరాకుపడి తన తొలి నివాసాన్ని కనుక్కోలేకపోయే ప్రమాదం ఉంది. ఖననం చేసేటప్పుడు. శవాన్ని బోర్లా ఉంచడంవల్ల, ఆత్మపైకి వచ్చే వీలులేకుండా పోతుంది. ఇల్లుపాడు పెట్టడంవల్లా, గోడలకు వివరాలు చేసి శవాన్ని తీసుకుపోవడం వల్లా, ఇంటిని ఆ ప్రేతం కనుక్కునే వీలులేకుండా పోతుంది ఈ విధంగా, ఈనాడు మనం పాటించే ఆచారాల వెనక ఒక నాటి మత పరమైన సాంఘిక చరిత్ర అవగతమౌతున్నది.

ఇక మనం పాటించే శకునాలను పరిశీలిస్తే అవి చాలా వరకు పిల్లి, పాము, బల్లి, నక్క, పాలపిట్ట, గూబ మొదలైన తిర్యక్కుల గమనం మీదా, అరుపుల మీదా, ఆధారపడి కనిపిస్తుంటాయి. ప్రాచీన మానవ సంఘ చరిత్రలో, జంతువులకు ప్రాధాన్యమిస్తూ వాటిని కులదైవాలుగా పూజించిన ప్రస్థానం ఒకటిఉంది. ఆ జంతువులు వంశ మూలకాలూ, విస్తర కారకాలున్నూ అయిన కుల దేవతలు. ఆ జంతువుల్లో ఆ వంశాల మూలశక్తి నిహితమై ఉంటుందని ప్రాచీన మానవుడు నమ్మేవాడు. అందువల్ల వాటిని పూజించడం వాటి పరంగా తనకు తాను కొన్ని ఆంక్షలు విధించుకోవడం చేసే వాడు. అటువంటి ఆంక్షలూ నియమాలూ కల్పించినవే ఈ శకునాలుగా నిర్ణయించవచ్చు. వీటివల్ల, జంతుపూజా ప్రాధాన్యం వహించిన ఒకనాటి సాంఘిక చరిత్ర అవగతం కాగలదు. ఈ రకంగా మనం ఈనాడు పాటించే మతాచారాల వెనకా, విధుల వెనకా ఎంతో ప్రాచీన సాంఘిక చరిత్ర దాగి ఉంది.

సాంఘికాచారాలు: సంఘంలో ప్రముఖంగా కనిపించే అంశం స్త్రీ పురుషుల మధ్య నెలకొనే సంబంధం. ఈ అంశం చుట్టూ అనాది నుండీ ఎన్నో ఆచారాలు అల్లుకొనిపోయి కనబడు తుంటాయి. ప్రాచీన మానవుడికి మూడవదశలో సాంఘిక వ్యవస్థతో పాటు కుటుంబ వ్యవస్థకూడా ఏర్పడ్డదని చెప్పవచ్చు. ఒక గుంపులో ఉన్న ఒక స్త్రీ ఆ గుంపుకు చెందిన పురుష

లందరి సొత్తు అనీ, అదే విధంగా పురుషుడు కూడా స్త్రీలందరి సొత్తు అనీ నిర్ణయించే ఆచారం అతి ప్రాథమికమైన ఆచారం. ఇది నిజానికి ఆటవిక దశలో ఏర్పడిన ఆచారమైనా దీని ప్రభావం మనిషి మోటుతనపు దశను దాటి నాగరకదశలో అడుగుపెట్టిన నాడు కూడా అతని జీవితంలో కనిపిస్తూనే ఉంది. అందుకు తార్కాణంగా ప్రాచీన కార్యాలయిన రామాయణ భారతాల్లో ఎన్నో పాత్రల్ని చూపించవచ్చు. ఒక పురుషుడికి ఒక స్త్రీ, ఒక స్త్రీకి ఒకే పురుషుడు అనే సాంఘిక నియమం కట్టుదిట్టంగా ఆచరింప బడడానికి ముందు, ఒక స్త్రీకి ఎందరో పురుషులు, ఒక పురుషునికి ఎందరో స్త్రీలు అనే ద్రవస్థితిలో ఉన్న కుటుంబ వ్యవస్థ ఉండి ఉండాలి. ఆనాటి సాంఘిక న్యాయం అదే అనగా ఇప్పటి కుటుంబంలాంటి కుటుంబం ఏర్పడకముందు వాడుకలో ఉన్న ఆచార వ్యవహారాలవి. వీటివలన ఆనాటి సంఘ స్వరూపం తన్మూలంగా కుటుంబ జీవన పద్ధతి చక్కగా మనకు విదితం కాగలవు. భారతంలో ద్రౌపది పాత్ర, ఉద్దాలకుని భార్య పాత్ర, మాధవి పాత్ర, రామాయణంలో తార పాత్ర ఈ ఆచారానికి చక్కని తార్కాణాలు.

రామాయణంలో దశరథునికి మూడువందల పైచిలుకు భార్యలు. భారతంలో ధృతరాష్ట్రుడు కూడా బహు భార్యకుడే. అన్న భార్య మమతను తమ్ముడు బృహస్పతి ఆశించి ఆవిణ్ణి బలాత్కరించి పొందగలిగాడు. ఇవన్నీ ఆనాటి సాంఘిక న్యాయాలు. ఇప్పటి కుటుంబంలాంటి కుటుంబం ఏర్పడక ముందు నెలకొని ఉన్న సాంఘికాచారాలు.

ఇట్లా సంఘ వ్యవస్థ ఏర్పడుతున్న తొలికాలంలో అన్న దమ్ముడూ అప్పచెల్లెలు - భార్యా భర్తలుగా ఉండడం తప్పు కాదు. మనకు పురాణాల్లో కనిపించే యమ యమీ వివాహకథ వంటిదిందుకు తార్కాణం. బైబిల్‌లోని ఆదామ్ అవ్వలు తోబుట్టువులు. ప్రాచీన గ్రీకుగాథల్లో కూడా ఇటువంటి కథలు లెక్కలేనన్ని.

ఒక వ్యక్తికి, చుట్టూ ఉన్న బంధువులతో ఎన్నో రకాల బంధుత్వాలు కల్పింపవచ్చు. మొదటి దశలో, ఒక వ్యక్తి అన్నలు, తమ్ములు, పినతండ్రి, పెదతండ్రి కొడుకులు, మేనత్త మేనమామ కొడుకులు. అందరూ ఒక తరం వారన్న కారణం చేత వీరందరూ అన్నదమ్ములుగా భావింపబడేవారు. అదే విధంగా, అక్కలు, చెల్లెళ్లు, పినతండ్రి, పెదతండ్రి కూతుళ్లు, మేనత్త మేనమామ కూతుళ్లూ అప్పచెల్లెళ్లుగా భావింప బడేవారు. వీరందరూ రక్త సంబంధం కలవారు కావడంచేత, పరస్పర వివాహ యోగ్యులుగా ఆమోదింపబడే వారు. అనగా రక్త సంబంధం కలిగిన ఏ స్త్రీ పురుషుడైనా ఒక తరానికి చెందిన వారైతే వారు వివాహ మాడవచ్చు. ఈ సాంఘిక న్యాయం మనకు ఎబ్బెట్టుగా కనిపించవచ్చు. కాని ఇది ఒకనాటి ఆచారం. దీనినుండి ఉద్భవించి మనకు ఇప్పటికీ ఆమోద యోగ్యంగా కనిపించేదే, మనం గౌరవిస్తున్న మేనరికం. మేనరికంలో మనం ఒక తరానికి చెందిన అప్పచెల్లెళ్ల బిడ్డలతో అన్న దమ్ముల బిడ్డలను వివాహ యోగ్యులుగా అంగీకరిస్తున్నాము. కాని అన్నదమ్ముల బిడ్డల మధ్యా, అలాగే అప్పచెల్లెళ్ళ బిడ్డల మధ్యా ఈ సంబంధాన్ని ఊహించనైనా లేము, అది మహాపాపం. ప్రాచీనాచారంలో ఒక భాగం, ఈనాటికి, ఒక సంఘంలో అంగీకార యోగ్యమైన ఆచారంగా మారింది. ఇక్కడ ఒక సంఘం అని ప్రత్యేకించడానికి కారణం ఉంది. ఇదే ప్రాచీనాచారం వల్ల నొమాడిక్ జాతులలో అన్నదమ్ముల బిడ్డల మధ్య వివాహం అంగీకార యోగ్యం. అలాగే అప్పచెల్లెళ్ల బిడ్డల మధ్య కూడా. కాని మనకు అంగీకారమైన మేనరికం, వాళ్లకు చాలా తప్పు. ఆ సంఘంలో ఆచారం మన సాంఘికాచారం కంటే భిన్నంగా ఉంది. అయినా రెండూ ఒక ప్రాచీన సాంఘికాచారం యొక్క రెండు భాగాలుగా మనం సులువుగా గుర్తింపవచ్చు.

రానురాను ప్రాచీన సాంఘిక వ్యవస్థలో చాలా మార్పులు రావడం కనిపిస్తుంది. అప్పచెల్లెల్లూ, అన్నదమ్ముళ్లూ ఒకే బిడ్డకు తల్లిదండ్రులు కావడానికి వీలు లేదనే నిర్ణయం వచ్చింది. అంతేకాక రక్త సంబంధం కలవారు, లేదా ఒకే గోత్రం కలవారు పరస్పర వివాహ యోగ్యులు కారన్న నియమం పటిష్టం కావొచ్చింది. ఈనాటికీ ఉత్తర హిందు స్థానంలో మేనరికం దూష్యం. రక్త సంబంధం కలిగిన వివాహాలు ఆమోదయోగ్యాలు కావు. మనలో కూడా సగోత్ర వివాహాలు కానీ, ఒకే ఇంటిపేరు కలవారి మధ్య వివాహాలు కానీ దూష్యాలు.

మరో ఉదాహరణను గ్రహిద్దాం : హైందవులందరూ బొట్టుకు పాధాన్యమిస్తున్నారు. అది రక్త వర్ణశోభితమై, స్త్రీలు విధిగా ధరించవలసిన చిహ్నమై, ఆచారాలలో, స్థిరపడ్డది. దీని వెనుక ఉన్న సాంఘిక సత్యం ఏమిటి ? రక్తవర్ణంతో కూడిన ఈ చిహ్నం రక్తానికి ప్రతీక. రక్తంలో ఆత్మశక్తి నిహితమైఉంటుంది. అది జీవ లక్షణానికి కూడా ప్రతీక. స్త్రీలకు సంబంధించిన రజోరక్తం సఫలతకు

(Fertility) ప్రతీక. స్త్రీ నుదుట కుంకుమ గుర్తు ఆవిడకు గల సంతానోత్పత్తి శక్తిని సూచిస్తుంది. అది కన్య నుదుట ఉన్నా, వివాహిత నుదుట ఉన్నా, ఆవిడకు గల సఫలతా శక్తిని వెల్లడి చేయడానికి మాత్రమే. అందువలననే హైందవ సమాజంలో విధవలకు, అనగా వివాహ యోగ్యత లేదని శాస్త్రాలు నిషేధించిన స్త్రీలకు, ఈ చిహ్నాన్ని ధరించే అర్హతలేదు. అనగా వారికి సంతానవతులయ్యే అవకాశం లేదని ఖచ్చితంగా చెప్పడం జరిగింది. ఈ కుంకుమను, నుదుట ధరించినా పాపిటలో చేర్చినా ఆంతర్యం ఒకటే. రానురాను, కుంకుమ ఏ రంగులోనైనా ఉండే అలంకార వస్తువుగా రూపు చెందింది. అయినా అది వెనుకటి ప్రతిపత్తిని బట్టి యిప్పటికీ సౌభాగ్య చిహ్నమే.

ఇట్లా ఈనాటి సాంఘిక వ్యవస్థలలో స్థిరపడ్డకొన్ని ఆచారాలు ప్రాచీన కాలంలోని ఏ సాంఘిక న్యాయాన్ని బట్టి రూపు చెందాయో వివరించవచ్చు.

ఆర్థికపరమైన ఆచారాలు : ఆయా ఋతువుల్ని బట్టి వచ్చే పంటను వినియోగించుకోవడంతో మనలో ఓ ఆచారం ఉంటుంది. ఉదాహరణకు సంక్రాంతి సమయాన ఇంటికి చేరిన కొత్త బియ్యంతో, కొత్తగా అప్పుడే వచ్చిన బెల్లం కలిపి పొంగలి దేవుడికి పెట్టి, తర్వాత వాటిని వినియోగించడం. అట్లాగే స్త్రీలు వేసవిలో మామిడి పళ్లు, మల్లెపూలు తొలిసారి ఉపయోగించ బోయే ముందు ముత్తయిదువుల్ని పిలిచి వారికిచ్చిగాని వాటిని అనుభవించకుండా ఉండడం.

ఇటువంటిదే పార్వతీపురం ప్రాంతంలో ఉన్న గిరిజనుల సాంఘికాచారాలతో సరిపోలుతుంది. ఈ గిరిజనులు తెలుగు వారే. ఈ ప్రాంతాలలో ద్రావిడ కుటుంబానికి చెందిన కొండభాష మాట్లాడే వారు కూడా ఉన్నారు. వీళ్లలో, కంది గాని, కొణ్ణంగి (వరి) గాని, ఇప్పపూలు గాని, మామిడిగాని, తొలి పంటను పండగ చేసుకోందే ఎవరూ అనుభవించకూడదు. అట్లాచేస్తే వాళ్ల పశువుల్ని చిరతపులులెత్తుకు పోతాయని నమ్మకం ఉంది. ఎవడికి వాడు అందింది దొరకబుచ్చుకోకుండా, అందరూ సమానంగా అనుభవించే అవకాశాన్ని ఈ పండగలు కల్పించేవి. వీళ్ల సాంఘికచరిత్రలో పండగకు పర్యాయపదం 'కొత్త' – కందికొత్త, కొణ్ణంగి కొత్త, మామిడి కొత్త, ఇప్పకొత్త అనేవి వీళ్ల పండుగలు.

వెనక రోజుల్లో ఈ పంటలేవీ వీళ్ల సేద్యం చేసి సాధించేవిగా లేవు. ప్రకృతి సిద్ధంగా ఫలించే ఈ పంటల్ని నలుగురికీ తెలివిడి అయ్యే అవకాశాన్ని కల్పించుకుని అందరూ కలిసి అనుభవించే వీలును కల్పించుకోవడంలో ఆర్థికదృష్టి కనిపిస్తుంది. అటు వంటిదే మనలో మరో ఆచారం ఉంది. బయట ఎక్కడైనా గుమ్మడి పాదుకు కాయలుంటే, వాటిని ఎవరూ కోసుకుని ఇంటికి తీసుకుపోగూడదు. అవి యెవరికి చెందుతాయో వారే అనుభవించాలి. వాటికి చుట్టూ మనుగులు లేకపోయినా, రక్షణ లేకపోయినా వాటినెవరూ తస్కరించకూడదు. దీనికి విఘాతం కలిగించిన వాడికి దరిద్రం చుట్టుకుంటుందని ఒక నమ్మకం ఉంది. ఇక్కడా ఆర్థిక కారణమే. దీనికి ప్రత్యామ్నాయంగా, కాయలు తస్కరించేవాడు తీగె దగ్గర పదో, అయిదో పైసలు విడిచి పోవడం కద్దు. ఈ చర్య వాణ్ణి హక్కుదారులుగా చేస్తుంది గాని, దొంగను చేయదు.

రాజకీయపరమైన ఆచారాలు : దైవపూజ చేసేటప్పుడు శుభకార్యాలు నిర్వహించేటప్పుడు, వ్రతాదికాలు జరిపేటప్పుడు గణపతి పూజచేసే ఆచారం అందరిలోనూ ఉంది. గణపతిని విఘ్ననాశకుడు అనడం కంటే విఘ్న కారకుడు అనడమే మొదట మొదట పటిష్ఠంగా మనకు కనిపిస్తుంది. భక్తులు ఆయన్ని విఘ్నరాజు అని స్తుతించి, విఘ్నాలు కలిగించకుండా కాపాడమని ప్రార్థించేవారు. ఈ దేవుడి ఆకారాన్ని విశ్లేషిస్తే, ఏదో ఒక ఆటవిక సమూహానికి, ఇతడు నాయకుడుగా కనిపిస్తాడు. చేతిలో ఉండే పాశాంకుశాలు, ఏనుగుల వేటకుపయోగించే సాధనాలు. ఏనుగు తల ఈ దేవుడికి తలగా ఏర్పడడం ఈ ఆటవిక నాయకుడి గుంపు చిహ్నం 'ఏనుగు' అనే విషయాన్ని నిర్ధారిస్తుంది. ఈ రకంగా గుంపులకు నాయకులుగా తయారైన ఆటవికులు, ఆర్య సమాజం దృష్టిలో చులకన అవడం సహజమే. కాని ఒక కాలాన మిక్కిలి పటిష్ఠమైన రాజకీయ స్థానాన్ని ఆక్రమించిన గణపతిని సమకాలీన సంఘం నిరసించే వీలు కుదరలేదు. నిర్లక్ష్యం చేయడానికి కూడా వీలులేని ఈ గుంపు నాయకుడు ఆర్యదేవతా చక్రంలో స్థానాన్ని బలవంతగానే ఒడిసి పుచ్చుకోవడం సంభవించింది. అందుకే భక్తుల పూజకు సంబంధించిన ఆచారాలలో ఈ దేవుడికి తొలి పూజ లభించడం, ఈయన్ని విఘ్నరాజు అని కొలవడం స్థిరీకరింపబడింది.

ఇట్లా ఎన్నో రకాలైన ఉదాహరణలను చూపిస్తూ గతకాలపు మత, సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు ఆచారాల రూపంలో సంక్షిప్తీకరింపబడి ఈనాటికీ మన మధ్య బ్రతికే ఉన్నాయని నిర్ధారించవచ్చు.

నేటి ఆచారాలను పరిశీలించి, అవి యిచ్చే సూచనల వల్ల, పొరపాట్లు రాని విధంగా, ప్రాచీన సాంఘిక చరిత్రను నిర్మించుకోవలసి ఉంది.

ఇంత విపులమైన చర్చ అనంతరం, మనం ఈనాడు అర్ధరహితంగా భావిస్తూ కూడా, ఆచరించడం మానని ఎన్నో ఆచారాల వెనకా, విధుల మాటున, ఒకనాటి సాంఘిక స్వరూపం దాగి ఉంటుందనీ, దానికి నిశ్చితమైన రూపాన్ని ఇవ్వడానికి మనం మన ఆచార వ్యవహారాలను కూడా పరిశీలన విషయాలుగా, గ్రహించవలసి ఉంటుందనీ నిర్ణయించ వచ్చును.

* * *



జానపద కళలు

ఎల్లోరా

ప్రజల మధ్యనే స్వతస్సిద్ధంగా పుట్టి ప్రవర్ధమాన మయిన కళారూపాలు అవడంవల్లనే వాటికి జానపద కళా రూపాలని పేరు వచ్చింది.

ఈ జానపద కళారూపాలు జాతి జీవితంలో బహుళ ప్రచారం, ఆదరణా పొందాయి.

జానపద కళారూపాలు జాతి జీవనంలో సామాజిక పరంగా, సాంస్కృతిక పరంగా పెనవేసుకుని ఉండడంచేత దేశంలో సమాజంలో రాజకీయ, సాంఘిక పరిణామాలు ఎన్ని వచ్చినా అనూచానంగా వస్తున్న ఈ కళారూపాలు చెక్కు చెదరకుండా అలానే నిలచిఉన్నాయి.

మన ప్రాచీన కళారూపాలైన కురవంజి, యక్షగానం, తోలుబొమ్మలాటలు, కలాపం, బుర్రకథ, హరికథ, వీధి నాటకం, చోడిగాడు, భాగవత మేళం, పగటి వేషాలు, వాలకం, రుంజలు (జానపద గాయకాలు), భజనలు, పిచ్చుకుంటలు, దాసర్లు, చిందుమాదిగలు, బైండ్లు, కాటికాపర్లు, కాశీ కావళ్ల, జంతరుపెట్టె, గంటి భాగోతులు, విప్ర వినోదులు, సాధనా శూరులు - ఇలా మరెన్నో వున్నాయి. వీటన్నిటినే జానపద కళారూపాలనే అంటాము.

ఇవన్నీ ఇప్పుడు ఉన్నాయా అని ప్రశ్నించుకొంటే — కాల ప్రభావంలో కొన్ని కొన్ని కాలగర్భంలో కలిసిపోయి ఉండవచ్చు. కాని చాలామట్టుకు పల్లెల్లో ఉన్నాయి. పల్లె జనాళిని అలరిస్తూనూ ఉన్నాయి.

జానపద కళారూపాలు అనేవి ఒక్క మనకే పరిమిత మైనవి కావు. ఇవి, అంటే జానపద కళారూపాలు ఏ దేశంలో, ఏ ప్రాంతంలో ఉన్నా, ఏ వేషభాషల్లోఉన్నా అక్కడి ప్రజల ఆశలకూ ఆశయాలకూ, ఆలోచనా సరళికీ ప్రతిరూపాలు గానే చెప్పకోవలసి ఉంటుంది. ఇటువంటి ప్రత్యేకతలను కలిగి ఉన్నాయి గాబట్టే ఈ కళారూపాలు ప్రజలను ఆకట్టుకోడం జరుగుతూంది.

వీటిని - ఇలా విభాగించుకోవచ్చును : 1. స్వాభావిక రూపాలు, 2. వృత్తి సంబంధీక రూపాలు, 3. వ్యంగ్య రూపాలు, 4. మిశ్రమాలు.

యక్షగాన ప్రబంధాలు

"సర్వశాస్త్రార్థ సంపన్నం సర్వశిల్ప ప్రదర్శనమ్
నాట్యసంజ్ఞమియం వేదరీతేసి హాసం కరోమ్యహమ్

ఏవం సంకల్ప్య భగవాన్సర్వాన్వే దానను స్మరన్
నాట్యవేదం తపశ్చ క్రేచతురేదాజ్ఞ సంభవమ్
జగ్రాహ పాఠ్యమృగ్వేదాత్సా మభ్యోజీత మేవచ
యజుర్వేదా దభినయా న్రసానా థర్వణాదతి
వేదోపవేద సంబంద్ధో నాట్యవేదో మహాత్మనా
ఏతింఙగవతా సృష్టో బ్రహ్మణా లలితాత్మనా
ఉత్పాద్యనాట్య వేదంతు బ్రహోమ్మవాచ సురేశ్వరమ్"

ఋగ్వేదంనుంచి వాచకాన్నీ, యజుర్వేదంనుంచి అభినయాన్నీ, అధర్వణ వేదంనుంచి రసాన్నీ, సామవేదంనుంచి సంగీతాన్నీ గ్రహించిన బ్రహ్మ నాట్యవేదమనే పంచమ వేదాన్ని ప్రవచించినట్లు భరతముని చెప్పి ఉన్నాడు. అంటే వేదాలలోనే రూపక బీజాలున్నవన్నది మనకు బోధపడుతుంది.

వీధి నాటకాలకు చాలా వయసు ఉన్నట్లుగా హాల శాతవాహనుడు రచించిన గాథా సప్తశతి మనకు చెబుతూనే ఉంది. సుమారు రెండువేల ఏళ్ళకు పూర్వమే వీధి నాటక లక్షణాలు, దేశి వాద్య విశేషాలు ఉన్నట్లు - నాటి శిల్ప ప్రతికృతుల రూపావశేషాల ద్వారా మనం గుర్తించవలసి ఉంటుంది.

వాల్మీకి రామాయణంలో శ్రీరామచంద్రుని జనన వర్ణన చూడగా, దేశి సారస్వతంగా ప్రచారం పొందిన జానపద రచనలు ప్రచారంలో ఉండి ఉన్నట్లు బోధపడుతుంది.

గంధర్వుల మధురగానం, అప్సరసల నాట్యం, దేవతల దుందుభి వాద్యము, వీధులలో నటీనటుల నాట్య ప్రదర్శనలు, సూత, మాగధ వంది జనుల వాద్యాలను గురించీ వర్ణించబడింది.

నన్నయ కాలానికి నాటకాదులు ప్రచారంలో ఉన్నాయనడానికి—

"...ఉదాత్త రసాన్విత కావ్య నాటక క్రమములు బెక్కు సూజితి" అన్న పద్యంద్వారా బోధపడుతూంది. రెండు వేల ఏళ్ళనాడే ప్రచారంలో ఉండిఉన్నట్లు భాగవతంలో కృష్ణుని జన్మ సమయంలో గోపికలు ఈ తరహా పాటలనే పాడినట్లు దశమస్కంధంలో వర్ణించబడిందికూడా. అంతటి ప్రాచీనమైన దేశి సారస్వత శాఖలో సంగీత రూపక ప్రధానమయిన యక్షగానాలను పరిశీలిద్దాం.

యక్షగానం అనగా దేశీయ ఛందోబద్ధమయిన నాటకము. దీనినే పాటగా కూడా పేర్కొనక పోలేదు. యక్షగానాల గురించి త్రౌణ్య నిఘంటువులో పాటగా పేర్కొనబడింది.

అయితే అప్పకవి దృష్టిలో యక్షగానం పాటలుగల ప్రబంధం అయివుండవచ్చునని తోస్తుంది. ఎందుచేతనంటే అప్పకవీయంలో యక్షగాన ప్రశస్తి ఉంది. అందులో అర్ధచంద్రికలూ, త్రిపుట, జంపె, ఆటతాళము 'వీన యక్షగాన ప్రబంధంబులతుకవచ్చు' అని పేర్కొన్నాడు.

శ్రీనాథుని కాలంలో ఇవి చాలా ప్రచారంలో ఉండి ఉన్నట్లు "కీర్తింతు రెద్దాని కీర్తి గంధర్వులు గాంధర్వమున యక్షగాన సరణి" అన్న దానినిబట్టి తెలుస్తూంది

ఈ యక్షగానాలు తెలుగులో సుమారు 400 దాకా ఉన్నట్లూ, మిగిలినవి అముద్రితాలనీ చారిత్రక పరిశోధకుల అంచనా.

ఈ యక్షగానాలకు వసంతఋతువు తంజావూరు రాజుల కాలంలో. ఆ కాలంలో స్త్రీలుకూడా వేషాలు ధరించడం ఉండేది.

తెలుగునాడున వీధి నాటకాలు ఉన్నట్లుగానే తమిళ దేశంలో "తెరుక్కూత్తు" లనీ కన్నడంలో "బయలాటము" లనీ వ్యవహారంలో ఉన్నాయి.

ద్రవిడ భాషయందు మొట్టమొదట కురవంజి అనే దృశ్య రచనలు బయలుదేరినవి. ఈ కురవలు ఆటవికులు. వీరికి అడుగువేస్తూ నృత్యం చేయడం అలవాటు.

అయితే యక్షగానాలలో గేయానికి ప్రాధాన్యం ఉంటే, కురవంజిలో నృత్యానికి ప్రాధాన్యం.

ఈ యక్షగాన ప్రదర్శనము ఏ రూపంలో ఉంటుందో చూడండి.

"...ఢక్క హుడక్క జర్ఝరల్
ఝల్లరి యాదిగా గలుగు శబ్ద
పరంపర తాళబద్ధమై
యుల్లసిలం ప్రబంధముల
కొప్పగ నాడుదు రగ్రవేదిపై"

బసవ పురాణంలో పాల్కురికి యక్షగాన ప్రదర్శనల రూపం ఇలా ఉందన్నాడు.

"...పాటలుగాగట్టి పాడెడువారు, బ్రస్తుతోక్తుల గద్య పద్య కావ్యముల విస్తారముగ జేసి వినుతించువారు, నటుగాక సాంగభాషాంగ క్రియాంగ పటు నాటకంబుల నటించువారు"

ఈ యక్షగానాలలో చాలా హాస్య ప్రధానమయిన సాంప్రదాయిక పాత్రలు ఉన్నాయి. ప్రతి యక్షగానంలోనూ

అందలి ఇతివృత్తం వేరు అయినా హాస్య పాత్రలు ప్రతి దానిలోనూ ఉంటాయి. ఈ పాత్రలన్నీకూడా హాస్యం కోసం ఉద్దేశించబడినవే.

మన పరిశోధకుల నిర్ణయాలనుబట్టి చూస్తే - చెన్న సౌరి శౌభరి చరితమే మొదటి యక్షగాన రచనగా తెలియవస్తూంది. ఇది క్రీ॥ శ॥ 15వ శతాబ్ది ఉత్తరార్థం లోనిదని అంచనా. అయితే మనకు లభ్యమయిన యక్షగానాలలో - కవి కాలం తెలిసినంతమట్టుకు కందుకూరి రుద్రకవి సుగ్రీవ విజయమే ప్రాచీనమైనదిగా పరిగణించబడుతూ ఉంది.

యక్షగానాన్ని దేశి రచనగానే పరిగణిస్తూన్నారు.

సంస్కృతంలో విదూషకుని పాత్రే పాశ్చాత్య దేశాల లోని కోర్టుఫూల్, కోర్టు జెస్టర్, బఫూన్‌లు. వీరికి సరిపోలినవే తోలుబొమ్మలలో జుట్టు పోలిగాడు, గాంధోలిగాడు, బంగారక్క; యక్షగానాలలో కోణంగి; కురవంజిలో సింగి, సింగడు.

అలాగే మాధవి పాత్ర కూచిపూడివారి సృష్టి. ప్రతి భామాకలాపంలోనూ ఇతడు మనకు ప్రత్యక్షమౌతాడు. విదూషకునిలాగ హాస్య ప్రసంగాలూ, కథనూ నడిపిస్తాడు. మాధవి పాత్రను సింహళ రూపకంలోని 'తోరాతరు కథా కారయ', బర్మావారి నాటకంలోని 'లూ - బయట్'—లతో పోల్చుకోవచ్చును.

వేషాలు వేసుకుని, పాడుతూ ప్రదర్శించే రూపకమే యక్షగానం.

జానపద కళారూపాలు - ప్రాంతానికో విధంగా ఉండి ప్రచారం అయినవి కొన్ని, రాష్ట్రానికంతటికీ కాస్త ఇటూ అటూలో ప్రచారం పొందినవి, మండలాలలో ఆ యా ప్రజల భాషలో ప్రాచుర్యం పొందినవి - ఇలా ఎన్నో ఉన్నాయి.

తెలంగాణం ప్రాంతంలో కొన్ని కళారూపాలకు మంచి ప్రాచుర్యం ఉంది. అలాగే విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం ప్రాంతాలలో కొన్నింటికి ప్రచారం ఉంది.

బుర్రకథ, తోలుబొమ్మలు, వీధి నాటకాలు, కలాపాలు వంటివి దేశం మొత్తంమీదనే ప్రచారం, ఆదరణ పొందాయి.

జానపద కళారూపాలు - యక్షగానం, కురవంజి, హరి కథలు, ఒగ్గుకథ, చెక్కభజనలు, బుర్రకథలు, కలాపాలు, పగటి వేషాలు, గిరిజన నృత్యాలు, పిచ్చుగుంట్లు - ఇలా మరెన్నో.

జానపద గాయకులు - రంజవారు, వీరన్నలవారు, వీర ముష్టివారు, బసనికలవారు, జంగములు, పిచ్చుక గుంట్లవారు, దాసరులు, శారదకాండ్రు మొదలయినవారు.

వీరు అనేక విధములయిన వాద్య విశేషములతో ఊరూరా తిరుగుతూ వాద్యాలను వినిపిస్తూ, పాటలు పాడు తూంటారు.

జానపద వాద్య విశేషాలు : - వీరణములు, గుమ్మెట, ఒగ్గులు, కోలలు, శంఖము, శారద, అందెలు, కటివాద్యము, డప్పు, తప్పెట, తాళాలు, తంబుర, జమిడికలు, చిరుతలు, నాగస్వరము, గజ్జెలు, ఢిక్కి పిల్లనగ్రోవి, కొమ్ము బూరలు, బుర్రలు, రుంజ మొదలయినవి.

వీరు పాడే పాటల్లో, చెప్పే కథల్లో చారిత్రక, పౌరాణిక, పారమార్థిక ఇతివృత్తాలు ప్రధానాలు.

పగటి వేషాలు

ప్రత్యేకంగా పగటిపూట ప్రదర్శించే వేషాలు కావడం వల్ల వీటికి "పగటి వేషాలు" అని నామకరణం వచ్చింది.

ప్రజా వినోదం ప్రధాన ఆశయంగా, ప్రజల ఆశలకూ, ఆశయాలకూ దర్పణంగా ఇవి దేశంలో ప్రచారం పొందాయి.

వీటిని గురించి అనేక కథలు ప్రచారంలో ఉన్నాయి.

నాటి పరిపాలకుల దృష్టికి ప్రజా సమస్యలను తీసుకు రావడం, వర్తమానాలను చేరవేయడం కొరకు ప్రధానంగా ఈ ప్రదర్శనలు ప్రచారంలోకి వచ్చాయని ప్రతీతి.

కృష్ణా జిల్లా కూచిపూడి, పగటి వేషధారులకు నిలయం. నృత్య నాటకాలు ఆడేవారు నాట్య మేళములుగా ఏర్పడి తమ కున్న కళా ఔన్నత్యంతో ప్రదర్శనలూ ఇస్తున్నారు.

కూచిపూడి వారిలో కొందరు సంవత్సరంలో కొన్ని నెలలు సంచార మేళములుగా ఏర్పడి ప్రజలలో విజ్ఞాన ప్రబోధం చేస్తూ - తద్వారా ఆనందాన్నీ, ఆలోచననూ కలిగిస్తూంటారు.

అయితే ఇక్కడ మనం ఒక విషయాన్ని మరచిపో కూడదు. కూచిపూడి - భాగవత కథా ప్రదర్శనలకు ప్రత్యేకత అయితే, గడ్డిపాడు - పగటి వేషాలకు ప్రసిద్ధిపొందింది - అసలు పగటి వేషాలకు ఒక విలువను చేకూర్చిన వారు గడ్డిపాడువారే అనిపిస్తుంది.

గడ్డిపాడువారు సుమారు 60 రకాల వేషాలను ప్రదర్శించేవారు.

ఈ వేషాలలో నిత్యజీవితంలో ఉండేవి కొన్ని, పౌరాణికంగా కొన్ని, కల్పిత వేషాలు కొన్ని, పూర్తిగా హాస్య ప్రధానమైనవి కొన్ని. వీరి వేషాలలో ఉండే గొప్పతనం నమ్మించడం. అంటే గొర్రెలుకాచే గొర్రెల కాపరి వేషం ధరిస్తే అక్షరాలా అలాగే ఉండడం.

కూచిపూడి వారైనా, గడ్డిపాడు వారైనా - దేశంలో ఉన్న మతాలనూ. కులాలనూ, మాండలిక భాషనూ ఆకళింపు చేసుకొనడంలో వీరికి వీరేసాటి.

పగటి వేషాలద్వారా – రాజులలో మార్పును తేవడం, ప్రజల్లో చైతన్యాన్ని కలిగించడం ప్రత్యేకించి ఉదహరించవలసి ఉంటుంది. కాకతీయ యుగంలో యుగంధరుడు పిచ్చి యుగంధరుడుగా నటించి 'ఢిల్లీ సుల్తాన్ పట్టుకపోతాన్' అంటూ ఢిల్లీ సుల్తానులను జయించింది పగటి వేషంతోనే. అంతదాకా ఎందుకు ? కళింగ గంగరాజు పగటి వేషాలవారి సాయంతోనే శత్రువులను జయించాడనే కథ విన్నదేకదా.

జనంలో ప్రచారం పొందిన పగటి వేషాలలో కొన్ని ఇక్కడ ఉదహరిస్తాను.

1. శక్తి వేషం, 2. భేతాళుడు, 3. దేవర పెట్టె, 4. భోగం వేషం, 5. పాములవాడు, 6. ఎరుకల వేషం, 7. దొమ్మర వేషం, 8. కోయవేషం, 9. కాశీ ప్రయాణం, 10 ఫకీరు వేషాలు, 11. బ్రహ్మంగారి తత్వాలు, 12. అత్త కోడళ్ళ సంవాదం, 13. గొల్లభామ, 14. మందుల వేషం, 15. దాదినమ్మ వేషం, 16. జేగంట భాగవతులు, 17. హరి దాసులు, 18. భట్రాజు వేషం, 19. లింగబలిజ వేషం, 20. సోడిగాడు, 21. బట్టల అమ్మకం, 22. దాసరి వేషం, 23. రెడ్డి వేషం, 24. గంటి భాగవతం, 25. బైరాగుల వేషాలు, 26. బుడబుడక్కల వేషం, 27. సోమిదేవమ్మ, 28. అర్ధనారీశ్వరుడు, 29. వైష్ణవ వేషాలు, 30. పంతులు వేషం, 31. సోదె, 32. వితంతువు, 33. మాదిగ వేషం, 34. తహశీల్‌దారు, 35. జంతరు పెట్టె, 36 చిట్టిపంతులు, 37. దివాను వేషం, 38. సింగి - సింగడు, 39. అవధాని, 40. మొండి బండవాళ్లు, 41. లంబాడి పడుచు, 42. రాధాకృష్ణ సంవాదం, 43. సోమయాజులు, 44. శారద వేషం, 45. జంగమ దేవర, 46. సాతాని వేషం, 47. పఠాను వేషం, 48. కోమటి వేషం, 49. కాశీ కావళ్లు, 50. వానాలమ్మ, 51. పడుచు పెళ్లాం. 52. ముసలి మొగుడు, 53. గయ్యాళి పెళ్ళాం, 54. పిట్టల దొర, 55. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ - ఇలా మరెన్నో పగటి వేషాలు ప్రచారం పొందాయి.

ఒకనాటిమాట - భారత దేశంలో స్వతంత్ర, సామంత రాజుల పాలనలోనూ చిత్రవిచిత్రములయిన ఈ వేషాలు చాలా ప్రచారంలోకి - వ్యాప్తిలోకి వచ్చాయని అంటారు.

రకరకాల మారువేషాలు ధరించి గూఢచారులుగా సమాచారాలను అందించేవారని చరిత్ర చెబుతూంది. వీరు వర్తకులుగా - రత్నాలు - వజ్రాలు అమ్మే వ్యాపారులుగా కోటలోకి ప్రవేశించి రాజును రాజు వంచించడం - అక్కడి విషయాలను చూసి, అక్కడి బలహీనతలను సేకరించి, దండయాత్రలు చేయడం జరుగుతూ ఉండేది. ఒక్క మాటలో చెప్పాలంటే అలా ప్రారంభమైనవే ఈ పగటి వేషాలు. వీటిని ఒకప్పుడు 'బహురూపాలు' అని పిలిచేవారు.

భరత కోశంలో వీటి ప్రస్తావన ఉంది. సర్వేశ్వర శతకంలో వీటి ప్రస్తావన ఉంది. పండితారాధ్య చరిత్రలో వీటి వివరణ కనిపిస్తుంది.

ఇంతవరకూ మనకు లభ్యమయిన చారిత్రకాధారాలను బట్టి - సుమారు మూడువందల ఏళ్ళనాడు మైసూరు ప్రాంతం నుంచి పల్లావఝుల వెంకట రామయ్య అన్న ఆయన ఆంధ్ర దేశం రావడం రేపల్లెలో ఉంటూ, మనవారికి కొందరికి ఈ పగటి వేషాలను నేర్పాడని అంటున్నారు. తరువాత తరువాత గడ్డిపాడు ప్రధాన కేంద్రం, నివాస స్థానం అయిందని పరిశీలకుల అంచనా.

వీధి భాగవతాలకు కూచిపూడి ఎలా ప్రధాన కేంద్రంగా ఉందో, పగటి వేషాలకు గడ్డిపాడు ప్రధాన కేంద్రం అయింది. పగటి వేషాలు ధరించేవారిలో ప్రధానంగా పల్లావఝులవారు, శ్రీకారంవారు, కూచివారు, కనుపూరివారు, బెల్లంకొండవారు, బాపట్లవారు, కవులవారు ఇలా మరికొందరు. వీరందరినీ తీర్చి దిద్దిన ఆయన పైన పేర్కొన్న మైసూరు బ్రాహ్మణుడు.

కూచిపూడి పగటి వేషాలకు కీర్తిని సంపాదించిపెట్టిన కీర్తిశేషులు – పెద్దిభొట్ల దశరథ రామయ్య, పెద్దిభొట్ల జానకి రామయ్య, పసుమర్తి శేషయ్య, పసుమర్తి చలపతి, పసుమర్తి గోపాలం, హరి లక్ష్మీనారాయణ, చింతా శివరామయ్య, భాగవతుల కుమారస్వామి, భాగవతుల పిచ్చయ్య, వేదాంతం వేంకటేశ్వర్లు, వేదాంతం లక్ష్మీనరసింహం, మహంకాళి లక్ష్మయ్య మొదలయినవారు.

వీరు గతించినా ఆ కళను ఆరాధిస్తూ కళాసేవ చేస్తూన్న ఇప్పటి వారిలో మహంకాళి సత్యనారాయణ, వేదాంతం ఘంటయ్య, వేదాంతం పార్థసారధి, హేమాద్రి శివరామ కృష్ణయ్య, చింతా సూర్యప్రకాశరావు, పసుమర్తి అంజయ్య, పసుమర్తి సూర్యనారాయణ, పసుమర్తి సుందర రామయ్య, పసుమర్తి వెంకటేశ్వర్లు, పసుమర్తి విశ్వనాథం, పసుమర్తి శ్రీరామమూర్తి. భాగవతుల కుటుంబశాస్త్రి, భాగవతుల నాగ లింగయ్య, భాగవతుల వెంకటాచలపతి.

ఇలా పగటి వేషాలు తెలుగు ప్రజలకు ఆనందాన్ని తద్వారా విజ్ఞానాన్ని అందిస్తూన్నాయి.

వీధి నాటకాలు

ఇప్పుడంటే రంగస్థలం, హాలు, కర్టెన్లు - ఇలా ఎన్నో విధాల అభివృద్ధి చెందిందిగాని. ఒకనాడు వినోద ప్రదర్శనలు అన్నీ వీధుల్లోనే జరిగేవి.

అసలు ఒకనాడు గ్రామ పంచాయతీల పాలనా వ్యవ హారాలన్నీ వీధుల్లోనే ఏ వేపచెట్టుక్రిందో. ఏ రావిచెట్టుక్రిందో జరిగేవి.

ప్రధానంగా వీధి నాటకాలలో రామాయణం, భారతం, భాగవత గాథలూ, బసవపురాణ కథలూ వీధి నాటకాలుగా ప్రదర్శిస్తూండడం పరిపాటి.

వీటిని దేశి నాటక ప్రదర్శనలు అంటే సరిపోతుందను కొంటాను. ఈ దేశీ నాటకాల పురోగతి శివకవుల ఆధ్వర్యం లోనే జరిగింది.

వీధులలో ప్రదర్శించేవారు గనుక వీధి నాటకాలని పేరు వచ్చింది. వీటిని ప్రదర్శించేవారిని భాగోతులనీ అనడం తెలిసిందే.

క్రీ॥ శ॥ 16వ శతాబ్దంనుంచీ ఆంధ్ర దేశంలో ఎక్కు వగా యక్షగానాలు రచించడం జరిగింది. అప్పటికే దోర సముద్రపు నటులు వీధి నాటకాలను అనేక రీతులలో ప్రదర్శించి నట్లు అలాగే కూచిపూడి భాగవతులు, జంగాలు వీధి నాట కాలను ప్రదర్శిస్తూండేవారనీ తెలుస్తూంది.

యక్షగానాల్లో నాటకోచితమైన రచనా విధానాలు ప్రవేశ పెట్టబడినట్లు సుగ్రీవ విజయం సాక్ష్యంగా చెప్పుకోవచ్చు.

సుగ్రీవ విజయ నాటకంలో కొన్ని కొన్ని పాత్రలలో పాటలు పాడేవారనీ, తక్కిన సంధి వచనాలూ మొదలయినవి ఒకరిద్దరు సూత్రధారులు పఠించడంవల్ల సుగ్రీవ విజయంవంటి యక్షగానాన్ని వీధి నాటకంగా ప్రదర్శించేవారనీ శ్రీ నేలటూరి వెంకట రమణయ్య వంటి చరిత్ర కారులు పేర్కొనే ఉన్నారు.

కూచిపూడి భాగవతుల పేరు 15వ శతాబ్దం నాటికే ప్రచారంలో ఉందనడానికి 1502 నాటి మచ్చుపల్లి కైఫీయత్ ఆధారం. నాటినుంచి నేటివరకూ కూచిపూడివారు ప్రదర్శించే వన్నీ వీధి నాటకాలే.

ప్రధానంగా కూచిపూడి భాగవతులు వారి ఇతివృత్తాలన్నీ పురాణాలకు సంబంధించినవే. ఆధ్యాత్మికమైనవే. నాట్య రూపంలో వీరు ప్రదర్శించే అన్నిటా మనకు భారత, భాగవత, రామాయణ గాథలే ప్రధానం.

వీరి ప్రదర్శనలలో ప్రధానంగా పేర్కొనవలసినవి - త్యాగరాయ కృతులు, జయదేవుని అష్టపదులు, మువ్వగోపాల పదాలు, భద్రాచల రామదాసు కీర్తనలు, నారాయణ తీర్థుల తరంగాలు, సారంగపాణి కీర్తనలు, తుంగతుర్తి కృష్ణదాసు కృష్ణలీలలు, అన్నమాచార్య పదాలు, సింహపురి పదాలు, చిదంబరం ఉషాపరిణయం, సుబ్రహ్మణ్యకవి ఉషాపరిణయం, గొల్ల కలాపం, భామా కలాపం, దాదినమ్మ వేషం, దశావ తారాలు, ప్రహ్లాద పట్టాభిషేకం, పరశురామస్తవం, రామ పట్టాభిషేకం, బాలగోపాల తరంగం వంటివి మరెన్నో ప్రదర్శ నలు ఇస్తూంటారు.

సిద్ధేంద్రుని ఆశీస్సులతో వెలుగొందిన కూచిపూడి భాగో తుల కీర్తి దేశం నలుమూలలా ప్రచారం పొందింది. అగ్ర హారాన్ని దానంగా అంది పేరుపొందింది.

కురవంజి

మన ప్రాచీన కళారూపాలలో చాలా ప్రాచీనమైంది కురవంజి అని కొందరి అభిప్రాయం.

అసలు మన ప్రాచీన కళ కురవంజని పేర్కొనడమూ జరిగింది.

తెలుగు కావ్యాలలో కురవంజి ప్రస్తావన చాలా చోట్ల ఆగుపిస్తుంది.

కొందరు కొరవంజి అనీ, కురవంజి అనీ పిలువడమూ కద్దు. ఇంకా పరిశోధకుల దృష్టినుంచి ఆలోచిస్తే కొరవంజి పరిణామమే యక్షగానం అనీ చెప్పకపోలేదు.

కురవంజి విశేషాలను గురించిన విషయ సేకరణలో కురవంజి అంటే కొరవజాతి స్త్రీ అనీ, ఎరుకలు చేసే నాట్య విశేషమనీ చెప్పబడింది.

పదహారవ శతాబ్దిలోనే కురవంజి నృత్య విశేషం ఉందనీ, అప్పటికే అది చాలా ప్రాచీనమయిందనీ అంటున్నారు.

అయ్యలరాజు రామభద్రుడు రామాభ్యుదయంలో 'ఙక్కణి కొరవంజి మేళముల గేళికలు సల్పిరి' అని పేర్కొనడంచేత అప్పటికే చాలా కాలంగా కొరవంజి నాట్యం చాలా ప్రాచుర్యం పొందిఉన్నట్లు ఊహించవచ్చు.

ఎరుక చెప్పడం మనకు తెలిసిందే-అంతేనా ? స్తంభన, వశీకరణ, ఆకర్షణ, సాముద్రికం - ఇలాంటి విద్యలెన్నో తెలుసు.

ప్రపథమంలో విడిగాఉన్న కురవంజి పాత్ర ఏనాడు, ఎలా దృశ్య కావ్యాలలో ప్రవేశించిందో ఇదమిత్థంగా ఇదీ అని చెప్పలేము.

ఈ కురవంజులలో రెండు విభాగాలు గోచరిస్తున్నాయి. అంటే శృంగార కురవంజులు, వేదాంత కురవంజులు అన్నమాట.

ఇక్కడ కొన్ని విషయాలను పరిశీలించక తప్పదు.

శృంగార కురవంజులు - అన్నప్పుడు నాయికా నాయకుల ప్రణయానికి సంబంధించినదన్నమాట.

వీటిని ఒకటి, రెండు మూడు భాగాలుగా విభజన చేసుకోవలసి ఉంటుంది.

1. కొరవ నాయకుల ప్రణయాన్ని మాత్రమే చిత్రించే కొరవంజి. వీటి క్రిందకు వచ్చేవి - ఉదాహరణకు గరుడాచల యక్షగానం, కిరాత విలాసం. ఈ తరహా కురవంజిలో కురవంజి సోది చెప్పదు.

2. ఇందులో రెండో రకం ఉంది. ఈ రకం శృంగార కురవంజులలో ఏ పార్వతీదేవో, కథానాయకుడో కురవంజి వేషంలో వెళ్ళి నాయికకు సోది చెప్పడం అన్నది ఉంటుంది. అంటే - ఇందుకు ఉదాహరణగా తులాభారం, మన్నారుదాస విలాసాలను పేర్కొన వలసి ఉంటుంది.

3. మూడవ రకం కొరవంజి ఉంది. ఆ కొరవంజిలో ఎరుకత మామూలు ఎరుకతేగాని దేవగణానికి చెందిందికాదు.

ఇక వేదాంత కురవంజిని గురించి చెప్పవలసివస్తే - ఇది ప్రధానంగా వేదాంత బోధకు సంబంధించి ఉంటుంది.

కళాపాలు

ప్రజలలో పుట్టి, ప్రజల ఆదరణతో పెరిగి, ప్రజల కళలుగా అనుశ్రుతంగా వస్తున్నవే ఈ కళలు. మన జాతి సామాజిక, సాంస్కృతిక జీవన విధానంతో పెనవేసుకొని ప్రజా జీవితాలను ప్రతిబింబిస్తూంటాయి కనుకనే వీటిని జానపద కళారూపాలుగా చెప్పబడుతూంది.

ఒకనాటి మన సంప్రదాయాలు ఏమిటి? ఆనాటి సాంఘిక, రాజకీయ, కళాత్మక విలువలు ఎలా ఉండేవి ? అని తెలుసుకోడానికి ఈ జానపద కళారూపాలు చూస్తే బోధ పడుతుంది.

ఆనందంతో, ఆవేశంతో ప్రకృతికి పులకించి పలికిన పలుకే పాటై ప్రవహించింది, వేసిన అడుగు నృత్యమై వెలసింది.

జానపద కళారూపాలలో కలాపం చాలా ప్రసిద్ధమూ, ప్రాచీనమూ అయినది.

భామా కలాపం, గొల్ల కలాపం, చోడిగాని కలాపం - ఇలా కలాపాలున్న పేరున చాలా ఉన్నాయి.

ఏక పాత్రతో కూడిన నాటకాలనుంచి ద్విపాత్ర, బహు పాత్రలతో కూడిన నాటకాలవరకూ వచ్చాయి. ఏదో ఒక వాయిద్యాన్ని ఉపయోగిస్తూ నాట్యంచేస్తూ ఒక వీరగాథనో, మరో గాథనో గానం చేయడం అన్నది నాటకానికి తొలి రూపంగా మనకు గోచరిస్తుంది.

ఒక్క మాటలో చెప్పకోవాలంటే యక్షగాన ప్రబంధాలకు రూపాంతరాలే కలాపం, బుర్రకథ, హరికథ.

ఏదో ఒక నాయిక పాత్రను ధరించి ఆడుతూ, పాడుతూ తన కథను తానే మనకు చెప్పే యక్షగాన రూపమే కలాపం.

భామాకలాపం, గొల్లకలాపం వంటివి దేశీకిందకు రావు. మార్గ శాఖకు చెందినవి. అయితే చోడిగాని కలాపం మొదలయినవి దేశీ శాఖకు చెందినవి.

కలాపం అన్నది, కలాప రచనలు అనేది వ్యవహారంలో ఉన్న పేరు.

సరే! భామా కలాపం, గొల్ల కలాపం మొదలయిన వాటిలో పేరులోనే కలాప పదాన్ని అలంకరించుకొన్నాయి.

అంతే కాకుండా, కూరాకుల, కురవంజి, దాటిని, దాక్షిణీ, పంతులు వేషాలు మొదలయిన వాటిలోకూడా తమ కథా కథనాన్ని కలాపమనే పేరుతోనే వ్యవహరిస్తూ ఉంటాయి.

కలాపాల ముఖ్య లక్షణం ఆడి పాడి అభినయించడం. పామరులను సైతం ఆకర్షించుకొని, అర్థం అయేలా నిలచిన

కలాపాలు - రసాత్మకతను నింపుకొని ఉండడమే ఇప్పటికీ సజీవ కళలుగా నిలిచి ఉండడానికి కారణం.

ఇంతకీ ఈ కలాప ప్రదర్శనలు ఎప్పటినుంచి ప్రచారం లోనికి వచ్చాయి? అని ప్రశ్నించుకొంటే ఇదే సమయమని చెప్పడానికి తగిన ఆధారాలు కనిపించవు. అపూర్వ ప్రచారం తెచ్చిపెట్టినవారుగా కూచిపూడి వారినే పేర్కొనవలసి ఉంటుంది.

చోడిగాని కలాపం - చోడిగాని వేషం - చేతిలో వంకర కర్ర, కాలికి కడియారు, గోచీ, కంబళీ, అర్ధంగా కట్టిన తల గుడ్డతో చోడిగాడు మనకు ప్రత్యక్షం అవుతాడు.

ఇతగాడి వేషం హాస్యంగా ఉంటుంది. ఆహార్యం - ఒంటినిండా సున్నపుబొట్టులూ, మధ్య నల్ల చుక్కలూ, కాకి ఈకల కుచ్చు ఇదీ ఇతని వాలకం.

పల్లెలలో - దసరా ఉత్సవాలలో గొంతాలమ్మ పండుగలలోని ప్రదర్శనల్లో ఇతగాడిదే అగ్ర తాంబూలం.

ఇతనికి పేర్లు అనేకంగా వినిపిస్తాయి. సోలెగాడు, చోలెగాడు, చోడిగాడు, సింగడని ఇలా పిలుస్తూంటారు.

ఇతగాడి పాత్ర మనకు కొత్త ఏంగాదు. ఆంధ్రజన జీవితంలో - ప్రాచీన కళారంగంలో జీవించి ఉంది.

తోలుబొమ్మల ఆటలో జుట్టు పోలిగాడు, బంగారక్క, అల్లాటప్పగాడులకీ ఎటువంటి ప్రాముఖ్యం ఉందో ఈ చోడిగాడికీ, చోడిగాని కలాపంలో అంతటి ప్రాధాన్యం ఉంది. ఇక్కడ జుట్టు పోలిగానికీ, చోడిగానికీ పాత్రలలో కాస్త తేడా ఉంది. బొమ్మలాటలలో అవి హాస్య పాత్రలు మాత్రమే. చోడిగాని కలాపంలో ఇతడు హాస్యగాడూ, కథానాయకుడూ కూడాను. కురవంజి కథా రూపంలో సింగీ సింగని ప్రణయ కలహమే ఈ చోడిగాని కలాపానికి కథా వస్తువు. దీనికి ఎరుకల కథ అనీ పిలవడం కద్దు. దీనిలోని కథా వస్తువైన చెంచు లక్ష్మీ నృసింహుల వివాహగాథను క్రీ॥శ॥ 1600 ప్రాంతంలో గరుడాచల మహాత్మ్యమనుపేర ఓబయమంత్రి యక్షగానంగా రాశాడు.

తోలుబొమ్మలు

మన ప్రాచీన కళా రూపాలలో తోలుబొమ్మలు ఒకటి. ఇవి క్రీస్తు పూర్వం 3 వ శతాబ్దినాటికే చాలా ప్రచారంలో ఉన్నాయని తెలుస్తూంది.

తెలుగువారి ప్రాచీన కళా వైదగ్ధ్యాన్ని ఖండాంతరాలకు వ్యాపించి పెట్టిన కళ ఇది. నేడు పాశ్చాత్య దేశాలలో గొప్పగా చెప్పుకొనే ఛాయా ప్రదర్శనాలకు మూలం ఈ తోలుబొమ్మలే.

ఖండాంతరాలకు - జావా, బోర్నియో, సుమిత్ర, బలి, సయాం, కంబోడియా, బర్మా మొదలయిన దేశాలలో - మన దేశంనుంచి వలస వెళ్ళినవారు - తోలుబొమ్మలను ప్రదర్శిస్తూ, రామాయణం, భారతం మొదలయిన కథలను ఎక్కువగా ప్రదర్శిస్తుంటారు. వీటిని ప్రదర్శించేవారు బొందిలీలు, బొందిలీ క్షత్రియులు, బొందిలీ కాపులు. వీరి భాష మరాఠీ.

వీరికి ఉన్న ఆస్తి ఒక్క తోలుబొమ్మలే. పాల్కురికి సోమనాథుని కాలానికే ఇది వినబడింది. ఈ బొమ్మలను రెండు రకాల చర్మాలతో తయారుచేస్తారు. దేవతా విగ్రహాలకు జింక చర్మాన్నీ, రాక్షస బొమ్మలకు మేక చర్మాన్నీ వాడడం కద్దు.

ప్రదర్శనకు - ఒక తెల్లని తెర, హార్మోనియం, తబలా, కాగడాలు - ఇవీ వస్తువులు. ప్రదర్శన వినాయకుని బొమ్మ తెరమీదకు రావడంతో ప్రార్థన చేయడంతో ప్రదర్శన ప్రారంభం అవుతుంది.

భజన కూటములు

మన గ్రామాలలో ప్రతిచోటా దేముని మందిరం - ప్రార్థనా మందిరం లేకుండా లేదు. ఇక్కడ నృత్యంచేస్తూ, చిరుతలు, తాళములు పుచ్చుకొని, కాళ్ళకు గజ్జలు కట్టుకొని "హరిలో రంగ హరీ..." అంటూ అడుగులు వేస్తూంటే భక్తి పారవశ్యంలో మునిగిపోతాం.

కూచిపూడి భాగవతులు శ్రీకృష్ణ జన్మాష్టమి మొదలయిన పండుగలలో అనేకమంది సాతాని భక్తులూ - నామాలు ధరించి, దీపపు సెమ్మ పుచ్చుకొని గానం చేయడం కద్దు.

భజన సమాజాలలో నృత్యం చేసేవారు 20 మందిదాకా ఉంటారు. ఇటువంటి భజనలలో నోటితో పాట, చెక్కలద్వారా తాళం, గజ్జెలు అలంకరించిన కాళ్ళతో నృత్యం - చూడడానికి, వినడానికి ముచ్చటగా ఉంటుంది.

దీనిని లయతప్పకుండా ప్రదర్శించాలి. శ్రమతో కూడిన కళ. మన భక్తిరస ప్రధానములయిన కళా రూపాలలో భజనలు ఒకటి. హరి భజనలు, పందరి భజనలు - ఇలా మరెన్నో వున్నాయి.

బుర్రకథలు

మన జానపద కళా సంపదకు లోటులేదు. కావలసినన్ని జానపద కళారూపాలు మనకు ఉన్నాయి.

బుర్రకథలు ఎప్పటినుంచీ ప్రచారంలో ఉన్నాయో సరిగా తెలియదు. కాని రామాయణ కాలానికే - ఇవి ఉన్నట్లు తెలుస్తూంది. మొత్తంమీద బుర్రకథలు చాలా ప్రచారంలోఉన్న ప్రాచీన కళ. వీటిని జంగం కథలు అంటారు. మత ప్రబోధానికీ, రాజకీయ ప్రబోధానికీ, దేశభక్తికీ నిలయంగా ఇవి ఉండేవి. జంగం కథలను ఎక్కువగా జంగాలే చెప్పడంవల్ల వీటికి ఆ పేరు వచ్చింది. ఈ కథలను ఎక్కువగా ప్రచారం లోకి తెచ్చినవారు సిరికి జంగాలు, బురిగె జంగాలూ, సెట్టి బలిజెలు, సెట్టి వణిజెలు. ఈతముక్కలవారూ వంశ పారంపర్యంగా ప్రచారంలోకి తీసుకువచ్చారు.

శైవ వైష్ణవ కలహాల కాలంలో ఈ కథకు చాలా ప్రాచుర్యం లభించింది. క్రీ॥ శ॥ 1150 నాటికే ఈ కథలు బాగా ప్రచారంలో ఉన్నట్లు తెలియవస్తూంది.

జంగం కథను సంగీత జానపద కళారూపంగా చెప్పుకోవచ్చు. ఈ కథలకు బహు నామాలు, కథకులకు బహు రూపాలు.

ఒకనాడు శైవ, వైష్ణవ మతాల ప్రచారాలకు, భక్తి ప్రబోధానికీ ఉపకరించిన ఈ బుర్రకథలు ప్రస్తుతం రాజకీయ ప్రచారాలకు ఉపయోగిస్తున్నాయి.

జానపద కళారూపాలలో ఎన్నో - మరెన్నో

జానపద రూపాలలో ఒకొక్క కళను గురించి ఒకొక్క గ్రంథం రాయవచ్చు. ఇక్కడ స్థలాభావంచేత పేర్లతోనే ముగిస్తున్నాను.

కీలుబొమ్మలు, బుట్టబొమ్మలు. శారదగాండ్రు, మూకాభినయాలు, వీరభద్ర విన్యాసం, జముకుల కథలు, గారడీ ప్రదర్శనలు, డప్పుల కోలాటం గరగ నృత్యం, పులివేషాలు, కాముని పున్నమి వినోదాలు, గొల్లసుద్దులు, వీరముష్టివారు, ఫకీరు వేషాలు, తుమ్మెద పాటలు, గోండుజాతి నృత్యాలు, విప్ర వినోదులు, బతుకమ్మ, బొడ్డెమ్మ పండుగలు, సాధనా శూరులు, గంటె భాగవతులు, కాటిపాపటివాళ్లు, బైండ్లవాళ్లు, కోలాట నృత్యం, దొమ్మరాటలు, జంతరుపెట్టె, వీధి పురాణం, అశ్వ నృత్యం, పిచ్చుకుంటల కథలు, హరిహరీ పదాలు, ఘట నృత్యం, కాశీకావళ్లు, బుడబుడక్కలు - ఇలా ఒకటేమిటి - తెలుగు కళామతల్లి మణిహారాలుగా ఎన్నో వర్ధిల్లాయి - వర్ధిల్లుతున్నాయి.

ప్రతి కళకూ ఒక చరిత్ర - ఒక ప్రత్యేకత ఉంది.

జానపద కళారూపాలు - ఇంకా ఎన్నో మరెన్నో దేశవ్యాప్తంగా ప్రజలమధ్య - ప్రజానందాన్ని అందిస్తూ - ప్రజా కళలుగా వర్ధిల్లుతూనే ఉన్నాయి.

వీటికి ఒక పట్టుదలతో కూడిన సంస్థ ఏర్పడి - జానపదోద్ధరణకు, కళోద్ధరణకూ నడుంబిగిస్తే-ఆంధ్ర జానపదకళలు తిరిగి విజయ పతాకను ఎగరేస్తాయనడంలో సందేహంలేదు.

తెలుగు లెస్స

జనని సంస్కృతంబు సకల భాషలకును
దేశ భాషలందు తెలుగు లెస్స
జగతి తల్లి కంటె సౌభాగ్య సంపద
మెచ్చుటాడు బిడ్డ మేలుగాదె.

శ్రీనాథమహాకవి.

మారుతున్న గ్రామీణ జీవితం

జె. బాపురెడ్డి

భారతదేశం పల్లెల్లో నివసిస్తున్నది. ఇది సకలజన విదితమైన సత్యం. ప్రపంచలోని గ్రామీణ జనాభాలో సుమారు 50 శాతం ఇండియా, చైనా దేశాల గ్రామీణ జనాభాయే. సంతోషకరమైన విషయం ఏమిటంటే నూటికి 80 శాతం ప్రజలు నివసిస్తున్న గ్రామ ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే విషయంలో మన ప్రభుత్వమూ, ప్రజలూ దృఢ సంకల్పంతో కృషి చేస్తున్నారు.

గ్రామ జీవితంలో వస్తున్న ప్రగతికి పల్లెసీమల భౌతిక స్వరూపం (Physical science) అద్దం పడుతున్నది. పల్లెల బాహ్యరూపం పరిశీలిస్తే ఎంతో ఆసక్తిదాయకంగా ఉంటుంది. శతాబ్దాలుగా కరుడుకట్టిన నిరీహ, నిస్సహాయ పూరిత గ్రామీణ జీవితంలో కలిగిన విప్లవాత్మకమైన మార్పులకు చిహ్నాలేమిటి - అదుగో ! ప్రజాస్వామ్య నిలయంగా, చైతన్యాలయంగా రూపొందిన గ్రామపంచాయతి, క్రొత్తగా కట్టిన భవనంలో బడి, వీధి వీధిలో విద్యుద్దీపాలు, వాడవాడల్లో మురికిని కడిగే కాలువలు, బలహీనవర్గాల నూతన గృహసముదాయాలు, టకటకా భూమిని దున్నే ట్రాక్టర్లు, చకచకా నీరుచిమ్మే మోటర్లు, తీరైన రసాయనిక ఎరువులు, మేలురకపు విత్తనాలు, అధిక దిగుబడినిచ్చే పంటచేలు, ఉద్యోగాలు పెంచే పరిశ్రమలు, శ్రమ తగ్గించే యంత్రాలు, అప్పులిచ్చే బ్యాంకులు, ఆప్యాయంగా వచ్చిపోయే బస్సులు - వర్తమానాలు, వార్తలు అందించే పోస్టాఫీసులు, టెలిఫోన్లు, స్త్రీ శక్తిని చాటే మహిళా మండలులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, రక్షిత మంచినీటి చలివేంద్రాలు - ఇవన్నీ గ్రామ సీమల్లో మనకు స్వాగతం పలికే క్రాంతి తోరణాలు. అడుగడుగున మార్పు వెలిగిస్తున్న ఆనంద పాలుదీ.

గ్రామీణ జీవితాన్ని చీకటి కూపంలోకి నెట్టినది అవిద్య. విద్య లేకపోతే విజ్ఞానం లేదు. విజ్ఞానం లేకపోతే మనకు ఎన్ని అవకాశాలున్నా ఉపయోగించుకునే ప్రజ్ఞ ఉండదు. అందుచేత బాలబాలికలందరికీ తప్పనిసరిగా ప్రాథమిక విద్యాగంధం అందించాలని ప్రభుత్వం చట్టరీత్యా ప్రయత్నిస్తున్నది. బలహీన వర్గాలవారి అభాగ్యులైన పిల్లల భావి సౌభాగ్యానికి విద్య ప్రధాన సాధనంగా ఉపకరిస్తున్నది. పల్లెల్లో ఈనాడు చెట్టుపై పక్షుల కిలకిలారావాలతోపాటు, ప్రతి ఇంటిలో పసివారి పాఠ్య పఠనా రవాలుకూడ వీనులవిందుగా వినుపిస్తున్నాయి. గుడిలో దైవభక్తి దీపంతోపాటు పల్లెబడిలో విద్యానురక్తి దీపంకూడ వెలుగుతున్నది. సాధారణ విద్య వయోజన విద్య విజృంభిస్తుంటే నిరక్షరాస్యత వెనుదిరిగి పోతున్నది.

అక్షరాభ్యాసం కోసంకూడ ఆమడల దూరం అర్భకులు వెళ్ళవలసివచ్చిన ఒకనాటి దయనీయ స్థితిపోయి, పుట్టిన ఊరిలోనే, లేక ప్రక్క ఊరులో హైస్కూలు విద్య, కొన్ని సందర్భాలలో కాలేజీ విద్యకూడ అభ్యసించడానికి అనువైన పరిస్థితులు ఏర్పడ్డాయి. అట్లాగే విద్యతోపాటు వైద్య సౌకర్యాలుకూడ ఆరోగ్య కేంద్రాలద్వారా అనవరత సంచార వైద్య సిబ్బంది ద్వారా ఆబాలగోపాలానికి అందుతున్నాయి.

గోచీ పెట్టుకొని, గొంగళి వేసుకొని గొర్లనో, గొడ్లనో కాసుకునే నిరుపేదకూడ నేడు సరికొత్త జీవితాన్ని ఎలుగెత్తి పిలుస్తున్నాడు. ఎండలో ఎండి, వానలోనాని, వరదలో కొట్టుకపోయి, బురదలో ఇరుక్కుపోయి యమయాతనలుపడ్డ బడుగు బ్రతుకులు నేడు గుండె ధైర్యంతో నిలబడి, ప్రభుత్వాదరణల గొడుగు పట్టుకొని క్రొత్త అవకాశాల ఇల్లు కట్టుకుని సుఖజీవితోన్ముఖుడై సాగిపోతున్నాడు. ఒరులకు ఊడిగం చేసినవాడు నేడు స్వయం ఉపాధి కల్పించుకుంటున్నాడు. గోళ్ళు గిల్లుకుంటూ కూర్చున్నవారు ఇప్పుడు ఉత్పాదన రంగంలో ప్రేళ్ళు తన్నుకుంటున్నారు. వడ్డీ వ్యాపారస్తుల వైకుంఠపాళిలో చితికిపోయిన పేద బ్రతుకులు, ప్రభుత్వ బ్యాంకుల ప్రసన్న దృక్కుల్లో ప్రఫుల్లమౌతున్నాయి. ఒకవైపు సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థలు, మరొకవైపు హరిజన, గిరిజనాది పేదవర్గాల ఆర్థిక సహాయ సంస్థలు గ్రామీణ ప్రాంతాలలోని కష్టజీవులను దరిద్రరేఖ దాటించడానికి ధనసహాయం చేస్తున్నాయి.

ట్రాక్టర్లు ఆయిల్ ఇంజన్లు, కరెంటు మోటార్లు పల్లె పొలాలలో అవతరించాయి. క్రొత్త చెరువులు, కుంటలు, బావులు, గొట్టపు బావులు నీటి పాటలుపాడే జీవనదృశ్యాలు పల్లెల్ని అలంకరిస్తున్నాయి. పాతాళపు లోతులలో దాగిన అఖండ జలధారలను రిగ్గులు బయటికి తీస్తుంటే ప్రజాశక్తి భాగీరథులు పల్లెపల్లెల్లో గంగావతరణ చేస్తున్నట్లు అనిపిస్తుంది. ఎరువుల్లేక, ఎద్దుల్లేక, విత్తంలేక, విత్తనంలేక రైతులు దిగాలుపడిపోయె, పొలాలు పడావా పడిపోయే విషమ పరిస్థితులు పల్లె జీవితంనుంచి క్రమంగా నిష్క్రమిస్తున్నవి. వ్యవసాయ ఉపకరణాల గిడ్డంగులు, సహకార, వాణిజ్యం బ్యాంకులు రైతుల అవసరాలు తీర్చడానికి స్నేహ హస్తాలు చాస్తున్నవి. ప్రయోజనకరమైన పని చేపట్టే ప్రతివానికి అడగగానే అప్పులిచ్చే ఆర్థిక సంస్థలు గ్రామీణ జీవితంలో మార్పు రథచక్రాలు లాగుతున్నాయి.

విద్యుచ్ఛక్తి గ్రామీణ జీవితానికి క్రొత్త వెలుగు ప్రసాదిస్తున్నది. గ్రామీణ విద్యుదీకరణ పథకాలవలన వీధివీధిలో, ఇంటింటిలో కాంతిరేఖలు వెలుస్తున్నవి. చీకటి కంకటిమీద సొమ్మసిల్లిపోయిన హరిజన, గిరిజన వాడలకు గ్రామపంచాయితీలు వెలుగు సేచనము కలిగిస్తున్నవి. పల్లెసీమల్లో నేడు సౌభాగ్య సంగీతం, సంతోష దరహాసం పండించేది నేనంటే నేనని విద్యుత్తంత్రులు, భూగర్భ జలతరంగాలు పోటీపడుతూ మార్పు గీతాలు పాడుతున్నాయి.

పల్లె స్త్రీలు ఆర్థికంగా వెనకబడ్డా ఆలోచనా పరంగా వారు అభ్యుదయ శీలురే. దేశ జనాభాలో సగంమంది మహిళలే. వారు ప్రగతి పథంలో పయనిస్తే తప్ప జాతి జీవనంలో రావలసిన మార్పు రాజాలదు. పల్లె స్త్రీల మనుగడలో ఆచార వ్యవహారాలలో ఆరోగ్యకరమైన మార్పులు వస్తున్నవి. ఊరూరికీ మహిళా మండలులు ఏర్పడుతున్నాయి. అవి స్త్రీ సమగ్ర సంక్షేమానికి, సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి కంచుకోటల్లాగ తయారవుతున్నాయి. స్త్రీ కేవలం వంటింటి కుందేలు కాదని పట్టణ స్త్రీలకంటే ఎక్కువగా పల్లె స్త్రీలు నిరూపిస్తున్నారు. పురుషులతోపాటు విద్య, వృత్తి విద్యా గ్రంథం అందించి స్త్రీలు కుటుంబ ఆదాయానికి తోడ్పడేటట్లు వారికి ధనసహాయం సంతరించి బాల్య వివాహాలు, వరకట్నాలువంటి దురాచారాలకు దూరంగా వారిని పెంపుచేయడానికి ప్రబల ప్రయత్నాలు జరుగుతున్నాయి. విద్యుచ్ఛక్తి, రక్షిత మంచి నీటి సరఫరా, పిండి, బియ్యం మిల్లులు మొదలైనవి గ్రామ ప్రాంతాలలో స్త్రీల జీవిత సుఖానికి వరప్రసాదంగా వర్ధిల్లుతున్నాయి.

పేదవర్గాలవారికి సముచిత గృహనిర్మాణ పథకాలు, పనికి ఆహారం పథకంక్రింద చేపట్టిన ప్రత్యేక నిర్మాణ కార్యక్రమాలు, పల్లె జీపితంలో గుణాత్మకమైన మార్పు తెస్తున్నవి. వెట్టిచాకిరి నిర్మూలనం, కనీసవేతన చట్టాలు, ఊరూరికి బస్సు పథకం, పరిమిత కుటుంబ పద్ధతులు, చెట్ల పెంపకం, నిత్యావసర వస్తువులు సరఫరాచేసే సహకార మార్కెట్లు, చౌక దుకాణాలు, పాలశీతలీకరణ కేంద్రాల ద్వారా పాడిపశువుల అభివృద్ధి, మేలిరకపు కోళ్ళు, గొర్ల పెంపకం, అధునాతన వ్యవసాయ పద్ధతులు, మొదలైన మార్పులు గ్రామీణ జీవితాన్ని గణనీయమైన అభివృద్ధి స్థాయికి చేర్చినవి. *

PROGRESS IN THE FIELD OF EDUCATION IN ANDHRA PRADESH

B. VENKATARAMA REDDY

ANDHRA PRADESH, the fifth largest state in the country in terms of population, made commendable progress in the field of education, both at the lower and higher levels during the past twenty four years. From a stage, when high schools were very few and colleges only a handful in each district, the State has now reached a position where it can boast of high schools even in remote areas and colleges in large numbers in all the districts. The percentage of enrolment in educational institutions of all types had gone up many fold since the inception of the State.

The number of primary schools in 1956 was only 29,076 with 24.54 lakh children studying in them. The teachers working in these schools totalled 77,065. By 1979-80, the primary schools in Andhra Pradesh reached a figure of 39,955 and the number of students in them increased to 51.13 lakhs. Thus, enrolment at primary level more than doubled during the past 24 years. It was 80.3 percent of the school age population of 6-11 years in 1979-80. The number of teachers in primary schools also increased to 78,834.

The percentage of enrolment of girls in the age group 6-11 too increased from 44.1 in 1956 to 68 in 79-80.

Evening and night primary schools were opened in 235 villages to provide educational facilities to the children unable to attend day schools for economic reasons. Most of them belong to farm labourers, industrial workers and other weaker sections.

The State of Andhra Pradesh has been the first to realise the consequences of the present low level performance of the primary education sector. In June 1978 the Govt. of Andhra Pradesh constituted an autonomous organisation called "The Abhyudaya Pradhamika Vidya Samstha" (Progressive Primary Education Authority). The fundamental aim of this organisation is to attempt on an experimental scale

the immediate qualitative improvement of primary education. 660 Model Primary Schools in all the 23 districts of the State were started under the management of this Samstha.

This project contemplates (i) School buildings with minimum physical facilities, (ii) the minimum necessary equipment mostly improvised using locally available material to impart qualitative education, (iii) better trained teachers, (iv) motivated students and above all, (v) a community willing to contribute its share in the enhancement of the school resources. Orientation courses were organised at six centres where 1,500 teachers were trained. 65,000 pairs of uniforms were supplied to the needy children during 1970-80. All the children of the Model Schools have been brought under the mid-day meal scheme ensuring 100% coverage. Medical inspection of all the pupils and teachers of Model Schools has also been arranged.

In the context of universalisation of primary education, non-formal education is an essential strategy to achieve the required goals. The State Council for Educational Research & Training (SCERT) has developed a course content in literacy and numeracy skills and environmental studies which are relevant to the needs of children who are unable to avail of the facilities of formal education. The State Government started 2,640 non-formal education centres in 1979-80 to benefit the non-enrolled children and school drop-outs of the age group 6-13. Two blocks are selected in each district and 60 centres started in each block. The total number of these centres is 2,640 with 66,837 children on their rolls. 1,320 new centres were opened during 1980-81 enrolling another 35,500 children. The primary education curriculam of 5 years is revamped to two years' course divided into graded units.

There was a phenomenal increase in the number of upper primary schools during 1956-80. Their number increased from 329 in 1956 to 4,472 in 1979-80. The number of teachers in these schools rose from 4,421 to 34,923 during the same period. Enrolment of girls in these schools increased from 6.1% in 1956-57 to 21.5% in 1979-80, while that of the boys rose from 20.9% to 40.5%. The number of scheduled castes children in upper primary schools almost trebled from 32,325 in 1960-61 to 95,063 in 1979-80 while that of scheduled tribes students increased nearly seven times from 2,383 to 14,826. 330 special coaching centres for the benefit of the children of scheduled castes and scheduled tribes (15 per district) appearing for the VII Class common examination were started during 1977-78 and they are continued year after year.

In the case of Secondary Schools too, there was impressive growth. Their number jumped up from 733 in 1956-57 to 3,599 in 1979-80. The total number of children enrolled in the Secondary School increased from 2.09 lakhs in 1956-57 to 7.21 lakhs in 1979-80. The enrolment of girls at the secondary stage went up from 32,894 to 2,16,291 during this period.

Residential schools are being run at seven places — Sarvail in Nalgonda District, Keesargutta in Ranga Reddy District, Kodiganahalli in Anantapur District, Tadikonda in Guntur District, Kinnerasani Dam Site in Khammam District, Upper Sileru in Visakhapatnam District (for Scheduled Tribe students) and Vikarabad (for girls only). One Residential Junior College is run at Nagarjuna Sagar. These institutions cater to the needs of talented rural children and most of them have scored cent per cent passes in the public examinations.

Special coaching centres at the rate of ten in each district were opened to help scheduled castes and tribe students appearing for Tenth Class public examinations to improve their standards.

There is a phenomenal progress in the education of girls at the secondary stage during the past

twenty four years. The enrolment of girls increased from 32,894 to 2,16,291 from 1956-57 to 1979-80, registering a growth of 557%. The enrolment of girls at the secondary stage of education to the corresponding age group rose from 2.1% in 1956-57 to 11.7% in 1979-80, while the percentage of enrolment in the case of boys increased from 15% to 26.7%

Realising the urgency to reduce cognitive load on the children at the primary stage and to provide for opportunities that would involve them in physical activity at this stage, the Govt. of Andhra Pradesh decided to revise the curriculam on the lines recommeneded by the Eswarbhai Patel Committee Report. The revised curricularm has been introduced in Classes I to V during this year 1980-81 in all the schools in the State. The revised curriculam for Classes VI to VII will be introduced during 1981-82 and for Classes VIII to X during 1982-83.

During 1978-79, scouting was made compulsary to school children. The aim is to see that every student in Secondary School is enrolled in the Scouting and Guiding Movement. Our Chief Minister, Sri T. Anjaiah was pleased to sanction a generous increase in the budget of this programme, to give a further fillip to this worthy service activity which inculcates discipline and spirit of service among students.

The State witnessed impressive growth in collegiate and higher education. It now has five universities at Visakhapatnam, Hyderabad, Tirupathi, Nagarjunasagar near Guntur and Warangal. Besides a Central University is located at Hyderabad. At Anantapur, we have a Post-Graduate Centre, which is blooming up as Krishna Devaraya University, very soon.

The number of degree colleges in the State in 1956 was 57 which went up to 250 in 1980-81. With the introduction of Intermediate replacing Pre-University Course, Junior Colleges came into existence. Their number which was 233 in 1973-74 increased to 389 in the current academic year 1980-81. Considering that the routine acamedic orientation will not alone make the student self-reliant, the Govt. introduced Vocationol courses at +2 level in a big way and it is planned to cover all the colleges in a phased programme. To provide application oriented pursuit of knowledge at the undergraduate level, Govt. have had initiated the process of restructuring of courses in accordance to the guidelines given by Prof. Venkata Ramaiah's Commitee's Report. Introduction of "Field Work" as a part of the curriculum is also under active consideration of the Government.

The number of students on the rolls of Colleges increased from 46,463 in 1956-57 to 3.26 lakhs in 1973-74. It exceeds four lakhs at present.

A number of student and Teacher welfare measures were introduced during the last two years. Consultative Committees, comprising teachers, students and parents are found in every district.

Sports are given the maximum importance in Andhra Pradesh. The budget for the sports activities has increased to the maximum by Sri T. Anjaiah, our Chief Minister. A Sports Hostel for the tribal bcys will be started shortly.

The State Government declared its policy adopting Telugu as medium of instruction with effect from 1969-70. For the benefit of candidates whose qualifying examination is other than Telugu, parallel sections are provided in some of the Junior and Degree Colleges in the State in media like English, Urdu, Hindi, Tamil, Marathi and Kannada.

In view of the important and close links between education and employment, the Government of Andhra Pradesh introduced on a pilot basis,

vocational courses in 22 selected Junior Colleges during the year 1979-80. The courses relate to (1) Engineering Technology, (2) Agriculture Animal Husbandry and Home Science and (3) Commerce and Business Management.

Government constituted Telugu Akademi for the development of Telugu Language during 1968. The objectives of the Akademi are :

1. Modernising the language.
2. Taking all steps including the preparation of textbooks for the Universities, to switch over to Telugu as the medium of instruction in the Universities.
3. Co-ordinating with the Government in the easy switch over to Telugu as the language of administration as early a time as possible.

The Telugu Akademi prepared and published Telugu medium text books in different non-language subjects both for intermediate and degree courses.

During 1975-76, the International Telugu Institute was started at Hyderabad for promoting study and research of Telugu literature, language, history, art and culture in India and adroad.

The programme of promoting adult literacy is given an impetus in Andhra Pradesh during the last three years. Besides, the various centres organised by N. S. S. and Nehru Yuvak Kendras of various universities in Andhra Pradesh, Government have had started more than 6,900 centres in Andhra Pradesh with 23 projects. Some more projects are being planned to be started. Shramik Vidya Peets at Hyderabad and Guntur, started last year, are rendering yeomen service for Workers Polyvalent Education. The Government desires to start two more centres this year with the help of the Government of India.

A bill to reform, organise and develop the educational system obtaining in the State of Andhra Pradesh and to consolidate and amend the laws relating there to for the said purpose, to provide for the regulation and control of private educational institutions in the State in the interests of the public in general and of the students in particular was introduced in the Assembly/Council on 27-3-1979. The Bill when passed will necessitate substantial modifications to existing rules.

With blessings and good wishes of all Telugu Speaking people of Andhra Pradesh and the Telugu speaking brethren settled in other states and countries, Andhra Pradesh would march ahead for further strides of propress in the realm of Education.

****

తల్లి !

తల్లి నీ యుత్సవము గాంచ దరలి నార
లనుగు దనయులు నై వేద్య హస్తులగుచు,
ధన్యులెల్లరు నాత్మోచితంపు కాన్క-
లర్పణము సేయ వచ్చిరి యందికొమ్మ !

-ధువ్వూరి రామిరెడ్డి.

A POLICY TO PROMOTE CULTURAL LEGACY

BHATTAM SREERAMA MURTHY

THE stronger the inner life a Nation or a State builds up, the greater it enjoys the powers of nature and marches to prosperity. This 'inner life' in other words, called culture and it encompasses all that the man achieved physically, intellectually and spiritually through a determined fight against the nature, meeting her challenges and moulding her to the best of his allround welfare over the centuries. It is the subconcious awareness of culture in him that motivated the evolution of mankind. It is the parting point for man from the other animal world and to rise above the level of a mere physiological entity attending to the biological expediency. It is the guiding light through which he marched to the ethica-politico-economic advancement and attained supremacy in the world. Man became aware of culture and culture made him to be aware of himself.

Every Nation, State or linguistic community has its own cultural legacy, identity and a synthetic continuity, evolved through the process of social interaction on one side and on the other—by the ceaseless creative experimentation of its genius. The legacy is not mere a matter of pride, but an inspiring catalyst and a motivating source for the entire community. It awakens a sense of responsibility, will and commitment for further prosperity and achievements, This perspective presents the democratic obligation of every people's government to uphold and propagate its cultural legacy with a well-defined, determined and decisive policy envisaged by an indigenous approach taking into review all the distinctive features and merits of its hoary past. Such a policy emerged from the legacy alone can provide an elevated character, human base, morality and destiny to all the physico-social changes a society tends to bring out under the tensions of auto-modern transformations. Essentially culture is the organic tie that binds together all the shades of the cycle of social transformation. Today, the world is caught in the whirl of immense transformations, compelling the man to be self-

alienated and self-missing. Negation of native tradition, culture and way of living appears a general fashion. Glories of the past became a set of nostalgic memories than an under-current theme of the present collective activity. One need not venture to strain the tradition and slip into non-identity, in getting baptized to modernity. After all, tradition is a phenomenon of continuity and it evolves through absorption.

The Telugu community has a hoary tradition, heritage and identity which can be traced back to atleast 3000 years, much earlier to the composition of Aitareya Brahmana which throws the first recorded light on the existence of this separate community. Much before the dawn of Christian era, the Andhras established powerful empires, built up civilised infrastructures, developed maritime enterprises and achieved cultural uniqueness in the field of several fine arts. The first sovereign Telugu dynasty, Satavahanas extended their power beyond Vindhyas into the interiors of North. They gave an endurable rule for about a period of four and a half centuries to a major portion of Greater India, particularly the South, which carved a niche in the annals, being described as the Golden Age for literature, art and sculpture. During this period, the Telugu Community by large was initiated to participate in the evolution of Greater Indian thought, chiefly because of their imaginative act of introducing Prakrit and latter Sanskrit as their administrative languages. The Telugu country indeed became a home of Buddhistic intellectual enterprises, attempting to give new socio-cultural dimensions for the basic dharmic concept, the real inner-string of humanity. Since then the Telugu intellect never tired in indulging itself to perfect the process of human ethics, conduct, personality and integrity, throwing a flood light on the search of permanence by presenting a host of leading preceptors and spiritual scientists over these centuries to the world, the latest being Sri Jiddu Krishna Murthy. The multi-dimensional of their original search into the human society grew, the more responsive and innovative their cultural creations flourished. They developed temple cult into a unique socio-religious and cultural centre and invested all their intricate skills to bring in the maximum aesthetic appeal. The traditional Telugu country, with its vast territorial frontiers stretching from the feet of Vindhyas to the threshold of Kanchi, bears ample testimonies for their aesthetic excellencies mainly invested in temple structures. Among all the religio-artistic activities, the Ajanta creations stand as a matter of supreme pride for the Telugu community. Their artistic powers and creative talents continued from generation to generation attaining new levels of credit in the world of sound, song, colour, form and beauty. The literature from 11th century is known for its three-dimensional affluence. Original aesthetic treatises like Nritta Ratnavali, Sangeetha Darpanam, Pratapa Rudra Yasobhushanam, Rasagangadharam have the leading guidelines for various arts. Bhuvana Vijayam, the court of Sri Krishnadevaraya, is an inspiring model for any culturally oriented administration. The pervading melodies of Annamacharya and Kshetrayya are the chants of Telugu Muse. The 'Mother Telugu' speaks eternally through the compositions of Swamy Thyagaraja, the greatest of the Carnatic musical trinity. The Kuchipudi style of dance is another immortal example of the delicate, original Telugu imagination. The various living cultural forms, popularly called folk arts, found often among the lowest rung of the society and the rural parts of the State speak immensely of the rich cultural legacy they inherited. The impressive designs of handicrafts with a long continued tradition, present an unambiguous picture of our culturo-economic enterprises.

The State of Andhra Pradesh occupies a more prominent place in the Cultural Map of India with its great and ancient heritage. In fact it was once the radiating centre for the cultural and commercial

expansion of Greater India, and it still retains the potentialities, resources and talents to serve a similar purpose. And for all that, it needs a carefully formulated and well-defined policy.

No doubt, the State Government of Andhra Pradesh has made some commendable efforts since its formation in 1956 to fulfill its democratic responsibility of upholding the heritage and encouraging the talent. It has established A. P. Sahitya Akademi, A. P. Sangeeta Nataka Akademi, A. P. Lalita Kala Akademi, A. P. Akademi of Sciences, Telugu Akademi, Urdu Akademi, A. P. Akademy of Photography, International Telugu Institute and A. P. Baalala Akademi, supported several pioneering institutions like Andhra Saraswata Parishat, Telugu Bhasha Samithi etc., and rendered suitable financial assistance to a bunch of voluntary organisations all over the State. The State Government sanctioned pensions to aged artists and scholars in indigent conditions; accorded scholarships and travel grants to artists and troupes under cultural exchange programmes; helped the non-fiction writers by making bulk purchases of their books and encouraged academic researchers by aiding for their research publications. It has declared 15 days of special casual leave for its employees who participate in cultural performances, more like inter-state exchanges. Every possible help and encouragement was extended to the voluntary associations, individuals, ametuers, and professionals from the Government wing.

But the significant fact is that the Government has not evolved for itself till recently a clear-sighted policy, strategy, necessary infrastructure and modus operandi, to preserve and promote the cultural legacy of the State. As a result, much of the cultural atcivity has remained in the voluntary sector alone, without any well-defined destiny, approach or theme. Excepting the preservation of historical monuments by the Archaeology department, the Government hardly plays any direct role in the preservation and popularisation of art and culture. Even the various leading akademies, founded to develop the native talent in the fields of literature, music, dance, drama and formal arts assumed mostly the character of voluntary organisations and often failed to fulfill the paramount objective of wider public involvement and participation. It is a happy coincidence, that a committee was set up in 1973 while I was the Minister of Education and Incharge of cultural affairs to review the functions of various Akademies and to suggest measures for better cultural awakening in the State. A concerted effort to implement the useful recommendations of the committee to evolve an utilitarian and purposeful policy and to create conditions conducive to a cultural revolution of the State has been started very recently.

The proposed policy will aim predominantly to win greater public participation and involvement from the rural sector to the urban; to develop the necessary infrastructure and unified machinery to preserve the various cultural forms, particularly of the rural region which have the danger of ading away speedily under the stress of modern culture; to found a cultural museum which serves as a documentation centre for all the rural, tribal and civilised art-forms and socio-cultural features and apparatus; to adopt and enrich various places of cultural interest as cultural centres of the State; to promote the establishment of institutions like music and dance colleges for all the art forms and create avenues of employment by specially designing function-oriented courses; to develop inter-disciplinary activity among various State Departments like Archaeology, Endowments, Tourism, Handi-crafts, Khadi and Village industries, Artisan Cooperatives etc., for creating a new socio-economic dimension for the artist community; and to strengthen further the existing public, private, voluntary enthusiastic organisations engaged in various spheres of cultural activity.

As a modest beginning in pursuance of the proposed policy the Government has recently trifurcated the Sangeeta Nataka Akademy into three separate Akademies for Music, Dance and Drama. In realisation of the principal objective of the present Government to get wider participation of the public, from all corners of the State, District Councils for Cultural Affairs are coming into being at all headquarters with the Collector as Chairman and other important officials and non-officials as Members. We hope to follow soon by similar councils at Samithi levels on one hand, and on the other, a State Council for Cultural Affairs at the capital which shall assume the major responsibility of coordinating all the voluntary activity. Basing on the recommendations of these councils at District levels, the Government intends to speedily implement a master plan of constructing district auditoria, which shall lend an effective platform for the theatrical enthusiasm of all the youth, ameteurs and professionals.

In our approach to develop various cultural centres in the State, it is decided to adopt first Warangal, Rajahmundary and Nellore towns and develop them into perfect cultural centres with the coordination of the Department of Tourism. Similar attempts are also being made with the possible cooperation of Endowments Department, to develop Kunchipudi, in Krishna District the birth place of Siddhendrayogi, founder of the style, and Katarupalli of Kadiri Taluk, Anantapur District, where the great Telugu poet-sage Sri Vemana entered the Maha Samaadhi. The Government proposes to request some of the leading industries, and philonthrophic agencies to participate in this lofty programme to achieve a headway in this direction. To hold aloft the valuable services of the noble Telugu sons to the language, culture and society, the Government recently envisaged a novel scheme of publishing their photographs in calender style and distribute them widely on subsidised rates. Another new scheme initiated, is the award of Visistha Seva Pathakams, on the formation day of the State, to eminent writers and artists who contributed significantly to the world of Telugu language and culture. The Cultural Affairs wing of the Government has started preparations for issuing musical discs on the glory of Telugu land and people. To impart training in the exposition of histrionic talents in theatrical arts, it is also resolved to add a repertory wing in the State owned theatre, Ravindra Bharathi. The Government also intend to decorate all its offices and corporate bodies with the pictures of ancient Telugu poets, patrons and kings, portraits of luminaries, and illustrations of Telugu culture to richly display the magnificient heritage and initiate a new cultural awakening in the State to shape its future in worthy of its past. All these schemes are only a few to quote as a modest start in the newly setforth direction of making the Government's role more effective and purposeful in the field of cultural activity in the State. Several facets of culture, are presently looked after by different departments in the State administration, as there is no single centralised directorate established till now. Such a directorate for making concerted effort to promote language and culture, the two inseparable terms, is planned to be inagurated formally on the auspicious day of the ensuing Ugadi. It is only a conjecture, that the incoming directorate shall envisage in its fold all the multiple aspects of language, and culture, including the cultural teaching bodies of music, dance and art, and the oriental language and Dharmic concept institutions. The formation of the Directorate of Cultural Affairs, I believe, will hasten the formulation of a well-set, decisive and destiny-making cultural policy for the State to promote its legacy. A seminar designed to be organised on the same theme during the coming Ugadi celebrations, I hope will set the prologue summing up the public deliberations. Let us take inspiration from the prologue-policy, dedicate ourselves for its speedy implimentation and hold aloft the torch of our culture-let us be proud of our legacy and take our State and Nation to further supremacy.

ఆంధ్రప్రదేశ్‌లో సాహితీ సంస్థలు

పోతుకూచి సాంబశివరావు

దక్షిణ భారతదేశంలోని తెలుగు ప్రాంతంలో చాలా భాగం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా 1956 లో ఏర్పడింది. పొట్టి శ్రీరాములు ఆత్మాహుతి కారణంగా భాషా పరమైన రాష్ట్ర విభజన దృష్ట్యా తెలుగు వారి కోరిక మన్నించి నాడు పండిట్ నెహ్రూ ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటు చేశారు. అంతకు ముందు మద్రాసు ఉమ్మడి రాష్ట్రంలోనూ, తెలంగాణాలోనూ ఇతర భాషా రాష్ట్రాలలో చేరిన తెలుగు ప్రాంతాలలోనూ కూడా అనేక సాహితీ సంస్థలు ఏర్పడి భాషాసేవ చేస్తున్నవి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడక ముందు కూడా స్థాపించబడిన తెలుగు సాహితీ సంస్థలు రాష్ట్రం ఏర్పడి నాక, ఇంకా ఉత్సాహంతో సాహితీ సేవ నిర్వహించాయి.

కవులను, పండితులను, సాహితీవేత్తలను తెలుగు దేశంలో పూర్వకాలం రాజులు, ఆ పిదప జమీందారులు పోషించారు. అందువల్ల ప్రత్యేకంగా సాహితీ సంస్థలు ఏర్పడవలసిన అగత్యం కలుగలేదు.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడక పూర్వమే కొన్ని సాహితీ సంస్థలు ఏర్పడి విశిష్ట సాహితీ సేవ చేసినవి. ఆంధ్ర ప్రాంతంలో 'ఆంధ్ర సాహిత్య పరిషత్తు' ఏర్పడి జయంతి రామయ్య పంతులుగారి యాజమాన్యాన నిఘంటువులు, ఆంధ్ర విజ్ఞానమనే సంపుటాల ప్రచురణ, 'సాహిత్య పరిషత్' పత్రికా నిర్వహణ, తాళపత్ర గ్రంథాల సేకరణ వంటి కార్యక్రమాలను నిర్వహించినది. పిఠాపురం రాజా వారి సంపూర్ణ సహాయం ఈ సంస్థకు లభించింది. 1943 ప్రాంతంలో హైదరాబాదులో 'ఆంధ్ర సారస్వత పరిషత్తు' స్థాపించబడింది. నాడు నిజాం ప్రభుత్వం తెలుగు భాషను అణచి వేయడానికి పూనుకొన్నప్పుడు, దానిని సజీవంగా ఉంచడానికి ఈ ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆవిర్భవించింది. మాడపాటి హనుమంతరావు, సురవరం ప్రతాపరెడ్డి ప్రభృతుల ప్రోత్సాహంతో స్థాపితమైన ఈ సంస్థ ప్రజా సామాన్యంలో తెలుగు భాషా సాహిత్యాల ప్రచారం ముమ్మరంగా కొనసాగిస్తూ పురోగమిస్తున్న జాతీయ సంస్థ. ఈ సంస్థలో శ్రీ పరసావెంకటేశ్వరరావు, శ్రీ రామచంద్రరావు, శ్రీ లోకనంది శంకరనారాయణరావు మున్నగు వారు కృషి చేసినా కాలక్రమంగా శ్రీ నరోత్తమరెడ్డి అధ్యక్షతన, శ్రీ పులిజాల హనుమంతరావు కార్యదర్శిగా యీ సంస్థ పురోగమించింది. ఈ సంస్థ నేటి ప్రగతి స్వరూపానికి మూలకారకులు శ్రీ దేవులపల్లి రామానుజరావు. ఈ సంస్థ ప్రస్తుత కార్యదర్శి శ్రీ గడియారం రామకృష్ణశర్మ. ఈ సంస్థ

పరీక్షలు నిర్వహించే శాఖలు తెలంగాణాలోనేకాక బొంబాయి, హోసూరు, మారిషస్ వంటి ప్రాంతాలలో కూడా విస్తరించి ఉన్నాయి. ఒక విశిష్టమైన ప్రాచ్య కళాశాలను కూడా నిర్వహిస్తున్నది.

1947 ప్రాంతంలో డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ఆధ్వర్యాన శ్రీ మోటూరి సత్యనారాయణ కార్యదర్శిగా విజ్ఞాన కోశం ప్రచురణకు మద్రాసు ప్రభుత్వం వారి ప్రేరణతో 'తెలుగు భాషా సమితి' ఏర్పడింది. తల్లావఝుల శివశంకరశాస్త్రి ఆధ్వర్యంలో 'సాహితి సమితి', ఆ పిదప 'నవ్యసాహిత్య పరిషత్తు' తెలుగు దేశంలో నవ్యకవితా సాహితీ చైతన్యాన్ని కలిగించాయి. 1947 తరువాత హైదరాబాదులో శ్రీ కాళోజీ నారాయణరావు అధ్యక్షతన తెలంగాణా రచయితల సంఘం ఏర్పడింది. అది క్రమంగా ఆంధ్ర రచయితల సంఘంగా రూపుదిద్దుకున్నది. ఇందులో డాక్టర్ దాశరథి, డాక్టర్ నారాయణరెడ్డి, డాక్టర్ బి. రామరాజు ప్రముఖ సభ్యులు. సంగ్రహాంధ్ర విజ్ఞాన కోశప్రచురణకు శ్రీఖండవల్లి లక్ష్మీరంజనం ఒక సమితి ఏర్పాటుచేసి, శ్రీఆదిరాజు వీరభద్రరావు, శ్రీఖండవల్లి బాలేందు శేఖరం గార్ల సహాయంతో కొన్ని సంపుటాలు ప్రచురించారు. తెలంగాణాలో సాధన సమితి సాహితీ సంస్థ ద్వారా ఆధునిక రచయితలు నెల్లూరి కేశవస్వామి, భాస్కరభట్ల, వెల్దుర్తి, అక్కిరాజు జనార్దనరావు, బూర్గుల రంగనాథరావు మున్నగు వారు ప్రసిద్ధికి వచ్చారు. తెలుగు దేశంలోనూ, తెలంగాణలోనూ కళాశాలల్లో ఆంధ్రాభ్యుదయోత్సవ సంఘాలు ఏర్పడి విద్యార్థులలో సాహితీ పిపాస పెంపొందింపజేసి, సాహితి కార్యక్రమాలు కూడా ఎన్నో నిర్వహించి కొంత చైతన్యం కలిగించాయి. శ్రీ వేమరాజు నరసింహారావు, శ్రీ పోతుకూచి సాంబశివరావుల ఆధ్వర్యంలో నవ్యసాహితీ సమితి 1952లో ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్ అవతరణ కాలం నాటికి ఈ సంస్థలన్నీ వివిధ ప్రాంతాలలో సాహితీ రంగంలో విశేష కృషి చేస్తూనే ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్ అవతరణ తరువాత తెలుగు సాహితీ రంగానికి ప్రభుత్వపరంగా సేవ చేయడానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి ఏర్పడింది. ఈ సంస్థకు మొదటినుంచి నేటివరకు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షులు. శ్రీ దేవులపల్లి రామానుజరావు దాదాపు 20 సంవత్సరాలు కార్యదర్శిగా ఉండి, ఈ సంస్థకు రూపురేఖలు దిద్దారు. ప్రస్తుతం డాక్టర్ ఇరివెంటి కృష్ణమూర్తి కార్యదర్శి. ఈ అకాడమీ వృత్తిపద కోశాలు, పదప్రయోగ కోశాలు వంటి పరిశోధనాత్మక గ్రంథాలు ప్రచురించి ఇంకా అనేక ప్రచురణలద్వారా కూడా ఆర్థిక పటిష్ఠతను చేకూర్చుకున్నది. తెలుగు సాహితీరంగంలో యువకులలో చైతన్యం కలిగించిన మరొక ప్రముఖ సంస్థ 'యువభారతి'. ఈ సంస్థ అభివృద్ధికి దోహదం చేసిన వారు డాక్టర్ ఇరివెంటి కృష్ణమూర్తి, డాక్టర్ జి. వి సుబ్రహ్మణ్యం. శ్రీవంగపల్లి విశ్వనాథం ఈ సంస్థకు వెన్నెముక. వేల కొలది ప్రచురణలు వెలువరించే సాహసం కూడా వీరు చేశారు. 'సుఖేలా నికేతన్' అనే సంస్థ డాక్టర్ బోయి భీమన్న స్థాపించి, అనేక స్వీయ గ్రంథాలు ఈ సంస్థ ద్వారా ప్రచురించారు.

1960 లో ప్రథమంగా అఖిల భారత తెలుగు రచయితల సభలు జరిపినపుడు, తెలుగు సాహిత్యం ఇతర రాష్ట్రాలకు, దేశాలకు వ్యాపింపజేయాలనే తలంపుతో 'విశ్వసాహితి' సంస్థ శ్రీ పోతుకూచి సాంబశివరావు స్థాపించారు. ఈ సంస్థద్వారా 'విశ్వరచన' పత్రికే కాక, 'యూనిలిట్' అనే ఆంగ్ల త్రైమాస పత్రిక వెలువడుతున్నది. హైదరాబాదులో ఎ. జి. ఆఫీసు ఉద్యోగుల సహకారంతో 'రంజని' సంస్థ ఏర్పడింది. వీరు అనేక సాహితీ కార్యక్రమాలు, సభలు ఏర్పాటు చేయడం, విశిష్టమైన ప్రత్యేక సంచిక ప్రచురించడం కొనసాగిస్తున్నారు. అదేవిధంగా జీవిత భీమా సంస్థలోని తెలుగు ఉద్యోగులు కూడా 'తెలుగు సాహితి' ద్వారా ప్రముఖ సాహితీ వేత్తల ఉపన్యాసాలు అనేకసార్లు నిర్వహించారు. విద్యుత్ సౌధలోని ఉద్యోగులు 'విద్యుత్ కళాభారతిగా' రూపొంది సాహిత్య కార్యక్రమాలు కూడా నిర్వహించారు. హైదరాబాదు నగరంలో నవజ్యోతి కళాసమితి, అభినవ భారతి, నవోదయం, దక్షిణాంతరీయ సాహిత్య సమితి మున్నగునవికూడా ప్రజా రంగంలోకి చొచ్చుకుని సాహితీ కృషిచేశాయి. శ్రీ యం. కె. రాము దీక్షవల్ల 'రసమయి', శ్రీ తుంగతుర్తి విశ్వనాథ శాస్త్రి కృషివల్ల 'శ్రీనివాస సాహితీ సమితి' ఏర్పడి యథాశక్తి కృషి చేస్తున్నాయి. శ్రీ పి. రామచంద్రుడు, కీ. శే. కప్పగంతుల లక్ష్మణశాస్త్రి మున్నగు వారి సహకారంతో ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి శ్రీ అల్లాడి కుప్పుస్వామి అధ్యక్షతలో 'సుర భారతి సమితి' సంస్కృత రంగంలో విశేష కృషి సలిపినది.

ఇవి కాక ఆంధ్రప్రదేశ్‌లో ఉర్దూకు కూడా సముచిత స్థానం ఉంది కనుక, కొన్ని ఉర్దూ సంస్థలు, ఇదారే అదబియాతే, అంజుమన్ తరక్కీ కూడా సాహితీ రంగంలో కృషి చేశాయి. ఇటీవల సాహితీ రంగంలో ప్రముఖ స్థానం వహిస్తున్న యువకుల సంస్థలు మరికొన్ని ఉన్నాయి. శ్రీ మద్దాలి

రఘురాం కార్యదర్శిగా 'కిన్నెర ఆర్ట్ థియేటర్సు'. శ్రీ వంశీ రామరాజు కార్యదర్శిగా 'వంశీ ఆర్ట్స్ థియేటర్సు', శ్రీ నెమలి కంటి రామచంద్రరావు సహకారంతో ఏర్పడిన 'నవీన విజ్ఞాన సమితి', రఘుశ్రీ ప్రోత్సాహంతో పనిచేస్తున్న 'మానస ఆర్ట్స్ థియేటర్సు' పేర్కొనదగినవి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని హైదరాబాదు, సికిందరాబాదు జంటనగరాలలో ఇంకా అనేక సంస్థలు యువకుల ఆధ్వర్యంలో సాహితీ రంగంలో కృషి చేస్తూ ఇతోధిక సేవచేస్తున్నాయి. ఇటీవలనే శ్రీ త్రిపురాన రాఘవదాసు ఆధ్వర్యంలో 'సాహితీ ప్రియుల సమాఖ్య' ఏర్పడింది.

భారతదేశ స్వాతంత్ర్య సముపార్జన అనంతరం సాంస్కృతిక వికాసం తెలుగుదేశంలో పెల్లుబికింది. ఆ ఉత్సాహ కారణంగా అనేక సాహితీ సంస్థలు తెలుగుదేశంలో ఆవిర్భవించాయి. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి రాష్ట్రంలో సాగుతున్నసాహితీ కార్యక్రమాలను గమనించి కొన్ని మంచి సంస్థలను గుర్తించింది. గూడురులోని 'సంస్కృతీ సమ్మేళనం', నెల్లూరులోని 'వర్థమాన సమాజం' సాహితీ రంగంలో కృషిచేస్తున్నాయి. శ్రీ సి. పి. రామచంద్రరావు ముఖ్య కార్యకర్తగా నెల్లూరులో 'తిక్కన సాహితీ సదస్సు' ప్రతి సంవత్సరం తిక్కన పేర ఉత్తమ రచయితలకు బహుమతులివ్వడమే కాక, తరచు సాహితీ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. శ్రీ తిక్కవరపు రామిరెడ్డి నెల్లూరులో స్థాపించిన 'కవిత్రయ జయంతి సంఘం' కవిత్రయంవారి జయంతి ఉత్సవాలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తోంది. కడపలో శ్రీయుతులు మల్లెమాల వేణుగోపాలరెడ్డి, జానుమద్ది హనుమచ్ఛాస్త్రి కార్యకర్తలుగా కడపజిల్లా రచయితల సంఘం సాహితీ కార్యక్రమాలలో ఆ జిల్లా రచయితలను ఉత్తేజపరుస్తోంది. పొద్దుటూరులోని రాయల సాహిత్య పరిషత్తు శ్రీ సి. వి. సుబ్బన్న శతావధాని సహకారంతో నిర్వహింపబడుతోంది. అనంతపురం జిల్లాలోని హిందుపూర్‌లో 'శ్రీకృష్ణదేవరాయ గ్రంథమాల', 'అనంతపురం జిల్లా రచయితల సంఘం' పేర్కొనదగిన సాహితీ సంస్థలు. శ్రీ ఆశావాది ప్రకాశరావు కార్యకర్తగా అనంతపురంలో 'రాయల కళాగోష్ఠి' అనే సంస్థకూడా సాహిత్య రంగంలో కృషిచేస్తూ సభలు, సదస్సులు ఏర్పాటు చేస్తోంది. శ్రీ భారతీ సమితి గుంతకల్లులో ప్రముఖ సాహిత్య సంస్థ. కర్నూలులో 'రసజ్ఞ సమితి', 'కర్నూలు జిల్లా రచయితల సంఘం' కూడా వివిధ సాహితీ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సంస్థలు. చిత్తూరులో కీ. శే. కె. సభా సహకారంతో 'సంస్కృత భాషా ప్రచారిణీ సభ' కూడా కొన్ని కార్యక్రమాలు సాహితీ రంగంలో చేయడం సర్వ విదితం. చిత్తూరులో 'సాధన కళానిలయం', శ్రీ కె. రామకృష్ణ ఆధ్వర్యంలో 'చిత్తూరు జిల్లా రచయితల సంఘం' పేర్కొన దగిన ముఖ్య సాహితీ సంస్థలు. శ్రీ సి. వి. సుబ్బన్న శతావధాని అండగా 'రాయలసీమ రచయితల రచయిత్రుల మహా సభలు' కూడా జరుగుతున్నాయి. కృష్ణాజిల్లాలోని గుడివాడలో 'కవిరాజ సాహిత్య విహార్' ప్రసిద్ధికెక్కింది. డాక్టర్ టి వేంకటేశ్వరరావు ఈ సంస్థకు మూల స్తంభం - ఇటీవలనేసంస్థ రజతోత్సవాలు కూడా నిర్వహించుకున్నది. మచిలీ పట్నంలోని 'స్పందన సాహితీ సమాఖ్య' కు శ్రీ గుత్తికొండ సుబ్బారావు ముఖ్యుడు. శ్రీబోయిన వేంకటేశ్వరరావు సహకారంతో 'ఆంధ్ర సారస్వత సమితి' మచిలీపట్నంలో కొనసాగుతున్నది. కృష్ణాజిల్లాలో మోటూరులో ఆదర్శ సంస్కృతీ సమాఖ్యకూడా సాహితీ రంగంలో కృషి చేయుచున్నది. శ్రీ అచ్యుత రామరాజు ఆధ్వర్యంలో విశాఖపట్నంలో 'విశాఖ సాహితి'కృషి గణనీయం. 'విశాఖ రచయితల సంఘం' కూడా ఆ ప్రాంతంలోని మరొక సాహితీ సంస్థ. అనకాపల్లిలో 'కవితా సమితి' సాహితీ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. శ్రీకాకుళంలో శ్రీ ఎస్. రామగోపాలశాస్త్రి సహకారంతో శ్రీవాణి సాహిత్య పరిషత్తు, బొబ్బిలిలో మరొక సంస్థ 'విజ్ఞాన వర్థినీ పరిషత్తు' చెప్పుకోదగిన సాహితీ సంస్థలు. ఏలూరులో 'సాహిత్యమండలి', భీమవరంలో 'రామరాజ భూషణ సాహిత్య పరిషత్తు', తాడేపల్లిగూడెంలో డాక్టర్ యస్. వి. యస్. రామారావు కృషివల్ల చైతన్యవంతమైన 'తెలుగు సాహితీ సమాఖ్య' ముఖ్య సాహితీ సంస్థలుగా పేరు పొందినవి. బాపట్లలో శ్రీ పోలాప్రగడ సత్యనారాయణమూర్తి కార్యకర్తగా 'తరుణ సాహితీ సమితి' వర్ధిల్లుతున్నది. మెదక్ జిల్లా సదాశివపేట కేంద్రంగా శ్రీ రంగకృష్ణమాచార్యులు సహకారంతో 'మెదక్ జిల్లా రచయితల సంఘం' అనేక సభలు నిర్వహించింది. సిద్దిపేటలో శ్రీ వేముగంటి నరసింహాచార్యులు కార్యకర్తగా 'సాహితీ వికాస సమితి' సాహితీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. నల్గొండలోని యువ 'రచయితల సమితి' పేర్కొన దగినది. దీనికి అండదండలుగా శ్రీ వెంకటయ్య ప్రోత్సాహము లభిస్తున్నది. వనపర్తిలో 'జ్యోతిర్మయి' సాహితీ సంస్థ నిర్వహణకు మూలం డాక్టర్ యస్. వి. రామారావు. శ్రీ కొలిపాక మధుసూదనరావు ముఖ్య కార్యకర్తగా 'ఖమ్మం జిల్లా రచయితల సంఘం' కూడా తన సాహితీ కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగిస్తున్నది.

వరంగల్‌లో 'సాహితీ బంధు బృందం' శ్రీ పేర్వారం జగన్నాథం ఆధ్వర్యంలో కొనసాగుతున్నది. ప్రస్తుతం శ్రీ పేర్వారం జగన్నాథం, శ్రీ సురేంద్రల కృషితో 'చైతన్య సాహితి' ప్రశంసనీయంగా ఆంధ్ర భాషా వికాసానికి కృషి చేస్తున్నది.

శ్రీ కె. వీరభద్రాచారి సహకారంతో 'నిజామాబాదు జిల్లా రచయితల సంఘం,' శ్రీ సూర్యప్రకాశ్ సహకారంతో 'ఇందూరు భారతి' చెప్పుకోదగిన ప్రస్తుత సాహితీ సంస్థలు. కరీంనగర్ జిల్లాలోని కోరుట్లలో 'భారతీ సాహితీ సమితి' శ్రీ అందె వెంకటరాజం సహకారంతో నడుస్తోంది. నెల్లూరు జిల్లా, ప్రకాశం జిల్లా, కృష్ణా జిల్లా, వరంగల్ జిల్లా రచయితల సంఘాలుకూడా ఇటీవల ఏర్పడి వీలైనపుడు జిల్లా రచయితల సభలు నిర్వహిస్తోనే ఉన్నాయి. ఇలాగే రాష్ట్రం మొత్తం జిల్లాల్లో చాలా జిల్లాలు రచయితల సంఘాల ద్వారా సాహితీ సభలు నిర్వహిస్తున్నాయి. రాజమండ్రిలో 'వీరేశలింగ పురమందిరం' హైదరాబాదులో కళా సాహితి' కూడా సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తునాయి. ఈ సంఘాలన్నిటికీ సాహిత్య అకాడమి గుర్తింపు లభించటంవల్ల వీటి స్థాయిని ప్రభుత్వం కూడా పరిగణించి గుర్తించే అవకాశ లభించింది.

మార్క్సిజంలో విశ్వాసం కలిగిన కొందరు 'అభ్యుదయ రచయితల సంఘం' గా ఏర్పడి సాహితీ రంగంలో కృషి చేశారు. తరువాత 'విప్లవ రచయితల సంఘం' శ్రీ శ్రీ అధ్యక్షతన ఏర్పడింది. ఇటీవల ఇంకొక అడుగు ముందుకు వేసి యువతలో అభ్యుదయ భావన ఆలంబనంగా 'జనసాహితీ' సంస్థ కూడా సాహితీ కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

1960 లో హైదరాబాదులోని నవ్యసాహితీ సమితి అఖిల భారత తెలుగు రచయితల మహాసభలు ప్రప్రథమంగా పెద్ద స్థాయిలో హైదరాబాదులోనే నిర్వహించింది. ఈ సంస్థకు ప్రథమంలో అధ్యక్షులు కీ. శే. దామోదరం సంజీవయ్యా. ఆ తరువాత ప్రస్తుత అధ్యక్షులు ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ ఆవుల సాంబశివరావు. ఈ సంస్థ శ్రీ పోతుకూచి సాంబశివరావు ప్రధాన కార్యదర్శిగా హైదరాబాదు, రాజమండ్రి తిరుపతి, బెంగుళూరు ప్రాంతాలలో ఇంతవరకు ఆరు అఖిల భారత తెలుగు రచయితల సభలు నిర్వహించి, ఈ వేదిక మీదే విదేశీ ప్రాంతాలలోని తెలుగు వారిని పరిచయం చేసి, ప్రపంచ తెలుగు సభలకు నాంది పలికింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదరణతో 1975లో ప్రపంచ తెలుగు మహాసభలలో విస్తృత రీతి సాహితీ కార్యక్రమాలు, సదస్సులుకూడా జరిగాయి. ఈ ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహణ, విదేశీ తెలుగువారి భాషా సాహిత్య కార్యక్రమాల ప్రోత్సాహం రాష్ట్రప్రభుత్వం 1975 లో ఏర్పరచిన అంతర్జాతీయ తెలుగు సంస్థ నిర్వహిస్తున్నది. ఈ సంస్థ ప్రస్తుత అధ్యక్షులు మాజీ విద్యాశాఖామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు, ప్రస్తుత డైరెక్టర్ శ్రీ మాటేటి రామప్ప. ఇది కాక హైదరాబాదు నగరంలో 'తెలుగు అకాడమి' కొంత సాహితీ పరంగానూ, పాఠ్య గ్రంథాల ప్రచురణ ద్వారానూ భాషా సాహిత్య సేవ నిర్వహిస్తున్నది.

అయితే తెలుగు దేశంలో ఇంకా అనేక ప్రాంతాలలో తెలుగు సాహితీ సంస్థలు తమ స్వశక్తితో, ప్రోత్సాహంతో నడుస్తున్నాయి. మెదక్‌జిల్లా కాడ్పల్ తాలూకా బిల్లగిరి దేవస్థానం గ్రామంలో 'నారాయణఖేడ్ సాహిత్య సమితి' సాహితీ రంగంలో కృషి చేస్తోంది. సూర్యాపేటలో 'భానుపురి సాహితీ సమితి', కావలిలో 'తిక్కన సాహితీ సంఘం', నెల్లూరు జిల్లా వెంకటగిరిలో 'శ్రీ చైతన్య క్షేత్రం', నెల్లూరులో 'సరస' సంస్థ ప్రొద్దుటూరులో శ్రీ రాజన్న కవి నిర్వహణలో 'యువ కవితా సమితి' ప్రముఖ సాహితీ సంస్థలుగా పరిగణించబడక పోయినా ఇతోధిక సాహితీ సేవ చేస్తున్నవి. ప్రొద్దుటూరులో 'నవ్యసాహితీ సమితి', కడప జిల్లాలోని కోకటంలో 'అల్లసాని పెద్దన సాహిత్య పీఠం', ప్రొద్దుటూరులో 'రాయల సాహిత్య పరిషత్తు', అనంతపూర్ జిల్లాలోని 'బుక్కరాయ సముద్రం' లో 'అవ్వారి నారాయణ గ్రంథమాల', గుంతకల్లులో 'తెలుగు భాషాసమితి' సంస్థలు కూడా సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి

విజయవాడ 'శ్రీ దుర్గా సంఘ సేవా సమాజం', సూజివీడులో శ్రీ ఎర్రోజు మాధవాచార్యుల సహకారంతో నడుస్తున్న 'సుధర్మ' సాహితీ సంస్థ, కాకినాడలోని 'ఇందిరా ఎడ్యుకేషన్ సొసైటీ', అమలాపురంలో 'సంస్కృతీ సమాఖ్య' కూడా కొంతకృషిచేసి సాహితీ రంగంలో తమ ఉనికి నిలుపుకున్న సంస్థలు.

అయితే రచయితలు తమ ప్రచురణలు వెలువరించడం కష్టసాధ్యం కావడంతో, సహకార సంఘాలు కూడా నిర్వహించాలని తెలుగు దేశంలో కొంత ప్రయత్నంచేశారు. హైదరాబాదులో 'ఆంధ్రప్రదేశ్ రచయితల సహకార సంఘం'

శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనం ఆధ్వర్యంలో కొంతకాలం సాగి, ఒక ముద్రణాలయం కూడా ఏర్పాటు చేసి, అనివార్య కారణాల వల్ల మూతపడింది. నెల్లూరులో 'నెల్లూరు జిల్లా రచయితల సహకార సంఘం' ఏర్పడి కొద్దిగాకృషి సలుపుతున్నది. చిత్తూరులో 'జిల్లా రచయితల సహకార ప్రచురణ సంఘం' ఏర్పడి కొన్ని మంచి ప్రచురణలు వెలికి తెచ్చింది. శ్రీ మధురాంతకం రాజారాం సహకారంతో నూతలపాటి గంగాధరం స్మారక బహుమతుల పథకం కూడా నిర్వహిస్తోంది. గుంటూరులో కూడా 'గుంటూరు రచయితల సహకార సంఘం' ఏర్పడినది. అయితే ఈ రచయితల సహకార సంఘాలు ఎందువల్లనో కేరళలోని సహకార సంఘంలా ప్రసిద్ధికి వచ్చి గణనీయమైన కృషి జరుపలేక పోతున్నాయి.

ఇటీవల యువ రచయితలు కూడా చిన్న తరహా సాహితీ సంస్థలు ఏర్పరుచుకుంటున్నారు. చిన్నస్థాయిలో ప్రారంభమైనా క్రమంగా పెద్ద స్థాయిలో కార్యక్రమాలు చేపడుతున్నారు. విజయవాడలోని 'సంస్కృతి సమాఖ్య' ఇటీవల యువకవుల మహాసభలు నిర్వహించింది. రాజమండ్రిలోని 'సాహిత్య గౌతమి' శ్రీ పోతుకూచి సూర్యనారాయణమూర్తి అధ్యక్షతలో సాహితీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. నిర్మల్‌లో శ్రీ టి. యల్. యన్. స్వామి అధ్యక్షతలో సాహితీ సంస్థ స్థానిక రచయితలకు నిలయంగా భావిస్తున్నది. అచ్చటచ్చట సాహితీ సంస్థలుగా కాకపోయినా, సాహితీ గ్రంథాలను ముద్రిస్తూ గ్రంథ ప్రచురణ కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తున్న సంస్థలుకూడా ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్నాయి. పుస్తక విక్రేతలతో వీరికి పూర్తి పోలికలుండకపోవడానికి కారణం వీరు ముద్రిత గ్రంథాలుఆధారంగా సభలు కూడా నిర్వహించడమే. తెలుగు దేశంలో కొన్ని ప్రచార గ్రంథాలయాలు సాహితీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నవి. హైదరాబాదులో, శ్రీ యం. యల్. నరసింహారావు ప్రస్తుత కార్యదర్శిగా 'శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం', ఇంకా 'నవ్యకళాసాగర్', 'ఆంధ్ర ప్రదేశ్ యువరచయితల సంఘం' విజయవాడలో 'శ్రీ హనుమంతరాయ గ్రంథాలయం', అనకాపల్లిలో 'శారద గ్రంథాలయం' ఇటువంటి సాహితీ కార్యక్రమాలకు పేరు పొందినవి.

తెలుగుదేశంలో సాహితీ సంస్థలు అన్ని కూడా రజిష్టరు కాలేదు. రిజిష్టర్డు అయిన వాటికి సాహిత్య అకాడమి గుర్తింపు లభించింది. రిజిష్టర్డు కాకపోయినా కొన్ని సాహితీ సంస్థలు చక్కటి సేవచేస్తున్నాయి. రచయితల సమావేశాలు వీటి ముఖ్య ఆశయం. అయినా ఏ సాహితీ సంస్థ అయినా ఎవరో ఒక్కరిద్దరి మీద ఆధారపడి, ఆర్థికంగా, సాహితీపరంగా, వారి సహాయంతోనే నడుస్తున్నవి. రాష్ట్రప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం ఈ సంస్థలకు సాధారణంగా చాలా తక్కువ. అయినా ప్రజల సహకారంతోనే ఎన్నో సాహితీ సంస్థలు నిర్వహింపబడుతున్నాయి. అయితే అన్ని ఉటంకించడం సాధ్యం కాదు.

తెలుగు దేశంలో ఆధునిక యుగంలో వచన కవిత, వచన రచన ప్రభావం పెరిగాక రచయితలు కూడా వేల సంఖ్యలో ఉద్భవిస్తున్నారు. అందువల్ల వాడవాడలా సాహితీ సంస్థలు ఇకముందు ఉద్భవించినా ఆశ్చర్యపడనక్కర్లేదు, సంతోషించవలసిందికూడా. అయితే రచయిత తన సంకుచిత ఆలోచనా పరిధి దాటి, సమాజ శ్రేయస్సు దృష్ట్యా సంఘంలో ఇమడాలి. అప్పుడే సాహితీ సంస్థలు ఒక నిర్దుష్ట రూపకల్పన, లక్ష్యసాధన పొందగలవు.

దేశభాష - తెలుగు

తెలుగదేల యన్న, దేశంబు తెలుగు - ఏను
తెలుగు వల్లభుండ, తెలుగొకండ,
ఎల్ల నృపులు గొలువ నెఱుఁగవే బాసాడి
దేశభాషలందు తెలుగు లెస్స.

శ్రీ కృష్ణదేవరాయలు

తెలుగు వనిత

మాలతీ చందూర్

ఏదేశపు సంస్కృతి అయినా, ఏ జాతి ఆచార వ్యవహారాలయినా స్త్రీలవలన నిలబడుతాయి. పురుషుడు యవ్వనంలో లాలసతోనూ, మధ్య వయసులో సంపాదన కుటుంబ పోషణతోనూ సతమతమయి, లౌకిక ప్రపంచంలో పడి కొట్టుమిట్టాడుతూ, తనజాతి వునికి, తన సంస్కృతి వంటి వాటి వైపులకి పోడు. ధనార్జనలో, కుటుంబ పోషణలో తల మునకలయిపోతుంటాడు. గృహబాధ్యతలనుంచి కొంత విముక్తి లభించేసరికి జరాభారం - అనారోగ్యం ఇది సాధారణంగా - సగటు గృహస్థుని జీవిత చరిత్ర.

అయితే స్త్రీల విషయం అల్లాకాదు. అతిబాల్యంనుంచీ, స్త్రీలకి ఆచారాలూ, పండుగలూ వంటి మన సంస్కృతికి పట్టుకొమ్మలయిన - విధులూ కార్యాలూ నేర్పుతూవుంటారు. బాల్యంలో పండుగలూ, వివాహమయాక నోములూ వ్రతాలూ, మధ్య మధ్య శుభ కార్యాలూ, అశుభకార్యాలూ యివన్నీ గృహిణి జీవితంలో ఒక భాగమయిపోతాయి. ఇవన్నీ ఆమె బాధ్యతలూ. ఈ బాధ్యతలలో కొన్ని కేవలం లౌకిక పరమయినవి, మరి కొన్ని మన సంస్కృతిని నిలబెట్టేవి.

అన్ని ప్రాంతాల గృహిణికి మల్లేనే మన తెలుగు దేశపు యిల్లాలికి కూడా కొన్ని బాధ్యతలూ - విధులూ వున్నాయి. మన ఆంధ్రదేశం సస్యశ్యామలమయింది. కృష్ణా, గోదావరి వంటి జీవనదులూ, తుంగభద్ర, నాగావళి వంటి ఉపనదులూ నిరంతరం ప్రవహిస్తూ ఈ ఆంధ్రదేశాన్ని అన్నపూర్ణను చేస్తున్నాయి. అటు బరంపురంనుంచి యిటు మద్రాసుదాకా - కోస్తా ప్రాంతాలు పచ్చని చేలతో, పంట భూములతో సుసంపన్నంగా వుంటాయి. ఇటువంటి సుసంపన్నమయిన ప్రాంతాలకి చెందిన తెలుగు వనిత ఎలా వుంటుంది ? ఈమె బాధ్యతలు ఏమిటి ? ఈమె నిత్యకృతం ఎలావుంటుంది ? అని ఎవరేనా ప్రశ్నిస్తే - తెలుగు యిల్లాలికి - ఆర్థికమైన బాధలు వుండొచ్చు గాని - అన్నానికి లోటు వుండదు అని బదులు చెప్పాల్సి వస్తుంది.

ఈ ప్రాంతాల, అంటే ఆంధ్రప్రాంతాల గృహిణికి, డొక్కా సీతమ్మగారు ఒక ఆదర్శం. ఇది వుత్త పేరు కాదు. అతిథి అభ్యాగతులపట్ల డొక్కా సీతమ్మగారు కనబరిచిన ఆదరం, అన్నార్తులకి ఆమె యిచ్చిన చేయూత, ప్రతి బాలికకు తల్లితండ్రులు చెపుతూవుంటారు. ఆ సీతమ్మగారి పేరు ఆంధ్ర వనితల హృదయాల్లో జీర్ణించుకు పోయింది. అందుకని గుప్పెడు బియ్యం వెయ్యటం అన్నది నిత్యకృత్యంలో ఒక భాగం చాలా చోట్ల - ఇప్పుడూ పల్లె ప్రాంతాల యీ ఆచారం వుంది.

పగటి పూట బియ్యం ఉపాదానంగా ముష్టిగా వేయ్యటం, రాత్రి పూట 'మాధవ కబళం' యివి నిత్యకృత్యంలో ఒక భాగం. ఇది మన ఆంధ్ర సంస్కృతిలో యిమిడి పోయిన ఒక అచారం. ఈనాడు బియ్యం ధర పెరిగి పోయింది. అయితే ఆంధ్ర వనితలో ఆ దాతృత్యపు అంశ మాసిపోలేదు. బిచ్చగాళ్లకి, అంగవికలులకి, అయిదు పైసలు, పది పైసలు దానం యిచ్చేది ఎక్కువ భాగం స్త్రీలే. ఈ దాతృత్వం అన్నది తెలుగు స్త్రీలో వున్నంతగా మరి ఏ యితర ప్రాంతాలా లేదేమో !

అతిగా దానం చేయలేకపోవచ్చు. కాని, తమకున్న దానిలో-ఏ కొద్దిపాటో, ఆ క్షణాన ఆర్తులకి దానం యివ్వగల స్పందన తెనుగు యిల్లాలిలో నిబిడీకృత మయింది. తెలుగుదేశం అంటే బెజవాడ, విశాఖ, గుంటూరు వంటి పట్నాలకి మాత్రమే పరిమితమై లేదు. ఎక్కువ భాగం పల్లెటూరూ పట్నమూగాని ఒక మాదిరి వూళ్లలో నివశిస్తున్నారు. పరిశ్రమలకంటే వ్యవసాయమూ, పాడి పశువులూ పైన మన జనాభా ఆధారపడి వున్నారు.

వేష భాషలు ఆధునికమయ్యాయి. అవికూడా అత్యాధునికం కాదు. జీన్సు, బాబ్డ్‌హెయిర్సు ఎక్కడా కనిపించటం లేదు. ఆడపిల్లలు పరికిణీ వోణీలు చీరెలూలోనే వున్నారు. పెండ్లయిన స్త్రీలు స్లీవ్‌లెస్ వేసుకోవడంలేదు. దీనినిబట్టి చూస్తే సగటు గృహిణి, సగటు తెలుగు వనిత, సంప్రదాయాన్నీ, కట్టుబాట్లనీ ఛేదించలేదు, విస్మరించడంలేదు అని తెలుస్తున్నది. ఆంధ్రలో ఏ ప్రాంతాలకి వెళ్లినా ఇటు రాయలసీమ కానీండీ, అటు తెలంగాణా సర్కారులూ కానీండీ, ఆంధ్రదేశపు పల్లెల్లో, ఒక మాదిరి పట్నాల్లో ఎక్కడ చూసినా తెలుగు సంప్రదాయానికి చిహ్నమైన, వీధి వాకిళ్లలో ముగ్గులూ గుమ్మాలకి పూసిన పసుపు కుంకుమలూ కానవస్తాయి. అట్లాగే పండుగలు కూడాను. ప్రతి పండుగనూ క్రమం తప్పకుండా జరుపుకునే కుటుంబాలు కానవస్తాయి. వీటన్నిటితోపాటు ఉన్నత విద్యా, సినిమాల ప్రభావమూ కూడా కనిపించవచ్చు. అయితే యీ విద్య గాని, సినిమాల ప్రభావం గాని తెలుగు వనితని, తెలుగు గృహిణిని ఆమె సహజత్వం నుంచి మార్చలేదు. విప్లవ వనితగానూ చేయలేదు. ఉన్నత విద్యా, సినిమాలు - యీ రెండూ ఆమె వేషభాషలని మార్చాయేగాని, ఆంతర్యాన్ని ఆ ఆంతర్యంలో దాగివున్న సంప్రదాయాన్ని యథాతథంగానే వుంచాయి.

సుస్థిరంగా పాతుకు పోయిన మన సంప్రదాయాలు, కట్టుబాట్లు, ఆచారాలు తెలుగు స్త్రీని పరిపాలిస్తున్నాయి. ఆమె జీవిత క్రమాన్ని తీర్చి దిద్దుతున్నాయి. అయితే యిలా కేవలం సంప్రదాయానికి తలవొగ్గి బానిసలాగా - తెలుగు యిల్లాలు జీవితం వెళ్లబుచ్చటం-మంచిదా ? ఈ స్త్రీల దృక్పథంలో అభ్యుదయం ఎప్పుడు కలుగుతుంది అన్న ప్రశ్నలు వస్తుంటాయి.

సగటు మనిషికి కావలసింది. కడుపు నిండా తిండీ, వంటి నిండా బట్టా, తలదాచుకునేందుకు నీడ. ఇవి ప్రతి మనిషికీ కావలసిన కనీసావసరాలు. ఆంధ్రలో యీ మూడూ చాలాచోట్ల సమస్యకాదు. మధ్య తరగతిలో పెళ్లిళ్లూ, వుద్యోగాలు కట్నాలు, యివి సమస్యలు. ఈ సమస్యలగురించి పత్రికల్లో చర్చలు జరుగుతున్నాయే తప్ప - కార్యరూపంలో ఎటువంటి సంస్కరణా రావటం లేదు. ఎక్కడో - ఏ ఒక రిద్దరో తప్ప సంప్రదాయపు తాళ్ళని ఛేదించుకుని రావటం లేదు. అందువల్ల ఆంధ్రదేశంలో ఇల్లాలు ఎలా వుంటుంది అని ప్రశ్నించుకున్నపుడు విద్యావతి అయినా, సామాన్యమైన చదువు కలదయినా, సంప్రదాయపు కట్టు బాట్లకి లోబడి, పండగలూ - పబ్బాలూ వీటిని అనుసరిస్తూ దైనందిన జీవితం గడుపుతూ వుంటుంది - అని చెప్పకోవాలి.

సాంస్కృతికంగా ఆంధ్రదేశంలో లలిత కళలకు పెద్ద ప్రోత్సాహం లేదు. అందునా స్త్రీలకి అసలు ప్రోత్సాహం లేదు. అందుచే తనే ఆంధ్రదేశం నుంచి ప్రపంచ ప్రఖ్యాతి వహించగల కళాకారిణులు రాలేదు. ఎక్కడైతే లలిత కళలకు తగినంత ప్రోత్సాహం వుండదో - అక్కడ సగటు స్త్రీలకి వ్యక్తిత్వాన్ని నిరూపించుకునే అవకాశం వుండదు. ఆ అవకాశం లేనపుడు సామాన్య స్త్రీలు నిత్యచైతన్యానికి - పండుగలు, నోములు వ్రతాలూ వంటి సంప్రదాయ సిద్ధమైన వేడుకలలో మునిగి తేలటం తప్ప, వేరు మార్గం కనిపించదు. అయితే యీ సంప్రదాయ పరమైన ఆచార వ్యవహారాల్లో కూడా కొంత మంచి వుంది. తమ కున్న దానిలో పదోవంతో పాతికవంతో అయినా యితరులకి పెట్టడం. దాతృత్వం అనవచ్చు, పేరంటం అనవచ్చు, నోములూ వ్రతాలూ అనవచ్చు, ఏ పేరు పెట్టి పిలిచినా — వచ్చిన వాళ్ళకి ఏ కొద్ది పాటో యివ్వగల హృదయ వైశాల్యం, తెలుగు యిల్లాలిలో పుష్కలంగా వుంది. అందుకనే ఆంధ్రదేశానికి అన్నపూర్ణ అనే పేరు సార్థకమయింది. *

అధికార భాష - తెలుగు

వందేమాతరం రామచంద్రరావు

తెలుగువారు త్రిలింగ క్షేత్రాల మధ్యవున్న ప్రాంతంలోనే కాక ఆసేతు శీతనగం వరకు వ్యాప్తమై వున్న సువిశాల భారతదేశంలో అన్నిచోట్లా నివసిస్తున్నారు. అంతేకాదు, ఎక్కడెక్కడో మహా సముద్రాలకు ఆవల ప్రపంచం నలుమూలలా వారు ఈనాడు వివిధ వ్యాపకాలలో వున్నారు. ఆ యా రంగాలలో త్రికరణశుద్ధిగా కృషిచేసి తెలుగు బావుటాను ఉవ్వెత్తున ఎగురవేస్తున్నారు.

ఎక్కడవున్నా తాము తెలుగువారమని సగర్వంగా చాటుకుంటారు. తెలుగు భాషను, తెలుగు సంస్కృతిని పరిరక్షించుకొంటూ మాతృదేశంపట్ల తమ ప్రగాఢమైన అభిమానాన్ని నిరూపిస్తున్నారు. ఆంధ్రులలోని ఒక వైలక్షణ్యం అన్ని దేశాలవారిని ముగ్ధులను చేస్తుంది. అదేమంటే వారు ఎక్కడ వుంటున్నారో ఆ భాషను నేర్చుకుని, అక్కడి ప్రజా జీవనంలో కలిసిపోగలుగుతారు. అంటే తమ ప్రత్యేకతను నిలుపుకుంటూ ఆ ప్రాంతపు జీవన స్రవంతిలో ఒక భాగం కాగలుగుతున్నారు.

వారికి ఆంధ్రాభిమానం మెండు. 'తెలుగు' అన్న శబ్దం వారి మనస్సులను ఆనందతుందిలం చేస్తుంది. ప్రపంచ దేశాలలో వుంటున్న ఈ సోదరులు ఆయా ప్రాంతాలలో ప్రజల భాష పరిపాలన భాషగా ప్రతిపత్తి పొందడం చూసి తమ రాష్ట్రంలో తెలుగు ఈ రంగంలో ఎటువంటి స్థానం వహిస్తున్నదో తెలుసుకోవాలన్న కుతూహలం వుండడం సహజం. నిజమే! "దేశ భాషలందు తెలుగు లెస్స" అన్న ప్రశంస మాత్రమే కాక 'తూర్పు ఖండపు ఇటాలియను' భాషగా ప్రాచ్యదేశాల ప్రశంస లందుకున్న మధురమైన భాష ఇది. అజంత భాష. జె. బి. ఎస్. హాల్డేన్ చెప్పినట్లు దేశంలో శాస్త్ర బోధనకు సహితం ఇంతటి ఆనుకూల్యత మరో భారతీయ భాషకు లేదనడం యథార్థం. హాంఫీల్డ్ మెక్లాయిడ్ దీనిని బలపరుస్తూ తెలుగు ఉత్తర దక్షిణ భారతాలను ఏకసూత్ర బద్ధంచేసే అనుసంధాన భాషగా అభివర్ణించారు.

శాతవాహనులనుంచి సుదీర్ఘమైన సాంస్కృతిక చరిత్ర గల ఆంధ్రరాజ వంశాలలో విష్ణుకుండినులు పరిపాలనలో తెలుగుకు కొంత స్థానమిచ్చినట్లు చరిత్రకారులు భావిస్తున్నారు. చిక్కుళ్ళ శాసనానికి తోడు ఇటీవల కీసరగుట్టలో వెలువడిన నాణాలు, ముద్రికలు దీనికి ఆధారంగా వున్నాయి. అక్కడ త్రవ్వకాలలో క్రొత్తక్రొత్త సంగతులు బయల్పడుతున్నాయి. అవి తెలుగు వైభవ చరిత్రపై క్రొత్త వెలుగులు ప్రసరింపజేయగలవు.

విష్ణుకుండినుల తరువాత వివిధ రాజవంశాలు తెలుగును రాజభాషగా చేసుకుని సమాదరించాయి. విదేశీయుల ఏలుబడి సాగిన కాలంలో దేశభాషలకు పాలనలో స్థానం తగ్గింది. బ్రిటీషు పాలకులు అన్ని రంగాలలోను ఇంగ్లీషుకు అగ్రస్థానం యిచ్చారు. దేశపాలనలో భారతీయ భాషలకు స్థానం లేకుండా పోయింది. దేశమంతటికీ అధికారభాష ఆంగ్లమయింది.

అనేక దశాబ్దాలపాటు స్వాతంత్ర్య మహా సమరం మన దేశంలో తీవ్రంగా సాగింది. తత్ఫలితంగా దాస్య శృంఖలాలు పటాపంచలయ్యాయి. ఆంగ్లేయులు భారతదేశాన్ని విడిచి వెళ్ళి పోయారు. అభ్యుదయ పథంలో పురోగమించేందుకు జాతిని వెంటనే సమాయత్తపరచాం. దేశ సర్వసత్తాక ప్రతిపత్తికి చిహ్నంగా భాసిల్లే పతాకాన్ని రూపొందించుకున్నాం. మన జాతీయ పతాక యీనాడు వినువీధిలో సమున్నతంగా ఎగురు తున్నది.

1949 నవంబరు 26 వ తేదీన రాజ్యాంగ సభలో భారత రాజ్యాంగాన్ని ఆమోదించి దానికి శాసన రూపమిచ్చి స్వీక రించుకున్నాం.

భారత రాజ్యాంగంలో 22 భాగాలున్నాయి. 17 వ భాగం భాషా సమస్యకు సంబంధించినట్టిది. ఇందులో 4 అధ్యా యాలు వున్నాయి. వీటిలో ప్రత్యేకించి భాషాపరమైన నిబంధ నలు పొందుపరచడం జరిగింది.

345 వ పరిచ్ఛేదం రాష్ట్ర అధికార భాషల గురించి నిబంధిస్తున్నది. దీని ప్రకారం ఒక రాష్ట్ర శాసన మండలి ఒక రాష్ట్రమందు వాడుకలోవున్న ఏదైనా ఒక భాషను లేదా యింకా ఎక్కువ భాషలనుగాని, హిందీగాని ఆ రాష్ట్ర అధికార కార్యా లన్నింటికి లేదా వాటిలో కొన్నింటికి ఉపయోగించదగిన భాష లేదా భాషలుగా స్వీకరించవచ్చును.

1956 లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. అటు మద్రాసు రాష్ట్రంలోను ఇటు హైద్రాబాదు రాష్ట్రంలోను తెలుగు మాట్లాడే ప్రాంతాలు ఒకటిగా కలిశాయి. తెలుగు ప్రజలు చిరకాలం కలలుగన్న విశాలాంధ్ర ఆవిర్భవించింది.

తెలుగుకు పరిపాలనలో సముచిత స్థానం కల్పించాలనే కృషి 1966 లో ఆంధ్రప్రదేశ్ అధికారభాషా చట్టం రూపంలో ఫలించింది.

ఈ చట్టంలోని 2 వ విభాగం తెలుగును రాష్ట్ర అధికార భాషగా ప్రకటిస్తున్నది. అన్ని స్థాయిలకు తెలుగును దశల వారీగా విస్తరింపజేయాలన్నది ప్రభుత్వ సంకల్పం. దీనిని పురస్కరించుకొని ప్రభుత్వం తెలుగును వివిధ స్థాయిలకు విస్తరింపజేస్తూ ఆదేశాలు జారీ చేస్తున్నది. 1974 లో తాలూకా స్థాయికి, 1976 లో జిల్లా స్థాయికి, 1979 లో శాఖాధిపతుల స్థాయికి తెలుగు విస్తరింపచేయబడింది. సచివాలయంలోని సాధారణ పరిపాలనశాఖ అధికారభాషా విభాగంనుంచి శాఖాధి పతులు, అంతకు క్రింది స్థాయి కార్యాలయాలన్నింటితోను, ప్రజలతోను జరిపే ఉత్తర ప్రత్యుత్తరాలకు తెలుగును ఉపయో గించాలని కూడా ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది.

అధికార భాషగా తెలుగు అమలు గురించి ఎప్పటి కప్పుడు సమీక్షించేందుకు వీలుగా జిల్లా స్థాయిలో ప్రభుత్వం సమీక్షా సంఘాలను నియమించింది. జిల్లా స్థాయిలో పనిచేసే ఈ సమీక్షా సంఘానికి జిల్లా కలెక్టరు అధ్యక్షులుగా వుంటారు. కలెక్టరు ఆంతరంగిక సహాయకుడు దీనికి కార్యదర్శి. ఈయనే భాషాధికారిగాకూడా వ్యవహరిస్తారు. ఈ సమీక్షా సంఘం ప్రతి నెల సమావేశమవుతుంది. వరుసగా రెండు సమావేశాలు తాలూకా కేంద్రాలలోను, మూడవ సమావేశం జిల్లా కేంద్రం లోను జరుగుతాయి.

అధికారభాషా చట్టం నిబంధనల ప్రకారం 1974 లో అధికారభాషా కమిషను ఏర్పాటయింది. దీనిలో అధ్యక్షులు, నలుగురు సభ్యులు వున్నారు. సాధారణ పరిపాలన శాఖలో అధికారభాషా వ్యవహారాలు చూసే ప్రత్యేక అధికారి ఈ కమిష నుకు పదవీరీత్యా కార్యదర్శిగా వుంటారు.

ఈ కమిషను రాష్ట్రంలో అధికార కార్యాల నిమిత్తం తెలుగు వాడుక చేయడంలో జరిగిన ప్రగతి సమీక్షించి ఈ క్రింది విషయాలకు సంబంధించి ప్రభుత్వానికి సిఫారసు చేయ వలసి వున్నది :

1. రాష్ట్రంలోని అధికార కార్యాల నిమిత్తం తెలుగును క్రమాధికంగా వాడుకలోనికి తీసుకురావడం.

2. రాష్ట్రంలోని అన్ని లేక ఏవైన అధికార కార్యాల నిమిత్తమై ఇంగ్లీషు ఉపయోగంపై నిర్బంధాలు.

3. దిగువ తెల్పిన అంశాలు.

(1) జిల్లా, రాష్ట్ర స్థాయిలందు క్రమాధికంగా తెలు గును అమలుపరిచే నిమిత్తం తగినంత మంది తెలుగు టైపిస్టులకు శిక్షణ యివ్వడం.

(2) ప్రభుత్వ కార్యాలయాలలో ఉపయోగించే నిమిత్తం తగినన్ని తెలుగు టైపురైటర్లు సేకరించడం.

(3) న్యాయస్థానాలలో కూడా అధికార భాషను అమలు పరచే నిమిత్తం అవసరమైన శాసనాలను అనువాదం చేయడం.

(4) తెలుగులో వివరణలు, ముసాయిదాలు వ్రాయడంలో తెలుగురాని ఉద్యోగులకు శిక్షణ యివ్వడం.

(5) ప్రభుత్వ ముద్రణాలయంలో లినో టైపు యంత్రాలను నెలకొల్పడం.

కమిషను జిల్లాలలో కార్యాలయాలు సందర్శించి తెలుగు వాడుకను గురించి పరిశీలిస్తుంది. అధికారులతో చర్చలు జరుపుతుంది. కమిషను 1975 లో మధ్యకాలిక నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. ప్రభుత్వం ఈ కమిషనును 1976 లోను పునర్నిర్మాణం చేసింది. ప్రస్తుతం శ్రీ వందేమాతరం రామచంద్రరావు అధ్యక్షులుగావున్న కమిషనులో డా॥ దాశరథి, శ్రీ ఎస్. టి. పి. వి. కూర్మాచార్యులు, శ్రీ ఎస్. వి భుజంగరాయ శర్మ, శ్రీ తుర్లపాటి కుటుంబరావు సభ్యులుగా వున్నారు.

న్యాయశాఖ, కేంద్ర, రాష్ట్ర శాసనాల అధికారిక తెలుగు పాఠాలను తయారు చేస్తున్నది. వివిధ శాఖల్లో ఉపయోగిస్తున్న నమూనాల తెలుగు అనువాదాలు కూడా తయారవుతున్నాయి. నియమ సంపుటాలు, సంహితలు మున్నగువాటిని తెలుగులోకి అనువదించే నిమిత్తం ఒక ప్రత్యేక విభాగం ఏర్పాటయింది.

ఆంగ్ల ప్రబంధములకు తెలుగు సమానార్థకాలతో ఒక పుస్తకం, ముసాయిదా లేఖలతో ఒక పుస్తకం ముద్రించి ప్రభుత్వం అన్ని కార్యాలయాలకు అందజేసింది. దాదాపు 30,000 పదాలుగల 'పారిభాషిక పదకోశం' ముద్రించి ఇది వరకు ప్రభుత్వం అన్ని కార్యాలయాలకు పంపింది. అధికార కమిషను పరిశీలించిన వివిధ పదకోశాలను ప్రభుత్వం ప్రచురిస్తున్నది. ఇంతవరకు 29 శాఖల పదకోశాలు పూర్తి అయ్యాయి.

తెలుగు టైపురైటర్లకు ప్రామాణికమైన కీ బోర్డును ప్రభుత్వం రూపొందించింది. ప్రభుత్వ ముద్రణాలయంలోని తెలుగు పరిశోధనా విభాగం రూపొందించిన అక్షర స్వరూపాలకు అనుగుణంగా ఆయా సంస్థలు తెలుగు టైపురైటర్లను ఉత్పత్తి చేస్తున్నాయి.

ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేస్తున్న ఇంగ్లీషు టైపిస్టులకు జిల్లా కేంద్రాలలో తెలుగు టైపురైటింగులో శిక్షణ యిచ్చే కార్యక్రమం క్రింద 6,000 మందికి పైగా టైపురైటింగులో శిక్షణ పొందారు. తెలుగు టైపురైటింగు శిక్షణ మాదిరిగానే తెలుగు సంక్షిప్త లిపిలో కూడా శిక్షణ తరగతులు నిర్వహించే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వున్నది.

తెలుగురాని ప్రభుత్వోద్యోగులకు తెలుగులో శిక్షణ యిచ్చేందుకు ప్రభుత్వం పాఠ్య ప్రణాళికను రూపొందించింది. ఈ శిక్షణ కార్యక్రమం త్వరలోనే ప్రారంభం కానున్నది.

ముద్రణ కార్యక్రమాన్ని శీఘ్రతరం చేయడానికి లైనో కంపోజింగ్ పద్ధతి ఎంతో దోహదం చేస్తుంది. తెలుగు లైనో యంత్రం విషయంలో ప్రత్యేకంగా కృషిచేసేందుకు ప్రభుత్వ ముద్రణాలయంలో ఏర్పాటైన పరిశోధనా విభాగం తెలుగు లైనో కంపోజింగు యంత్రానికి వర్తించే కీ బోర్డును రూపొందించింది. 272 అక్షరాలున్న ఈ కీ బోర్డును ప్రభుత్వం ఆమోదించింది. ముద్రణాలయానికి ఇదివరకే 8 లైనో టైపు యంత్రాలు అందాయి. తెలుగు అక్షరాలకు సంబంధించిన మూసలను ఇంగ్లండులోని లైనో టైపు సంస్థవారు తయారు చేశారు. అవి ఇటీవల ప్రభుత్వ ముద్రణాలయానికి అందాయి.

హైకోర్టులోను, క్రింది కోర్టులోను ఇంగ్లీషు వాడుకలో వున్నది. అయితే క్రిమినలు వ్యవహారాలు చూసే న్యాయస్థానాల్లో భాషకు సంబంధించిన నిబంధనలు క్రిమినలు ప్రొసీజరు కోడు 265, 272 విభాగాలలో వున్నాయి. అదే విధంగా సివిల్ వ్యవహారాలు చూసే న్యాయస్థానాలలో ఉపయోగించే భాషకు సంబంధించిన నిబంధనలు సివిల్ ప్రొసీజరు కోడులోని 137, 138 విభాగాలలో వున్నాయి. ఈ నిబంధనల ప్రకారం క్రింది న్యాయస్థానాలలో అర్జీలు, అఫిడవిట్లు మొదలైన వాటిని తెలుగులో దాఖలు చేసుకోవచ్చును. అదే విధంగా సాక్ష్యాలు, వాద ప్రతివాదాలు మున్నగునవికూడా తెలుగులో జరిపేందుకు వీలున్నది. సమన్లు, నోటీసులు, వారంట్లు మున్నగునవికూడా తెలుగులో జారీ అవుతున్నాయి. ప్రయోగాత్మకంగా కృష్ణ, కర్నూలు, నిజామాబాదు జిల్లాలలో న్యాయస్థాన భాషగా తెలుగు ప్రవేశ పెట్టేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకొంటున్నది.

ప్రజలు తాము అనునిత్యం మాట్లాడుకునే భాషలో ప్రభుత్వ వ్యవహారాలు జరగడంపట్ల హర్షం ప్రకటిస్తున్నారు. తమ తెలుగు భాషలో తమకు ఉత్తరువులు, లేఖలు అందు

తున్నందుకు వారెంతో ఆనందిస్తున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల భాషలో పరిపాలన సాగడం ముదావహం కదా !

పరిపాలనలో తెలుగు అనతి కాలంలోనే పూర్తిస్థానాన్ని పొందగలదు. ఒకనాడు పాలనా భాషగా వహించిన మహోజ్జ్వల స్థానాన్ని తిరిగి తెలుగు పొందగలదనడం ప్రపంచం నలుమూలలావున్న తెలుగు సోదరులకు అత్యంతానంద దాయకమని వేరుగా చెప్పనవసరం లేదు.

ఈ సందర్భంలో ఒక అంశాన్ని గమనించవలసి వుంటుంది. అధికారభాషా చట్టం కొన్ని అధికారపరమైన అంశాలలో, ప్రాంతాలలో తెలుగుకు అదనంగా రాష్ట్రంలోని అల్పసంఖ్యాక భాషా వర్గాలవారు మాట్లాడే భాషలను ఉపయోగించేందుకు అవకాశం కల్పిస్తున్నది. వాస్తవానికి మన దేశంలో మాట్లాడే భాషలకు అన్ని విధాలా రక్షణ కలుగచేసేందుకు ప్రయత్నించడం అన్నది మన రాజ్యాంగంలోని ఒక విశేషం. 350 వ పరిచ్ఛేదం ప్రకారం కేంద్ర ప్రభుత్వానికి లేదా రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఎవరయినా అధికారికిగాని, అధికార వర్గానికిగాని సందర్భానుసారంగా సమాఖ్యలో లేదా రాష్ట్రంలో వాడుకలోవున్న ఏ భాషలోనయినా విన్నపం సమర్పించుకునేందుకు ప్రతి వ్యక్తికి హక్కు వున్నది. అల్పసంఖ్యాక భాషా వర్గాలవారి పిల్లలకు ప్రాథమిక దశలో మాతృభాషలో విద్యాబోధన తగిన సౌకర్యాలు కలుగచేసే విషయంలో 350-బి పరిచ్ఛేదం నిబంధిస్తున్నది. రాజ్యాంగం క్రింద అల్పసంఖ్యాక భాషా వర్గాల వారికి సమకూర్చిన రక్షణలకు సంబంధించిన అన్ని విషయాలను గురించి పరిశీలించి రాష్ట్రపతికి నివేదిక సమర్పించే నిమిత్తం ప్రత్యేక అధికారిని నియమించేందుకు 350-బి పరిచ్ఛేదం నిబంధిస్తున్నది.

మన దేశంలో నివసించే అన్ని వర్గాల ప్రజల భాష, లిపి మున్నగువాటికి 29, 30 పరిచ్ఛేదాలు రక్షణనిస్తున్నాయి. అట్టి భాషా వర్గాలవారు, విద్యా సంస్థలను నెలకొల్పి నిర్వహించేందుకు ప్రభుత్వం నుంచి నిధులు స్వీకరించేందుకు వీలు కల్పిస్తున్నాయి.

1 వ పరిచ్ఛేదం దేశ వ్యవస్థా స్వరూపాన్ని అభివర్ణిస్తున్నది. భారతదేశం రాష్ట్రాల సమాఖ్యగా వుండాలని చెబుతున్నది. ఒకటవ షెడ్యూలులో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల జాబితా వున్నది. రాజ్యాంగంలో యిచ్చిన రక్షణలను పురస్కరించుకొని ప్రతి భాషా వర్గం తమ సంఖ్యతో నిమిత్తం లేకుండా తమ భాష వాడుకలోవున్న రాష్ట్రాలన్నింటిలో దానిని అధికార భాషగా గుర్తించాలని కోరినట్లయితే మనం ఎన్ని బహుభాషా రాష్ట్రాలను ఏర్పరచవలసి వుంటుందో ఊహించండి. దానివల్ల ఎటువంటి జటిల సమస్య ఉత్పన్నమవుతుందో కూడా ఆలోచించండి.

బహుశః ఇటువంటి సమస్య ఏర్పడవచ్చుననే సందేహంతో కాబోలు అధికార కార్యాల నిమిత్తం అల్పసంఖ్యాక భాషలను గుర్తించే విషయంలో కొన్ని సుత్రాలను నిర్ణయించారు. 1961 లో ఢిల్లీలో జరిగిన ముఖ్యమంత్రుల, కేంద్ర మంత్రుల సమావేశంలో ఈ సూత్రాలు రూపుదాల్చాయి. వీటి ప్రకారం మొత్తం రాష్ట్ర జనాభాలో అల్పసంఖ్యాక భాషా వర్గం వారు 30 శాతం మించి వున్నట్లయితే ఆ రాష్ట్రం ద్విభాషా రాష్ట్రమవుతుంది. ఒక్క జిల్లా జనాభాలో అల్పసంఖ్యాక భాషా వర్గం 60 శాతం వున్నప్పుడు ఆ భాషను ఆ జిల్లాలో రెండవ అధికార భాషగా ప్రకటించవచ్చును. జిల్లా పరిధి కంటె తక్కువగా వుండే ప్రాంతాలలో అల్పసంఖ్యాక భాషా వర్గాలవారు జనాభాలో కనీసం 15 శాతంనుంచి 20 శాతం వరకు వున్నట్లయితే ముఖ్యమైన ప్రభుత్వ ప్రకటనలు, నియమాలు అల్పసంఖ్యాక భాషలలోకూడా ప్రచురించవచ్చును.

ప్రాంతీయ భాషలు అధిక సంఖ్యాకులు మాట్లాడే ఆయా రాష్ట్రాలలో అధికార భాషలుగా వుండడంతోపాటు మరొక ముఖ్యమైన పాత్ర వహిస్తున్నాయి. రాజ్యాంగంలోని 351 వ పరిచ్ఛేదం ద్వారా ఇది వ్యక్తమవుతుంది. ఆ పరిచ్ఛేద పాఠం దిగువ యిస్తున్నాను :

'హిందీ భాషా వ్యాప్తిని పెంపొందించడం, భారతదేశ సమిష్టి సంస్కృతీ తత్త్వాలన్నింటి ఆవిష్కార సాధనంగా వుపకరించేటట్లు ఆ భాషను అభివృద్ధి పరచడం, ఆ భాషా స్వభావానికి భంగం కలుగకుండా హిందూస్థానీలోను, ఎనిమిదవ షెడ్యూలులో పేర్కొన్న యితర భారతీయ భాషలలోను వుపయోగించే రూపాలను, శైలిని, నుడికారాలను జీర్ణించుకుంటూ అవసరమైనపుడు లేదా వాంఛనీయమైనపుడు ప్రధానంగా సంస్కృతంనుంచి, గౌణంగా యితర భారతీయ భాషల నుంచి శబ్దజాలం స్వీకరించి ఆ భాషను సుసంపన్నం చేయడం సమాఖ్య కర్తవ్యం.'

ఈ పరిచ్ఛేదం ద్వారా రాజ్యాంగం ప్రత్యేక ఆదేశాన్నిస్తున్నది. ఈ ఆదేశంలో రెండు ఆశయాలున్నాయి.

1. హిందీ భాషా వ్యాప్తిని పెంపొందించడం.

2. హిందీ భాషను సుసంపన్న మొనర్చడం.

351 వ పరిచ్ఛేదం యింతవరకే చెప్పి వూరుకోలేదు. హిందీ భాషా వ్యాప్తి ఎలా చేయాలో సూచిస్తున్నది. భారత దేశ సమిష్టి సంస్కృతీ తత్త్వాలన్నింటిని ఆవిష్కార సాధనంగా హిందీని తీర్చిదిద్దడం సమాఖ్య కర్తవ్యంగా నిర్దేశిస్తున్నది.

హిందీ భాషను సుసంపన్నం చేయడమెలాగో చెబుతూ 351 వ పరిచ్ఛేదం చక్కటి మార్గాన్ని చూపుతున్నది. ఇందుకు సూచించిన విధానం జీర్ణించుకోవడం. ఈ విధానాన్ని అనుసరించేటప్పుడు ఆ భాషా స్వభావానికి భంగం వాటిల్లకూడదనే నిబంధన వున్నది. ప్రత్యేక ఆదేశంలో చెప్పిన ప్రకారం ఇతర భాషలలోని రూపాలను, శైలిని, నుడికారాలను జీర్ణించుకోవలసి వుంటుంది.

ఈ ఆశయ సాధనలో ప్రాంతీయ భాషలు మహత్తరమైన భూమిక వహించవలసి వున్నది. హిందీని సుసంపన్నమైన భాషగా విలసిల్ల చేయడంలో ప్రాంతీయ భాషలు తమలోని భారతీయమూ, ఉత్తమమూ అయిన అంశాలన్నింటిని హిందీ జీర్ణించుకునేటట్లు యథోచితంగా దోహదం చేయాలి. హిందీని అన్ని భాషా వర్గాలవారికి సుబోధక మొనర్చేందుకూ, రాజ్యాంగంలో కల్పించిన హిందీ భాషా స్వరూపం దాదాపు తమ భాషల ప్రతిరూపమేనన్న సత్యాన్ని ప్రాంతీయ భాషాభిమానులకు సాక్షాత్కారింపచేసేందుకు సంస్కృతంనుంచి, ప్రాంతీయ భాషలనుంచి అధికంగా స్వీకరించవచ్చును.

ఆంధ్రప్రదేశ్ విద్యా రంగంలో త్రిభాషా సూత్రాన్ని అమలు పరుస్తున్నది. హిందీపట్ల తెలుగువారు సుముఖమైన వైఖరి చూపుతున్నారు.

తెలుగును అధికార భాషగా వర్ధిల్లచేసుకోవడంతోపాటు జాతిశ్రేయస్సు దృష్ట్యా హిందీని సుసంపన్నం చేయడానికి తెలుగువారు ఉద్యుక్తులై వున్నారు.

ఆంధ్రజాతి - ఆంధ్రభాష

ఒక్క సంగీత మేదో పాడునట్లు భా
    షించునప్డు విన్పించు భాష
విస్పష్టముగ నెల్ల విన్పించునట్లు స్ప
    ష్టోచ్చారణంబున నొనరు భాష
రసభావముల సమర్పణ శక్తియందున
    నమరభాషకును దీటైన భాష
జీవులలో నున్న చేవయంతయు చమ
    త్కృతి పల్కులన్ సమర్పించు భాష

భాష లోకపది తెలిసిన ప్రభువు చూచి
భాష యన నిద్ది యని చెప్పఁబడిన భాష
తనర ఛందస్సులోని యందమ్ము నడక
తీర్చి చూపించినట్టిది తెలుగు భాష.

—శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

ఆంధ్రప్రదేశ్‌లో సాంస్కృతిక సంస్థలు

అంతటి నరసింహం

'సంస్కృతి' పదాన్ని నిర్వచించేటందుకు చాలా మంది పెద్దలు ప్రయత్నం చేశారు. కాని అది ఏ భాషలోనూ నిర్వచనానికి అందలేదు. అందుకే వివరించడానికి ప్రయత్నంచేశారు. అదికూడా అపరిపూర్ణంగా ఉండిపోయింది-నాగరికతనే సంస్కృతిగా భావించారు కొందరు. ప్రాకృతికస్థితినుంచీ ఎదుగుతూ వచ్చిన మానవుడు భౌతికంగా సాధించిన ప్రగతిని నాగరికత సూచిస్తుంది. లోపలి చైతన్యాన్ని, ఆ చైతన్యం సృష్టించిన శాశ్వతమైన విలువల్ని సంస్కృతి నిర్దేశిస్తుంది. సమాజం సాధించిన రూప పరిణామం - నాగరికత సమాజాన్ని దిద్ది తీర్చే చైతన్య స్రవంతి - సంస్కృతి. మనిషంటే కేవలం కాళ్ళూ చేతూలూ, ఆకలీ దప్పులూ, పనీపాటలు కలిగిన జీవ యంత్రం కాదు. చైతన్యస్రవంతిలో కొత్తతీరాలను చూడాలన్నతహతహతో అనునిత్యం పురోగమించే సృజనాత్మక క్రియాశీలి. ఆ సృజనాత్మక క్రియా శీలతలో భాగంగా-చైతన్య స్రవంతి ఫలంగా - శాశ్వతంగా కొనసాగుతూ రాగలిగే విశిష్ట రూపాలనూ, కళా ప్రక్రియల్ని మానవుడు సృష్టించాడు. మానవ జాతి చరిత్రకు నిలువుటద్దం పట్టేవి శాశ్వతగుణం వున్న ఆ కళారూపాలే.

తరతరాలుగా తెలుగు జాతి ఎన్నో సాంస్కృతిక స్వరూపాల్ని, కళా ప్రక్రియల్ని ఆవిష్కరించింది. సాహిత్యం, సంగీతం, నృత్యం, శిల్పం, చిత్రలేఖనం, వంటి ఎన్నో లలిత విలాస కళల్లో నూత్న ప్రమాణాలను సృష్టించింది. నైతిక, రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో తనదంటూ ఒక విశిష్ట స్థానాన్ని సంపాదించింది. తరతరాలతెలుగు జాతి సాంస్కృతిక వైభవాన్ని స్మరించేటప్పుడు వీటన్నిటినీ వివక్షలో ఉంచుకొంటే కాని, నిండుదనం రాదు. కాని - సామాజిక - ఆర్థిక రంగాలలో వచ్చినంత వేగంగా, సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో మార్పులు రావు, వీటిల్లో శాశ్వతత్వానికున్న ప్రతిపత్తి గొప్పది. మొదటివి సౌలభ్యం కోసం ఏర్పడే కట్టుబాట్లు-మార్గదర్శక సూత్రాలు. రెండవవర్గానికి సంబంధించినవి, అంటే సాహిత్య సాంస్కృతిక రంగాలకు సంబంధించినవి అలా కాకుండా, సౌందర్యంకోసం ఒకజాతి సృష్టించే ఆదర్శరూపాలు. అందుకే అవి మాత్రమే సాంస్కృతిక రంగంలో పరిశీలనలోకి వస్తుంటాయి.

ఏ సౌందర్య సృష్టికైనా 'లయ' అనేది మూలతంత్రం. ఈ లయను రెండు విధాలుగా విడదీయొచ్చు. అర్థమూ, శబ్దమూ ముడివడి ఆశ్రయించే లయ ఒకటి. అర్థం, శబ్దం అనే వాటి ఆశ్రయం కాకనే, విశిష్టమైన స్థాయిలో, శుద్ధ భావస్థాయి మనసులో

మైమరపించే లయ మరొకటి. అర్థ శబ్దాశ్రితమైన లయ సాహిత్య సృష్టికి ప్రాణం. రెండవది ఇతరకళలన్నిటికీ ఊపిరి. సాంస్కృతిక వారసత్వానికి సంబంధించిన భాండాగారంలో పై ద్విభేదంకారణం గానే రెండు ప్రధాన విభాగాలు ఏర్పడ్డాయి. మొదటిదాన్ని సాహిత్య వారసత్వం అంటాము. అది కూడా రెండవదానిలో కలగలిసి పోతున్నప్పటికీ, కొంచెం విడిగా వుంచుతూ, మిగిలిన సమస్త కళలకు సంబంధించిన వారసత్వాన్ని 'సాంస్కృతిక విభాగం' క్రింద లెక్కిస్తున్నాము. ఈనాటి వ్యవహారంలోసాంస్కృతిక కార్యక్రమాలంటే ప్రధానంగా ఏ సంగీత, నృత్య, నాటక కార్యక్రమమో అన్న అర్థం రూఢికెక్కడం ఈ కారణంవల్లనే. ప్రస్తుత వ్యాసంలో కూడా ఈ కార్యక్రమాలను నిర్వహించే సంఘాలకే ప్రాముఖ్యం వస్తోంది.

తెలుగునాట ఒకప్పుడు సంగీత, నృత్య, నాటక ప్రదర్శనలను ప్రధాన వృత్తులుగా స్వీకరించిన వర్గాలూ, కులాలు వుండేవి. దేవాలయం ఒక ధార్మిక సంస్థగానే కాకుండా, సాంస్కృతిక బృహత్సంస్థగా కూడా వర్ధిల్లింది. అంగ, రంగ భోగాలు దేవాలయాల్లో నిత్యం కొనసాగుతుండేవి. రంగ భోగం కోసం ప్రత్యేకించి దేవదాసీ వర్గం ఏర్పడింది. కాలక్రమేణ ఈ దేవదాసీ వ్యవస్థ సాంఘిక దురాచారానికి ఆలయం కావడం,అందువల్ల ఆలయంలోని రంగభోగ ప్రయోజనం కూడా దెబ్బతినడం జరిగింది. సాంఘిక మతాచారాలను రూపు మాపే ఆధునిక సంస్కరణ వెల్లువలో దేవదాసీ వ్యవస్థను పరిహరించడంకూడా జరిగింది. ఆధునిక సంస్కృతి సాధించిన ఒక మంచిలక్షణమిది. ప్రాచీనకాలంలో రసజ్ఞులైన కొందరు పండితులు, లలితకళలపట్ల ప్రత్యేక అభిరుచీ, అభినివేశం వున్నవారు ఎందరో ఈ కళలను ఆదరించారు. కొత్త కొత్త ప్రమాణాలను నెలకొల్పారు. తెలుగు జాతికే గర్వకారణమైన తీరులో కొత్తపుంతలను ఏర్పరిచారు. కూచిపూడి,నృత్యసంప్రదాయం అలాంటి విద్వత్ప్రకాండుల చేతిలో రూపుగొన్నదే. తెలుగు శబ్దానికి శాశ్వతమైన దిగంత కీర్తిని సముపార్జించిన త్యాగరాజ స్వామి, కర్ణాటక సంగీతానికి ఒక మూల స్తంభంగా ప్రకాశిస్తున్నారు. మన యక్షగానాలు దక్షిణాదిన ఎందరికో కొత్త ప్రయోగాలను నేర్పాయి. ప్రభువులూ, పండితులూ, సామాన్య ప్రజలుఅందరూ ఆదరించే ఎన్నో కళాసంప్రదాయాలు వెలశాయి. అవన్నీ మన జాతి వారసత్వంగా నిలిచాయి. వీటిని పరిరక్షించడం, పోషించడం ఇంకా క్రొత్త ప్రమాణాలు నెలకొల్పడం మనందరి విధ్యుక్త ధర్మం. ఈ ధర్మం నిర్వహించడానికి రసజ్ఞులు, ఉత్సాహవంతులైన ఎందరో మహానుభావులు, యువకులు ముందుకు వచ్చి, నడుము బిగించి, శ్రమకోర్చి అనేకసాంస్కృతిక సంస్థలను నెలకొల్పారు. యథాశక్తి సాంస్కృతిక వారసత్వ వ్యాప్తికి ఎప్పటికప్పుడు చక్కని కార్యక్రమాలను నిర్వహిస్తూ, ప్రజాదరాన్ని చూరగొంటున్నారు. ప్రభుత్వం కూడా శక్తికొద్దీ వీరికి హార్దికంగా, ఆర్థికంగా తోడ్పడుతోంది. స్వయాన కొన్నిఅకాడమీలను నెలకొల్పి సేవ చేస్తున్నది. నేడు మన రాష్ట్రంలోని సాంస్కృతిక సంస్థలన్నిటినీ ఒకచిన్న వ్యాసంలో పరిచయం చేయాలను కోవడం దుస్సాహసం కనుక కొన్ని ప్రముఖమైన వాటిని మాత్రమే ప్రస్తుత వ్యాసంలో తెలుపడం జరుగుతుంది.

మొదటగా ప్రభుత్వరంగంలో జరుగుతున్న కృషిని పరిశీలిద్దాము. ఉత్సాహకరమైన సాంస్కృతిక సంఘాల కృషిని సమన్వయంచేసి వారికి తగు చేయూత నివ్వడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేకంగా సాంస్కృతిక వ్యవహారాల శాఖను 1968 లో ఏర్పరచింది. ఈ శాఖ ద్వారా, కార్యక్రమాల నిర్వహణకు, భవన నిర్మాణానికి, పరికరాల కొనుగోలుకు, ఉత్సవాలు, పోటీల నిర్వహణకు వివిధ సంస్థలకు విరాళాలిస్తున్నది. వృద్ధాప్యం మీద పడి, పేదరికంలో బాధ పడుతున్న కళాకారులకు, పండితులకు నెలసరి ఉపకార వేతనం ఇస్తున్నది. ప్రస్తుతం ఇస్తున్న నెలసరి ఉపకార వేతనం మొత్తం వందా ఏభై రూపాయలు. సమర్థులైన గ్రంథకర్తలకు వాళ్ళ పుస్తకాల ప్రచురణ నిమిత్తం గ్రాంట్లు ఇస్తున్నది. ముద్రితమైన మంచి పుస్తకాలను ఎక్కువ సంఖ్యలో కొంటూ,రచయితలకు సహాయం అందిస్తున్నది. అలాకొన్న పుస్తకాలలో సగభాగం అంతర్జాతీయ తెలుగు సంస్థద్వారా రాష్ట్రం వెలుపలవున్న వివిధ తెలుగు సంఘాలకూ, పాఠశాలలకూ పంపుతున్నది మిగిలిన సగభాగం పాఠశాల విద్యా డైరెక్టరేట్ ద్వారా రాష్ట్రంలోని పలుపాఠశాలకు పంపుతున్నది. ఆదాన, ప్రదాన పద్ధతిలో సాంస్కృతిక బృందాలను రాష్ట్రేతర ప్రాంతాలకు తరచు పంపిస్తున్నది. కళాకారులు, పండితులు ఇతర ప్రాంతాలకు వెళ్లి అధ్యయనం చేయడానికి విరాళాలిస్తున్నది. ఇవి కాకుండా ఈ శాఖ నిర్వహించాల్సిన ఇతర కార్యక్రమాలు చాలా ఉన్నాయి. ప్రతి జిల్లా కేంద్రంలోనూ సాంస్కృతిక కళా బృందాలను సమీకరించి కార్యకలాపాలకు ప్రోత్సహించడమూ, రంగస్థల నిర్మాణాలను ప్రోత్సహించడమూ, కళారంగానికి సంబంధించిన వివిధ వస్తువులను భద్రపరిచే ప్రదర్శనశాలల నిర్మాణానికి ప్రోత్సాహమివ్వడమూ, కళాసంస్కృతులపై ఉపన్యాసాలిప్పించటమూ వంటి ఆదర్శమైన కార్యక్రమాలు ఆచరణలోకి రాకుండా మిగిలిపోయాయి. దీనికి కారణం నిధులకొరతే. ఈ సంవత్స

రమే ఇదివరకటి కంటె కొంత ఎక్కువ మొత్తంలో ప్రభుత్వం ఈ శాఖకు నిధులు కేటాయించింది. నాటకశాలల అభివృద్ధి కొరకు ఒక డైరెక్టర్‌నుకూడా నియమించింది. కాని ఈ మాత్రమే చాలదు. ఇంకా నిధులు పెంచాల్సిన అవసరం ఉంది. అలాగే సెక్రటేరియట్ వెలుపల ఒక సాంస్కృతిక వ్యవహారాల డైరెక్టరేట్‌ను ఏర్పరచాల్సిన అవసరమూవుంది. అప్పుడే ఆశించిన ప్రయోజనాలు సిద్ధించగలవు.

ప్రభుత్వ రంగం నుంచి లభిస్తున్న సహాయ సహకారాలలోనూ, జరుగుతున్న కృషిలోనూ మరొక ముఖ్యమైన భాగం అకాడమీల స్థాపన. కేంద్రప్రభుత్వం న్యూఢిల్లీలో స్థాపించిన సాహిత్య అకాడెమీ, సంగీత నాటక అకాడెమీ, లలిత కళా అకాడెమీలు నమూనాలో వాటి అనుబంధ సంస్థలుగా వివిధ రాష్ట్రాలలో కూడ భిన్న అకాడెమీలు అవతరించాయి. ఆంధ్ర ప్రదేశ్‌లో సాహిత్య అకాడెమీ, సంగీత నాటక అకాడెమీ 1957 లో స్థాపిత మయ్యాయి. తెలుగు సాహిత్యం అభివృద్ధి కొరకు వెలసిన సాహిత్య అకాడెమీ చక్కటి కార్యక్రమాల ద్వారా అనుకొన్న లక్ష్యాలను సాధించడంలో విజయవంతం అయింది. ప్రాచీన సాహిత్యానికి సంబంధించిన గ్రంథాలను సప్రమాణంగా అచ్చొత్తించి చౌకధరలలో లభింప చేసింది. దేశంలో ఇంకే అకాడెమీ చేపట్టని కొన్ని మౌలిక పరిశోధనాత్మక గ్రంథాల ప్రచురణను చేపట్టింది. రచయితలకు సహాయాన్ని అందిస్తున్నది. వివిధ ప్రక్రియలలో ఉత్తమ రచనలకు ఏటేటా బహుమతులిస్తున్నది. రచయితలకు ప్రత్యేక బహుమతులిస్తూ వారి కోసం ప్రత్యేక సభలను నిర్వహిస్తూ, ఉత్తేజపరుస్తోంది. ప్రతి సంవత్సరం పరిశోధన విలువలున్న శీర్షికలను ఎన్నుకొని వాటిపై పోటీలు ఏర్పాటుచేసి ఉత్తమ రచనలకు బహుమతులిస్తోంది. ఇతర ప్రాంతాలకు వెళ్ళి సాహిత్యాధ్యయనం చేయాలనుకొన్న రచయితలకు, ఆర్థిక సహకారాన్ని అందిస్తుంది. దేశంలోని అనేక ఇతర అకాడెమీలు తాము ముద్రించిన పుస్తకాలను విక్రయించే విషయంలో దెబ్బతిన్నాయి కాని, ఆం. ప్ర. సాహిత్య అకాడెమీ మాత్రం అందులో విజయవంతమై ఆర్థిక పటిష్టతను సాధించుకొంది.

1957 లోనే సంగీత, నాటక అకాడెమీ వెలసింది. నాటకం అనే మాటలో నృత్యం కూడా అంతర్లీనమై వుంది కనక, సంగీత, నృత్య, నాటకాల అభివృద్ధి కొరకై ఈ సంస్థ అవతరించింది. మొదట్లో చాలా ఉత్సాహవంతంగా పనిచేస్తూ ఎన్నో ఆదర్శ వంతమైన కార్యక్రమాలను రూపొందించింది. లక్షణ శాస్త్రానికి సంబంధించిన అరుదైన ప్రతుల్ని సేకరించి, జనరంజకంగా ప్రచురించింది. ప్రముఖ కళాకారుల మీద, రచయితల మీద గ్రంథాలను ప్రకటించింది. నాట్యకళ అనే పత్రికను బహుకాలం నడిపింది. ఒకప్పుడు స్వంత ముద్రణాలయాన్ని కూడా ఏర్పరచుకొంది. దాని నిర్వహణలో నష్టంరావడం మూలంగా మూసివేసింది. రాష్ట్రంలో పలు ప్రాంతాలలో ఏర్పడిన సంగీత సంస్థలను, నాటక సంస్థలను అనుబంధ సంస్థలుగా గుర్తిస్తూ, వాటికి కొంత ఆర్థిక సహకారాన్ని కూడా అందించింది. కొంత మంది నృత్యకళాకారిణులను ఎంపిక చేసి వారి ప్రదర్శనలను ఏర్పాటు చేసి సహాయ సహకారాలనిస్తున్నది. ఒకప్పుడు నాటక శిక్షణ తరగతులను కూడా నిర్వహించింది. ప్రత్యేకమైన నాటక శిక్షణా కేంద్రాన్ని స్థాపించాలని ఆశించింది. కాని, నిధుల కొరత మూలంగా నెరవేరలేదు. అలాగే జానపద రంగానికి సంబంధించిన కార్య క్రమాలు కూడా విస్తరించ లేదు.

నిధుల అభావం కొంతా, బహురంగ విస్తృతి కొంతా సంగీత నాటక అకాడెమీ ఆశించిన లక్ష్యాలను అధిగమించలేక పోవడానికి కారణభూతమయ్యాయి. అకాడెమీ ఉద్దేశాల వ్యాప్తిని దృష్టిలో ఉంచుకొని ఇటీవలే ప్రభుత్వం ఈ అకాడెమీని విభజించి సంగీత, నృత్య, నాటకాలకు ప్రత్యేకంగా మూడు అకాడెమీలను నెలకొల్పింది. నిధులను పెంచింది. ఇకముందు ఈ రంగాలలో ఇతోధిక చైతన్యం రాగలదని ఆశించవచ్చు. జానపద కళల నిమిత్తం ప్రత్యేకంగా ఒక అకాడెమీ రావాలని కొందరు పెద్దలు అభ్యర్థించారు కాని, పై మూడింటి పరిధిలోనే జానపద కళలు అంతర్లీనమై వుంటాయి కనుక విడిగా వాటికోసం ఒక అకాడెమీ ఏర్పడలేదు. అయితే తమకు లభించిన నిధులలో విధిగా కొంత భాగము జానపద కళల అభివృద్ధికి పైమూడు అకాడెమీలు ఖర్చు చేయాలని నిర్దేశక సూత్రం ఏర్పడింది.

సాహిత్య, సంగీత నాటక అకాడెమీల అనంతరం ఆం. ప్ర. లలిత కళా అకాడెమీ స్థాపన జరిగింది. చిత్రలేఖనం శిల్పం వంటి రూపకళల అభివృద్ధికి లలితకళా అకాడెమీ అంకితమైంది లలిత కళలన్న మాట సాధారణంగా కళలన్నిటికీ అనువర్తిస్తుంది. దీనిని రూపకళా అకాడెమీ అంటు వ్యవహరించమని కొందరు విజ్ఞులు సూచించారు కూడా.

శిల్పం, చిత్ర లేఖనాలను ప్రోత్సహించే వివిధ సంస్థలను రాష్ట్ర వ్యాప్తంగా లలిత కళా అకాడెమీ గుర్తించింది. తన అనుబంధ సంస్థలుగా స్వీకరించింది. తనకు వస్తున్న తగు మాత్రపు నిధుల్లో నుంచే కొంత విరాళాన్ని అందిస్తున్నది. చక్కటి చిత్ర కారుల నుంచి చిత్రాలను కొంటూ ప్రోత్సాహ

పరుస్తున్నది. ప్రదర్శనలను ఏర్పాటు చేసే వీలున్న హాలు ఈ అకాడెమీకి కళాభవన్ ప్రాంగణంలో ఉంది. చిత్ర కళకు ప్రాధాన్యమున్న ప్రదర్శనాలను నిర్వహించేటందుకు ఈ హాలును అద్దెకిస్తుంది కూడా. జిల్లా ప్రదర్శన శాలలను కూడా ఏర్పాటు చేయాలన్న గొప్ప సంకల్పం నిధుల కొరత మూలంగా ఆచరణలోని రాక పోయింది. శిల్పకళ అభివృద్ధి కార్యక్రమం కూడ అందువల్లె కుంటుపడింది. ఇప్పుడిప్పుడే ఈ అకాడెమీ నిధుల హెచ్చింపు జరిగినందువల్ల ఇక అవి త్వరితంగా ఆచరణలోకి వస్తాయని ఆశించవచ్చు.

ఇవి కాకుండా ఆంధ్రప్రదేశ్‌లో ఇంకొక రెండు ప్రత్యేక అకాడెమీలు ఉన్నాయి. ఫోటోగ్రఫీ అకాడెమీ, బాలల అకాడెమీ. దేశం మొత్తం మీద ఇటువంటి అకాడెమీలను స్థాపించడంలో ఆంధ్రప్రదేశ్‌దే తొలిస్థానం. అరవైలలో జరిగిన ఒక సదస్సు ఫలితంగా ఛాయాచిత్రణం కూడా ఒక విశిష్టకళే అనీ, ఆకళకు సంబంధించిన ప్రతిభావంతులను సంఘటితపరచి ప్రోత్స హించాల్సిన బాధ్యత ఉన్నదనీ, రాష్ట్రప్రభుత్వం ఆం. ప్ర. అకాడెమీ ఆఫ్ ఫోటోగ్రఫీని స్థాపించింది. అలాగే పిల్లల్లోని సృజనాత్మక ప్రతిభను పెంపొందించేటందుకు, కళారంగంలో వారికున్న శక్తినీ, ఆసక్తినీ సుశిక్షితం చేసేటందుకు బాలల అకాడెమీ స్థాపన 1976లో జరిగింది. ప్రతిఏటా రాష్ట్ర స్థాయిలో ప్రతిభా పాటవ పోటీలను ఈ అకాడెమీ ఏర్పాటు చేస్తుంది. సంగీతం, నృత్యం, నాటకం వంటి ప్రదర్శనాత్మక కళల్లోను కవిత్వం, చిత్రలేఖనం, ఛాయ చిత్రణ వంటి భావరూపాత్మక కళల్లోనూ మొదట జిల్లా స్థాయిలోనూ. తర్వాత రాష్ట్ర స్థాయి లోను ఈ పోటీలు ఉంటాయి. బాలబాలికల కళా ప్రతిభను వెలికి తెచ్చేటందుకు, పెంపొందించేటందకు ఇదెంతో సహాయకారిగా ఉంటుంది. దీంతోపాటు వారి మానసికవికాసానికి దోహదం చేసే అనేక సంకలనాలను, పుస్తకాలను అకాడెమీ ప్రచురిస్తోంది. 'బాలచంద్రిక' అనే మాసపత్రికను కూడ ప్రక టిస్తోంది. తెలుగు దేశంలోని పల్లె పల్లెలో వున్న ప్రతి చిన్న పాఠశాలకు వెళ్ళుతున్న ఏకైక మాస పత్రిక బాల చంద్రికే. కేవలం కథలు, కవితలు వంటి ఉల్లాసకర రచనలకే కాకుండా వైజ్ఞానిక దృష్టిని పెంపొందించే అనేక శాస్త్రీయ విషయాలకు కూడా ఈ పత్రికలో ప్రాధాన్యం ఉంటుంది. బాలల విజ్ఞానం, వినోదం, వికాసం, ఈ అకాడెమీ ఆశయాలు. బాల బాలిక లకు తెలుగు దేశాన్ని పరిచయం చేస్తూ అకాడెమీ నిర్మించిన "ఆంధ్ర ప్రదేశ్ దర్శన్" రంగుల చిత్రం అందర్ని ఆకర్షించింది.

సాంస్కృతిక రంగానికి ప్రధాన బాధ్యత వహించే లాగ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్థాపించిన మరో సంస్థ అంతర్జాతీయ తెలుగు సంస్థ. రాష్ట్రంలోని తెలుగు ప్రజల భాష సాంస్కృతిక అవసరాల నిమిత్తం, సాంస్కృతిక వ్యవ హారాలశాఖ, సెకండరీ విద్యాశాఖ, ప్రచార పౌరసంబంధాలశాఖ, వివిధ అకాడెమీలు నిర్వహించే సేవలను రాష్ట్రం వెలుపల వున్న కోటిన్నర మంది తెలుగు ప్రజానీకం కోసం ఈ సంస్థ సమన్వయ పరుస్తూ, వారి విద్యా సాంస్కృతిక అవసరాలను తీర్చటంలో కృషి చేస్తున్నది. తెలుగు అధ్యయనాలకు సంబం ధించిన ఒక కేంద్ర పరిశోధనా సంస్థగా, అన్ని ప్రాంతాలలోని తెలుగు ప్రజల మధ్య సమైక్యతను, సాంస్కృతిక సత్సంబం ధాలను పటిష్ట పరిచే ఒక విశిష్ట సాంస్కృతిక సంస్థగా, ఈ అంతర్జాతీయ తెలుగు సంస్థను మొదటి ప్రపంచ తెలుగు మహా సభల అనంతరం వాటి పర్యవసానంగా, స్థాపించడం జరి గింది. కాని ఇంతటి ఉన్నతాశయాల సిద్ధికి, రాష్ట్ర ప్రభుత్వం ఈ సంస్థకు కేటయించిన నిధులు చాలా స్వల్పం అందువల్లనే ఈ సంస్థ ఆశించినంత శీఘ్రగతిలో, విస్తృత రీతిలో పురోగ మించలేక పోతోంది. రాష్ట్ర రాష్ట్రేతర ప్రజల మధ్య సాంస్కృ తిక సత్సంబంధాలను పెంపొందించడంలోను, రాష్ట్రేతర ప్రాంతాలలో తెలుగు సంఘాలకు ఆర్థిక సహాయాన్ని, గ్రంథా లయ సహాయాన్ని, ఉన్నత విద్యారంగంలో సీట్ల రిజర్వేషన్ వంటి సౌకర్యాలను అందించడంలో సంతృప్తికరమైన సేవలు చేసింది. సంఖ్యలో తక్కువైనా, ఈ సంస్థ ప్రకటించిన పుస్త కాలు గుణంలో గొప్పవి. తెలుగు అధ్యాపకులకు. భాషా బోధనలో ఈ సంస్థ నిర్వహించే శిక్షణ తరగతులు, భాషా బోధన రంగంలోనే ఒక కొత్త ప్రయోగం.

ఇవే కాకుండా సైన్స్ అకాడెమీ, తెలుగు, ఉర్దూ అకాడెమీ, సంస్కృత అకాడెమీ వంటివి మరి కొన్ని సంస్థలు ప్రభుత్వ సహకారంతో నడుస్తున్నాయి. కానీ ఇవి ప్రధానంగా భాషా, విద్యారంగాలకు సేవచేస్తున్నట్టివేకాని, కళాసాంస్కృతిక రంగాలకి కాదు. భాషా సాహిత్య రంగాలలో కృషిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలలో ఈ రోజు హైదరాబాదు ఆంధ్ర సారస్వత పరిషత్తు వారిదే అగ్రస్థానం. నిజాం పాలనలో తెలుగు భాషా, సంస్కృతులను అణిచి వేయడానికి అతిదుర్మార్గమైన ప్రయ త్నాలు జరుగుతున్నప్పుడు, వాటిని ఎదిరించి తెలుగు భాషా పరిరక్షణకు, తెలుగు జాతి స్వాతంత్ర్యానికి నడుము కట్టిన మహానుభావుల సేవా ఫలితంగా సారస్వత పరిషత్తు అవత రించింది. ఇప్పటికి కూడా చక్కటి సాహిత్య సాంస్కృతిక

కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. ముంగిటలో కాకతీయ శిల్పవైభవాన్ని రూపు గట్టించే లాగ నిర్మితమైన సారస్వత పరిషత్తుహాలు, రాష్ట్ర రాజధానిలో అనునిత్యం అనేక సాంస్కృతిక కార్యక్రమాలకు నిలయం వేదిక.

కళా సంస్కృతులకు భాగ్యనగరంలో వేదిక సమకూరుస్తున్న మరొక సంస్థ రవీంద్ర భారతి. ప్రభుత్వ యాజమాన్యంలో నడుస్తున్న థియేటర్. దీన్ని కేవలం ప్రదర్శనాలయంగా మాత్రమే కాకుండా, ప్రదర్శన కళలలో శిక్షణనిచ్చే ఒక కేంద్ర సంస్థగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం సంకల్పించింది. అందుకే మేనేజర్ పోస్టు స్థానంలో డైరెక్టర్ పోస్టులు ఏర్పరచింది. కాని ఎందుకో ఆ కార్యక్రమం మాత్రం ఆచరణలోకి రాలేక పోయింది. సాంస్కృతిక ప్రదర్శనలకు భాగ్యనగరంలో వేదికలౌతున్న మరొక రెండు రంగస్థలాలు ప్రియదర్శిని ఆడిటోరియం, త్యాగరాయ గానసభ. రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యంలోని జవహర్ బాలభవన్ నిర్వహణలో వున్నది ప్రియదర్శిని ఆడిటోరియం. బాలలలోని సృజనాత్మక ప్రతిభా వికాసానికి కృషి చేస్తున్న సంస్థ బాలభవన్. వివిధ లలిత కళల్లోను, చేతి పనుల్లోను, పిల్లలకు పాఠశాలేతర సమయాల్లో శిక్షణ తరగతులను నిర్వహిస్తోంది. పిల్లల మానసిక వికాసానికి కృషిచేస్తుంది. త్యాగరాయ గానసభ ప్రసిద్ధులైన కళా సేవకులతో నడుపబడుతోంది. రవీంద్ర భారతి తర్వాత నగరంలో పెద్ద రంగశాల ఈ సభ వారిదే. ప్రతి ఏడూ ప్రసిద్ధ కర్ణాటక, హిందుస్తానీ, సంగీత విద్వాంసులను ఆహ్వానించి సాంప్రదాయిక నాటకాలతో పాటు వారోత్సవాలు జరుపుతుంటుంది. స్థానిక సాంస్కృతిక సంస్థలెన్నో క్రమం తప్పక నిత్యం సభలో కార్యక్రమాలు ఏర్పాటు చేస్తుంటారు.

రాష్ట్ర స్థాయిలో నాటక రంగానికి సంబంధించి విశిష్ట స్థానాన్ని సంపాదించింది ఎ. పి. నాట్య సంఘం. సంగీత నాటక అకాడెమీ అవతరణకు ముందు నుంచే ఈ సంఘం రాష్ట్ర స్థాయిలో ఔత్సాహిక నాటక సంఘాలను సంఘటిత పరచడానికి కృషి చేసింది. పలు జిల్లాల్లో దీని శాఖలు విస్తరించాయి. రాష్ట్ర వెలుపల కూడా ఈ సంఘానికి అనుబంధంగా పనిచేసిన సంఘాలున్నాయి. దీనికి ప్రధాన సారథి ప్రసిద్ధ నటుడు, ప్రయోక్త శ్రీ ఎ. ఆర్. కృష్ణ. కృష్ణగారి సారథ్యంలోనే నడిచే మరో సంస్థ నవరసనటబృందం. పీరుప్రయోగాత్మకంగా రూపొందించి ప్రదర్శిస్తూ మంచి పేరు తెచ్చుకొన్న ఇటీవలి నాటకం మాలపల్లి. దీన్ని జీవ నాటక ప్రయోగ పంథాలో రూపొందించారు. ఒకప్పుడు నాటక కళమీద కొన్ని ప్రత్యేక సంచికలను వెలువరించింది. నాట్య సంఘం నటనా శిక్షణాలయాన్ని కూడా నిర్వహించింది గత కొన్నేళ్లుగా 'మాలపల్లి' 'ప్రతాపరుద్రీయం' వంటి మంచి నాటకాల ప్రదర్శనలను 'నవరస నటబృందం' పక్షాన చేపట్టడం తప్ప మిగిలిన కార్యక్రమాలను మునుపటంతటి ఉత్సాహంతో చేపట్టడంలేదు. చక్కటి జాతీయ సంస్థగా ఎదగాల్సింది, కుంటు పడింది.

ఇలాగే మరో ప్రసిద్ధ సాంస్కృతిక సంస్థ ఇండియన్ నేషనల్ థియేటర్స్, చక్కటి అభిరుచి, నిర్వాహణ సామర్థ్యం ఉన్న కొందరు పెద్దలతో ఈ సంస్థ కనబడుతోంది. రెండు దశాబ్దాల పైబిలుకు సేవా చరిత్ర ఉన్న ఈ సంస్థ అనేకమైన చక్కని నాటికలను, నాటకాలను రూపొందించి, అందించింది. రాష్ట్రేతర ప్రాంతాలలో కూడ పర్యటించి, ప్రదర్శనలిచ్చింది. అలానే ఆర్. వి. చలం వంటి ఇతర ప్రాంత కళాకారులను కూడా ఆహ్వానించి ప్రదర్శనలు ఏర్పాటు చేసింది నెలనెలా కార్యక్రమం పేరిట అనేకమైన హాస్య రచనలను ప్రయోగాత్మకంగా ప్రదర్శిస్తున్నది. కేవలం రాజ రాజధాని నగరంలోనే కాకుండా రాష్ట్రమంతటిలోనూ చెప్పుకోదగ్గ మంచి సంస్థ ఐ. ఎన్. టి. దీంట్లో బాలల విభాగం కూడా ఉంది. ఈ సంస్థలాగే ఇటీవలి రాష్ట్రేతర ప్రాంతాలలో కూడా ప్రదర్శనలిచ్చి మంచిపేరు తెచ్చుకొన్న సంస్థ – సనత్‌నగర్ కల్చరల్ అసోసియేషన్. ఈ సంఘంవారి 'సత్యం వద-ధర్మంచెర' పలు రాష్ట్రేతర తెలుగు సంఘాలకు పరిచయమే.

బాలల రంగస్థల కౌశలానికి సంబంధించి గొప్ప కృషి చేసిన సంస్థ-ఆంధ్ర బాలానంద సంఘం. ఇదికూడా రాష్ట్ర స్థాయిలో మిగిలిన బాలానంద సంఘాలతో సమైక్యత సాధించి, మార్గదర్శకంగా ఉన్నది. దీని సారథులు రేడియో అన్నయ్య శ్రీన్యాయపతి రాఘవరావుగారు, ఇటీవల కాలధర్మం చెందిన వారి సతీమణి రేడియో అక్కయ్య శ్రీమతి కామేశ్వరిగారు. వీరికి మంచి థియేటర్ ఉంది. ఎందరో పిల్లలకు రంగస్థల కళల్లో శిక్షణనిస్తూ ప్రదర్శనలు ఏర్పాటు చేస్తుంటారు.

రంగస్థల కళల ప్రాచుర్యంలో చెప్పుకోదగ్గ కృషి చేస్తున్న మహామంచి సంస్థ కళాసాగరం. రాష్ట్ర విభజన పిమ్మట మద్రాసులో ఉన్న కళాసాగరానికి మారుగా హైదరాబాదులో రైల్వే ఉద్యోగులు స్థాపించిన సంస్థ ఇది. 'ప్రతినెలా

ఒక కార్యక్రమం' అనే ప్రాతిపదికమీద శాశ్వత సభ్యులను చేర్చుకొంటుంది. అప్పుడప్పుడు ప్రసిద్ధ సంగీత విద్వాంసులను కూడా ఆహ్వానించి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తుంటుంది. హైదరాబాదు నగరంలో ఉద్యోగుల బృందాలు ఏర్పరుచుకొన్న సాంస్కృతిక సంఘాలు చాలా చక్కగా, పటిష్టంగా కార్యక్రమాలు నిర్వహిస్తుంటాయి. అలాటి వాటిలో మొదటగా చెప్పుకోదగింది సెక్రటేరియట్ కల్చరల్ అసోసియేషన్. ఇది దాదాపు రెండు దశాబ్దాల పైబడిన సేవా చరిత్రను కలిగి నట్టిది. ఒకప్పుడు ఎంతో చక్కని ఆర్థిక సౌష్ఠవాన్ని కలిగి వున్న సంస్థ. సీనియర్ హోదాలో ఉన్న ఉద్యోగులు కూడా ఒకప్పుడు ఈకార్యక్రమాలలో పాల్గొంటూ, దీనికి మంచి స్థాయిని సంతరించారు. ఇటీవల సీనియర్ ఉద్యోగులు పాల్గొనడం కొంత తగ్గినప్పటికీ, ప్రతిఏడూ మంచి కార్యక్రమాలను ఏర్పాటుచేస్తూ పోటీల్లో పాల్గొంటూ బహుమతులు సంపాదించుకొంటూ తనస్థాయిని నిలబెట్టుకొంటోంది. ఎల్.ఐ.సి. ఉద్యోగులు, విద్యుత్‌సౌధలోని ఉద్యోగులు, ఎ.జి. ఆఫీసులోని ఉద్యోగులు ఇరిగేషన్‌శాఖలోని ఉద్యోగులు స్థాపించిన సంఘాలు చాలా ఉత్తమ కార్యక్రమాలను అందించాయి. దాదాపు ప్రతి నెలా, అటుసాహిత్య కార్యక్రమాలలో, ఇటుసాంస్కృతిక కార్యక్రమాలనుకూడా ఏర్పాటు చేస్తున్నాయి. ఐ.డి.పి.ఎల్, బి. హెచ్ ఇ.ఎల్; హెచ్.ఎ.ఎల్, వంటిపెద్దపెద్ద పరిశ్రమలలో కూడా సాంస్కృతిక సంస్థలు వెలసికూడా ఆదర్శవంతంగా పనిచేస్తు ఇటు, ఐ.డి.పి.ఎల్. వారుఅంతర్సంఘాల నాటకపోటీలను కూడ ఏర్పాటు చేస్తుంటారు. పోస్టల్ అండ్ టెలోగ్రాఫ్స్ డిపార్టుమెంటులోని వారుకూడా ప్రతిఏడూ అంతర్సంఘాల నాటక పోటీలు ఏర్పాటు చేస్తుంటారు. మంచి మౌలికమైన రచనలు, ఉద్యోగులు రచించిన, ఈ కార్యక్రమాల మూలంగా వెలికి వచ్చాయి. ఇతర స్వచ్ఛంద సంస్థల్లో అనేకం సామాజిక నాటకాలను ప్రయోగించేవే. సాంప్రదాయిక నాటకాల ప్రదర్శన కోసం కృషి చేస్తున్న సంస్థల్లో గణనీయమైనది శ్రీరామ భక్త కళాసమితి. దాదాపు పధ్నాలుగేళ్ళ నుండి పాదుకా పట్టాభిషేకం కురుక్షేత్రం, కాళిదాసు, శ్రీవేమన వంటి మంచి నాటకాలను విశిష్టమైన క్రమశిక్షణతో, ఒద్దికతో ఈ బృందం ప్రదర్శిస్తున్నది. ఇతర ప్రాంతాలలో కూడా అనేక ప్రదర్శనలు ఇచ్చింది. నగరంలో సాంప్రదాయిక నాటకాలంటే మొదటి పీట వీరిదే. ఈ సంస్థ వెన్నెముకల్లాగ కృషి చేస్తున్నవారు శ్రీ జి. ఎస్. ఎన్. శాస్త్రి, శ్రీ వి. కె. రాధా. ఆ తర్వాత గణనీయమైంది ప్రముఖ నటుడు సి. ఎస్. ఆర్. పేరిట వెలసిన సి. ఎస్. ఆర్. కళా మందిర్.

ఉత్సాహవంతులైన యువకులు కలిసి స్థాపించిన సంస్థలు వంశీ ఆర్ట్స్, కిన్నెరా ఆర్ట్స్ అతి తక్కువ కాలంలో నగరంలో ప్రముఖ కళా సంస్థలుగా పేరు తెచ్చుకొన్నాయి. సాంస్కృతిక రంగానికీ వివిధ కార్యక్రమాలను పెద్ద ఎత్తున ప్రతినెలా జరుపుతుంటాయి. కిన్నెర ఆర్ట్స్ సంస్థ ఇటీవలనే స్థాపితమైనా, నెల నెలా వినోదం పేరిట భారీఎత్తున కార్యక్రమాలు జరుపుతూ గొప్ప పేరు తెచ్చుకొంది. కొన్ని మంచి ప్రచురణలు కూడా వెలికి తెస్తోంది.

నృత్య రంగానికి సంబంధించి, ప్రసిద్ధ నృత్య కళాకారులు శ్రీ నటరాజ రామకృష్ణ స్థాపించిన 'పేరిణి ఇంటర్నేషనల్' కు ప్రత్యేక స్థానం వుంది. కాకతీయుల కాలంలో వెలసి ప్రాభవాన్ని అనుభవించి, కడకు వరంగల్లు రామప్ప గుడి గోడల మీద నిలిచి పోయిన పేరిణి నృత్యానికి, అపరిమిత పరిశోధన చేసి, మళ్ళీ ప్రాణం పోసి ప్రాచుర్యానికి తెచ్చారు రామకృష్ణ. ఎందరికో శిక్షణనిస్తూ పేరిణిని సజీవ కళగా చేశారు. ప్రసిద్ధ నృత్య కళాకారిణి శ్రీమతి సుమతీ కౌశల్ స్థాపించిన నృత్యశిఖర, శ్రీ భాగవతుల నృత్యాలయ కూడా నగరంలో గుర్తింపును పొందిన విశిష్ట నృత్య కళాలయాలు. ఇటీవలే మద్రాసు వెంపటి చినసత్యంగారి కూచిపూడి ఆర్ట్ అకాడెమీ శాఖామందిరం అదే పేరిట కుమారి శోభానాయుడు ప్రిన్సిపాలుగా వెలసి అందర్నీ ఆకర్షించింది. ఇవన్నీ ప్రధానంగా శిక్షణాలయాలు. విజయనగర్ అసోసియేషన్ వారి దృష్టి ప్రధానంగా నృత్యం మీదనే. శ్రీ గోపాల రాజ్‌భట్ గారి ఆధ్వర్యంలో నడుస్తున్న సంఘం జానపద నృత్యాలలోనూ, జానపద గీతాలలోనూ కూడా కొత్త పంథాలను సృష్టించి అందర్నీ అపరిమితంగా ఆకర్షించింది. ఇందులోని కళాకారులు ప్రధానంగా సంగీత నృత్య కళాశాలల్లోని వారై ఉంటారు. రాష్ట్ర మంతటా సంగీత నృత్య కళాశాలలు. సాంస్కృతిక సంపదకు జీవ భాండాగారాల్లాగా ఉంటూ, వాటి వ్యాప్తికి మిక్కిలి కృషి చేస్తున్నాయి.

అలాగే వీటి వ్యాప్తికి, ముఖ్యంగా సంగీత వ్యాప్తికి ప్రముఖ దేవస్థానాలు చేస్తున్న కృషి కూడా గణనీయమైంది. తిరుమల తిరుపతి దేవస్థానం వారు అన్నమాచార్యుల కృతులను అనేకం రాగ తాళ బద్ధంగా పూజ్యులు కీ. శే. రాళ్ళపల్లి అనంత కృష్ణ శర్మ గారి వంటి ప్రసిద్ధ పండిత ప్రకాండుల పరిశోధనా ఫలంగా వెలికి తెచ్చారు. ప్రత్యేకించి అన్నమాచార్యుల పేరిట ఒకపరిశోధనా పీఠాన్ని నెలకొల్పారు. ప్రస్తుతం

దీనికి ప్రత్యేకాధికారిగా 'ఆంధ్ర వాగ్గేయ కారులు' గ్రంథ కర్త, సంగీత సాహిత్యాలలో సవ్యసాచి శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావు గారు పని చేస్తున్నారు. శ్రీమతి సుబ్బలక్ష్మి వంటి గాన సరస్వతిని ఆస్థాన విద్వాంసురాలిగా గౌరవించారు. ఈ సంప్రదాయాన్ని మరికొన్ని దేవాలయాలు కొన్ని పాటి స్తున్నాయి. ఇటీవలే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఇది వరకు ఉన్న ఆస్థాన కవి పదవిలాగా ఆస్థాన సంగీత విద్వాం సుల పదవులను కూడా నెలకొల్పి వాటితో శ్రీమంగళంపల్లి, శ్రీ ఈమని గార్లను సత్కరించారు. నృత్యానికి కూడా ఇలాటి గౌరవమే ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉంది.

మిగిలిన జిల్లాల్లో పని చేస్తున్న సాంస్కృతిక సంస్థల వద్దకు వచ్చేసరికి విజయనగరం - నటరాజ కళాసమితికి ప్రత్యేక స్థానం వుంది. కాళరాత్రి, ఫణి, కన్యాశుల్కం వంటి నాటకాలను అనేక పర్యాయాలు ప్రదర్శించి మంచి పేరు తెచ్చుకొన్న సంస్థ ఇది. ఇది వరకు కన్యాశుల్కం ప్రదర్శనను మూడు వందల పర్యాయాలకు పైగానే ఇచ్చారు. నాగభూషణం గారి రక్తకన్నీరు తప్ప, సాంఘికాల్లో ఇన్ని ప్రదర్శనాలు ఇచ్చిన నాటకం కాని, నాటక సంఘం కానీ చాలా అరుదు. దీనికి వెన్నెముక సినిమా నటుడు శ్రీ జె. వి. రమణమూర్తి గారి అనుభవం, శిల్పపరిజ్ఞానం. శంకరాభరణం ద్వారా అందర్నీ ఆకర్షించిన శ్రీ సోమయాజులు గారు ఇందులో తర్వాతి ముఖ్యులు. ప్రదర్శన బాహుళ్యంతో పాటు, ప్రయోగ వైవిధ్యం, ఆధునికత అనే అంశాలను పరిగణనలోకి తీసి కొంటే ఆంధ్ర విశ్వ విద్యాలయంలోని థియేటర్స్ డిపార్ట్‌మెంట్ ప్రప్రథమ స్థానాన్ని ఆక్రమిస్తుంది. దీనికి జీవనాడి ప్రస్తుతం శ్రీ అత్తిలి కృష్ణ. ఇటీవల వారు రూపొందించిన ఉరేగింపు గొప్ప ఆధునిక నాటకం. అందరికి సుపరిచితులు, సువర్ణ కంకణ, కిరీటాది విశిష్ట బహుమతి గ్రహీత, కృష్ణ పాత్రతో అపార ఖ్యాతి నార్జించిన వారు శ్రీపీసపాటి నరసింహమూర్తి తెనాలి ఆర్టిస్ట్స్ అసోసియేషన్ పేరిట అనేక సాంప్రదాయిక నాటకాలను ప్రదర్శించారు. గుంటూరులోని 'సాహితీ ఆర్ట్స్ థియేటర్స్', నెల్లూరులోని 'రామకృష్ణ నాట్యమండలి' చిత్తూరులోని 'శ్రీరామ విలాస సభ', కడపలో 'శోభాకళా మందిర్', అనంతపురంలో 'లలిత కళా సమితి', నల్గొండ జిల్లా రేపాలలోని 'గ్రామ వెలుగు నాట్యమండలి', రాజమండ్రి లోని 'రాఘవ కళా సమితి', విజయవాడలోని 'రసన సమాఖ్య', భీమవరం 'అంకాల ఆర్ట్ అకాడెమీ', ఏలూరులో 'తెలుగు దర్బారు', కృష్ణాలోని వెల్లటూరులో 'నవరంగ్ చిత్ర కళానికేతన్' రాష్ట్రమంతటిలోనూ సుప్రసిద్ధ సంస్థలుగా పేరు పొందాయి. చిత్తూరు శ్రీరామ విలాస సభ స్వాతంత్ర్యో ద్యమకాలంలో పుష్పించిన ప్రసూనం. శ్రీచిత్తూరు నాగయ్య వంటి మహోత్తమ కళాకారుని సేవలు స్వీకరించిన సంస్థ. శ్రీరామకృష్ణ రాజు వంటి ప్రముఖుల సేవలతో ప్రవర్థమాన మైన రంగ క్షేత్రం. అయితే ప్రస్తుతం నిస్తబ్దత పాలయింది. రాజమండ్రి రాఘవ కళా సమితి వీరేశలింగం గారి ప్రహ సనాలూ, నాటకాలూ ప్రదర్శించడానికి ప్రారంభమై, తర్వాత తర్వాత వివిధ చారిత్రక, పౌరాణిక, సాంఘిక నాటకాలను ప్రదర్శిస్తూ పేరులోకి వచ్చింది. తెలుగు నాట రంగస్థల దీపంగా వెలిగిన డాక్టర్ రాజారావు గారు ఒకప్పుడిందులో సభ్యులు.

స్వచ్ఛంద సంస్థ లన్నిటిలోకి మణిపూసలాగా వెలుగు తున్నది ప్రజానాట్యమండలి. ప్రజలను అభ్యుదయ భావాల పట్ల, హేతువాద దృక్పథం పట్ల చైతన్యవంతం చేయడానికి వెలసిన సాంస్కృతిక సంస్థ ఇది. దీనికి చాలా శాఖలు కూడా ఉన్నాయి. దీన్ని నడుపుతున్న వాళ్ళకు కమ్యూనిష్టు భావాలపట్ల నిబద్ధత వుంది. ప్రజలను జాగృత పరచడమే తమ లక్ష్యంగా పెట్టుకొని, అనేక పట్టణాల్లో ఉత్తమ నాటకాలను ప్రదర్శించింది. తెలుగుదేశంలో ప్రసిద్ధులైన నటులెందరో ఈ సంఘం నుంచి వచ్చారు. ఇప్పటికీ ప్రతి ఏడూ నాటక సభలను నిర్వహిస్తోంటుంది.

నృత్యరంగంలో ఏలూరులో శ్రీ కోరాడ నరసింహారావు ఆధ్వర్యంలో నడుస్తున్న 'నృత్యభారతి', కూచిపూడిలో శ్రీ వేదాంతం సత్యనారాయణ కులపతిగా నడుస్తున్న 'సిద్ధేంద్ర కళాక్షేత్రం' తెలుగు దేశానికే గర్వకారణమైన సంస్థలు. సంగీత రంగంలో ఏలూరు శ్రీ కె. వి. సుబ్బారావు ఆధ్వ ర్యంలో నడుస్తున్న 'ఫెడరేషన్ ఆఫ్ మ్యూజిక్ సభాస్', రాజమండ్రిలోని 'త్యాగరాజు నారాయణ సేవాసమితి' చెప్పుకో దగిన సంఘాలు చిత్రకళారంగంలో హైదరాబాదులో శ్రీ రాజుగారి ఆధ్వర్యంలో సాగే హైదరాబాద్ ఆర్ట్ సొసైటీకి ఒక ప్రత్యేకత వుంది. దీనికి ముఖ్య కారణం ఈ సంస్థ వెలు వరించిన 'కళ' ప్రత్యేక సంచికలు. ఇవి చాలా గొప్ప ప్రచురణలు. అలాగే సిద్ధిపేటలోని ఆర్ట్ గ్యాలరీలు, లలిత కళా సమితి కూడ గణనీయమైంది. ఉత్సాహవంతులైన యువ చిత్రకారులు ప్రతిభ ఈ సంఘానికి మూలధనంగా వుంది. రాజమండ్రిలో ప్రసిద్ధ చిత్రకళాకారుడు దామెర్ల


రామారావుగారి స్మృత్యంకితంగా చిత్రశాలను నడుపుతున్న 'దామెర్ల రామారావు ఆర్ట్ గ్యాలరీ' ఒక విశిష్ట సంస్థ. ఇది చక్కటి గ్రంథాలయాన్ని కూడా నడుపుతోంది. నెల్లూరులో మరొక గ్యాలరీ వుంది.

జానపద కళలకు సంబంధించి వీధి నాటకాలకు, భాగవతాలకు, జక్కుల కథలకు, తోలుబొమ్మలాటలకు ఇంకా ప్రాచుర్యం పూర్తిగా నశించలేదు. కాని, వీటి కోసం అంకితమై జనచైతన్యం తేవడానికి కృషి చేసే సంఘటిత శక్తులూ తక్కువయ్యాయి. ఈ రంగంలో కర్ణాటక మన రాష్ట్రం కంటె ఎంతో ముందడుగులో వుంది. శ్రీకాకుళం జిల్లా తూర్పు భాగవత సంప్రదాయాన్ని రక్షించి పోషించడానికై ఒక సంఘం ఏర్పడాలని కొన్ని ప్రయత్నాలు జరిగేయి. కాని, ఫలించినట్లు లేదు. హరి కథలకు మాత్రం ఒకటి రెండు శిక్షణ కేంద్రాలు వెలిశాయి. తూర్పు గోదావరి జిల్లాలో కపిలేశ్వరపురం జమీందారు గారు ఆదరం కొద్దీ ఒక శిక్షణ కేంద్రాన్ని స్థాపించారు. తిరుపతి సంగీత నృత్య కళాశాలలో హరికథా విభాగం ఉన్నది.

అలాగే మిగిలిన సాంప్రదాయిక కళలన్నిటికీ శిక్షణ కేంద్రాలు ఎంతో అవసరం.

సాంస్కృతిక రంగంలో, అత్యంత ఉత్సాహం నాటక ప్రయోగం మీదనే కనుకే నాటక క్షేత్రానికి నిబద్ధమై వెలసినన్ని సంఘాలు మిగిలిన కళా క్షేత్రాల్లో ఏర్పడలేదు. మిగిలిన వాటిలో కేవలం ఉత్సాహం చాలదు. శాస్త్రీయత, సునిశిత శిక్షణ ఎంతో అవసరం. సాధన జీవనాడి. వాటితో అంత పెద్ద ఎత్తులో నిమిత్తంలేనిది నాటక రంగమనే భావనతో అనేక మంది ఉత్సాహవంతులు నాటకాన్ని ప్రధానంగా పెట్టుకొని సాంస్కృతిక సంస్థలను ఏర్పాటు చేస్తున్నారు. అయితే క్రమం తప్పకుండా సంగీత నృత్యాలను కూడా ఆదరిస్తున్నారు. అందులోనూ నవీన పంథాలోని సంగీత నృత్యాలను అధికంగా ఆదరిస్తున్నారు. సాంస్కృతిక వారసత్వంగా వచ్చిన శాస్త్రీయ కళలు, సాంప్రదాయిక కళలు ప్రాచుర్యం సన్నగిల్లకుండా విజ్ఞులైన వారు ముందుకు వచ్చి చక్కటి సంఘాలు స్థాపించి వీటిపట్ల ప్రజల అభిరుచిని సంఘటిత పరచాలి. *





మలయానిల గీతము

—దాశరథి

మలయానిలములు వీచెను
తెలుగు ధరణిపై ఉగాది దివ్యోత్సవ వే
ళలలో; ఆనందామృత
ములు కురిసె రసాంతరంగములలో కవితల్

మా తెలుగు జాతి ఈ యేడు ప్రీతితోడ
వెండి పండుగ జరిపెను విజయమొప్ప;
పాతికేడులేకమ్ముగా వరలినట్టి
ఇల్లు వేలేండ్లు నిల్లై వర్ధిల్లుగాక

ఈ యుగాది ప్రత్యేకత నేమి చెప్ప !
అఖిల విశ్వాన నున్నట్టి ఆంధ్రులెల్ల
ఐకమత్య గీతమ్ముల నాలపించి
తెల్గు తల్లికి కానుకల్ తెచ్చినారు

కరువు కాటకములు పోయి ధరణియెల్ల
అన్నపూర్ణయై ఈ యేడు అలరుగాక !
దుర్మతియె సన్మతిగ మన కార్మికులకు
కర్షకులకు శుభమ్ములీ గలుగుగాక !

USAGE OF PERSONAL PRONOUNS IN TELUGU

GERALD KELLY

THESE are rather extensive extra-linguistic, specifically, social or context of situation, limitations on the usage of personal pronouns, particularly 2nd and 3rd persons. A brief summary is given here:

1st person:

1st person singular :

ne:nu 'I' offers little difficulty. Some use, particularly by older generation speakers in Telangana, of *me:mu* "We" for other dialects, *me:mu* is regarded as pompous or arrogant by coastal dialect speakers. The usage is, in fact, usually influenced by the use of ham "We" by local Urdu speakers. For *me:mu* users, Urdu is ordinarily regarded as a language of elegance and politeness; other dialect speakers are either unaware of the influence or despite it, with the same results.

1st person plural :

The major feature here is between *me : mu* 'exclusive' and *manam* 'inclusive' The distinction is obligatory.

2nd person Singular :

Two forms, *nuwwu* and *ni : wu* have currency as second singulars. The latter is bookish or archaic for most speakers, but can be heard from conservative speakers, particularly among the older generation and the traditionally educated. Generally, the social conditions of usage for second singular are these.

1) Outside the family, among close friends, most frequently but not exclusively of the same sex.
2) In addressing social inferiors, especially servants in abuse.
3) Within the nuclear family.
4) In addressing members of the extended family younger than the speaker.

5) In addressing older members of the family with whom there is frequent social contact. In conservative families this usage would not extend to addressing the father or, in some cases, the mother.

6) Usage varies for addressing in-laws with whom there is little social contact: *nuwwu* would be proper for an elder brother's wife resident with the family, except among conservative groups. *mi : ru* (see below) is otherwise more common.

2nd person plural/respectful :

mi:ru. This form is used generally in addressing groups of any social character. It is also appropriate in addressing individuals under the following conditions:

1) Strangers of respectable aspect or acquaintances with whom social relations are strictly formal.

2) Social, economic or occupational superiors.

2nd person respectful

tamaru. This term may be singular or plural. Its use indicates the recognition of extreme social distance between the speaker and the person address. In earlier times, it was appropriate for the addressing ficials. Today, its usage is limited to peasants addressing tax collectors, beggars seeking help, and appropriate circumstances, students addressing professors. In general, it is regarded as inappropriate for any occasion by the middle classes.

3rd person singular, masculine wa : Du / wa : NDu

This term, unlike those discussed below, is invariably singular. The later form is archaic, but is still in use among rural older generation speakers. Its usage is appropriate in the following situations:

1) In referring to a close friend.

2) In referring to a social inferior, whether by caste or occupation, unless the usage would offend the democratic sensibilities of the person addressed.

3) In referring to individuals for whom the use of *mi:ru* in address is hypocritical or simply in-sincere.

4) In referring to younger male members of the family, exclusive of in-laws.

3rd person singular masculine : aTanu/aTaDu

This form is also always singular. aTaDu is archaic or bookish, but may be heard from the traditionally oriented or the conservatively inclined. It is appropriate in the following situations:

1) In referring to strangers of respectable aspect or acquaintances with whom social relations are strictly formal.

2) By democratic speakers, in stressing the lack of social distance between speaker and individuals for whom a conservative speaker might use *wa:Du* under condition 2 above.

3rd person singular mascular : ayana

This form is used to refer to part of the group addressed as *mi:ru* under condition 2 above. It is appropriate in the following circumstances:

1) In referring to individuals whose social level is similar or superior to the speaker's, including older members of the family (whether addressed as *nuwwu* or *mi:ru*) except when the person addressed is a relative of the person referred to, but not of the speaker (see below).

3rd person plural/singular respectful: wa:ru

This form is the regular 3rd plural pronoun form for referring to humans. It has restricted usage as a singular referent as well. It is appropriate under the following conditions:

1. When addressing a person who is related to the referee but not to the speaker and both the addressee and the referee are recognized as respectable.
2. Rarely, to show respect for a particularly eminent woman, such as a minister or state governor.
3. Among lower class speakers, especially servants, regularly to refer to any member of the employing family.

3rd person singular feminine: a:me

This is the regular referent for females Whose social level is similar or superior to the speaker's. Increasingly, especially in urban areas, it is also employed to refer to females of lower social background to emphasize the breakdown of traditional social discriminations.

3rd person singular feminine/neuter: adi

This is the regular referent for non-human nouns. Applied to women, it is appropriate under the following conditions:

1) To call attention to the inferior status of a women in relation to the speaker.
2) In abuse.
3) Within the family, to refer to younger-females, exclusive of in-laws. In some conservative groups, also to refer to sisters older than the speaker.
4) In reference to females addressed as *mi:ru*, where the respectful address is insincerely meant.

3rd plural respectful: wa:ru

Used as a plural form for humans. *wa:ru* always implies some respect.

3rd plural human: wa:LLu

This form is socially colourless or ambiguous. It may variously be employed for groups whose members are referred to by *wa:Du*, *ayana*, *wa:ru*, *a:me*, or (if in reference to a female) *adi.*

3rd person plural non-human: awi:

This is the regular pronoun referent for non-human nouns.

(from 'A Grammar of Telugu' - manuscript)

చంద్రశాల

పదవోయి తెలుగువాడా
అదే నీ తెలుగు మేడా
సంకెళ్ళు లేని నేల
సంతోష చంద్రశాల

— శ్రీ శ్రీ

FORMATION OF ANDHRA PRADESH AND TASKS BEFORE TELUGU PEOPLE

P. SUNDARAYYA

IT is the martyrdom of Sri Potti Sreeramulu in December 1952, preceded by the glorious and historic Telangana People's Struggle and their great sacrifices against Nizam, for dissolution of Hyderabad State and for the formation of Vishal Andhra that finally set ablaze the growing upsurge of Telugu people, that led to the formation of Andhra State of Telugu speaking areas of erstwhile Madras State on 1st October 1953.

But this was only the first step. The formation of Andhra Pradesh on 1st November 1956, abolishing the old Hyderabad State, fulfilled, in the main, the long cherished urge of Telugu speaking people to have their own linguistic state in our country-India.

The formation of Andhra Pradesh was the culmination of new renaissance of Telugu people that was ushered in the later part of 19th century as part of our people's struggle for independence against British Imperialist occupation.

We, the Telugu people take pride that we are the initiators of the movement for linguistic states in our country as early as 1907. The Indian National Congress under the leadership of Mahatma Gandhi had to recast the organisation on the basis of languages (though they did not then include territories ruled by Indian princes and Nawabs) in order to draw in masses to develop our struggle for National Freedom against British Imperialism.

It is now an accepted principle by progressive sections throughout the world, that the administration should be in the mother tongue of the people; the education at all levels including the university level should be through the mother tongue; and the economic development and economic integration is easier, if the people speaking the same language and living in contiguous territories are in one state, instead of being scattered in different multi lingual states or units.

Historical experience has shown that a people having a common languge and living in contiguous territory, developing close common cultural and social affinity, evolve into a separate nationality, when their economic development reaches such a stage that binds them together.

As such, all progressive sections are strongly for equal and balanced economic development of all parts of a state and of all states and regions of our country. They are strongly advocating more powers to the states, and full autonomy, under overall guidance of the central government which shall exclusively keep to itself defence, foreign affairs, and necessary communications, currency and economic planning, with authority to give decision on all matters, connected with more than one state.

Yet, after achieving independence, the formation of linguistic states was not acceded to, immediately. It was only after a prolonged agitation and struggle, beginning with the fasting and martyrdom of Sri Potti Sreeramulu in 1952, the Samyukta Maharastra and Maha Gujarat mass agitation and struggles of 1956–61, and the formation of Punjab and Haryana states in 1966, that the Reorganisation of Linguistic States was achieved in the main. There are still certain border adjustments unresolved and demands for separate states or for autonomous areas in the existing states, where the tribal people or people of small nationalities are living and asserting their own separate identity. The question of devolution of more powers to the states and fullest autonomy to states, while strengthening the sovereignity and integrity and unity of India is engaging the attention of our people.

THE TELUGU PEOPLE IN HISTORICAL PERSPECTIVE

We need not trace here the evolution of Telugu people from Vedic period upto now, their earliest social and economic organisation when they were living in tribal societies or when they formed their kingdoms before Satavahanas and in later periods. We the Telugu people are proud of the achievements of our ancestors over 3000 years under various stages of our historical development, Nagarjuna Konda, Amaravati Stupas, along with Ajanta paintings and Ellora temples ; Kondapuram, Alampur excavations, the monumental temples and palaces of Kakatiya period, the Vijayanagar empire and Krishnadevaraya period of Telugu culture and literature ; and the contribution during Muslim rule of Qutub Shah dynasty. Can there be any educated Telugu man or woman, who is not proud of Nannayya, Tikkana, Potana and of the Astana Kavis of 13–16th centuries ? The glorious Janapada literature of our people, Yakshaganam, Samkirtanams, songs of women and the powerful poetry of our social reformers like Vemana ridiculing the outdated and cruel traditions and hypocritical pretensions of upper classes, it is on these rich cultural milieu, generations of Telugu people were brought up.

It was only during the Satavahana period and later during the Kakatiya period, that more or less the present day Telugu speaking areas were under one rule ; perhaps for a short period under Aurangajeb and Nizam dynasty too, we were under one rule. But with the advent of British imperialism in the middle of 18th century, the Telugu people were again under different regimes, coastal districts under direct British rule, and after a period the Rayalaseema districts also were ceded to them, the rest in Telangana area of Nizam's Hyderabad and certain areas under Mysore Maharaj.

Though we have a long cultural history and broadly a common language, we, just like so many other people in our country, were in the process of forging close economic links, an integrated economy under one administrative rule, whether a

king or a democratic republic. We did not achieve it. We were under various feudatory princes, who belonged to dominant communities in different places : except when a powerful dynasty dominated and made these princelings their vassals.

It was only with the advent of British rule, who violently destroyed the then existing economic relations in our country, without replacing the old by new developed economic relations as in the Western countries, that the intelligentsia and our economically dominant sections started, to mobilise our people to fight the British rule and develop our own economy and our own culture, in opposition to that of foreign rulers.

The pioneers of this renaissance in Andhra were Sri Kandukuri Veeresalingam, Chilakamarti Lakshminarasimham, Gidugu Ramamurthy Pantulu and Gurajada Apparao, the historians Komarraju Lakshmanarao and Chilukuri Veerabhadrarao and others.

But, it was the political leaders, who were the pioneers of the Telugu speaking State. It was in 1907 in the conference at Bapatla, that the demand was raised for a separate Andhra province to be carved out of the Madras Province. The leaders of this movement were all known political and Congress leaders of that time, Desabhakta Konda Venkatappayya, Gadicherla Harisarvothama Rao, Darsi Chenchayya, Tanguturi Prakasam Pantulu, Bhogaraju Pattabhi Sitaramayya and Kasinathuni Nageswara Rao.

In Telangana area there were the leaders of Grandhalaya movement which began with the establishment of Krishna Devaraya Andhra Bhasha Nilayam in 1901 and of Andhra Maha Sabha : Sri Madapati Hanumantha Rao, Suravaram Pratapa Reddy, Sri Burugula Rama Krishna Rao, Sri Mandumala Narsing Rao, Sri Konda Venkata Ranga Reddy and the radical section headed by Sri Ravi Narayana Reddy and Baddam Yella Reddy and a band of their young co-workers who have all become communists. The popular Urdu poet comrade Maqdum Mohiuddin, one of the top communists and Andhra Maha Sabha leaders, fought against Nizam's rule drawing in the progressive Muslims in the joint people's struggle.

It was this radical wing that gave Andhra Maha Sabha a new orientation, and became the leaders of Telangana People's struggle against Nizam and staunch fighters for abolition of Hyderabad State and formation of Vishalandhra.

VISHALANDHRA LO PRAJARAJYAM

In Andhra area, the communist movement took an organised form in 1934 September. The communist organisation spread to Rayalaseema and Telangana districts by 1940. From the very beginning the communist party stood for the formation of Vishalandhra and people's Raj in it as part of People's Democratic Republic of India as their immediate objective. For them the artificial division of Telugu people into Circars, Rayalaseema and Telangana was meaningless and they ignored these divisions and based their organisation on one state centre and all its district committees directly under it.

The communist movement has been in the forefront in mobilising Telugu speaking people in Madras Province to have their own separate province excluding Madras city and Ballari district except 3 talukas of it. It is they who with their united stand contributed significantly to overcome the opposition of certain local sections in Rayalaseema area to the formation of the Andhra State. Similarly it is the communist movement in Telangana area that was a powerful force to fight against the forces who wanted to preserve the old Hyderabad State, neglecting the very conception of linguistic states and also forces who wanted a separate Telangana State instead of an united Telugu State, the Andhra Pradesh.

Publication of the booklet "Vishalandhra Lo Prajarajyam" and its wide circulation in 1946, depicting a bright vision of how Telugu people's future could be moulded, had widely popularised the conception of Vishalandhra.

More than anything else, the Telangana People's movement and peasant armed struggle against *Vetti* (forced labour without payment) against evictions and for land to the tiller, abolishing landlordism – (It took away the land of the big land owners, leaving a reasonable holding of 10 acres wet or upto 100 acres dry for cultivating family and thus 10 lakh acres were distributed) ; and for abolishing Nizam's dominion and dissolution of Hyderabad State, merging the three linguistic parts, neighbouring with the linguistic areas to form Vishalandhra etc., it is this Telangana people's struggle that had brought into the forefront both the formation of linguistic states as well as the question of drastic agrarian reforms, and land ceiling legislation for distribution of land to the tiller.

But for this heroic struggle of the Telangana people, the formation of linguistic states would not have been achieved so early or to that extent. It was the communists who stood against the forces of disruption, both against separate Telangana as well separate Andhra agitation of 1969 to 1972, and defended the integrity of Andhra Pradesh.

At the same time, the communists acknowledge the fact that only because a majority of congress leaders stood firmly for the formation of Andhra State and later Andhra Pradesh, these could be brought into existence. Similarly, the disruptive movements for separate Telangana and for separate Andhra could be successfully fought and Andhra Pradesh could be preserved only because a good section of congress men stood firm. In the formation of Andhra Pradesh, the role of the communists and especially the Telangana people's struggle has a significant contribution.

THE TASKS UNFULFILLED AND DANGERS AHEAD

It is now 25 years since the formation of Andhra Pradesh. It survived the two movements, the separate Telangana and separate Andhra movement. But, with the division of the State into 6 zones for the purposes of jobs and for educational seats ; and with still persisting regional inequalities between Telangana, Rayalaseema and Coastal regions, with regard to economic development, irrigation and power distribution, in the growth of industries, the per capita income levels—regional feelings are being roused, as if these problems can be solved by breaking up Andhra Pradesh.

The basis for the growing discontent of the people which can be easily diverted into rousing of regional feelings, is the growing unemployment, especially the unemployment of the educated. Over 50% of our people are living below poverty line. Only 25% of children complete their VII standard. The government's well intentioned schemes of providing scholarships and reservations to ensure scheduled castes, tribes and backward communities cover a very small percentage of these sections and is no nearer to solve their backwardness or to develop them to catch up with the advanced sections. Today there is more growth of caste feelings, prejudices and tensions.

The literary and cultural heritage and unity that we have inherited over centuries has not yet become the common heritage of more and more of our people, especially the economically and socially backward sections of our people who had been deprived of this heritage in the past.

The solution for these problems, is not disruption of Andhra Pradesh. It is a great advance and one of the basic achievements of Telugu

speaking people and is a historical mile-stone in the progressive development of our people. All progressive and enlightened sections of our people should pull together to solve the problems facing us.

We must think and act, as belonging to one people of the whole state and not as belonging to Telangana, Rayalaseema or Coastal areas or of one district or taluka. Every problem, every issue that affect our vast people, should be solved as to which section of the people and which problem should be taken on priority basis and which problem could be a little while postponed and taken up a little later ; taking the whole state of Andhra Pradesh and not from the angle of one region or of one district or of one area.

1. First and foremost priority is for guaranteeing employment to all able bodied men and women ; the right to work and ensuring them minimum livelihood ; meanwhile providing unemployment relief.

(a) Full employment can be ensured by carrying out radical land reforms, distributing all the land of the land owners who own more than 10–15 acres of double crop wet, or 20–25 acres of single crop wet, if they are not personally cultivating them or if they have other sources of income. Land must belong to the actual tillers, enabling them to earn a living. We can ensure each landless family or land poor family, 2½ acres providing these holdings with the irrigation facilities, through canals, wells or by power lift, and guaranteeing of minimum wages for agricultural labourers.

(b) The artisans should all be provided with the necessary raw materials, and the government must take over the product and sell it, paying minimum wages for the artisan family, which shall be more than a subsistance wage, (it now works out to be Rs. 400/-) ensuring a need based minimum wage.

(c) Take up more and more public works, like irrigation projects, road and railway communications, to guarantee employment to the unemployed and under-employed rural poor.

(d) Absorb educated unemployed by having more primary, secondary, vocational schools (ITIs or Polytechniques) ; and colleges as well as more medical and public health centres.

(e) Take over all big industries from private sector and they be run by the government itself erecting new factories and projects equitably in different parts of our State keeping in mind the material availability and the need to absorb unemployed in these areas.

Immediate implementation of schemes for unemployment relief till the jobs are ensured at the rate of one *Kg*. of food grains and a rupee for other expenses per day per worker.

2. A hut or dwelling place for every poor family in rural urban areas especially for scheduled castes and tribes.

3. (a) Assured supply of drinking water to both rural and urban areas.

(b) Water distribution and management for irrigation, for industrial and power generating purposes.

In our Telugu speaking state, vast areas are drought prone, due to the meagre rains, especially in Rayalaseema areas and Mahbubnagar, Nalgonda

and Warangal districts. We have two major river systems, Krishna and Godavari and subsidiary river basins, Pennar, Vamsadhara and Nagavali and many riverlets and streamlets. We have a large number of tanks and quite large amount of underground water. We have to carefully plan the full utilisation of this water, giving topmost priority to drought prone areas, for drinking purposes, then for at least one dry crop of 4 months duration, then only to wet cultivation of 6 months duration. Double cropping and perennial cropping can be only after above priorities are attended to, or by only tapping underground water through lift irrigation. If these priorities are observed, irrigation drainage and flood moderating schemes costing about 5000 crores, can be executed within the next 20 years, if not in ten years.

4. We have huge reserves of coal and plenty of hydel potential. We have to generate electricity in a gigantic manner, say at least a thousand units per head, (i. e.) about 10000 crore units by 2000 A. D., ensuring all necessary power for agricultural and industrial, commercial and domestic purposes.

5. Share of industrial production, in our State Domestic Product must increase to 50% while that of agriculture to 25% and other sectors to 25%. Our industries and mining must absorb at least five million workers by 2000 A. D.

6. Our per capita income must reach Rs. 5000/- per annum at 1970-71 prices ; ensuring the lowest monthly income of Rs. 1000/- per family of four.

7. Universal secondary education upto class 12, for all children upto the age of 17, and 10% of the age group of 17-24 years to have collegiate education.

8. One doctor for 1000 people and one bed for 100 people, with one male and a lady doctor and other necessary para medical personnel. Medical courses of various duration are to be introduced to meet the needs of our people as quickly as possible.

9. Social security from cradle to old age. Pensions for all those needy people over 60 years old.

10. Take to every nook and corner and to every home, the best of our Telugu culture, literature, theatre and cinema, music and dance, painting and sculpture of the past and of the present. Popularise the best of our Indian people's and of world people's culture and civilisation. Start libraries and cultural places for every village or group of villages to achieve these objectives.

Developing and strengthening democratic structure and the unity of Andhra Pradesh, we should all strive for more and more devolution of powers and of financial resources from the Central Government and achieve fuller automony in order to defend our independence, sovereignity, unity and territorial integrity of our country and to build a democratic and socialistic India.

VISHALANDHRA IN DEMOCRATIC AND SOCIALIST REPUBLIC OF INDIA, SHALL BE OUR CHERISHED PRACTICE AND IDEAL. *

విశాలాంధ్ర నిర్మాతలు

వాడల తళ్లికోట కదనమ్మున వాలిన తెల్గు బావుటా
నేడు తళ త్తళల్ గురిసె నింగిని, మంగళ గీత వాద్యముల్
వాడల వాడలన్ విరియ వచ్చిన దాంధ్ర మహస్సు; జాతికీ
వేడుక సంఘటించిన పవిత్ర చరిత్రుల కంజలించెదన్.

—శ్రీ తుమ్మల సీతారామమూర్తి చౌధరి

ANCIENT TELUGU AND INDIAN CIVILISATION

S. MALAYANDI

HISTORICITY OF THE TELUGU LAND

Seminars were inaugurated on 13th April, morning, at Nagarjuna Peetham. Meritorious scholars, actively engaged in their respective sphears of activity, poets, writers, thinkers, artists from several parts of the State, country and world participated in the seminars and enriched the deliberations. These were held for about 40 hours, 8 hours per day, from 9 A.M. to 1 P.M. and again from 2 P.M. to 6 P.M. daily. Twenty eight topics pertaining to language, literature, history, culture, scientific development, technological progress etc., were thoroughly discussed. About 100 papers were presented. Approximately 1500 persons participated in the seminars.

Those, who attended the Conference were able to see the cultural programmes and participate in the seminars. But there are innumerable persons who did not have such an opportunity. With a view to enable such people to have a glimpse of the happenings at the Conference, a colour film was produced in a masterly way and the prints of the same were released all over the State on 1st November 1975, being the State formation day. Some of the prints of the film were gifted to the Telugu Associations in the other States and abroad.

It is a matter of great rejoice to note that not a single untoward incident has taken place throughout the Conference, held for so many days on a mass scale. There was no power break down. Hundreds of volunteers worked to keep the programmes going, as scheduled. It is not an exaggeration to say that the twin cities too wore a festive look, along with Kakatiya Nagar.

Valedictory address by the President of India, Sri Fakruddin Ali Ahmed on 18th April was the highlight of the Conference programmes. Kakatiya Nagar echoed with the clappings of the audience when the President commenced his speech with a sentence in Telugu. Thus, the First World Telugu Conference, which will be written in golden letters in the history of the Telugu people, concluded with the valedictory address by the President of India after having been held for one week.

ACHIEVEMENTS

The main aim of the First World Telugu Conference was to achieve emotional integration among the six crores of Telugu people living in Andhra Pradesh and all over the world.

It is beyond any doubt that this aim has been fully realised. The Conference has enabled the Telugu people, living all over the world, to come together. Their mutual understanding has improved. A firm desire to preserve their culture

has taken firm roots. This can be termed as the very first achievement of the Conference.

Inspired by the impressive manner in which the first Conference was conducted, as an effective means of emotional integration, the delegates from Malaysia came forward to hold the Second World Telugu Conference at Kaula Lampur.

Telugu people living in different countries are now anxious to have close relations with their mother land and with other Telugus. Aware of their aspirations, the State Government has established a special cell in the Secretariat, through which help and assistance are being extended to the Telugu people, in other States and countries.

In the inaugural session of the Seminars, a resolution was passed, unanimously, urging the State Government to establish an Institution to help foster the cultural and educational relations among the Telugu people, scattered all over the world. In pursuance of this resolution the State Government has established the International Telugu Institute, which was inaugurated by the President of India Sri Fakruddin Ali Ahmed on 8 September, 1975. The primary objectives of the Institute are : to cater to the cultural and educational needs of Telugus living in other states and other countries; to provide opportunities to scholars of national and international repute for study of and research in Telugu language and culture ; to present the merits of Telugu language and culture on the international academic platform. The establishment of this Institution is the third achievement of the Conference. The Institute has developed cordial relations with the Telugu associations, out side the state and helping them in all the possible ways.


With a view to permanently establishing the Exhibition on the cultural heritage of the Telugu people through the ages, which was continuously held for 40 days at Sathavahana Nagar, the citizens of the twin cities donated a sum of Rs. 5 lakhs. The State Government has agreed to make available the balance of expenditure as a grant and construct a cultural Museum. Foundation stone to this Museum was laid by the President, Sri Fakruddin Ali Ahmed on 13 September, 1975 at Saru Bagh in the Public Gardens. This was the fourth achievement of the Conference.

Let us hope that the Second World Telugu Conference will give impetus and fillip to the efforts made so far and the Telugu people come to further prominence in the world.


**

"చేయెత్తి జైకొట్టు తెలుగోడ !
గతమెంతొ ఘనకీర్తి కలవోడ !"


—వేములపల్లి శ్రీకృష్ణ



Sri B. D. Jatti, the then Vice-President of India delivering the inaugural address.




Welcome to the First World Telugu Conference



A massive procession led by Sri T. Anjaiah, the present Chief minister.




Sri B. D. Jatti, felicitating eminent Telugu personalities. Prof. Ranga receiving memonto. Sri J. Vengala Rao, the then Chief minister, and Sri M. V. Krishna Rao, the then Education & Cultural Affairs minister and Executive president of the conference are also seen.



Sri Vavilala Gopalakrishnayya addressing the Seminar session, inaugurated by Sri P. V. Narasimha Rao, Present Union Minister of External affairs.

Dr. M. Chenna Reddy releasing the Souvenir presented by Sri G. Rajaram, the then Minister for power and Chairman, Souvenir committee, and the Present Finance Minister.





Sri J. Vengala Rao, inaugurating the exhibition— "Telugus through Ages"



Cine artistes Presenting a Cultural Programme,



Sri Fakruddin Ali Ahmed, the then President of India delivering the Valedictory address



Sri Mandali with Sri T. Anjaiah, the present Chief Minister and the then Labour minister of A. P., as if inspiring 'You have to lead us for the Second World Telugu Conference'

THE INTERNATIONAL TELUGU INSTITUTE

M. RAMAPPA

THE International Telugu Institute was set up by the Govt. of A.P. in 1975 in acceptance of a resolution unanimously adopted by the delegates to the first World Telugu Conference The resolution moved by Sri J. P. L. Gwin from U.K. and seconded by Prof. G. Kelley from U.S.A. requested the State Government to establish on the eve of the WORLD TELUGU CONFERENCE INTERNATIONAL TELUGU INSTITUTE to promote research in and study of Telugu Culture and Literature, and cultural contacts with the Telugus and lovers of Telugu in India and abroad; and to sanction sufficient annual recurring grants for its efficient and regular working and capital grants for the construction of its building, etc.

The main objectives of the Institute are:

i) to promote educational and cultural contacts and popularise Telugu teaching and language learning among the Telugu speaking people and lovers of Telugu in other states in India and abroad;

ii) to conduct research and study in the areas of Telugu language, literature, history, arts, culture and allied fields with national and international participation, keeping also in view the needs of Telugu communities overseas;

iii) to undertake book exhibitions and publications of monographs, books, journals, research papers etc, pertaining to the life and culture of Telugu people;

iv) to organise study courses and training programmes in keeping with the aims and objectives of the Institute for the benefit overseas scholars visiting Andhra Pradesh on study cum-cultural exchange missions and make all necessary arrangements incidental thereto; and

v) to institute and administer fellowships in specified areas of study and research in Telugu.

The Institute was registered under the A.P. (Telangana Area) Public Societies Registration Act, 1350-F (Act I of 1350-F). According to the rules of the Institute the general superintendence, direction, control and administration of the affairs of the Institute vest in the Board of Governors constituted with Minister of Education, Govt. of A.P., or such another person nominated by the Government as Chairman. The Director of the Institute is in over all charge of the affairs of the Institute academic as well as non academic, carrying out the Policies and directions laid down by the Board of governors.

The Institute has at present 3 departments headed by 3 Deputy Directors, They are-Department of Society and Culture. Department of Languages, Literature and Translation; and Department of Publications.

Following are some of the major items of the programmes conducted by the Institute during the past 5 years:

Seminars:

a) Seminar on educational and cultural problems of Telugus in other States in India (Feb., '76). This Seminar was attended by over 100 representatives of Telugu Associations all over the country. A report on the deliberations of this 3 day seminar has been brought out in print.

b) **Seminar on Society Culture and Language :**

(June, 1977) - More than 40 scholars participated in 11 sessions of this 3 day seminar and presented valuable papers. About 100 scholars participated in the gatherings. The papers presented in this seminar are being printed.

Financial Aid to Andhra Associations:

The Govt. of A. P. has made a provision of nearly Rs. 5 lakhs for each financial year towards financial aid to Andhra Institutions outside the State of A.P. Since its inception, this Institute has been assisting the State Government in obtaining and processing the applications and also disbursement of sanctioned amounts. The following amounts have been disbursed so far:

Year	**Amount**
1975-76	Rs. 10,19,500.00
1977-78	Rs. 2,00,000.00
1978-79	Rs. 3,91,350.00
1979-80	Rs. 5,06,400.00
1980-81	

Facilities for higher education for Telugus outside the State of A.P. in India and abroad:

As per the request of the Andhra Associations abroad and on the recommendations of the International Telugu Institute, the State Government have reserved certain seats for each year in professional courses like Medicine, Engineering, etc., in the State as detailed below.

	Seats Reserved	
	Other countries	Other States in India
Medicine	3	3
Agricultural	3	3
Veternary	2	2
Engineering	3	3
Home Science	1	1

In addition to the above, six seats in non-professional courses are reserved in each University of the State. The Institute has been entrusted with the

responsibility of publishing the availability of seats; receiving applications and processing them for the necessary sanction the Government.

The Comprehensive History of Telugu Speaking People:- The State Government have sanctioned a project to prepare a multi volume comprehensive history of Telugu speaking people and their culture and entrusted the work of co ordinating of the units set up in various universities and State. So far collection of source material of the history which is to be published in two parts as one volume has been completed.

Telugu Teachers' Training Course:

With a view to equip the Telugu language teachers working in schools outside the State of A.P. with modern technology of teaching, a language in special environment, the Institute has devoloped an intensive courses spread over 2 to 3 weeks with a special grant from the State Govt., the Institute has conducted so far 3 courses;

(a) April/May 1979 at Hyderabad.42 teachers from all over the India attended this course for 3 weeks;

(b) A two week teacher training course at Madras (December 1979/January, 1980);

(c) A two week teacher training course at Hosur, Tamil Nadu (October, 1980). Similar courses are being planned to be held at Madras again, at Bombay and Calcutta.

A batch of 5 Telugu Teachers from Mauritius attended for six months course held at the Institute from October 1977 to February, 1978.

Language Teaching Course:- The Institute had conducted special course to teach Telugu intensively to 5 Italisans in 1977; 1 Russian in 1979; and 5 Britishers in 1980. Each of these courses lasted from 2 to 5 months.

Publication of teaching material:-

The institute has so far published 3 Telugu Readers specially designed for use in schools outside the State of A.P., in India and abroad. The institute has almost finalised the manuscripts of two more readers to complete the series and these are in print Similarly 3 course books for learners of Telugu through the medium of English and a dictionary for the second language learners of Telugu have been prepared and are in print.

Publications:- The Institute for the last 3 years has been collaborating with the central Institute of Indian Languages Mysore and Southern Regional language centre run by it in conducting language environment camps for their trainees. Mainly Non Telugu Teachers learning Telugu at Mysore Institute are coming to zonal every year for environmental camp. Institute has been bringing out a monthly journal entitled "Telugu Vaani" in English and Telugu covering illustatively several aspects of Telugu studies.

The Institute, in its programme to publish monographs, has so far realeased 4 monographs- (1) Burma lo Telugu Vaani; 2) Maurtius lo Telugu Vaani (3) Pandagalu Pabbalu; and (4) Vernacularisation of Literacy- the Telugu Experiment.

Services to Andhars outside the State:-

This Institute has been regular correspondence with about 250 Andhra Associations outside the State in India and with Andhra Associations abroad in Malaysia; Mauritius; Fiji; Burma 'South Africa; U.K., and U.S.A. In order to help the educational and cultural activities to these Associations, the Institute has been rendering several types of services to them which include-(a) gift of books and periodicals; (b) gift of recorded music and documentary

films; (c) editing and printing of the manuscripts submitted by the Associations; and (d) arrangements of photographic exhibition depicting the the Telugu culture.

Memorial Lectures:- The Institute has been arranging periodical lectures in memory of late illustrious Telugu persons. So far the following programmes were conducted.

(a) Kandukuri Veeresalingam Panthulu Memorial Lecture at Madras (May, 1979);

(b) Kasinathuni Nageswara Rao Memorial Lecture at Bombay (December, 1979);


(c) Sir Raghupati Venkataratnam Naidu Memorial Lecture, Calcutta (July. 1980); and

(d) Dr. S. Radha Krishnan Memorial Lecture, Delhi (December, 1980) (yet to be conducted.)

Inspite of Paucity of Funds for all these years the Institute has been striving hard to achieve its main aims and objectives and by all possible means to preserve the cultural bonds among the Telugus in other states in India and abroad. The Institute had very ambitious plans to project the cultural language of the Telugu People in India and abroad. The Institute solicits all the possible co-operation and support from all the sections of Telugus in other states in India and abroad to achieve its noble objectives. On the eve of the 2nd World Telugu Conference the Institute takes a firm pledge to continue its dedicated efforts in this regard.



Sri Fakruddin Ali Ahmed Inaugurating the Institute,



ఎగిసింది తెలుగు

-సి. నారాయణరెడ్డి.

కడలి అంచులు దాటి కదిలింది తెలుగు
ఎదల లోతులు మీటి ఎగిసింది తెలుగు.

ఇటు మలేషియ నుంచి అటు అమెరికా వరకు
పలుదిశల గొంతుకల పలికింది తెలుగు.

పెనుయెడారులలోన ఇనుప దారులలోన
పలుకు పలుకున జీవమొలికింది తెలుగు.

ఎక్కడున్నా ఎన్ని చిక్కులున్నా సరే
తలయెత్తి నిలువుమని తెలిపింది తెలుగు.

ఏ భాష చెఱుకైన ఏ యాస చినుకైన
తనలోన కలుపుకుని తరలింది తెలుగు.

ఒదిగొదిగి పోతన్న ఒరవళ్ళలో సాగి
హుమ్మంటు వేమనగ ఉరిమింది తెలుగు.

అభినయానికి హృదయ మర్పించుకొని కూచి
పూడియే నాడిగా ఆడింది తెలుగు.

సంగీతమే జీవసంపుటిగ త్యాగయ్య
ప్రతిపదంలో కరిగి పాడింది తెలుగు.

పల్లె పాటలలో ప్రబంధ వాటికలలో
కలికి ఒయ్యారాలు చిలికింది తెలుగు.

స్వాతంత్ర్య సమరాన స్వచ్ఛందగతులీన
ఉగ్రనేత్రం తెరిచి ఉరికింది తెలుగు.

శాంతికి కపోతమై క్రాంతి జలపాతమై
నిత్యవర్ధిష్ణువై నిలిచింది తెలుగు.

మలేసియా ఆంధ్ర సంఘము

తెలుగు భాషకు, తెలుగు సంస్కృతికి, తెలుగు జాతికి చేసిన సేవ.

మదిని సోమనాయుడు
గౌరవ ప్రధాన కార్యదర్శి
మలేసియా ఆంధ్ర సంఘము

తెలుఁగనఁగ తేనె - తేనె యనఁగ తెలుఁగు
అమృతభాషరా - ఆంధ్ర భాష
తెలుగు (నుండి) బుట్టె - తమిళ మలయాళంబు
కన్నడంబు తుళు - తెలుగు రాజ !

అన్న మలేసియా 'ప్రాచీన కవి' గారి పద్యం ఎంత మధురమైంది ! ఎంత అర్థపుష్టి గలది ! ! ఇన్ని భాషలకు తల్లియైన తెలుగు భాష, తెలుగు సంస్కృతి ఎంత పవిత్రమైందో గదా !

జగత్ప్రఖ్యాతి చెందిన తత్వజ్ఞాని డా॥ సర్వేపల్లి రాధాకృష్ణ, గుండుకు గుండె నిచ్చిన (గండు) టంగుటూరి ప్రకాశం, ఏబది యెనిమిది రోజులు ఉపవాసముండి ప్రత్యేక ఆంధ్రరాష్ట్రి సాధనకై అసువులు బాసిన అమరజ్యోతి పొట్టి శ్రీరాములు, జగదేక వీరులుగా ప్రపంచాన్ని పరిపాలించిన బ్రిటీషు వారినీ, వారి ప్రభుత్వాన్నీ గడగడలాడించిన ఆంధ్ర వీరులు అల్లూరు సీతారామరాజు, కట్ట బ్రహ్మన్న వంటి వీర ధీరులనెందరినో గన్న వజ్రగర్భ మన తెలుగుతల్లిది. ఈ వీరమాత పేరుప్రతిష్ఠలు ప్రపంచమంతా వ్యాపింపజేయ కర్తవ్యము ప్రతీ ఆంధ్ర తనయునిదగును. అందుకే-

"ఏ దేశమేగినా, ఎందుఁగాలిడిన
ఏ పీఠమెక్కినా, యెవరెదురయిన
నిలుపరా, నీజాతి నిండు గౌరవము"

అన్నారు ఆచార్య రాయప్రోలు సుబ్బారావుగారు. మలేసియాలో తెలుగు తల్లి, తెలుగు జాతి గౌరవమును నిలుపు బాధ్యత మలేసియాలో వేయేండ్లు చరిత్రగల ప్రతీ తెలుగు వానిదే యగును.

మలేసియా ఆంధ్ర సంఘ స్థాపితము

'ఎవరికి వారే యమునా తీరే' అన్నట్లు మలేసియాకు వలస వచ్చిన ఆంధ్రులు ఎవరి బ్రతుకును గురించి వారే ఆలోచించుకున్నారే గాని, తమిళులు, మలయాళీలు, పంజాబీలు వలే సంఘాలు, సమాజాలు ప్రారంభించి 'తెలుగు' జాతి అభివృద్ధికి పాటుపడుటకు ఎవరూ పూనుకోలేదు.

మలేసియా ఆంధ్రులకు ఒక సంఘం చాల అవశ్యం అని నేను తమిళ ఉపాధ్యాయుల శిక్షణ తరగతిలో శిక్షణ పొందు చున్నప్పుడే తెలుసుకున్నాను. ఆ మంచి తరుణం కోసం వేచి యుండగా 1954 తో నా మూడేళ్ళ శిక్షణ తరగతి పూర్తయింది. 1955 లో బాగాన్ దత్తో ప్రాంతంలోని సింపాంగ్ అంపాట్ పట్టణములో తెలుగు వీరుడు శ్రీ నేతేటి దుర్గయ్యగారి ఆధ్యక్షతన జరుగుచుండిన తెలుగు ఉపాధ్యాయులను తయారు చేయు ఏడవ తరగతిలో గణిత ఉపాధ్యాయులుగా కృషిచేయుటకు సందర్భం లభించింది.

శ్రీ నేతేటి దుర్గయ్యగారు నాకంటె వయస్సులోనూ, అనుభవంలోనూ పెద్దవారు. తెలుగన్నా, తెలుగువారన్నా ఆయనకు అధిక ఆశ. నా రాకవలన ఆయనకు ఉత్సాహం పెరిగింది. ఏడవ తరగతిలోని నా వంటి యువకులను చూడగానే నాకూ ప్రోత్సాహం ఎక్కువయింది. తెలుగు జాతి అభ్యుదయానికి పాటుపడుటకు ఒక సంఘాన్ని ప్రారంభిచాలని మేమిద్దరం తీర్మానించుకున్నాము.

ఒక సంఘాన్ని ప్రారంభించాలంటే ఎంతో శ్రమతో కూడిన పనియగును. మాకు ఆ పని క్రొత్తది. కాని పట్టుదలతో మా తమిళ, మలాయి, చీనా మిత్రులను, పోలీసు, ప్రభుత్వ

అధికారులను, ఇతర సంఘ నాయకులను కలుసుకొని మంచి సలహాలు పొందాము. ఆలస్యం ఏమీ చేయకుండా 17-7-1955 తారీఖున ఆంధ్ర సంఘం ప్రారంభించుటకు ఆలోచన సభ జరుగుతుంది. అందరూ సింపాంగ్ అంపాటుకు రావాలి అన్న నివేదికలు, పత్రికకు ప్రకటనలూ పంపాము. దాదాపు వంద మంది ఆ సభకు వచ్చారు. సంఘం ప్రారంభించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. దాని ఫలితంగా నేటి మలేసియా ఆంధ్ర సంఘం మొదట "దక్షిణ పేరా ఆంధ్ర సంఘం'' గా ప్రారంభమయి, క్రమంగా "మలయా ఆంధ్ర సంఘము'' 'సమిష్టి మలయా ఆంధ్ర సంఘము'' అను క్రొత్త పేర్లు పొందింది. సింగపూరు లోని తెలుగువారినీ ఈ సంఘంలో చేర్చుకొని సేవచేయాలని ''మలేసియా ఆంధ్ర సంఘము" అని పేరు మార్చబడింది. కాని సింగపూరు ఆంధ్రులు ఈ సంఘంలో చేరుటకు ముందే సింగపూరు మలేసియానుండి విడి పోయింది. కాని సంఘం పేరు అల్లే ఉండి పోయింది.

ఈ సంఘం ప్రారంభించుటకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించినవారు ఏడవ తరగతిలోని తెలుగు విద్యార్థులగుదురు. శ్రీయుతులు నారీ సుబ్రహ్మణ్యముగారు, మండే లక్ష్మణగారు సుంగై బెల్లం సీతయ్య సుబ్రహ్మణము గారు మొదలగువారు వీరిలో ముఖ్యులు,

వీరేగాక శ్రీ యుతులు ఆల్తి జ్యోతి సింహాద్రిగారు, కె. వి. స్వామిగారు, కుండా సిద్దయ్యగారు, పోతల మారయ్య గారు, బొడ్డి సముద్రముగారు, మురిపిండి వీరునాయుడుగారు, ఆడారి అప్పల నాయుడుగారు, కొరువాడ వెంకప్పగారు, కోరుబిల్లి అప్పల నాయుడుగారు, కాశీన రమణయ్యగారు, ఆకుల సింహాచలముగారు, తరిని వరహాలు గారు, ద్వారపూడి సోమనాయుడుగారు, తరిని సన్నిబాబుగారు, కోరుబిల్లి రాజుగారు మొదలగువారు కూడ ఎంతో అభిమానంతో సమావేశాలలో కలుసుకొనుటయే గాక సంఘములో, ముఖ్య పదవులలో యుండి నిస్వార్థ సేవ చేశారు.

సంఘ సభలు తఱచు జరుగుచునుండిన
దోషజాల మెల్లఁ దొలఁగిపోవు
సంఘశక్తికన్న శస్త్రంబు లేదురా
కలిత దివ్యతేజ ! తెలుగురాజ !

అని తెల్పిన జయపుర సంస్థానకవి కవిరాజు, విద్వాన్ పండిత పెమమెచ్చ సత్యనారాయణ రాజుగారి సూత్రాన్ని అక్షరాలా పాటించి దేశమంతటా ప్రయాణం చేసి సంఘ సభలు తఱచుగా జరిపాము. దేశంలోని పత్రికలలో పలురచనలు వెలువరించాము

మాతృభాషయందు మాటాడ నేరని
వాని విద్య యేల జ్ఞానమేల?
యింట గెలువలేక యేటుగెల్చు రచ్చల
కలిత దివ్యతేజ ! తెలుగు రాజ !

అన్న కవిరాజుగారి కృతులను సంఘ సభలలో పాడి తల్లిభాష చదవడం, మాట్లాడడం. పోషించడం ఎంతో ముఖ్యమని ఆవేశ పూరితమైన ఉపన్యాసాలతో ఎత్తి చెప్పాము. మా ఉపన్యాసాలు విన్న తెలుగు జాతికి రక్తం వేడెక్కింది. "తెలుగు జాతికి జే! తెలుగు భాషకు జే ! మలేసియా ఆంధ్ర సంఘానికి జే ! అన్న నినాదాలతో జేజేలు కొడుతూ మాకు వారి పరిపూర్ణ ఆధర పుఇచ్చారు. అదే సమయమున శ్రీ కొత్తపల్లి రంగారావు చౌదరి, శ్రీ ఎ. జి. నాయుడుగారి తమ్ముడు శ్రీ ఆడారి అప్పలనాయుడు గారు, శ్రీ వేములపల్లి దాసుగారు, శ్రీమతి వేములపల్లి కృష్ణ కుమారిగారు మాతో కలుసుకొన్నారు. అందరి సహకారంతో సంఘం వీరనడకలు వేస్తూ గాంభీర్యంగా నడవసాగింది.

రజాక్ విద్యా ప్రణాళిక, 1956

మలేసియా ఆంధ్ర సంఘం అను తెలుగు బిడ్డ జన్మించి కొన్ని నెలలుకూడ దాటలేదు. అంతలో మలయాకు స్వతంత్రం కావాలి అన్న నినాదాలు దేశమంతటా మార్మోగటం ప్రారంభించాయి. అంతకుముందే పుట్టి పెరిగి గంభీర నడకలు వేస్తున్న సమూహాలూ, సంఘాలూ వార్వారి భాషా సంస్కృతులను నిల్పుకొనుటకై సభలూ, సమావేశాలు జరుపుతూ, తీర్మానాలపై తీర్మానాలు వేస్తూ అవశ్యకమైతే పోరాడుతాం - పోరాడుదాం అని సన్నాహాలు చేస్తూ యుండేవారు.

జాతికి ప్రాణం భాష- (Bahasa Jiwa Bangsa) భాషపోతే జాతిపోతుంది (Bahasa hilang Bangasa hilang) అన్న బ్రాహ్మసూత్రాన్ని తెలుసుకున్న మలాయి నాయకులు మలాయి భాషను కాపాడు కోవటానికి పథకం వేశారు.

1957 ఆగస్టు 31 వ తేదీన మలయా స్వతంత్రం పొందినా, 1955 లోనే మాన్యశ్రీ తుంకు అబ్దుల్ రహ్మాన్ పుత్రాగారి ముఖ్యమంత్రిత్వం క్రింద మంత్రి సభ ప్రారంభమై స్వతంత్ర సన్నాహాలు చేస్తూవచ్చింది. అందులోని భాగమే అప్పటి విద్యామంత్రి స్వర్గీయ తున్ అబ్దుల్ రజాక్‌గారి అధ్యక్షతలో 1956 లో ఏర్పాటు చేయబడిన "రజాక్ విద్యా

ప్రణాళిక నిర్వాహం,'' తెలుగు భాషను కూడ ఈ నివేదికలో పేర్కొనాలి అని సంఘం మహజరు సమర్పించింది. కాని ఆ నివేదిక వెలువడినప్పుడు మలాయి, ఆంగ్లము, చీనా, తమిళ భాషలను గురించే ఉన్నవిగాని తెలుగును గురించో, తెలుగు పాఠశాలలను గురించో అందులో పేర్కొనలేదు.

అదరిపడి, ఆవేశం జెందిన ఆంధ్ర సంఘ నాయకులు విద్యామంత్రి గారిని కలుసుకొని తమ అసంతృప్తిని తెల్పారు. తెలియక జరిగిన పని కాబట్టి, తెలుగుకు ఎటువంటి కీడు జరగదని హామీ యిచ్చారా మహనీయుడు.

రహ్మాన్ తాలిబ్ విద్యా పునఃపరిశీలన సంఘం, 1960

1960 లో క్రొత్త విద్యామంత్రిగారు పదవికి వచ్చారు. పైన గుర్తించిన పేరిట మరో నిర్వాహం ఏర్పడింది. గత చరిత్రను వ్రాసి, ఈసారి తప్పక తెలుగు పదాన్ని ఆ నివేదికలో వేయాలి అన్న మహజరును యిచ్చింది అప్పటికి నాలుగేండ్ల ప్రాయంగల మలయా ఆంధ్ర సంఘము. ఈసారి కూడ ఆ నివేదికలో తెలుగు పదం వేయక పోవటమే కాకుండ, పూర్వం తున్ అబ్దుల్ రహ్మాన్‌గారిచ్చిన అభయ ఉత్తరాన్ని ఉపసంహరించు కొంటున్నాము అన్న జాబులు కూడ అన్ని తెలుగు పాఠశాలలకు రిజిష్టర్ చేసి పంపించారు. కోపాగ్నులైన తెలుగు తనయులు ఆ కొఱతను బాపి మలేసియా లోని యితర భాషల వలనే తెలుగు భాషకూ పూర్తి స్వతంత్రం యివ్వాలి అని కోరారు. ఆంధ్రుల ఆవేశాన్ని అర్థం చేసుకున్న ప్రభుత్వం సంఘ కోరికను మన్నించింది. దాని ఫలితమే నేటి తెలుగు పాఠశాలలు.

ఆంధ్ర మహిళా సభ

నా సతీమణి శ్రీమతి మదిని రాములమ్మగారి కోరికపై 18-4-1968 వ తేదీనాడు బాగాన్ డత్తో ప్రాంతములోని సెలేకోలో ఒక సభను మహిళల కొఱకై ఏర్పాటు చేశాము. అప్పటి మలేసియా ఆంధ్ర సంఘ అధ్యక్షులు శ్రీ కె. వి. స్వామి గారి సతీమణిగారు శ్రీమతి కస్తూరిబాయిగారు అధ్యక్షురాలుగాను, నా సతీమణి గౌరవ కార్యదర్శిగాను ఏకగ్రీవంగా ఎన్నుకోబడిరి.

వీరు తెలుగు పురుషులకు తోడుగ ఉంటూ, భవన విరాళం, విద్యా విరాళం, పండుగ దినాలలో అనాథలకు, రోగులకు ఫలహారాలు పంచిపెట్టడం, కుట్టు పనులు, వంట పనులు, గృహాలంకరణం, శిశుసంరక్షణ వంటివి నేర్పి తీరని సేవ చేశారు. 1971 వరకు దాదాపు ఎనిమిదేండ్లకాలం సేవ చేసిన ఆ నాయకురాళ్ళు వసతి తక్కువచే ఆగిపోగా బదులుకు వచ్చి కృషిని కొనసాగించు క్రొత్త వారు ఎవరూ ముందుకు రానందున ఆ మహిళా సభ కార్యక్రమాలు తగ్గు ముఖం పట్టాయి.

విశ్వశ్రవణిలో తెగులు ప్రసారం

మలేసియా ఆంధ్ర సంఘం ప్రారంభం అగుటకు పూర్వం విశ్వశ్రవణి (రేడియో) లో తెలుగులో కార్యక్రమాలే ఉండేవి కావు. ఇది న్యాయంకాని ఒక చర్య అనీ, తమిళులకు, తర్వాత అధికంగా ఉన్నవారం తెలుగు వారం కాబట్టి మా తెలుగు పాటలూ, తెలుగు మాటలూ ప్రవేశపెట్టాలి. అని పలుసార్లు రేడియో పెద్దలనూ, మంత్రులనూ కలుసుకొని సంప్రదించాము. దానిఫలితం నేడు ప్రతిదినం విశ్వశ్రవణి (రేడియో మలేసియా) ద్వారాను, సింగపూరు విశ్వశ్రవణి ద్వారాను కమ్మని తెలుగు పాటలను ఆలకించ గలుగు చున్నాము. కాని మాటలు ఆలకించుటకు యింకా నోచుకోలేదు.

తెలుగు చలన చిత్రాలు

త్యాగయ్య, గొల్లభామ, బాలనాగమ్మ వంటి మంచి తెలుగు చిత్రాలు మలయాలో అప్పుడప్పుడు మలేసియాలో ఆడు చుండేవి. కాని కుతంత్రులు కొందరు అమాయకులైన తెలుగు వారి హృదయాలలో దూరి, "అబ్బే యిదేం తెలుగు. మద్రాసు తెలుగు; కోరంగి తెలుగు - అసలు అర్థమవదం లేదు, ఛీ! మాకీ తెలుగు సినిమాలే వద్దు "అని తెలుగువారి చేతనే పలికించారు. అందువలన తెలుగు చిత్రాలు రప్పించడం మానేశారు కంపెనీ వారు. క్రమేణ తెలుగువారికి తెలుగు భాష రాలేదు, తెలుగు వేషం మార్చుకున్నారు. చివరకు మేము తెలుగువారం కాము అనిపించుకున్నారు!

''కళ్ళు పోయిన తర్వాత సూర్యనమస్కారమా?' అన్నట్లు ఉన్నది పోగొట్టుకున్న తెలుగు జాతి సంఘం' ప్రారంభం వల్ల మెలకువ జెంది 'తెలుగు చిత్రాలో' అన్న నినాదం ప్రారంభించింది. ఈ సమస్యను తీర్చుటకు సంఘం స్వదేశ విదేశ వర్తకులతో సంప్రతింపులు జరిపింది. తెలుగు సినిమాలు మలేసియాలో ప్రదర్శిస్తే మీకు నష్టం రాకుండ మేము చూచుకుంటాము. రప్పించండి అని కోరి హామీ

యిచ్చింది సంఘం. దాని ఫలితంగా సారంగధర, వదినెగారి గాజులు, సుఖదుఃఖాలు దేశద్రోహులు వంటి చిత్రాలు ప్రదర్శింపబడ్డాయి.

కథా కర్మాలేని ''గొప్పవారి గోత్రాలు'' అన్న తెలుగు సినిమాను చూచిన తర్వాత కోపం జెందిన బొగాన్ డత్తో ప్రాంతపు తెలుగు వారు "శ్రీలక్ష్మి ఫిలింస్'' అన్న పేరిట, పూర్తిగా తెలుగువారి మూలధనంతో క్రొత్త కంపెనీని ప్రారంభించి, తాత - మనవడు అన్న ఉత్తమ చిత్రాన్ని రప్పించి జయం పొందారు. దానికి తర్వాత శ్రీరామా ఫిలిం కంపెనీ, శ్రీ మహాలక్ష్మి ఫిలిం కంపెనీ అన్న పేరిట మరికొన్ని తెలుగువారి కంపెనీలు బయలుదేరి సిరిసిరిమువ్వ, బొమ్మరిల్లు, ఓ సీత కథ వంటి ఉత్తమ చిత్రాలను రప్పించి కరవుదీర ప్రదర్శించుచున్నారు.

విశ్వదర్శినిలో తెలుగు చిత్రాలు

కొన్నేళ్ళకు పూర్వమే మలేసియాలో ప్రారంభమయిన టి. వి. మలేసియా కార్యక్రమాల్లో తెలుగుకు స్థానమివ్వలేదు మలేసియా ప్రభుత్వం. 1977 లో అప్పటి సమాచార శాఖామాత్యుడు మాన్యశ్రీ అమార్ హాజి తాయిబ్ గారిని కలుసుకొని, మహజరిచ్చి, మలేసియా ఆంధ్రుల కొఱతలు తీర్చమని కోరబడినది, ఆ దయాళ హృదయుడు సంఘ కోరికను మన్నించి ఆ సంవత్సర ఉగాదికి తాతా — మనవడు తెలుగు చిత్రాన్ని ప్రదర్శించి తెలుగు జాతి మన్ననలందుకున్నాడు.

ప్రతీ ఉగాదికి తెలుగు చిత్రం ప్రదర్శించెదము అని వాక్కిచ్చినవిధంగానే గత నాలుగేండ్లుగా తెలుగు చిత్రాలను విశ్వశ్రవణితో ప్రదర్శించుచున్నారు. సాలుకు రెండు మూడు చిత్రాలు ప్రదర్శించాలి అన్న కోరిక ఏమౌతుందో — అది సంఘబలాన్నిబట్టి యుంది.

సంఘం భూములు

నెలకు యాభై కాసులు చందా అన్న శ్లోకంతో ప్రారంభమయిందిసంఘం. నిర్వాహకుల పొదుపుతనం వల్ల 1969 యేట సింపాంగ్ అంపాట్‌లో ఎకరం 1200-00 ఖరీదుకు దాదాపు పదిహేను ఎకరాల రబ్బరు తోటను కొనిందిసంఘం. ఆ భూమి నేటి విలువ పదిహేను లక్షలకు అధికం.

1969 లో ఎకరం 2600-00 వంతున 4¼ ఎకరాల భూమిని మన సంఘం కొనింది. కొంత కాలానికి తర్వాత ఆ కొబ్బరి పొలాన్ని 20,000-00 కి సంఘం అమ్మింది. ఇందు వలన సంఘానికి వంతుకు వంతు లాభం వచ్చింది.

సంఘం ఒకనాటికి భవనం కట్టుకుంటుంది కాబట్టి భూదానం చేయండి అని ప్రఖ్యాత దాత శ్రీ ఎన్. రంగస్వామి పిళ్లైగారిని మన సంఘం కోరింది. తెలుగు వారి యందుఅభిమానం గల ఆ మహనీయుడు 1962 - లో టెలుక్కాన్సను పట్టణములో దాదాపు పాతిక ఎకరం భూమిని సంఘానికి దానం చేశారు. ఆ భూమిలో మూడు యిండ్లు - భవనాలు కట్టుటకు ప్రస్తుతము ఏర్పాట్లు జరుగుచున్నవి. ఆ భూమి విలువ యిప్పుడు దాదాపు అర్థ లక్ష మలేసియా వెండియగును.

విద్యావిరాళం - తెలుగు విద్యార్థులు

"విద్యలేని వాడు వింత పశువు" అన్నట్లు తెలుగు జాతి అభివృద్ధి జెందుటకు విద్యాపంతులధికరించడం అవశ్యం అని సంఘానికి తోచింది, సంఘం జరిపిన ఒక్కొక్క సభలోను తెలుగు బిడ్డలను చదివించండనీ, ఏ యే మార్గంలో వెళ్ళితే జయం పొందగలరనీ పలు ఆలోచనలిచ్చిందీ సంఘం. ఆంధ్ర ప్రభుత్వాన్నికోరి విద్యా విరాళంతో విశ్వవిద్యాలయాలలో చోటూతీసి యిచ్చింది. ఆంధ్ర సంఘం మాత్రమే విరాళం యిచ్చుటలో ఆపుకోకుండా, తెలుగువారున్న యితర జాతులవారి, సంఘాల నుండి కూడ విద్యావిరాళాలు తీసి యిచ్చింది ఆంధ్ర సంఘం.

ఇన్ని విధాల సహాయంవల్ల ఒకప్పుడు మలయాలో ఒక్క తెలుగు డాక్టరున్నాడా అని నిరసనగా మాట్లాడిన యితర జాతుల వారికి పలు తెలుగు డాక్టర్లు, లాయర్లు, ఇంజనీయర్లు యిప్పుడున్నారు అని చూపిందీ సంఘం.

తెలుగు పత్రికలు - పెండ్లి పత్రికలు

సంఘం ప్రారంభమగుటకు పూర్వం తెలుగువారి పెండ్లి పత్రికలన్నీ తమిళ భాషలోనేయుండేవి. స్వయంగా నా పెండ్లి పత్రికనుకూడ తమిళంలోనే ప్రచురించాము. మరేమి చేయడం? "గతిలేనమ్మకు గంజే పానకం గదా ?"

ఈ విధానాన్ని మార్పించటానికి వీటిని తెలుగులో స్టెన్సిలులో వ్రాసి, రోనియో చేసి సరఫరా చేయడం జరిగింది. బార్డరులు గల కాగితాలను కొని, పత్రికలు మరికొంత ఆకర్షణీయంగా తయారు చేయబడ్డాయి. దానిని ఆంధ్రులు చాలవరకు ఆదరించారు.

ఈ శ్రమను చూచిన తెలుగభిమానియు, మలేసియా మంత్రియునగు స్వర్గీయ తున్ సంబంధన్‌గారు తెలుగు అచ్చు అక్షరాలను సుంగై సిపుటుకు రప్పించి కళాశాల ప్రచురణా లయంలో తెలుగు పెండ్లి పత్రికలు, పండుగ పత్రికలు తయారుచేసి పంపించారు. ప్రస్తుతం దేశమంతటా తెలుగు ప్రచురణాలయాలున్నాయి.

తెలుగు జాతి తెలివైనదిగా పెరుగుటకు వార్తాపత్రి కలెంతో ముఖ్యం అని తెలుసుకున్న సంఘం ఈ పాతికేండ్ల కాలంలో "సంఘ వార్తలు, ఆంధ్ర సంఘం వార్తలు, ఆంధ్ర రంజిని, ఆంధ్ర సంఘం, తెలుగు తల్లి" అన్న పేరిట వ్రాత ప్రతులుగాను, అచ్చు ప్రతులుగాను వెలువడించింది. త్వరగ మలేసియా తెలుగు వాణి అన్న పేరుతో మన సంఘ స్వంత అచ్చుతో మరో తెలుగు పత్రిక వెలువడనున్నది.

"తెలుగు అభిమాని'' స్వర్గీయ జాన్ లాలయ్యగారు 'ఆంధ్ర జ్యోతి' అను ఒక కరమాస పత్రికనూ, "తెలుగు ఢంకా" కీర్తి శేషులు శ్రీ కొరువాడ సుబ్రహ్మణ్యముగారు ప్రయత్నంలో వెలువడిన జ్యోతి ప్రెస్‌వారి 'విదేశాంధ్ర' "తెలుగు జీవి" కీర్తిశేషులు శ్రీ గుర్ల సుబ్రహ్మణ్యముగారి 'దీక్ష,' దేశీయ తోట కార్మికుల సంఘం 'సంఘమణి,' దేశీయ భూమినిధి సహకార సంఘం వారి 'సహకారం' అను పుస్తకాలు, పత్రికలు సంఘం ప్రారంభమయిన తర్వాతయే పూచిన పుష్పాలు.

ఇవేగాక దక్షిణ పేరా శాఖవారి 'ఉగాది' (విశ్వావసు ఉగాది) సంచిక, సింపాంగ్ అంపాట్ శాఖవారి, "గురజాడ, విద్యావిరాళం' సంచికలు. సిలంగూరు శాఖవారి 'ఉగాది మురిపించే మువ్వలు, తెలుగుతల్లి "సంచికలు, సబాక్ బెర్ణం శాఖవారి విరాళం" సంచికలు తెలుగు తల్లి - ఆంధ్ర సంఘ బిడ్డలే గదా ?

తెలుగు ఉగాది పండుగ

తెలుగు కళలు, సంస్కృతులు పెంచడం తెలుగు వారి కర్తవ్యం కాబట్టి తెలుగువారి నందరినీ జాతి మత భేదాలు లేకుండ ఒక్క త్రాటి మీద నడపగల ఒక పండుగ కావాలి అని వెదికింది మన సంఘం. ఈ ఆశయం నెరవేర్చగల పండుగ ఒక్క తెలుగు ఉగాది అని తేలింది.

ఉగాదే మన తెలుగు జాతి పండుగ. దానిని అందరూ కొనియాడండి అని ప్రచారం చేసిందీ సంఘం. ఆనాడు తెలుగు ఆటలూ, తెలుగు పాటలూ, నాటకాలూ, నాట్యాలూ, సంతర్పణలు సమావేశాలు చేస్తూ ఉగాది 'శుభాకాంక్ష' కార్డులు పంపుతూ, ఇల్లలికి ముగ్గులువేసి తెలుగు జాతి ఆ బాల గోపాలము ఆనందంతో మునిగిపోతుంది. మలేసియా ఆంధ్రుల పండుగ ఉగాది అని అంగీకరించిన మలేసియా ప్రభుత్వం, ఆనాడు విశ్వశ్రవణి, విశ్వదర్శిని మొదలగు వాటిలో విశేష కార్యాక్రమాలు ప్రసారం చేస్తుంది. స్వర్గీయ మలేసియా మంత్రి తున్ డాక్టరు సంబంధన్‌గారు ఒక ఉగాదికి విశ్వశ్రవణి ద్వారా ఉగాది శుభాకాంక్ష లందించారు. క్రమేణ ఈ పండుగ పసందు పెరిగి తెలుగు జాతికి తేజం తెస్తుందనిఆశిద్దాంగాక !

తెలుగు పాఠశాలలు

తెలుగు అన్న ఒక్క భాష ఉన్నందుననే తెలుగు జాతి అన్న ఒక తెగ ఏర్పడింది. తెలుగువారు అన్న జాతి ఉన్నందు ననే తెలుగు దేశం అన్న ఒక దేశం ఏర్పడింది. అందువలననే తెలుగు కళలు, సంస్కృతులూ ఏర్పడ్డాయి.

తెలుగు భాష పెరగాలంటే తెలుగు పాఠశాలలు పెరగాలి. మనం వాటిని పెంచుకోవాలి. మన పాఠశాలలను కాపాడు బాధ్యత మలేసియా ప్రభుత్వం తీసుకున్నా సంఘం ప్రభుత్వా నికి చేదోడుగా యుండి, తెలుగు దేశంనుండి తెలుగు వాచకాలు, ఉపవాచకాలు రప్పించి, పాఠశాలలకు సరఫరా చేస్తూఉంది. ఎల్. సి. ఇ. అను తొమ్మిదవ తరగతి ప్రభుత్వ పరీక్షలో తెలుగు పాఠం పరీక్ష తీయు తెలుగు విద్యార్థుల ఉపయోగార్థం "మలేసియా తెలుగు భాషా బోధిని" అను గ్రంథాన్ని సంఘం విడుదల చేసింది.

ఆంధ్రేతర పాఠశాలల్లో తెలుగు బోధన

తెలుగు భాష ఒక్క తెలుగు మీడియం పాఠశాలల్లో మాత్రం గాకుండా, ఆంగ్ల, తమిళ, మలాయి పాఠశాలల్లో చదువుచున్న తెలుగు విద్యార్థులకు కూడ బోధించుటకు సలహా వ్వాలి అని పలు సంవత్సరాలు సంఘం ప్రభుత్వంతో పోరా డింది; చివరకు విజయలక్ష్మిని వరించింది. ఇందువలవ ప్రస్తుతం మలేసియాలోని కొన్ని పాఠశాలలో తెలుగు భాషా బోధన జరుగుచూ యుంది.

క్లింగ్ తంజోంగ్ క్లింగ్

క్లింగులు అంటే కళింగులు, కళింగులు అంటే తెలుగు వారు. వీరే మలేసియాకు మున్ముందు వచ్చిన భారత జాతి

అన్న ప్రచారం ప్రబలమైపోతే తమ డాంబికాలకు కళంకం ఏర్పడుతుంది గదా యని తలంచిన కొందరు ఈ క్లింగ్ శబ్దం మలయా నుండి, మలేసియానుల నాలుకల నుండి తొలగ గొట్టాలని ఈ పదానికి అపార్థం కల్పించి దుష్ప్రచారం ప్రారంభించారు.

క్లింగ్ అంటే భారతీయులను అవమానం చేసే పదం కాబట్టి ప్రభుత్వమూ, ప్రజలూ ఈ పదాన్ని వాడరాదని బ్రిటిషువారి పరిపాలన కాలంలోనే శాసనం చేయించారు ఆ మహానుభావులు - దుష్ప్రచారకులు ! ఎవరు మానినా నాలుకలో జీర్ణమయి పోయిన చీనావారు మాత్రం ఈ పదాన్ని వాడడం మానలేదు. ఒక భారతీయుని చూచిన వెంటనే "ఓగాంగ్ క్లింగ్-క్లింగు వారు'' అని సునాయాశంగా అంటారు చైనావారు.

క్లింగులు మలయా చరిత్రకు ముఖ్యులు. మలేసియా అభివృద్ధికి కారకులు. అందువలననే వారి పేరిట పలురాష్ట్రాలలో చిహ్నాలూ, పేర్లూ ఉన్నాయి. మలాకాలోని తంజోంగ్ క్లింగ్ పినాంగులోని క్లింగ్ స్ట్రీట్, క్లింగ్‌హాల్ వంటివి వాటి కాధారాలు.

గత 1974 లో మలాకా రాష్ట్రంలోని తంజోంగ్ క్లింగ్ (క్లింగ్ అగ్రము) అను పేరును మార్చి వేరు పేరు పెట్టమని మలయా విశ్వవిద్యాలయంలోని చరిత్రకారులు ప్రభుత్వాన్ని కోరారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగారుకూడ దానికి సమ్మతించారు.కాని ఈ తీర్మానాన్ని వ్యతిరేకించి మన సంఘమూ, మన సమూహమూ ముఖ్యంగా నేనూ, శ్రీ మండే లక్ష్మణ గారూ, శ్రీ ఎల్లపు నూకునాయుడుగారూ రాష్ట్ర గవర్నరు, ముఖ్యమంత్రి, మలేసియా చారిత్రక సంఘ అధ్యక్షులును, ప్రధాన మంత్రియనగు మాన్యశ్రీ దత్తో హుసేన్ ఓన్‌గారికి ఆధారాల పూర్వకంగా ఉత్తరాలూ, మహజరులూ సమర్పించాము. మన వివరాలు అక్షరాలా నిజం అనీ, అది తెలుగు వారి స్మారక చిహ్నం అని తెలుసుకున్న ప్రభుత్వం యితరుల కోరికను నిరాకరించి, మన కోరికను మన్నించింది. "తంజోంగ్ క్లింగ్ - కళింగ అగ్రము" అన్న పేరు యిప్పటికీ స్థిరపడి ఉంది.

తెలుగు పండితులు

తెలుగు రుచిని - మాధుర్యాన్ని ఎత్తి చెప్పగల శక్తి ఒక్క తెలుగు పండితునికే ఉంటుంది కావున, అటువంటి వారిని మలేసియాకు పంపించమని సంఘం కోరింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తొలిదొత్త శ్రీయజ్ఞోజు మాధవాచారిగారిని. తర్వాత ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవి డాక్టరు దాశరథిగారిని, డాక్టరు సి. నారాయణరెడ్డిగారినీ మలేసియాకు పంపించింది. వారు నెల రోజులు మలేసియా అంతటా పర్యటించి తియ్యని - కమ్మని తేట తెలుగులో తేనె వర్షం కురిపించి, మలేసియా ఆంధ్రులను ఆనందసాగరంలో ముంచారు.

కూచిపూడి నృత్యము

ఇది అచ్చ తెలుగు నృత్యం. దాని పసందుకు ఆడి చూపాలని నృత్యమయూరి ఉమాభారతిగారిని మలేసియాకు సంఘం రప్పించింది. హైదరాబాదులోని అంతర్జాతీయ తెలుగు సంస్థ సహాయంతో మలేసియాకు వచ్చిన నాట్యభారతి చక్కగ ఆడి మలేసియా ప్రజలందరినీ ఆశ్చర్యంలో ముంచి, తెలుగు నృత్యానికి తేజాన్ని చేకూర్చింది.

ఆంధ్రేతరుల సంఘాలలో తెలుగు భాష

తెలుగు భాష ఒక్క తెలుగు సంఘంలోనే పెరిగితే చాలదు; ఒక్క తెలుగు జాతి మాత్రం పోషిస్తే చాలదు. తెలుగేతరుల సంఘాలతో పెరిగినా, ఆంధ్రేతరులచే పెంచబడినా అది తెలుగు జాతికే తేజం - గౌరవం. కాబట్టి దేశీయ తోట కార్మిక సంఘం, దేశీయ భూమినిధి సహకార సంఘం, మలేసియా ఇండియన్ కాంగ్రెసు, మలేసియా ప్రభుత్వ ఎన్నికల ప్రచురణలు, ప్రచారాలు మొదలగు వాటిలో తెలుగును వాడునట్లు చేసే శక్తి ఆంధ్ర సంఘానికి ఏర్పడింది.

మలేసియాలో ఆంధ్ర భవనాలు

మలేసియా ఆంధ్ర సంఘానికి మలేసియా రాజధానీ నగరమయిన కౌలాలంపూరులో నాలుగంతస్థుల భవనమొక టుంది. దానిని సంఘం నాలుగు లక్షల మలేసియా రింగీలకు కొనింది. దాని విలువ నేటికి ఏడు లక్షలు.

కౌలాలంపూరు పట్టణమున్న సిలంగూరు రాష్ట్రంలో సిలంగూరు శాఖ ఉంది. ఆ శాఖ దాదాపు అరవై వేల మలేసియా రింగీలకు ఒక భవనం కొనింది. దాని ఖరీదు యిప్పటికి రెండు లక్షలు.

మలేసియా ఆంధ్ర సంఘ శాఖలలో నొకటి నెగ్రి సెంబిలాన్‌శాఖ. తెలుగువారికని ఒక సహకార సంఘాన్ని జరుపు

కుంటున్న ఈ శాఖకు ఎనభై వేల మలేసియా రింగీలకు కొన్న ఒక భవనం ఉంది. దాని విలువ నేడు రెండున్నర లక్షలు.

రమారమి లక్ష మలేసియా రింగీల అంచనాతో ఆంధ్ర సంఘ ప్రధాన కార్యాలయం ఉన్న స్థలంలో ఉన్న దక్షిణ పేరా శాఖ ఆంధ్రుల ఆరాధ్యదైవం శ్రీ వెంకటేశ్వర దేవాలయంతో ఒక భవనాన్ని నిర్మిస్తుంది. మినీ హాస్టలు, గ్రంథాలయ విభాగాలతో నిర్మాణ మగుచున్న ఈ భవనం భవిష్యత్తులో తెలుగు బిడ్డల అభివృద్ధికి ఎంతో సేవచేయగలదని నిరీక్షించు చున్నాము.

ఇవేగాక యింకా ఎన్నో భవనాలు నిర్మించాలన్న పథకంతో మలేసియా ఆంధ్ర సంఘ శాఖలు పలు ఉన్నవి.

చిన్న గడ్డి పరకవలే యుండిన శ్రీ మలేసియా ఆంధ్ర సంఘం నేటికొక వటవృక్షమై విలసిల్లడం మలేసియా ఆంధ్రుల త్యాగ ఫలమే యగును.

ప్రపంచ తెలుగు మహాసభలు

జగమంతా చెల్లాచెదరై యున్న తెలుగు బిడ్డలనందరినీ ఒక్క వేదికపై నిలపగల ఒక ప్రపంచ తెలుగు మహాసభను ఆంధ్ర ప్రభుత్వం జరిపించాలి అన్న నినాదం 1967 లో మలేసియాకు వచ్చిన పండితుడు శ్రీ యత్తోజు మాధవాచార్యుల ద్వారా హైదరాబాదుకు పంపించింది సంఘం. ప్రపంచంలో ఈ తీర్మానం చేసిన - ఆలోచన తెచ్చినది ఈ మలేసియా ఆంధ్ర సంఘమొక్కటే యగును.

1975 - లో హైదరాబాదులో జరిగిన మొదటి ప్రపంచ తెలుగు మహాసభలకు దాదాపు 25 మంది ప్రతినిధులను పంపించిన మలేసియా ఆంధ్ర సంఘం, ఈ 1981 లో కౌలాలంపూరులో రెండవ ప్రపంచ తెలుగు మహాసభలు జరుపు ధైర్యమైన బాధ్యతను తీసుకొనునంతటి గుండె ధైర్యం గలదిగా పెరిగింది.

రజతోత్సవము


ఈ చిన్న రచనలో గుర్తించక విడిచి పెట్టినవెన్నో సేవలు మలేసియా ఆంధ్ర సంఘం చేసింది. 1955 లో ప్రారంభ సభను జరిపిన ఈ సంఘము, ఈ 1981 లో తన పాతికేళ్ళు నిండిన సమయాన్ని, ప్రపంచ తెలుగు మహాసభలు జరుపుచున్న శుభముహూర్తమున, 17-4-1981 వ తారీఖు నాడు తన రజతోత్సమును చేసుకొంటుంది.

కృతజ్ఞతలు

ఈ సంఘం పుట్టింది మొదలు నేటి వరకు ఎందరో మహానుభావులు సంఘాభివృద్ధికి సేవ చేశారు. వారిలో కొందరు అమరులై పోయారు. కొందరు అలసి విశ్రాంతి తీసుకుంటున్నారు. కొందరు ఎడతెరపి లేకుండా సేవ చేస్తూ యున్నారు. ఇప్పుడిప్పుడే మరి కొందరు సేవ చేయుటకు ముందు కొచ్చి యున్నారు. వీరందరూ ఎందరో ! అందరికీ వందనములు.

సంఘం నిత్యకళ్యాణం పచ్చతోరణంగా యింకా పలు శతాబ్దాలు తెలుగు జాతి అభివృద్ధికి సేవ చేయుటకు శక్తిని ప్రసాదించాలని తెలుగు తల్లికి ప్రార్థనలు సల్పుదంగాక !

''మా తెలుగు తల్లికీ మల్లెపూదండ
మా కన్న తల్లికీ మంగళారతులు".



బర్మా దేశంలో తెలుగు ప్రజలు

ఆర్. ఎల్లయ్య
ఆంధ్ర మహాజన సంఘం, రంగూన్

బర్మా దేశానికిన్ని, ఆంధ్ర దేశానికిన్నిగల సంబంధ బాంధవ్యాలు అనగా సాంఘిక, సాంస్కృతిక, సాహిత్యాది రాజకీయాలే గాక, మత సంబంధం కూడా బహు ప్రాచీన ములు. వీటిని పురస్కరించుకొని ప్రసిద్ధ బర్మా చరిత్ర కారులు - హార్వే, హంటర్, కాక్స్, ఎలిబిన్‌సన్ వంటి పాశ్చాత్య విద్వాంసులు వ్రాసినవి అసంఖ్యాకములైన తార్కాణములున్నవి. మరియు పెక్కు పురాణాలలోను, మత గ్రంథాలలోను, యింకా బర్మీయ చరిత్రకారులైన ఊ బాపే, ఊ మౌంగ్ మౌంగ్, ఊ ష్వేబా గార్లవంటి వ్రాతలలో కూడా తెలుగు బర్మీయ సంబంధాలను గురించి బహుళముగా ఋజువగు చున్నది. మరియు 1975 వ సం॥ లో హైదరబాదు నగరంలో (ఆంధ్ర ప్రదేశ్) జరిగిన ప్రధమ ప్రపంచ తెలుగు మహా సభల ఫలితముగా 1976 వ॥ సంవత్సరంలో నెలకొల్పబడిన, "అంతర్జాతీయ తెలుగు సంస్థ" (ఆంధ్ర ప్రదేశ్) వారు తమ ద్వితీయ కానుకగా బహుకరించిన, శ్రీ కె. కె. మూర్తి గారి రచన "బార్మాలో తెలుగు వాణి,'' అనే బర్మా ఆంధ్రుల సంగ్రహ చరిత్రలో కూడా తెలుగు బర్మీయ సంబంధ బాంధవ్యాలు బహుముఖంగా కనిపించుచున్నవి. కనుక, కాలమాన పరిస్థితులననుసరించి రాజకీయ పరిణామాలు యెట్లున్ననూ, యిలాంటి పరస్పర సంబంధాలు, బర్మీయులతో మన కున్నంత సన్నిహితము, యెక్కువగా మరే దేశీయులతోను, మరే జాతీయులతోను లేదంటే అతిశయోక్తి గాదు.

ప్రాచీన కాలంలో యీదేశానికి దగ్గరగా నున్న ఇతర దేశాలు – సయాం, కంబోడియా, జావా, సుమత్రా, భరణి (బోర్నియో), సెల్‌బెన్, మలక్కా, ఫిలిఫ్ఫిన్స్ దీవులలో నున్న మన తెలుగు వారు తెరచాప నౌకలలో రాక పోకలు జరిపి, ఆయా స్థలాల్లో మన మత సంస్కృతులను పుష్కళంగా పంచిపెట్టి వున్నారు. అంతే కాకుండా, ఆ దేశస్థులతో గొప్ప గొప్ప వ్యాపారములను సాగించి, ఆయా దేశాల్లో గుళ్ళు గోపురాలు, శిల్పాలు, మహాకట్టడాలు, శృంగార భవనాలను నిర్మించి, నేటి వరకున్ను చూడడానికి, చెప్పు కొనడానికి, మన తెలుగు జాతీయ చిహ్నలును నిలబెట్ట గలిగారు. అలాంటి కొన్ని దేశాల్లో మనలను కాలింగులు, కళింగులు, క్లింగులు, త్రిలింగులు, తెలంగాణులు, తెలుంగులు అంటూ కూడా గుర్తించారు. ఈ మధ్యను కొన్ని దేశాలలో నున్న మన వారి సంస్కృతి, ఆయా దేశీయులననుసరించి కొంత సంకరం చెందిననూ, భాషా సంరక్షణాల యందు మాత్రము మనవారు యెక్కువ బేలతనముగా వున్నారని చెప్పక తప్పదు.

నేటి బర్మా దేశపు రాజధాని నగరమైన మహారంగూను, మోల్మేన్, మెర్గ్యీ, తవాయి, తటోన్, పీగూ, ప్రోం, బస్సీన్, హెయిడా పట్టణాలలోను, వీటి పరిసర ప్రాంతాలలోను మాత్రము తెలుగు వారు ఉన్నారు. మరి కొన్ని జిల్లాలలో తక్కువ సంఖ్యగా నుండుటవల్ల వారిలో మన మతము, మన భాష, మన సంస్కృతి క్రమక్రమముగా క్షీణించి పోవు చున్నది. మరి కొందరిలో పూర్తిగా నశించి పోయింది. ఈ విధముగా బర్మాలో వున్న ఆంధ్రుల జనాభా సుమారు ఇరవై వేలు (20,000) వరకు అంచనా వేయగలము. అందులో తెలుగు భాష కొద్దిగా చదివిన వారుగాని, విద్యార్థికులు గాని కనీసం తమ తమ యిండ్లలో మాతృ భాష వాడుకలో నుంచు వారు గాని, పది వేలు (10,000) సంఖ్యకు మించి వుండదు. మిగిలిన వారిలో కొందరు తల్లి దండ్రులు మాత్రము, మాతృ భాషను మాట్లాడడం, బిడ్డలు ఆంధ్రేతర భాష అంటే (బర్మా) భాషను యింటా, బైటా మాట్లాడుటే గాక, తమ తల్లి తండ్రులతో కూడా అదే భాషను మాట్లాడుతూ తమ సంస్కృతి, మతము, వేష భాషల పట్ల ఒక విధమైన హేయభావం చూపు చున్నారు. ఇంకా మిగిలిన వారు పూర్తిగా ఆంధ్రేతీరుల ఆదార వ్యవహారములు, భాష సంస్కృతులు, వేష భూషణాదులు తమకు పుట్టుకతో వచ్చినవని నమ్మకంతో మారిపోవు చున్నారు. ఇక తెలుగు వారికి పుట్టిన ఆంధ్రేతర మాతల బిడ్డలు కూడా ప్రత్యేక సంఖ్యగా కేటాయించవచ్చు. అయితే వారి తెలుగు తండ్రులు తమ తమ కుటుంబాల నుండి గతించిన వరకే వారు తెలుగు బిడ్డలుగా పరిగణింపబడుతారు. ఇలాంటి

వారిలో మన తెలుగు జాతీయతను గురించి పాటు పడువారు అదృష్ట వశాత్తు తప్ప, చెప్పుకో దగ్గవారు యే నూటికో కోటికో కొందరు వుండవచ్చు.

ప్రస్తుతము రంగూన్ నగరములో ఆంధ్రుల జనాభా నాలుగు వేలకు (4000) మించి వుండదు. దీని పరిసర ప్రాంతాలలో కలపి అంచన వేస్తే, మొత్తము ఐదు వేలు (5000) వుంటుంది. వీరిలో సగము మందికి పైగా కార్మికులు గాను, కొందరు చిల్లర వర్తకులు గాను, మరి కొందరు ప్రభుత్వోద్యోగులు గాను, కొంత మంది చేతి పనులు మొదలగు స్వయం వృత్తులపై జీవిస్తున్నారు. విద్యావంతులలో కొందరు డాక్టర్లు, ఇంజనీయర్లుగా కూడా వున్నారు. ఇతర విజ్ఞాన రంగంలో సైతము - శిక్షణను పొంది ఉత్తీర్ణులైన వారు కూడా వున్నారు.

రంగూన్ నగరంలో నున్న తెలుగు సంస్థల సమీక్ష:

ప్రస్తుతం, కార్యాలయాలున్న తెలుగు సంస్థలు— (1) ఆంధ్ర మహాజన సంఘము, (2) వేమన పుస్తక భాండాగారం (3) ఆంధ్ర బౌద్ధ సమాజము (4) ఆంధ్ర యువజన భజన కూతం, కార్యాలయాలు లేకుండా తాత్కాలిక స్థలాల్లో నున్నవి (1) భగవాన్ శ్రీబాలయోగీశ్వర భక్తసమాజ కేంద్రము, (2) దుర్గా సంగీత్ కళా మందిర్ (3) రంగూనాంధ్ర నాట్యకళా సమితి (బర్మా) (4) బర్మా భారతీయ సేవ సమితి (5) బర్మా ఆంధ్ర హిందూ ధర్మ విద్యాలయము. (6) కాండాగ్లే హిందూ ధర్మ కూటము. (7) అఖిల బర్మా తెలుగు సాంస్కృతిక కార్యవర్గము (ఆంధ్ర మహాజన సంఘము), (8) రంగూనాంధ్ర విద్యాభివృద్ధి సంఘం. (9) రంగూనాంధ్ర యువజన సమితి (10) ఆంధ్ర విద్యాభివృద్ధి సంఘం. (11) తెలుగు ఐక్యతా సమితి వీటిలో కొన్ని సంస్థలు మాత్రము అప్పుడప్పుడు కార్యకలాపములను జరిపించినవి యున్ను, మరికొన్ని పండుగ పబ్బాల సమయాలలో వెలసినవియున్ను, మరికొన్ని ఏడాది కొకసారి సంక్రాంతి పర్వదినాలలోనే భూపాళ ప్రదక్షిణములు గావించినవియున్ను కనబడుతూ వుంటాయి. సర్వ సాధారణంగా ప్రతీ సంస్థ, మన మతము, మన సంస్కృతి, మన మాతృ భాషాభివృద్ధికై, లలిత కళా పరి రక్షణార్థమై కృషి చేస్తూ, తెలుగు జాతీయతను యీ బర్మా దేశంలో సజీవముగా నిలబెట్టే ఆశయాలతోనే నిర్వహింప బడుచున్నవి.

స్థలాభావం వల్ల ఆయా సంస్థల చరిత్రను సంక్షిప్తంగా యీ దిగువను పొందు పరుస్తున్నాము :—

1 ఆంధ్ర మహాజన సంఘము :-

1 స్థాపితము : 1911 సం॥ ఫిబ్రవరి నెల.

2. స్థాపకులు : పోషకులు :-

(i) దొమ్మేటి వెంకటస్వామి (ii) దొమ్మేటి వెంకటరెడ్డి (iii) సింగన రామకృష్ణమ్మ, (iv) గుత్తుల సూర్యనారాయణ (vi) గుత్తుల నాగయ్య (vi)కాసాని బుల్లయ్యగార్లు.

3. సేవక దురంధరులు:-

(i) పిల్లి సీతారామయ్య. (ii) చొల్లంగి కంచన్న. (iii) బి. ఎస్. మూర్తి (భారత దేశపు ఉప మంత్రి) (iv) సత్తి వెంకట రెడ్డి (v) మంత్రి కేశవరావు గార్లు.

4. ఆశయములు :-

(i) ఉచిత విద్యావ్యాప్తి. (ii) పఠన మందిరం మరియు గ్రంథాలయం నిర్వహణ (iii) తెలుగు ప్రజలలో ఐక్యత చేకూర్చి తద్వారా జాతి పురోభివృద్ధికై తోడ్పడుట, (iv) సాంఘిక దురాచారములు నిర్మూలించుట (v) సంగీత, నాటక, వ్యాయమ క్రీడల శిక్షణ మరియు నిర్వహణ, (vi)తెలుగు సాంస్కృతిక, సాంఘిక కార్యకలాపముల నిర్వహణ (vii) ఆంధ్రేతర సంస్థలతో సహకరించి కృషి చేయుట.

5. సాధించిన ఘన కార్యాలు :

(i) మొదటి ప్రపంచ యుద్ధం (1914 - 1918 సం॥) బ్రిటీషు ప్రభుత్వానికి యుద్ధనిధిని ప్రోగు చేసి - సమర్పించుట. (ii) యుద్ధానంతరం జరిగిన కార్మిక సమ్మెలో పాల్గొని, కార్మికుల కూలీ వేతనములను హెచ్చింపుకొరకు ఉద్యమించి పొందిన ఘన విజయం. (iii) 1919వ. సం॥ లో రంగూన్ కళాశాల నిర్వాహక కమిటీలో హిందువుల ప్రాతినిధ్యం కొరకున్ను, తెలుగు భాష బోధనకొరకున్ను కృషిచేయుట. (iv) సంఘంలో పఠన మందిర స్థాపన. సుమారు 15 తెలుగు మరియు ఆంగ్లేయ పత్రికలను ప్రవేశపెట్టింది.

(v) 1921 సం॥లో కాందోంలో నున్న తెలుగు పాఠశాలను ఆంధ్ర మహా జనసంఘపు శాఖగా స్వీకరించింది. దాని కొరక ప్రత్యేక భవనాన్ని శ్రీ దొమ్మేటి వెంకటస్వామిగారు నిర్మించారు. మరియు పాఠశాల ఉపాధ్యాయులకు వేతనములు కూడా శ్రీవారు యిచ్చేవారు.

(vi) 1920 - 1924 సం॥ భారత జాతీయోద్యమం పట్ల కృషి. సంచార లైబ్రరీని అందులో పెట్టి, తద్వారా తెలుగువారిలో తెలుగుభాషా వ్యాప్తికొరకు ప్రచారం చేస్తూ, తెలుగు భాషాభిరుచిని ప్రజలలో కల్గించింది. (vii) 1937 వ, స॥ లో రజితోత్సవాన్ని (సిల్వర్ జూబిలీ) కేప్టన్ రషత్ దొరగారి ఆదిపత్యంలో జరిపించింది. (viii) 1941 సం॥ డిశంబరు నెలలో రంగూన్ నగరంపైన జరిగిన జపానువారి ప్రథమ వైమాన దాడి పర్యంతం సంఘ నిర్వహణ, పాఠశాలలను కొనసాగించింది. (x) యుద్ధానంతరం, 1950 సం॥లో శ్రీగుత్తుల సూర్యనారాయణగారి ప్రోద్బలంతో, కర్రి వీర్రెడ్డి, చొల్లంగి కంచన్న, పి. వి. నారాయణగార్ల సహకారంతో సంఘ పునః స్థాపన జరిగింది. (x) సంఘపు పాఠశాల తిరిగి నెలకొల్పబడింది. మరియు ఆంధ్ర యువజన భజన కూతం వారి పాఠశాల బాలబాలికలకు కూడా తగు ఆశ్రయం సంఘంలో కల్పించబడింది.

(xi) 1958 వ సం॥లో ఆగష్టు నెలయందు సంభవించిన ఉభయ గోదావరి ప్రాంతాలలో బీభత్సమైన వరదలు బయలు దేరినవి. ఆ వరద బాధితుల సహాయమునకు 81,000/- రూపాయలు నిధిని వసూలుచేసి, దానిని రంగూన్ ఇండియన్ ఎంబసీ ద్వారా భారత కేంద్రప్రభుత్వానికి రవాణా చేసింది. (xii) 1953 సం॥ అక్టోబరు నెల ఒకటవ తేదిన ఆంధ్రరాష్ట్ర నిర్మాణం. దీనిని పురస్కరించుకొని, రంగూన్ స్ట్రాండ్ హోటలులో ఘనమైన సభను శ్రీ వి. జె. సర్వోత్తమ రావు (B. A. B. L.) గారి అధ్యక్షతను జరిపించి, ఆహ్వానితులైన బర్మాదేశీయ మంత్రులకు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు ఆంధ్ర రాష్ట్రోద్యమ సుదీర్ఘమైన చరిత్రను విదేశీయుల దృష్టికి తెచ్చింది. యీ సంఘమే అనాలి. (xiii) 1956వ, సం॥లో బర్మాప్రభుత్వంవారు జరిపించిన 2,500 వ, బుద్ధజయంతి మహా సమ్మేళనంలో యీ సంఘం, తదితర ఆంధ్ర సంస్థల సహకారంతో, బుద్ధ భగవానుని విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగించి, కబాయే (శాంతి) బౌద్ధాలయంలో ప్రతిష్ఠింప చేసింది. అన్న సంతర్పణ కూడా జరిపించింది.

(xiii) 1960 సం॥లో, ఆంధ్ర మహాజన భవన నిర్మాణ కమిటి'' నెలకొల్పబడింది. డాక్టరు పి. ఆర్. కుల శేఖరం గారి ఆదిపత్యంలో 80,000/- చ్యాలు (రూపాయలు) ప్రోగు చేసి ప్రస్తుతము లూయి వీధిలో నున్న నెంబరు 134, మూడంతస్తుల భవనాన్ని క్రయం చేయడమైనది.

1961 సం॥లో సంఘపు పాఠశాలకు యీ భవనంలో ఆశ్రయం కల్గింది. అంతటితో సంఘపు వయస్సుకూడా 50 ఏండ్లు పూర్తి యైనది.

(xv) 1961 సం॥లో బర్మా ప్రభుత్వం ఆహ్వానంపైని శ్రీమంగళ కృష్ణమూర్తిగారి భరతనాట్య బృందం రాక. వీరి కుమార్తెలు : కుమారి యామినీ పూర్ణ తిలకం, కుమారి జ్యోతిష్మతి భరత నాట్య ప్రదర్శన మహాత్మాగాంధీ హాలులో యీ సంఘపు ఆధ్వర్యాన్నే జరిగింది. ఆ ప్రదర్శనలో లభించిన పూర్తి సొమ్మును రంగూన్ ప్రాంతములో నున్న కిమిండైన్ శ్రీరామాలయానికి నిధిగా సమర్పించడమైనది.

(xvi) 1964 సం॥లో సంఘాధ్యక్షులైన డాక్టరు. పి.ఆర్. కులశేఖరంగారి అగ్రసనాధిపత్యంలో, మహాత్మాగాంధీ మెమోరియల్ హాలులో, సంఘపు స్వర్ణోత్సవం వైభవముగా జరిపించబడింది. బర్మా పౌరసత్వపు చట్టానుసారంగా, సంఘ భవనాన్ని :- (1) డాక్టరు గొల్లవిల్లి రామారావు నాయుడు (2) చంద్రగంటి అర్జున, (3) సి. సత్యానందం (ఉరఫ్) ఊతైన్‌మాంగ్ (4) టి. కె. మూర్తిగార్ల పేరిట రిజిష్టర్డు చేయబడింది.

(xvii) 1964 సం॥ మార్చి నెలలో స్వదేశ, విదేశ కంపెనీలు, వ్యాపార సంస్థలు, దుకాణములు, కర్మాగారములు బర్మా ప్రభుత్వం వారిచే జాతీయం చేయబడినవి. ఏప్రిల్ నెలలో పాఠశాలలు, సకల సంస్థలు కూడా జాతీయం చేయబడినవి అకారణంగా, సంఘపు పాఠశాలకూడా మూయబడింది.

(xviii) రాజకీయ మార్పుల పర్యవసానంగా యేర్పడిన లక్షల కొలది భారత నిరుద్యోగులు, భారత దేశానికి తరలిపోవడం ప్రారంభించారు. భారత కాందిశీకుల కొరకు రంగూన్ భారత రాయబారి కార్యాలయం వారు నీటి ఓడలను రప్పించి వారి ప్రయాణ సౌకర్యముల కోసం, కొన్ని శాఖలను నెలకొల్పారు. ఈ సందర్భంలో ఈ సంఘం, "సి" సెంటర్‌గా, డాక్టర్ కులశేఖరం గారి నాయకత్వంతో కృషి చేసింది.

(xix) 1964 సం॥ మొదలుకొని 1975 వ, సం॥ వరకు యీ సంఘం ఆంధ్రులకు ఆంధ్రేతరులకు తదనంతరం నేటికిన్ని, యీ సంఘం భారత దేశానికి వెళ్లనున్న కాందిశీకులకు కావలసిన సహాయం, సహకారం చేస్తుంది.

(xx) 1975 సం॥ ఏప్రిల్ నెలలో ప్రథమ ప్రపంచ తెలుగు మహాసభలలో పాల్గొనమని పిలుపు రాగా, యీ సంఘం ప్రాతినిధ్యం వహించిన కారణంగా యీ సంఘం సంబంధం గా అఖిల బర్మా తెలుగు సాంస్కృతిక కార్యవర్గము," నెల కొల్పబడింది. తద్వారా బర్మా ఆంధ్రుల సంగ్రహ చరిత్రను, బర్మా ఆంధ్రులకు, సంస్థలకు సంబంధించిన చిత్ర పటములను తయారుపరచి, రంగూన్ ఇండియన్ ఎంబసీ ద్వారా మహా సభలకు పంపించబడినది.

(xxi) ఈ ఘనకార్యం ఫలితంగా, 1976 వ సం॥లో హైదరాబాదులో నెలకొల్పబడిన అంతర్జాతీయ తెలుగు సంస్థ (హైదరాబాదు) అధికార్లు ఈ సంఘానికి రెండు వందలకు పైగా పాఠ్య గ్రంథాలను, తెలుగు వాచకములను 1976 -77 సం॥ లో సప్లయి చేశారు.

(xxii) 1977 సం॥ డిశంబరు నెలలో మలేసియా దేశం నుండి, శ్రీ డి వి. శ్రీరాములు మరియు సింహాచలం గార్లు, సౌహార్ద పర్యటనకై బర్మాకు వచ్చారు. వారిని, యీ సంఘీ యులు తగు అతిథి సత్కారం చేసి, సంఘ భవనంలో ఘన మైన సన్మాన సభలో గౌరవించారు.

ఈ సంఘం ప్రతీ యేట ఉగాది, శ్రీరామనవమి, వినాయక చవితి, దీపావళి పర్వదినాలను, ఆంధ్ర ప్రదేశ్ అవతరణోత్సవాన్ని బ్రహ్మాండముగా కొనియాడుతుంది. ప్రస్తుతం బర్మా నుండి భారత కాందిశీకులను సాగనంపె పనులు తగ్గి పోగా, అంతర్జాతీయ తెలుగు సంస్థ వారు దయతో పంపిన గ్రంథాలతో ఒక పఠన మందిరాన్ని ప్రారంభించడ మైనది. వీటితో పంపించిన తెలుగు వాచకములను రంగూన్, మోల్మేన్, మరియ మెర్గ్వీ ప్రాంతాలలో నిర్వహించుచున్న తెలుగు పాఠశాలకు యింతటి క్రితమే ఐట్వాడా చేయబడినది.

ప్రస్తుతం సంఘ యాజమాన్యమున ఒక రాత్రి పాఠ శాల నిర్వహింపబడుచున్నది.

ఏటేటా భారత రిపబ్లిక్ దినాన్ని పురస్కరించు కొని యీ సంఘం, అఖిల బర్మా భారతీయ కాంగ్రెసు (ప్రధాన కార్యాలయం) వారికి భూరి విరాళం చెల్లిస్తుంది.

1979-80 సం॥ వరకు అంతర్జాతీయ తెలుగు సంస్థ వారు యీ సంఘానికి కొన్ని మాస సంచికలు అనగా, యువ, చతుర, మహిళ, బుజ్జాయి, బొమ్మరిల్లు, మృగశిర, స్వాతి మొదలైన సంచికలు ఒక సంవత్సరం కోటాను పంపించారు.

గత ఆరు యేండ్ల నుండి, కసంగ్టోలో 1941 సం॥ లో ఆంధ్రులచే స్థాపించ బడిన శ్రీరామాలయం, నేటికి ఆ ప్రాంతాలలో మన ఆంధ్రులు తగ్గి పోవడం వలన, ప్రతీ యేట ఆలయములో శ్రీరామనవమి ఉత్సవాలు యీ సంఘం ఆధ్వ ర్యాన కొనియాడుతూ, అన్నదాన సంతర్పణం కూడా జరి పిస్తుంది. ప్రస్తుతం, దీని పునఃనిర్మాణం కొరకు భక్తుల ప్రోద్బలంతో తగు బాధ్యత వహించుచున్నది.

ఈ సంఘానికి డాక్టర్. పి. ఆర్. కులశేఖర గారి తర్వాత శ్రీ కర్రి వీరారెడ్డి, శ్రీ రాళ్లపూడి యెల్లయ్య శ్రీ కోరాడ సత్యవాన్, శ్రీ బి. ఎస్. వెంకటరావు గార్లు అధ్యక్షులయ్యారు. ప్రస్తుతం శ్రీ బూసిరాం గోపాలుగారు సంఘాధ్యక్షులుగా ఉన్నారు.

ప్రస్తుత కార్యవర్గం :-

1. శ్రీ బూసి రాంగోపాలు (అధ్యక్షులు) 2. శ్రీ ఇ. టి. రావు (ఉపాధ్యక్షులు) 3. శ్రీ కె. జోగారావు (ప్రధాన కార్యదర్శి) 4. శ్రీ జి. ఎస్. మణి (సంయుక్త కార్యదర్శి) 5. శ్రీ బి. శాంతారావు (స॥ కార్యదర్శి) 6. శ్రీ ఏ. జి. రెడ్డి (కోశాధిపతి) 7. శ్రీ రాళ్లపూడి యెల్లయ్య (సలహా దారుడు) 8. శ్రీ ఆర్. సుబ్బారావు (ఆడిటరు) కార్యవర్గపు సభ్యులు 9. సర్వశ్రీ కే. సామియేలు 10. ఘట్టం అప్పల స్వామి 11. జిగటాల అప్పారావు 12. సందిరెడ్డి సుబ్బారా యుడు 13. వి. చిన్నారావు 14. జె. గణేశ్వర రావు గార్లు.

2. వేమన పుస్తక భాండాగారం

స్థాపితము :-

1926 సం॥ లో 28 వ, వీధిలో (రంగూన్)

2. స్థాపకులు మరియు సేవక ధురంధరులు

(i) సత్తి వెంకట రెడ్డి (ii) కర్రి చిన వెంకట రెడ్డి (iii) కొవ్వూరి చిన వెంకట రెడ్డి, (iv) కర్రి వీరారెడ్డి, (v) చింతా సుబ్బారెడ్డి (vi) పి.వి. నారా యణ (vii) పలకా సూర్యనారాయణ, (viii) సోమరాజు రామానుజరావు గార్లు(బర్మా ఆంధ్ర కవితా పితా మహుడు.)

3. ఆశయములు :—

ఇది కుల సంస్థగాని, వ్యాపార సంస్థగాని, రాజకీయ సంస్థగాని కాకుండా కేవలము సాంఘిక, సాంస్కృతిక, సాహిత్య రంగాల్లో కృషి చేస్తూ బర్మా ఆంధ్రులకు వర్గ, మత భేదాలను పాటించకుండా సేవ చేయడమే ముఖ్యోద్దేశమని చట్ట నిబంధనలో ప్రకటించింది.

4. సాధించిన ఘన కార్యాలు :—

(i) 1926 వ, సం॥ లో బర్మా సొసైటీస్ చట్టాను సారంగా, "శ్రీ రెడ్డి యువజన సంఘం, మరియు వేమన పుస్తక భాండాగారం" పేరిట రిజిష్టర్డు చేయబడింది. ఏకైక గ్రంథాలయంగా వెలసింది.

(ii) ఆరు వేల రూపాయల విలువగల పుస్తకాలతో ప్రారంభం. తదనంతరం 4500 పుస్తకాల సేకరణ.

(iii) 1958 సం॥ లో తెలుగు వార్తా పత్రికలతో సాహిత్య సంచికలతో, సినిమా సంచికలతో పఠన మందిరం స్థాపన.

(iv) "ఐరావతి" అనే పేరుతో ఒక తెలుగు దిన పత్రికను, శ్రీసత్తి వెంకట రెడ్డిగారి సంపాదకత్వంలో 1941వ సం॥ వరకు నిర్వహించింది. యుద్ధారంభంతో మూయబడింది.

(v) పేర్గాంచిన ఆంధ్ర దేశపు నాయకులగు శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు, డాక్టర్ లంకా సుందరం. ఆచార్య రంగా గార్లను, మరి కొందరు నాయకులను బర్మా దేశమునకు పర్యటించిన సందర్భంలో వారిని సగౌరవంగా సత్కరించింది.

(vi) 1948 వ, సం॥ లో యీ సంస్థ పునః స్థాపన జరిగింది.

(vii) 1953 వ, సం॥ లో ఆంధ్ర దేశంలో చెలరేగిన భీభత్సభయానక వరదలు కలిగిన సందర్భంలో ఆ వరద బాధితుల నిమిత్తం 12,000 (రూపాయలు) నిధిని ప్రోగుచేసి. సహకరించింది.

(viii) 1956 వ, సం॥ లో జరిగిన బౌద్ధమత మహాసమ్మేళన సందర్భాన్ని పురస్కరించుకొని బర్మా బుద్ధ శాసన కౌన్సిల్ వారికి భూరి విరాళ మిచ్చింది.

(ix) 1958 సం॥ లో పార్లమెంటరీ కార్యదర్శియగు శ్రీ బి ఎస్. మూర్తిగారు, (Indian M. P.) బర్మా ఆంధ్రులకు ఆంధ్ర దేశంలో వ్యవసాయక భూములు లభిస్తాయని, "ఆంధ్ర పత్రిక" లో ప్రకటించిన వార్త కారణంగా యీ సంఘం వారు కొన్ని వందల దరఖాస్తులను, యిచ్చట నుండి నూతన ఢిల్లీ పార్లమెంటు భవనానికి శ్రీ మూర్తి గారి పేరిట పంపించింది.

